www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI



బుధవారం | 3-12-2025 | పేజీలు: 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 228 | శ్రీ విశ్వావసునామసంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, మార్గశిరమాసం, శుక్లపక్షం, తిథి: త్రయోదశి మ.12.26 తదుపరి చతుర్దశి, నక్షత్రం: భరణి రా.6.00 తదుపరి కృత్తిక, వర్జ్యం: శేషం ఉ.6.43 వరకు, తె.4.27-5.50, దుర్ముహూర్తం: ఉ.11.42-12.26, అమృతఘడియలు: మ.1.46-3.10, రాహుకాలం: మ.12.00-1.30, సూర్యోదయం: 6.34, సూర్యాస్తమయం: 5.35 | హైదరాబాద్ సిటీ*

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

అన్నను టిప్పర్‌తో తొక్కించి హత్య

ఇన్సూరెన్స్ డబ్బుల కోసం తమ్ముడి దారుణం

కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో ఘటన

ముందస్తు కుట్రలో భాగంగా అన్న పేరున 4.14 కోట్ల పాలసీలు

కరీంనగర్ క్రైం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వ్యాపారాల్లో నష్టాలు, షేర్ మార్కెట్‌లో డబ్బులు పోగొట్టుకున్న ఓ యువకుడు అప్పుల నుంచి సులువుగా గట్టెక్కేదం ఎలా అని అక్రమ మార్గాలను అన్వేషించాడు. ఈ క్రమంలో అతడి మదిలో ఓ కుటిల ఆలోచన మెదిలింది. సొంత అన్ననే కడతేర్చితే రూ.కోటిన్నర అప్పుల నుంచి బయటపడొచ్చని పథకం వేశాడు. అనుకున్నదే తడవుగా అన్న పేరున

మిగతా 3వ పేజీలో...

పాపం పసివాడు

మూగ బాలుడిపై 20 వీధి కుక్కల దాడి

నోరు తెరచి అరవలేక నరకం చూసిన బాలుడు

ఎక్కడపడితే అక్కడ కొరికి పీక్కుతిన్న శునకాలు

శరీరమంతా తీవ్ర గాయాలతో ఆస్పత్రిపాలు

హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో దారుణం 3



రక్తమోడుతున్న బాలుడు

'వీధి కుక్కల'పై సుప్రీం ఆదేశాలను పాటించాలి

శునకాల తరలింపుపై దాఖలైన పిటిషన్ మీద హైకోర్టు స్పష్టీకరణ 3

పోలీసు శాఖలో ఉద్యోగం చేస్తావా?

మంచి జీతం కూడా ఇస్తాం.. 'ఐ బొమ్మ' రవికి పోలీసుల ఆఫర్!

తిరస్కరించిన రవి.. కరీబియన్ దీవుల్లో 'ఐ బొమ్మ' రెస్టారెంట్ పెడతా

ఆంధ్ర, తెలంగాణ వంటలను రుచి చూపిస్తా.. వచ్చే డబ్బుతో జీవితాన్ని ఆస్వాదిస్తా

పోలీసుల విచారణలో వెల్లడించిన రవి



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సాంకేతికతపై ఉన్న పట్టుతో కొత్త సినిమాలను పైరసీ చేసి, సినీ పరిశ్రమకు చుక్కలు చూపించిన ఐ బొమ్మ రవికి పోలీసులు ఓ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. అతని తెలివితేటలను గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు విచారణలో

మిగతా 6వ పేజీలో...



ఎన్నికల నిర్వహణకు డబ్బులేవి?

ఉత్తర్వులిచ్చారు.. నిధులు విడుదల కాలేదు

ఎన్నికల ఖర్చుపై అధికారుల్లో ఆందోళన

పంచాయతీ కార్యదర్శులపైనే భారం!

తక్షణమే నిధులు విడుదల చేయాలి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్‌కు ఎంపీడీవోల వినతి

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయి అధికారులకు భారంగా మారింది. ఎస్ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా చేపడతామని, అయితే నిర్వహణకయ్యే ఖర్చులకోసం నిధులేవి? అంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలసంఖ్య ఆధారంగా మండలానికి రూ.5 నుంచి 10లక్షల చొప్పున అవసరం అవుతున్నాయి. గ్రామ పంచాయతీలకు గత రెండేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రావడంలేదు. దీనికితోడు అధికశాతం మండల పరిషత్తులలో జనరల్ ఫండ్‌కూడా లేకపోవడంతో ఎన్నికల ఏర్పాట్లకు ప్రస్తుతం నిధుల కటకట నెలకొంది. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటికీ ఆ నిధులు విడుదల కాకపోవడంతో నిర్వహణ ఖర్చులను మండలస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులే

మిగతా 14వ పేజీలో...

హాఫ్, ఫుల్‌కు ఆశపడొద్దు

మంచోళ్లను సర్పంచ్‌గా ఎన్నుకుంటేనే గ్రామాల అభివృద్ధి

ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, సాగునీటి విధానాలతోనే రాష్ట్రానికి దేశంలో ప్రథమ స్థానం

దేశం గర్వించేలా మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్సెస్ వర్సిటీ

నెహ్రూ స్ఫూర్తితో యూనివర్సిటీల స్థాపన

బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులు

కేసీఆర్ ఇంట్లో మాత్రం కనకవర్షం: సీఎం రేవంత్‌రెడ్డి

కొత్తగూడెంలో ఎర్త్‌సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభం

నేడు హుస్నాబాద్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

262.68 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



కొత్తగూడెం సభలో వేదికపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, వాకిటి

కొట్టాలన్నంత కోపం ఉండేది

సీఎం కాకముందు చాలా మందిపై అలా అనిపించేది

ముఖ్యమంత్రి అయ్యాక అదంతా వృథా అని అర్థమైంది

అన్నీ మరిచిపోయి రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తున్నా

టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు 16

ఖమ్మం/కొత్తగూడెం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గ్రామ సర్పంచ్‌లుగా మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. హాఫ్‌కు, ఫుల్‌కు ఆశపడి ఓటు వేస్తే గ్రామాలు దెబ్బతింటాయన్నారు. అందుకే రాజకీయ కక్షలు మాని.. మంత్రులతో కలిసి పనిచేసేవారిని, అభివృద్ధి చేసేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరుతో ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని సీఎం రేవంత్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పాలసీలే తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో నిలుపుతున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమానికి పునాదులుగా నిలిచిన పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతంలోనే.. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో యూనివర్సిటీని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. దీనిని దేశం గర్వించేలా, ప్రపంచ దేశాల్లో గుర్తింపు వచ్చేలా అభివృద్ధి చేస్తామని

మిగతా 15వ పేజీలో...

గ్లోబల్ సమ్మిట్‌కు రండి

మల్లికార్జున ఖర్గేకు రేవంత్ ఆహ్వానం

ప్రధాని మోదీ, రాహుల్‌తో నేడు భేటీ 16

కొత్త పాలసీతో రూ.870 కోట్ల కిక్కు!

ఎక్సైజ్ శాఖకు ఓపెనింగ్ సేల్స్ అదుర్స్

రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు

నవంబరు 30న రూ.350 కోట్ల విక్రయాలు.. ఆల్ టైం రికార్డు 3



హైదరాబాద్‌లో మహిళా ఫుట్‌బాల్ అకాడమీ

దేశంలో మొదటిది.. ప్రపంచంలో రెండోది

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించనున్న ప్రభుత్వం

తెలంగాణ ఫిఫా-ఏఐఎఫ్ఎఫ్ ఏర్పాటు

సమ్మిట్‌కు పలు రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించనున్న మంత్రులు.. 4న పయనం

కేంద్ర మంత్రులకు ఎంపీలతో ఆహ్వానాలు

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే తొలి మహిళా ఫుట్‌బాల్ అకాడమీ హైదరాబాద్‌లో ఏర్పాటు కానుంది. హాంకాంగ్ తర్వాత ప్రపంచంలో రెండో మహిళా ఫుట్‌బాల్ అకాడమీ ఇదే కానుండటం విశేషం. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సందర్భంగా ఈ అకాడమీ ఏర్పాటుపై తెలంగాణ ఫిఫా - ఏఐఎఫ్ఎఫ్ (ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్) సంయుక్తంగా ప్రకటన చేయనున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశంలో రెండో పురుషుల ఫుట్‌బాల్ అకాడమీని కూడా తెలంగాణలోనే

మిగతా 15వ పేజీలో...

హైదరాబాద్‌లో మిలటరీ డ్రోన్ల తయారీ

800 కోట్ల వ్యయంతో జేఎస్‌డబ్ల్యూ ప్లాంట్

ప్రతిష్టంభనకు తెర

ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు అధికార ఎన్డీయే అంగీకారం



ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ ఆవరణలో విపక్ష నేతల నిరసన

న్యూఢిల్లీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు అధికార, విపక్షాల మధ్య సయోధ్య కుదిరింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై చర్చకు కేంద్రం అంగీకరించడంతో ప్రతిష్టంభనకు తెరపడింది. అయితే.. ఎస్ఐఆర్‌పై ప్రత్యేకంగా కాకుండా మొత్తంగా ఎన్నికల సంస్కరణలపై చర్చిస్తామని కేంద్రం స్పష్టతనిచ్చింది. ఎస్ఐఆర్‌పై అత్యవసరంగా చర్చించాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టడంతో.. ఈ సెషన్ తొలిరోజు లాగానే మంగళవారం సైతం ఉభయ సభల్లో వాయిదాల పర్వం

మిగతా 2వ పేజీలో...

8న వందేమాతరం, 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ

స్పీకర్ నేతృత్వంలో జరిగిన బీఏసీ భేటీలో నిర్ణయం

ఇక సజావుగా సభలు: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

పార్లమెంటు సమావేశాల రెండో రోజూ గందరగోళం



హైదరాబాద్ సిటీ మధ్యలో

నయా ఎక్స్‌ప్రెస్ వే!

బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 నుంచి గచ్చిబౌలి-శిల్పా లేఅవుట్ దాకా 10కి.మీ. రోడ్డు

పీపీ ఎక్స్‌ప్రెస్ వే తరహాలో నిర్మాణం

హైదరాబాద్- సైబరాబాద్ అనుసంధానం

నగరం మధ్యలో నుంచి ఓఆర్ఆర్‌కు వెళ్లేలా..

ఆరేడు కిలోమీటర్ల మేర స్టీల్ బ్రిడ్జి,

అండర్ పాస్‌లతో నిర్మించేలా ప్రణాళిక 16

'ఆఫీస్ ఆటోమేషన్' పరీక్ష పాసవ్వాల్సిందే

కంప్యూటర్ల వాడకంలో ఈ నైపుణ్య పరీక్ష అవసరం

సచివాలయ, హెచ్‌వోడీల సిబ్బందికి సర్కారు కొత్త నిబంధన 15



పవన్ కల్యాణ్.. తెలంగాణ ప్రజలకు

క్షమాపణలు చెప్పు

అలాగైతేనే నీ సినిమాలు నైజాంలో 2 రోజులైనా ఆడుతయి.. చెప్పకపోతే ఆడవు: కోమటిరెడ్డి

కోనసీమకు మా దిష్టి తగలడమేంటీ?: పొన్నం

తెలంగాణ వనరులు వాడుకొని ఎదిగిన పవన్ కల్యాణ్ తలతిక్క మాటలు మానుకోవాలి: వాకిటి 6

పవన్ కల్యాణ్ మాటలను వక్రీకరించవద్దు: జనసేన



హైదరాబాద్‌లో లోక్‌భవన్‌గా పేరు మార్చుకున్న రాజ్‌భవన్

'సేవా తీర్థ్'లో పీఎంవో

కొత్త కాంప్లెక్స్‌లోకి ప్రధానమంత్రి కార్యాలయం

తుది దశలో భవన సముదాయం నిర్మాణ పనులు

రాజ్‌భవన్ పేరు 'లోక్ భవన్'గా మార్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 2: ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) కొత్త కాంప్లెక్స్‌లోకి మారబోతోంది. ఇక నుంచి ఆ సముదాయాన్ని 'సేవా తీర్థ్'గా పిలుస్తారు. ప్రస్తుతం ఈ నూతన కాంప్లెక్స్ నిర్మాణం తుది దశలో ఉందని అధికారులు మంగళవారం వెల్లడించారు. సేవా స్ఫూర్తిని ప్రతిబింబించే కార్యస్థలంగా, జాతీయ ప్రాధాన్యాల

మిగతా 2వ పేజీలో...



డీఆర్‌డీవో రాకెట్ స్లెడ్ టెస్ట్ విజయవంతం!

» యుద్ధ విమానం నుంచి పైలట్ తప్పించుకునే ఎజెక్ట్ సీటు వ్యవస్థను పరీక్షించిన శాస్త్రవేత్తలు

న్యూఢిల్లీ, డిసెంబరు 2: అత్యంత వేగంగా దూసుకెళ్లే యుద్ధ విమానాల్లో, రాకెట్లలో ఉపయోగించే పరికరాలను పరీక్షించే 'హైస్పీడ్ రాకెట్-స్లెడ్ టెస్ట్'ను డీఆర్‌డీవో విజయవంతంగా పరీక్షించింది. ఛత్తీస్‌గఢ్‌లోని టెర్మినల్ బాలిస్టిక్ రీసెర్చ్ ల్యాబొరేటరీ (టీబీఆర్ఎల్)లో ఏర్పాటు చేసిన రైల్ ట్రాక్ రాకెట్ స్లెడ్ (ఆర్‌టీఆర్ఎస్)' కేంద్రంలో యుద్ధ విమాన పైలట్ ఎజెక్ట్ వ్యవస్థను ప్రయోగాత్మకంగా పరిశీలించింది. విమానం ప్రమాదానికి గురైనప్పుడు లేదా నియంత్రణ కోల్పోయినప్పుడు పైలట్ ప్రాణాలు కోల్పోకుండా.. కేవలం సెకన్ల వ్యవధిలో సీటుతో సహా గాల్లోకి ఎగిరి, తర్వాత ప్యారాచూట్ సాయంతో సురక్షితంగా నేలపైకి దిగేందుకు ఈ వ్యవస్థ వీలు కల్పిస్తుంది. ఈ సీటు దిగువన చిన్నపాటి రాకెట్ ఇంజన్లు ఉంటాయి. అవి క్షణాల్లోనే మండి సీటు గాల్లోకి ఎగురుతుంది. తేజస్ విమానాల కోసం డీఆర్‌డీవో ఈ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దీనిని ఇప్పటివరకు కదలకుండా ఉండే ఒక వేదిక మీది నుంచి ప్రయోగించి చూశారు. కానీ గంటకు వందల కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే విమానంలో అది ఎలా పనిచేస్తుందన్నది పరీక్షించేందుకు 'రాకెట్-స్లెడ్ టెస్ట్' నిర్వహించారు. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, చైనా తదితర కొన్ని దేశాలకు మాత్రమే 'రాకెట్-స్లెడ్ టెస్ట్' చేసే సామర్థ్యం ఉంది. ఇప్పుడా దేశాల జాబితాలో భారత్‌కూడా చేరింది. ఇప్పుడు ఆర్‌టీఆర్ఎస్ కేంద్రంలో తేజస్ ఫైటర్ ముందుభాగాన్ని రాకెట్‌కు అమర్చి, గంటకు 800 కిలోమీటర్ల వేగం వద్ద 'పైలట్ ఎజెక్ట్ వ్యవస్థ'ను విజయవంతంగా పరీక్షించారు.

ఆపిల్ ఇంటెలిజెన్స్ వైస్ ప్రెసిడెంట్‌గా అమర్



న్యూఢిల్లీ, డిసెంబరు 2: ఆపిల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా భారత సంతతికి చెందిన అమర్ సుబ్రమణ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆపిల్ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆపిల్ సంస్థకు చెందిన కృత్రిమ మేధ విభాగమే ఈ ఆపిల్ ఇంటెలిజెన్స్ సంస్థ. అయితే, తమ ఫోన్ల కోసం సమర్థమంతమైన సొంత జనరేటివ్ ఏఐ వ్యవస్థను నిర్మించుకోవడంలో ఆపిల్ వెనకబడిపోయిందన్న విమర్శలున్నాయి. ఏఐ రంగంలో గూగుల్, ఓపెన్ ఏఐ నుంచి తీవ్ర పోటీ నెలకొన్న వేళ అమర్ నియామకం ప్రాధాన్యం సంతరించుకొంది. అమర్ ఏఐలో నిష్ణాతుడు. అంతకుముందు గూగుల్‌లో పనిచేశారు. గూగుల్ జనరేటివ్ ఏఐ చాట్‌బాట్ 'జెమిని' రూపకల్పనలో కూడా పాలుపంచుకున్నారు. జూన్‌లో ఆ సంస్థకు రాజీనామా చేశారు. కాగా, అమర్ 2001లో బెంగళూరు యూనివర్సిటీ నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తర్వాత ఐబీఎంలో చేరారు. ఆ తర్వాత అమెరికాలో స్థిరపడ్డారు.

2వేల శ్లోకాలతో దండక్రమ పారాయణం

» 19 ఏళ్ల యువ వేదమూర్తికి ప్రధాని అభినందన


మహేశ్ రేఖే

న్యూఢిల్లీ, డిసెంబరు 2: శుక్ల యజుర్వేదంలోని 2,000 శ్లోకాలను 50 రోజుల్లో నిరంతరంగా పఠనం చేసి దండక్రమ పారాయణం పూర్తిచేసిన ఓ యువ వేద పండితుడిని ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ అద్భుతమైన ఘనత సాధించిన యువకుడు మహారాష్ట్రకు చెందిన వేదమూర్తి దేవవ్రత మహేశ్ రేఖే (19). పటిష్ఠమైన ధ్వని నియమాలు, పఠన పద్ధతులు కలిగిన ఈ దండక్రమ పారాయణాన్ని వేద పఠనంలో అత్యున్నతమైనదిగా భావిస్తారు. అంతటి గొప్ప పారాయణాన్ని మహేశ్ కాశీలోని వల్లభరామ్ శాలిగ్రామ్ సంగ్వేద్ విద్యాలయంలో అక్టోబరు 2 నుంచి నవంబరు 30 వరకు పూర్తిచేశారు. ఈ యువ పండితుడికి సహకారం అందించిన శృంగేరి మఠం ఎక్స్‌లో ఒక పోస్ట్ చేస్తూ, దాదాపు 200 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఇంతటి స్వచ్ఛతతో ఈ పారాయణ పఠనం పూర్తి కావడం అరుదైన విషయం అని పేర్కొంది. ఈ అసాధారణమైన ఘనత కాశీ నగరంలో జరగడం తనకు సంతోషాన్ని ఇచ్చిందని మోదీ తెలిపారు.

చైనాలో కండోమ్స్‌పై 13% పన్ను

బీజింగ్, డిసెంబరు 2: రోజురోజుకి పడిపోతున్న జననాల సంఖ్య దేశ ఆర్థిక ప్రగతికి ముప్పుగా మారడంతో చైనా దిద్దుబాటు చర్యలకు సిద్ధమైంది. దేశ జనాభాను పెంచుకోవడమే లక్ష్యంగా కండోమ్‌లపై 13 శాతం పన్ను విధించింది. కండోమ్‌లతోపాటు గర్భనిరోధానికి వినియోగించే మందులు, పరికరాలపై కూడా పన్నులు విధించింది. ఒకరికి ఒకే బిడ్డ అనే నిబంధనను 1993లో అమలులోకి తెచ్చిన చైనా జనాభా నియంత్రణను ప్రోత్సహించింది. కానీ ఇప్పుడు జనాభాను పెంచుకునేందుకు గాను కండోమ్‌లు, గర్భనిరోధకాలపై పన్నుల భారం మోపింది. అదే సమయంలో చైల్డ్ కేర్ సర్వీసులు, వృద్ధుల సంరక్షణ కేంద్రాలు, వికలాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలపై పన్ను మినహాయింపులు ప్రకటించింది.

5, 10 ఏళ్లలో అణు యుద్ధం జరగొచ్చు: మస్క్

న్యూఢిల్లీ, డిసెంబరు 2: ప్రపంచానికి వణుకు పుట్టించే విషయం ఒకటి అపర కుబేరుడు ఎలాన్ మస్క్ చెప్పారు. వచ్చే 5, 10 ఏళ్లలో అణు యుద్ధం జరగవచ్చన్నారు. అయితే ఆ యుద్ధం ఎలా ప్రారంభమవుతుంది, ఎవరి మధ్య జరుగుతుంది అనేది మాత్రం వెల్లడించలేదు. తనకు చెందిన ఎక్స్‌లో ఓ పోస్టుకు సమాధానం ఇస్తూ మస్క్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఎక్స్‌లో హంటర్ యాష్ అనే వ్యక్తి యుద్ధాలపై తన అభిప్రాయం వెల్లడించారు. "ప్రధాన శక్తుల మధ్య యుద్ధాలను, యుద్ధ ముప్పును అణ్వాయుధాలు నిరోధిస్తాయని నమ్మడం వల్ల ప్రపంచ దేశాలపై బాగా పనిచేయాలనే ఒత్తిడి ఉండటం లేదు" అని హంటర్ తన పోస్టులో పేర్కొన్నారు. దీనికి వెంటనే మస్క్.. యుద్ధం అనివార్యమని సమాధానం ఇచ్చారు.

సూసైడ్ బాంబర్‌తో విమానాన్ని పేల్చేస్తాం

» కువైట్ నుంచి శంషాబాద్ వస్తున్న విమానానికి బెదిరింపు

శంషాబాద్ రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కువైట్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న 6ఈ ఇండిగో 1234 విమానాన్ని సూసైడ్ బాంబర్‌తో పేల్చేస్తామని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మంగళవారం ఉదయం 5.25గంటలకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన భద్రత, ఎయిర్‌లైన్స్ అధికారులు విమానాన్ని ముంబైకి దారి మళ్లించారు. ముంబై విమానాశ్రయంలో డాగ్, బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎలాంటి బాంబు దొరకలేదు. దీంతో, విమానాన్ని ముంబయి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పంపించారు. మరోవైపు శంషాబాద్ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే 8విమాన సర్వీసులు మంగళవారం వాతావరణం అనుకూలించకపోవడం లేదా విమాన సిబ్బంది కొరత వల్ల రద్దయ్యాయి.

జాతీయ రహదారులపై భద్రతా హెచ్చరికలు

» జియో వినియోగదారులకు జారీ..ఎన్‌హెచ్ఏఐ ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబరు 2: దేశంలో జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి భద్రతాపరమైన హెచ్చరికలు జారీ చేసేందుకు రిలయన్స్ జియోతో ఎన్‌హెచ్ఏఐ ఒప్పందం కుదుర్చుకుంది. జియో వినియోగదారులు జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలు, పశువులు సంచరించే ప్రాంతాలు, మంచు అధికంగా కురిసే ప్రదేశాలకు లేదా అత్యవసరంగా దారి మళ్లించిన ప్రదేశాలకు దగ్గరవుతున్నప్పుడు ముందుగానే హెచ్చరికలు జారీ అవుతాయి. తద్వారా జాతీయ రహదారులపై వారు వేగాన్ని తగ్గించుకుని తగు జాగ్రత్తలు తీసుకుని ప్రయాణించే అవకాశం ఉంటుంది. మెసేజ్, వాట్సాప్, అత్యవసర కాల్స్ ద్వారా ఈ సందేశాలను జారీ చేస్తారు. జియో వినియోగదారులు జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నా లేదా వాటికి దగ్గరగా ఉన్నా.. వారు ప్రమాదాలు జరిగే ప్రదేశాలకు చేరక ముందే ఆటోమెటిక్ వ్యవస్థ ద్వారా హెచ్చరికలు జారీ అవుతాయి.

ప్రతిష్టంభనకు తెర

(మొదటి పేజీ తరువాయి)



కొనసాగింది. ఈ క్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా నేతృత్వంలో బిజినెస్ అడ్వయిజరీ కమిటీ(బీఏసీ) సమావేశం జరిగింది. భేటీ ముగిసిన అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు పెట్టారు. ఎన్నికల సంస్కరణలపై డిసెంబరు 9న చర్చించనున్నట్లు ఆయన ఆ పోస్టులో తెలిపారు. "డిసెంబర్ 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవంపై.. డిసెంబర్ 9వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చించాలని నిర్ణయించాం" అని వివరించారు. ఎన్నికల సంస్కరణలపై అవసరమైతే రెండో రోజూ చర్చించేందుకు అధికారపక్షం అంగీకరించిందని కాంగ్రెస్ చీఫ్ విప్ కె.సురేష్ మీడియాకు తెలిపారు. బీఏసీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రెండోరోజూ వాయిదాల పర్వం కొనసాగింది. ఎస్ఐఆర్ అంశం ఉభయ సభలనూ కుదిపేసింది. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుబడుతూ మంగళవారం సైతం విపక్షాలు ఆందోళనను కొనసాగించాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా.. జార్జియన్ పార్లమెంట్ అధ్యక్షులు షల్వా పాపువాష్విలీ నేతృత్వంలోని జార్జియా పార్లమెంట్ బృందానికి స్వాగతం తెలిపారు. ఇంతలోనే.. ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షం పట్టుబట్టడంతో కేవలం 16 నిమిషాల్లోనే సభను మధ్యాహ్నం 12 గంటల వరకూ వాయిదా వేశారు. మళ్లీ సభ ప్రారంభం కాగానే.. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ సహా ఇతర విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఎస్ఐఆర్‌పై చర్చించాల్సిందేనని డిమాండ్ చేశారు. విపక్షాలు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. రాజ్యసభలోనూ ఎస్ఐఆర్‌పై చర్చించాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టాయి. తొలుత రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ జార్జియా బృందానికి స్వాగతం పలికారు. అనంతరం జీరో అవర్‌ను ప్రారంభించారు. వెంటనే ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్ సహా ఇతర అంశాలపై చర్చకు పట్టుబట్టారు. వెల్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. విపక్షాల నినాదాలతో సభను వాయిదా వేశారు.

విపక్షాల ఆందోళన


ఎస్ఐఆర్‌పై చర్చించాలనే డిమాండ్‌తో మంగళవారం సైతం విపక్షాలు ఆందోళనను కొనసాగించాయి. ఉదయం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు మకర ద్వారం ముందు నిరసన తెలిపాయి. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ, లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతోపాటు ప్రియాంక గాంధీ, కనిమొళి, టీఆర్ బాలు, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు సహా ఇతర సభ్యులు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు, 'స్టాప్ ఎస్ఐఆర్ - స్టాప్ ఓట్ చోరీ' అని రాసి ఉన్న భారీ బ్యానర్ పట్టుకుని నినాదాలు చేశారు.

సభ వెలుపలా 'సర్' సెగలు

పనికిమాలిన వాడా.. అంటూ రిజిజుపై రేణుకా చౌదరి ఫైర్

న్యూఢిల్లీ, డిసెంబరు 2 : 'సర్' అంశంపై పార్లమెంటు లోపలే కాకుండా, వెలుపల కూడా రాజకీయ వాతావరణం వేడెక్కిపోతోంది. 'నువ్వో పనికిమాలిన వాడివి...' అంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజును ఉద్దేశించి సీనియర్ కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. "నువ్వొక పనికిమాలిన వాడివి. సభను నిర్వహించడం మీకు చేతకావడం లేదు. దానికి మేమేం చేయగలం? సమస్యలపై సభలో మేం మాట్లాడాలా? వద్దా? మేం ఎస్ 'సర్, నో 'సర్' అని మాత్రమే అనాలా?" అంటూ రిజిజుపై రేణుక ధ్వజమెత్తారు. అంతకుముందు లోక్‌సభలో రిజిజు మాట్లాడుతూ... 'ప్రతి అంశం కూడా ముఖ్యమైనదే. కానీ, దానినే ఒక ఆయుధంగా చేసుకుని సభా కార్యకలాపాలను స్తంభింపజేయడం సరి కాదు" అని ఆయన సర్‌ను ఉద్దేశించి అన్నారు. మరోవైపు, "మన సైన్యం దయనీయ స్థితిలో ఉంది. ప్రభుత్వ ఒత్తిడిని తీవ్రస్థాయిలో ఎదుర్కొంటోంది." అంటూ రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలు కూడా దుమారం రేపాయి. ఓ వార్తా సంస్థతో రేణుకా చౌదరి మాట్లాడుతూ... "ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలంటూ తమపై ఒత్తిళ్లు వస్తున్నాయని ఆర్మీ అధికారులు స్వయంగా బయటకు వచ్చి మాట్లాడటం గతంలో ఎన్నడూ లేదు" అని ఆమె అన్నారు. రేణుకాచౌదరి ఓ వీధికుక్కను పార్లమెంటు ప్రాంగణంలోకి తీసుకురావడంపై జరుగుతున్న వివాదంపై రాహుల్‌గాంధీ స్పందించారు. "కుక్కలను పార్లమెంటు ప్రాంగణంలోకి అనుమతించరు. కానీ, సభలోకి మాత్రం రానిస్తారు" అంటూ వ్యాఖ్యానించారు.

లోకం తీరు



'సేవా తీర్థ్'లో పీఎంవో

(మొదటి పేజీ తరువాయి)

రూపకల్పన కేంద్రంగా 'సేవా తీర్థ్' ఉంటుందని తెలిపారు. పరిపాలనాపరమైన ఆలోచన 'సత్తా(అధికారం)' నుంచి 'సేవ'కు మారుతోందన్నారు. అలాగే రాష్ట్ర గవర్నర్ నివాసం 'రాజ్‌భవన్' పేరును కూడా 'లోక్ భవన్'గా మార్చారు. ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు ఉన్న రహదారిని గతంలో రాజ్‌పథ్‌గా పిలిచేవారు. దానిని కూడా ఇటీవల 'కర్తవ్య పథ్'గా మార్చారు. 2016లో ప్రధాని అధికార నివాసం పేరును లోక్‌కల్యాణ్ మార్గ్‌గా, కేబినెట్ సచివాలయాన్ని 'కర్తవ్య భవన్'గా మార్చు చేసిన సంగతి తెలిసిందే. బ్రిటిష్‌కాలం నాటి వలస వాసనలను పూర్తిగా తొలగించే ఉద్దేశంతో కొత్త నిర్మాణాలు, పేర్ల మార్పువంటివి మోదీ ప్రభుత్వం చేపట్టింది. సెంట్రల్ విస్టా పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలన్నిటినీ కొత్త 'ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్'కు మారుస్తున్నారు. ఇందులో పీఎంవోతో పాటు కేబినెట్ సచివాలయం, జాతీయ భద్రతా మండలి సచివాలయం, విదేశీ అతిథులతో అత్యున్నత స్థాయి చర్చలు జరిగే 'ఇండియా హౌస్' కూడా ఉంటాయి. ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్-1లో కొత్తగా మూడు భవనాలు నిర్మిస్తున్నారు. అందులో వాయుభవన్ సమీపాన నిర్మించిన 'సేవాతీర్థ్-1'లో పీఎంవో పనిచేస్తుంది. ఇప్పటికే అక్కడ కార్యకలాపాలు మొదలయ్యాయి. సేవాతీర్థ్-2లో కేంద్ర కేబినెట్ సచివాలయం ఆగస్టు నుంచే పనిచేస్తోంది. సేవాతీర్థ్-3లో జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటుంది. ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్-3లో ప్రధానమంత్రి నివాస సముదాయం రానుంది. 'ఈ మార్పులు లోతైన సైద్ధాంతిక పరివర్తనకు నిదర్శనం. అధికారం కంటే బాధ్యతను, స్థాయి కంటే సేవకు భారత ప్రజాస్వామ్యం ఎంపిక చేసుకుంటోంది. పేర్పు మార్చడం అంటే మైండ్‌సెట్ కూడా మారినట్లు. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలు పౌరులకే ప్రథమ ప్రాధాన్యమిస్తూ.. సేవ, కర్తవ్యాల భాషను మాట్లాడుతున్నాయి' అని అధికారులు పేర్కొన్నారు.

సంచార్ సాథీ యాప్ తప్పనిసరి కాదు

» వద్దనుకుంటే ఫోన్ నుంచి డిలీట్ చేసుకోవచ్చు: సింధియా

న్యూఢిల్లీ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌బిల్ట్‌గా అందించాలన్న ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఈ యాప్ తప్పనిసరి ఏమీ కాదని కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రకటించారు. ప్రజలకు సైబర్ దాడులు, ఫోన్ల అపహరణ నుంచి భద్రత కల్పించేందుకే ఈ యాప్‌ను అన్ని మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా అందించాలని ఫోన్ల తయారీ కంపెనీలకు ఆదేశాలిచ్చినట్లు వెల్లడించారు. పార్లమెంటు బయట మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ యాప్ ద్వారా ప్రజలపై ప్రభుత్వం నిఘా పెట్టాలని చూస్తోందన్న ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టారు. 'ప్రతి మొబైల్ వినియోగదారుడి వద్దకు సంచార్ సాథీ యాప్‌ను చేర్చటం మా విధి. ఒకవేళ మీరు దీనిని డిలీట్ చేయాలనుకుంటే చేసుకోవచ్చు. ఫోన్‌లో ఉన్నా దీనిని మీరు వాడొద్దని నిర్ణయించుకుంటే, యాప్‌లో రిజిస్టర్ కావాల్సిన అవసరం లేదు. అప్పుడు ఈ యాప్ ఫోన్‌లో ఉన్నా పనిచేయదు. ఈ యాప్ ద్వారా ఎలాంటి గూఢచర్యంగానీ, ఫోన్‌కాల్స్‌పై నిఘాగానీ ఉండదు. వినియోగదారుల భద్రత కోసమే ఈ యాప్‌ను తీసుకొచ్చాం' అని సింధియా స్పష్టంచేశారు. సంచార్‌సాథీ యాప్‌తో ప్రజల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి నష్టం ఉండదని మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

ప్రజలపై నిఘా కోసమే ఈ యాప్: కాంగ్రెస్

బీజేపీ పాలనలో దేశం నిఘా నీడలోకి వెళ్లిపోయిందని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రజలపై గూఢచర్యం నిర్వహించేందుకే కేంద్రం సంచార్ సాథీ యాప్‌ను తీసుకొచ్చిందని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఆరోపించారు. దేశాన్ని నిరంకుశత్వం గుప్పిట్లోకి తీసుకొనేందుకు జరుగుతున్న మరో ప్రయత్నమే ఈ యాప్‌ను తప్పనిసరి చేయటమని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. 'ప్రజలపై నిఘా, గూఢచర్యం, నియంత్రణకు బీజేపీ పాలన హాల్‌మార్క్‌గా మారింది' అని మండిపడ్డారు. మోదీ పాలనలో దేశం నిఘా రాజ్యం అయ్యిందని కాంగ్రెస్ కార్యదర్శి రణ్‌దీప్ సుర్జేవాలా ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిదానిని తప్పనిసరి చేయటం సమస్యలు సృష్టిస్తుందని కాంగ్రెస్ ఎంపీ శశీథరూర్ వ్యాఖ్యానించారు. కాగా, ఈ అంశంపై తాను పార్లమెంటులోనే మాట్లాడుతానని రాహుల్‌గాంధీ తెలిపారు. ఈ యాప్‌తో వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు.

మతం మారితే ఎస్సీ హోదా కుదరదు!

అది రాజ్యాంగాన్ని మోసం చేయటమే

» అలహాబాద్ హైకోర్టు స్పష్టీకరణ

ప్రయాగ్‌రాజ్, డిసెంబరు 2: ఇతర మతాల్లోకి మారిన తర్వాత కూడా ఎస్సీ హోదాను ఉపయోగించుకోవటం రాజ్యాంగాన్నే మోసం చేయటమని ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు సంబంధిత 'రాజ్యాంగ నిబంధన, 1950'ని ప్రస్తావించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాలకు చెందినవారు కాకుండా ఇతర మతాల వారిని ఎస్సీ వర్గానికి చెందినవారిగా గుర్తించటం సాధ్యం కాదని ఆ నిబంధన స్పష్టం చేస్తోందని తెలిపింది. సూసాయ్, కేపీ మను, సీ సెల్వరాజ్ కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉదహరిస్తూ.. మతాంతీకరణ తర్వాత కూడా ఎస్సీ హోదాను ఉపయోగించుకోవటం రిజర్వేషన్ భావనకే విరుద్ధమని పేర్కొంది. కులపరమైన వివక్ష క్రైస్తవంతోపాటు పలు ఇతర మతాల్లో లేదని తెలిపింది. ఈ నేపథ్యంలో ఎస్సీ హోదాను పేర్కొంటూ హిందూ, బౌద్ధ, సిక్కుయేతర మతాలను పాటిస్తున్న వారి వివరాలను సేకరించాలని, వారు ఎస్సీ గుర్తింపును వాడుకోకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాంఘిక, మైనారిటీ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. 4 నెలల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

మతాంతీకరణ అభియోగాలపై విచారణ

మహరాజ్‌గంజ్ జిల్లాకు చెందిన జితేంద్ర సహానీ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. హిందూ దేవతల మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, మతాంతీకరణను ప్రోత్సహిస్తున్నారంటూ తన మీద తప్పుడు అభియోగాలు నమోదయ్యాయని, వాటిని కొట్టేయాలని కోరుతూ జితేంద్ర సహానీ పిటిషన్‌లో అభ్యర్థించారు. దీనిపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌గిరి మంగళవారం విచారణ జరిపారు. తన మీద నమోదైన అభియోగాలు అవాస్తవమని, అధికారుల అనుమతి తీసుకున్న తర్వాతే తాను ప్రార్థనా సమావేశాలు నిర్వహిస్తున్నానని జితేంద్ర సహానీ పేర్కొన్నారు. కాగా విచారణ సందర్భంగా సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన జడ్జి.. జితేంద్ర సహానీ పుట్టుకతో హిందూ మతానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, తర్వాత క్రైస్తవంలోకి మారారని, మతాధికారి (ప్రీస్ట్)గా పని చేస్తున్నారని గుర్తించారు. కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో మాత్రం ఆయన తనను తాను హిందువుగా పేర్కొనటాన్ని ప్రశ్నించారు. జితేంద్ర సహానీ సమర్పించిన వివరాలను పరిశీలించి, ఆయన మతానికి సంబంధించిన వివరాల్లో తప్పులుంటే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.


రోహింగ్యాలకు ఎర్ర తివాచీ పరవాలా?

» వాళ్లను పంపిస్తే మీకేంటి ఇబ్బంది?..హెబియస్‌కార్పస్ పిటిషన్లపై సుప్రీం

న్యూఢిల్లీ, డిసెంబరు 2: భారత పౌరులు తీవ్ర పేదరికంతో కొట్టుమిట్టాడుతుంటే దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన రోహింగ్యాలకు ఎర్ర తివాచీ పరచి స్వాగతం పలకాలా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అసలు దేశంలో వారి చట్టపరమైన హోదా ఏమిటని నిలదీసింది. పోలీసుల అదుపులో కొంతమంది రోహింగ్యాలు కనబడకుండా పోయారని, వారిని న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని కోరుతూ మానవ హక్కుల కార్యకర్త రీటా మన్‌చందన దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్లపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ముందుకు మంగళవారం ఈ పిటిషన్ వచ్చింది. గత మే నెలలో ఢిల్లీ పోలీసులు కొంతమంది రోహింగ్యాలను అదుపులోకి తీసుకున్నారని, వారి జాడ లేకుండా పోయిందని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించారు. దానికి సీజేఐ స్పందిస్తూ, "ఉత్తరాది సరిహద్దుల్లో పరిస్థితి బాగోలేదు. అక్రమంగా చొరబడతావు. చట్టబద్ధమైన హోదా లేదు. ఎర్రతివాచీతో స్వాగతం పలికి నీకు అన్ని సౌకర్యాలు కల్పించాలా? వాళ్లను వెనక్కి పంపిస్తే ఏంటి ఇబ్బంది?" అని పిటిషనర్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించారు. 'సొరంగం తవ్వుకుని మరీ వచ్చి నీ గడ్డ మీద నిలుచున్నా కాబట్టి నీ చట్టం వర్తించాలి. తిండి పెట్టాలి. నీడనివ్వాలి. నా పిల్లలకు చదువునివ్వాలి' అంటే సాధ్యమా? చట్టాన్ని ఎంతవరకు ఇలా సాగదీయగలం? అని నిలదీశారు. రోహింగ్యాలను నిబంధనల ప్రకారమే డీపోర్ట్ చేయాలని 2020లో ఇచ్చిన సుప్రీంకోర్టు ఆదేశం ఉందని పిటిషనర్ ప్రస్తావించారు. "మన దేశంలోనూ నిరు పేదలున్నారు. వాళ్లు మన పౌరులు. ఈ శ్రద్ధ ఏదో వాళ్ల మీద చూపించవచ్చు కదా?" అని సీజేఐ బదులిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, పిటిషనర్లకు కనిపించకుండా పోయిన రోహింగ్యాలతో ఎలాంటి సంబంధం లేదని, వాళ్లకు హెబియస్ కార్పస్ పిటిషన్ వేసే అధికారం లేదని చెప్పారు. ఈ ఏడాది జూలై 31న సుప్రీంకోర్టు రోహింగ్యాలకు సంబంధించిన పలు పిటిషన్లను విచారిస్తూ, వాళ్లు శరణార్థులా? అక్రమ వలసదారులా? తేల్చాల్సి ఉందని వ్యాఖ్యానించింది. అది తేలితే మిగతావన్నీ వాటికవే పరిష్కారం అవుతాయని చెప్పింది. ఇదే విషయాన్ని సీజేఐ మంగళవారం గుర్తు చేశారు.

అధిష్ఠానం చెబితే డీకే సీఎం అవుతారు!

» హైకమాండ్ ఆదేశాలు శిరసావహిస్తాం: సిద్దరామయ్య


శివకుమార్ ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ చేస్తున్న సిద్దరామయ్య

బెంగళూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): అధిష్ఠానం చెబితే డీకే సీఎం అవుతారని కర్ణాటక సీఎం సిద్దరామయ్య అన్నారు. శివకుమార్‌తో తనకు ఎలాంటి విబేధాలు లేవని, తామిద్దరం అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నామని.. భవిష్యత్‌లోనూ తమ బంధం ఇలాగే కొనసాగుతుందని స్పష్టంచేశారు. నాయకత్వం విషయంలో తామిద్దరం అధిష్ఠానం ఆదేశాలను శిరసా వహిస్తామని వెల్లడించారు. కర్ణాటక కాంగ్రెస్‌లో గందరగోళానికి ముగింపు పలికే దిశగా బెంగళూరు సదాశివ నగర్‌లోని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ నివాసంలో ఏర్పాటుచేసిన అల్పాహార విందుకు మంగళవారం ఆయన హాజరయ్యారు. అయితే, సిద్దరామయ్య విధాన సౌధ వద్ద ఎమ్మెల్యేలు గోపాలకృష్ణ, ఉదయ్‌తో సరదాగా మాట్లాడుతూ.. రాజకీయాలు శాశ్వతం కాదన్నారు. 'ఏదైనా జరగనీ.. ఆలోచించి బుర్ర పాడుచేసుకునే పరిస్థితిలో లేను' అని చెప్పారు.

మోదీతో భేటీలో దిగుమతుల పెంపుపై చర్చిస్తా: పుతిన్

మాస్కో: భారత పర్యటనలో తాను ప్రధాని మోదీతో.. ఇండియా నుంచి దిగుమతులను పెంచడంపై చర్చిస్తానని పుతిన్ తెలిపారు. గడిచిన మూడేళ్లలో భారత్, చైనా దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణం గణనీయంగా పెరిగిందని ఆయన వెల్లడించారు. ఆ రెండు దేశాలతో పాటు.. తమ కీలక భాగస్వాములందరితో ఆర్థిక బంధం బలోపేతం చేసుకోవాలని మాస్కో భావిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. అదే సమయంలో.. పాశ్చాత్య దేశాల ప్రభుత్వాలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా.. యూరప్ దేశాలు దౌత్యనీతిని పూర్తిగా వదిలిపెట్టేశాయని ఆయన దుయ్యబట్టారు. "యూరప్ యుద్ధం చేయాలనుకుంటే అందుకు మేం సిద్ధం. యూరోపియన్లకు శాంతియుత ఎజెండా లేదు. వారు యుద్ధం వైపే ఉన్నారు" అని పుతిన్ మండిపడ్డారు. తమ ఏకచత్రాధిపత్యాన్ని ఉపయోగించి ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకొస్తున్న కొన్ని దేశాల వల్ల ప్రపంచం అశాంతిని ఎదుర్కొంటోందన్నారు.

భారత్-రష్యా చర్చల ఎజెండాలో ఎస్‌యు-57!


» క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పెస్కోవ్ స్పష్టీకరణ

» రేపు, ఎల్లుండి భారత్‌లో పర్యటించనున్న పుతిన్

న్యూఢిల్లీ, మాస్కో, డిసెంబరు 2: రష్యా అధ్యక్షుడు పుతిన్ గురు, శుక్రవారాల్లో భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో.. ఇరు దేశాల మధ్య జరిగే ద్వైపాక్షిక చర్చల ఎజెండాలో ఎస్-400, ఎస్‌యు-57 స్టెల్త్ యుద్ధవిమానాల డీల్స్ తప్పకుండా ఉంటాయని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ స్పష్టం చేశారు. అయితే, ఈ అంశంలో న్యాయమైన పోటీ జరగట్లేదనే అర్థం వచ్చేలా ఆయన నర్మగర్భవ్యాఖ్యలు చేశారు. "ఎస్‌యు-57 యుద్ధవిమానం ప్రపంచంలోనే అత్యుత్తమమైనది. ఇది అతిశయోక్తి కాదు. పుతిన్ భారత పర్యటనలో ఈ అంశం కూడా ఎజెండాలో ఉంటుంది. ఈ రంగంలో మాకు పోటీదారులు చాలామంది ఉన్నారు కాబట్టి వివరాలపై చర్చ వద్దు. న్యాయమైన పోటీ అంటూ జరిగితే మాతో ఎవరూ పోటీ పడలేరు" అని ఆయన వ్యాఖానించారు. భారత్-రష్యా సంబంధాలపై అమెరికా ప్రభావం ఉండకూడదన్న అర్థం వచ్చేలా.. "ద్వైపాక్షిక సంబంధాలపై బయటి ఒత్తిళ్ల జోక్యం ఉండకూడద"ని కూడా వ్యాఖ్యానించారు. "మనం మన బంధం భద్రంగా ఉండేలా చూసుకోవాలి. పరస్పర ప్రయోజనాలను చేకూర్చే మన వాణిజ్యబంధాన్ని కూడా సురక్షితంగా ఉంచుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పంద చర్చలు తుది దశలో ఉన్నందున.. ఆ డీల్ కుదిరాకే రష్యాతో ఎస్‌యు-57 ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్ భావిస్తోంది. పుతిన్ పర్యటన సందర్భంగా ఎస్‌యు-57కు సంబంధించి చర్చ జరగొచ్చుగానీ.. ఒప్పందం ఉండకపోవచ్చని, పెస్కోవ్ వ్యాఖ్యలు దీన్నే సూచిస్తున్నాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

జైలులో నాకేమైనా జరిగితే మునీర్‌దే బాధ్యత

» ఇమ్రాన్ ఖాన్ ఆరోపణ



లాహోర్, డిసెంబరు 2: అవినీతి కేసులో రావల్పిండిలోని అడియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్న పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ (73)తో భేటీ అయ్యేందుకు ఎట్టకేలకు ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖానుమ్‌కు అధికారులు అనుమతి ఇచ్చారు. ఇమ్రాన్ సోదరితో పాటు, ఇమ్రాన్ నెలకొల్పిన పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్‌సాఫ్ (పీటీఐ) పార్టీ నాయకులు కొందరికి ములాఖత్ అవకాశాన్ని కల్పించారు. అనంతరం ఆయన పేరున పీటీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై ఆ ప్రకటనలో ఇమ్రాన్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. మునీర్ మానసిక స్థితి బాగులేదని, తనకు ఏమి జరిగినా అతడే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆరోపించారు. తన దుస్థితిని వివరిస్తూ.. గత పది రోజులుగా తనను ఒంటరిగా గదిలో నిర్బంధించారని తెలిపారు. అయిదు రోజులుగా కరెంటు కూడా తీసేసి చీకటిలో ఉంచారని, సూర్యకాంతి కూడా సోకడం లేదని పేర్కొన్నారు. మంచినీరు, మందులు ఇవ్వడం లేదని చెప్పారు. ఇస్తున్న ఆహారం అనుమానాస్పదంగా ఉందని ఆరోపించారు. జైలులో మరణశిక్ష పడ్డ ఖైదీకి ఇస్తున్న సౌకర్యాలనే తనకు కల్పిస్తున్నారని తెలిపారు. బోనులో ఉంచారని, జంతువుకన్నా హీనంగా చూస్తున్నారని వాపోయారు. "నన్ను ఎన్ని రకాలుగా వేధించాలో సైన్యం అన్నీ చేసింది. ఇంక ప్రాణాలు తీయడమే మిగిలి ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఉజ్మా మాట్లాడుతూ ఇమ్రాన్ ప్రాణాలతో ఉన్నారని, కానీ అధికారులు మానసికంగా వేధిస్తున్నారని చెప్పారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నట్టు కనిపిస్తున్నారని చెప్పారు.

పాపం పసివాడు

- మూగ బాలుడిపై 20 వీధి కుక్కల దాడి
- అరవలేక.. తప్పించుకోలేక నరకం
- కొరికి పీక్కుతిన్న శునకాలు
- తీవ్ర గాయాలతో ఆస్పత్రిపాలైన బాలుడు
- హయత్‌నగర్‌లో ఘటన

హయత్‌నగర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నోరు తెరిచి అమ్మ అని కూడా పిలవలేని మూగవాడైన ఓ ఎనిమిదేళ్ల బాలుడిపై ఒకటి, రెండు కాదు ఏకంగా 20 వీధి కుక్కలు ఒకేసారి దాడి చేశాయి. సాయం కోసం కేకలు కూడా వేయలేని నిస్సహాయుడైన ఆ బాలుడిని చుట్టుముట్టిన కుక్కలు.. పిల్లాడి చెవి, కాళ్లు, పిక్కలు, తల, పొట్ట.. ఎక్కడ దొరికితే అక్కడ ఇష్టమొచ్చినట్టు పీక్కుతిన్నాయి. అదే సమయంలో అటుగా వచ్చిన ఓ వ్యక్తి రాయి విసరడంతో కుక్కలు పరుగు తీయగా.. తీవ్రంగా గాయపడిన ఆ బాలుడు అదృష్టవసాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్‌లోని హయత్‌నగర్ ప్రాంతంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఏపీలోని ఒంగోలుకు చెందిన బెల్లపల్లి తిరుపతి, చంద్రకళ దంపతులు హయత్‌నగర్‌లోని షిర్డినగర్‌లో నివాసం ఉంటున్నారు. తిరుపతి అపార్ట్‌మెంట్‌ల వద్ద వాచ్‌మన్‌గా పని చేస్తుంటాడు. చంద్రకళ కూలీ పనులు చేస్తుంది. తిరుపతి దంపతులకు ప్రేమ్‌చంద్(8) అనే కుమారుడు ఉన్నాడు. ప్రేమ్ చంద్‌కు మాటలు రావు. అయితే, మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ప్రేమ్ చంద్ తమ ఇంటికి సమీపంలోని ఓ కిరాణ దుకాణానికి వెళతుండగా ఓ కుక్కల గుంపు అతడిపై మూకుమ్మడిగా దాడి చేసి ఇష్టమొచ్చినట్టు కొరికేశాయి. శీతాకాలం కావడంతో ప్రేమ్ స్వెటర్ ధరించాడు. ఆ స్వెటర్‌ను కరిచి పట్టుకున్న కుక్కలు బాలుడిని ఈడ్చుకెళ్లాయి. స్వెటర్ లేకుంటే బాలుడి పేగులను కూడా బయటికి లాగేసేవి. మూగ వాడు కావడంతో కేకలు వేయలేక ప్రేమ్ నిస్సహాయంగా పడి ఉండగా.. ఈ దాడిని గమనించిన శ్రీనివాస్ అనే వ్యక్తి రాళ్లు విసిరి కుక్కలను తరిమికొట్టాడు. అయితే, తీవ్రంగా గాయపడిన ప్రేమ్‌చంద్‌ను 108 అంబులెన్స్‌లో హుటాహుటిన హైదరాబాద్‌లోని ఫీవర్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నిలోఫర్ ఆస్పత్రిలో చేర్చారు. బాలుడి చెవుకు వైద్యులు ఇప్పటికే శస్త్రచికిత్స చేశారని, ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారని ప్రేమ్‌చంద్ తల్లిదండ్రులు తెలిపారు. కాగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి వారికి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు.


తీవ్ర గాయాలతో ప్రేమ్‌చంద్

‘వీధి కుక్కల’పై సుప్రీం ఆదేశాలను పాటించాలి

రాష్ట్ర అధికారులకు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని రాష్ట్ర హైకోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జంతు సంతతి నియంత్రణ (ఏబీసీ) విషయంలో సర్వోన్నత న్యాయస్థానం జారీచేసిన మార్గదర్శకాలను పాటించాలని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో వీధి కుక్కలు లేకుండా అధికారులు పూర్తిగా నిర్మూలిస్తున్నారని.. అలా చేయాలని సుప్రీంకోర్టు చెప్పలేదని పేర్కొంటూ జంతు సంరక్షణ, సహాయ సంఘం(ఆస్రా) అధ్యక్షురాలు గౌరీ వందన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. వీధి కుక్కల విషయంలో ఇప్పటికే సుప్రీంకోర్టు చాలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసినందున వాటిని తు.చ. తప్పకుండా పాటించాలని స్పష్టంచేసింది. వీధి కుక్కల తరలింపుపై వివరాలు తెలియజేయడానికి చీఫ్ వెటర్నరీ అధికారి భౌతికంగా లేదా వర్చువల్‌గా హాజరుకావాలని పేర్కొంటూ విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

రైతన్నా.. ముందుకు ‘సాగు’

వ్యవసాయంలో రాష్ట్రం సరికొత్త రికార్డులు.. వరి పంటలో పంజాబ్‌ను దాటేసిన తెలంగాణ

- రెండేళ్లుగా స్థిరంగా వ్యవసాయరంగం అభివృద్ధి
- రైతుల సంక్షేమానికి రూ.లక్ష కోట్లకు పైగా నిధులు



హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సుస్థిర పాలన, రైతులకు లాభం చేకూర్చే విధానాలు, విస్తరణ ఫలితాలతో రాష్ట్రంలో వ్యవసాయం ఏటేటా వర్ధిల్లుతోందని, గత రెండేళ్లలో తెలంగాణ దేశం దృష్టిని ఆకర్షించేలా పంటలసాగులో సరికొత్త రికార్డులు నెలకొల్పిందని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వరిసాగు విస్తీర్ణం, దిగుబడిలో పంజాబ్‌ను దాటేసిందని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విలువలో వ్యవసాయం వాటా 6.7 శాతం పెరిగిందని, ప్రస్తుత ధరల ప్రకారం వ్యవసాయరంగం వాటా గత ఏడాది రూ. 1,00,004 కోట్లు నమోదుకాగా... 2024-25 అంచనాల ప్రకారం రూ. 1,06,708 కోట్లకు చేరిందని పేర్కొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం ‘అగ్రికల్చర్ రైజింగ్’ పేరుతో ప్రకటన వెలువరించింది. సర్కారు అందిస్తున్న ప్రోత్సాహంతో రాష్ట్రంలో పంటల సాగువిస్తీర్ణం పెరిగిందని, రైతులకు ఆర్థిక భద్రత చేకూరిందని ఆ నివేదికలో పేర్కొంది. 2023-24 సీజన్‌లో 209.62 లక్షల ఎకరాల్లో అన్ని పంటలు సాగుచేయగా 296.17 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. 2024-25 సీజన్‌లో సాగువిస్తీర్ణం ఏకంగా 220.77 లక్షల ఎకరాలకు పెరిగింది. దిగుబడి 320.62 లక్షల మెట్రిక్ టన్నులకు చేరినట్లు ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణలో ప్రధాన పంటైన వరి 2023-24లో 118.11 లక్షల ఎకరాల్లో సాగుచేయగా 2024- 25లో 127.03 లక్షల ఎకరాలకు పెరిగిందని, ధాన్యం దిగుబడి 260.88 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి.. ఈ ఏడాది వానాకాలం, యాసంగిలో కలిపి 284.16 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగిందని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రగామిగా నిలిచిందని ప్రభుత్వం పేర్కొంది. పత్తి సాగువిస్తీర్ణం ఇంచుమించుగా రెండేళ్ల ఒకే తీరుగా ఉంది. నిరుటితో పోలిస్తే ఈఏడాది పత్తి ఉత్పత్తి 3.89 లక్షల టన్నులు పెరిగిందని, 26.35 లక్షల టన్నుల నుంచి 30.24 లక్షల టన్నులకు చేరిందని వెల్లడించింది. తొలి రెండేళ్లలోనే ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చింది. రైతుల మేలుకోరే పథకాలకు భారీ బడ్జెట్ కేటాయించింది. తెలంగాణ రైతులను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలనే సంకల్పంతో లక్ష కోట్లకుపైగా ఖర్చుచేసిందని, రూ. 54,280 కోట్లతో వివిధ పథకాలను అమలు చేసిందని, దేశంలోనే వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ నం.1 స్థానాన్ని నిలబెట్టుకున్నదని, 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగుచేయగా గతంలో ఎన్నడూ లేనివిధంగా 153 లక్షల టన్నుల దిగుబడి వచ్చిందని ప్రభుత్వం వెల్లడించింది. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులకు ఒకేసారి రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసిందని, 25 లక్షల (25,35,964) రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసిందని, తొలి ఏడాదిలోనే రూ. 20,616 కోట్ల రుణాలను మాఫీచేసిందని వెల్లడించింది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అమల్లోకి తెచ్చిన వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని నిరాటంకంగా ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తోందని, రైతులకిచ్చే ఉచిత విద్యుత్తుకు ప్రతి ఏడాది దాదాపు రూ. 10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించినట్లు వెల్లడించింది.

గత ప్రభుత్వ హయంలో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ధరణి వెబ్ పోర్టల్ రద్దు చేసి.. రైతులకు తమ భూములపై హక్కులు కల్పించేందుకు భూభారతి చట్టం అమల్లోకి తెచ్చింది. భూభారతి కొత్త పోర్టల్తో భూముల సమస్యలు, వివాదాలు చాలావరకు పరిష్కారమయ్యాయని పేర్కొంది. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు, అధికారులు నేరుగా క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి పరిస్థితులు తెలుసుకునేందుకు రైతునేస్తం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రమంతటా 1,600 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను అమర్చినట్లు వెల్లడించింది. అన్ని మండలాల్లో వ్యవసాయ అధికారులు ఉండేలా టీజీపీఎస్సీ ద్వారా 144 మంది వ్యవసాయ అధికారుల నియామకాలు చేపట్టింది. ఉద్యాన శాఖలో 18 మంది హార్టికల్చర్ ఆఫీసర్లను నియమించినట్లు వెల్లడించింది. ఆయిల్ పామ్ దిగుమతి సుంకం సంబంధించిన సమస్యలు పరిష్కరించటం ద్వారా ఆయిల్ పామ్ రైతులకు టన్నుకు రూ.2వేలు అదనపు లబ్ధి చేకూరే నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ రంగం అభివృద్ధి సలహాలు, సూచనల కోసం కోదండరెడ్డి సారథ్యంలో వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. కాగా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు ప్రత్యేకంగా తెలంగాణ విత్తన చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. మే నెలలోనే ఈ బిల్లు ముసాయిదా తయారీకి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. మెరుగైన విత్తనాలను పండించడం, స్థానికంగా అవసరం మేరకు వాడుకొని, మిగిలిన వాటిని ఎగుమతిచేసే స్థాయికి రైతులు ఎదిగేలా ఈ చట్టం ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెనుకాడలేదని, గత ఏడాది మార్చి, సెప్టెంబరు నెలల్లో వడగండ్లు, వర్షాలతో నష్టపోయిన 9,4462 మంది రైతులకు రూ. 95.39 కోట్ల పరిహారం అందించినట్లు వెల్లడించింది. ఇటీవల మార్చి, ఏప్రిల్లో వచ్చిన భారీ వర్షాలకు నష్టపోయిన 36,449 మంది రైతులకు రూ. 44.19 కోట్ల పరిహారం అందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

ఎక్కువ కొనుగోలు కేంద్రాలు

గత ప్రభుత్వం నిలిపేసిన 16 కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిందని, రైతులు దళారుల చేతిలో మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపడుతోందని, గతంలో కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలు నెలకొల్పిందని, రైతులు నెలలకొద్దీ ఎదురు చూడకుండా డబ్బులను వేగంగా చెల్లించి రికార్డు నెలకొల్పిందని ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత సీజన్లో 8,380 కేంద్రాలు ఏర్పాటుచేసి ఇప్పటికే 38.72 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, ఇప్పటివరకు (డిసెంబరు 2వ తేదీ) రూ. 10,162 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసిందని, రైతులకు రెండు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తున్నట్లు తెలిపింది. రైతులకిచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ. 500 బోనస్ ప్రకటించిందని, రైతులకు మద్దతు ధరకు అదనంగా బోనస్ చెల్లించిందని, దీంతో సన్నరకాల వరిసాగు విస్తీర్ణం పెరిగిందని, సీజన్లో ఇప్పటికే సన్నాలు అమ్మిన రైతులకు రూ.314 కోట్ల బోనస్ చెల్లించినట్లు వెల్లడించింది.

భరోసా పంపిణీలో రికార్డు వేగం

“ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో రైతులకు పంటల పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా పంపిణీలోనూ రికార్డు వేగం నమోదు చేసింది. ఎకరానికి రూ.12 వేల చొప్పున రాష్ట్రంలోని రైతులందరికీ రైతుభరోసా నిధులు పంపిణీ చేసింది. మొత్తం 1,57,51,000 ఎకరాలకు 69,86,548 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నిధులు జమ చేసింది. ఈ ఏడాది వానాకాలం పంటలకు రికార్డు వేగంతో రైతు భరోసా నిధులు పంపిణీ చేసింది. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ. 8,744 కోట్లు జమ చేసింది.” అని ప్రభుత్వం నివేదికలో వెల్లడించింది. “రైతుకు ఆపదొస్తే రైతు కుటుంబాలు ధీమాగా ఉండేలా రైతు బీమాను అమలు చేస్తోంది. రైతులు ఏ కారణంతో మరణించినా రూ. 5 లక్షల బీమా పరిహారం బాధిత కుటుంబానికి అందిస్తోంది. 42.16 లక్షల మంది రైతుల కుటుంబాల పేరిట ప్రభుత్వం జీవిత బీమా కంపెనీకి రైతు బీమా ప్రీమియం చెల్లించింది. గతంలో ఒక్కో రైతుకు రూ. 3,400 చొప్పున చెల్లించిన ప్రీమియంను ప్రభుత్వం ఎల్ఐసీతో సంప్రదింపులుచేసి ఈసారి రూ. 3,225కు తగ్గించింది.” అని వివరించింది.

అన్నను టిప్పర్‌తో తొక్కించి హత్య

(మొదటి పేజీ తరువాయి)


వివరాలు వెల్లడిస్తున్న సీపీ గౌస్ ఆలం

బీమా పాలసీలు చేయించాడు. ఆపై అతడిని టిప్పర్‌తో తొక్కించి దారుణంగా చంపేశాడు. కేసు వివరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం మీడియాకు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి నరేశ్ షేర్ మార్కెట్‌లో రూ.25 లక్షల పెట్టుబడి పెట్టాడు. రెండు టిప్పర్లు కొనుగోలు చేశాడు. పలు వ్యాపారాలు చేసి నష్టపోవడంతో రూ.1.5 కోట్ల అప్పులయ్యాయి. టిప్పర్ల ఈఎంఐ చెల్లించడం కష్టంగా మారింది. దీంతో అతడు ఓ పథకం వేశాడు. ప్రణాళిక ప్రకారం తన అన్న మామిడి వెంకటేశ్(37) పేరుపై రూ.4.14 కోట్ల విలువైన తొమ్మిది బీమా పాలసీలు చేశాడు. వెంకటేశ్ మానసిక పరిస్థితి సరిగా ఉండదు. అతడికి వివాహం కాలేదు. బీమా పాలసీలు చేసిన తర్వాత నరేశ్.. తన స్నేహితుడు నముండ్ల రాకేశ్, టిప్పర్ డ్రైవర్ మునిగాల ప్రదీప్‌లతో వెంకటేశ్‌ను హత్య చేయాలని ఒప్పందం చేసుకున్నాడు. నవంబరు 29న రాత్రి నరేశ్ తన టిప్పర్‌లో మట్టి నింపుకుని రావాలని డ్రైవర్ ప్రదీప్‌కు చెప్పాడు. టిప్పర్ రామడుగు శివారులోకి రాగానే రాత్రి 10:30 గంటలకు ముందస్తు పథకం ప్రకారం వాహనం చెడిపోయినట్లు ప్రదీప్.. నరేశ్‌కు ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే నరేశ్.. వెంకటేశ్‌కు జాకీ ఇచ్చి.. తన అల్లుడు సాయితో స్కూటీపై టిప్పర్ వద్దకు పంపించాడు. ఆ తర్వాత మరో వాహనంపై నరేశ్ తన స్నేహితుడు రాకేశ్‌తో కలిసి వెళ్లాడు. అప్పటికే డ్రైవర్ ప్రదీప్ టిప్పర్‌ను స్టార్ట్ చేసి ఉంచాడు. టైర్ కింద జాకీ పెట్టాలని వెంకటేశ్‌కు నరేశ్ చెప్పాడు. వెంకటేశ్ టైర్ కింద జాకీ పెట్టి తిప్పుతుండగా నరేశ్ టిప్పర్‌ను ముందుకు కదిలించి వెంకటేశ్‌పై నుంచి పోనిచ్చాడు. తీవ్రంగా గాయపడ్డ వెంకటేశ్ అక్కడికక్కడే మరణించాడు. టిప్పర్ డ్రైవర్ ప్రదీప్ నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగిందని, వెంకటేశ్ చనిపోయాడని నరేశ్ తన కుటుంబ సభ్యులకు, పోలీసులకు చెప్పాడు. పోలీసులకు అనుమానం వచ్చి లోతుగా విచారణ చేయగా.. బీమా డబ్బుల కోసమే వెంకటేశ్‌ను హత్య చేశారని తేలింది. ఈ కేసులో నిందితులందరినీ పోలీసులు అరెస్టు చేశారు.

మావోయిస్టు నేత రమేశ్ లొంగుబాటు


మావోయిస్టు రమేశ్

జనగామ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా ఇస్రోజివాడకు చెందిన మావోయిస్టు నేత లోకేటి రమేశ్ అలియాస్ అశోక్ అలియాస్ నరేందర్ అలియాస్ రాజేశ్వర్ మంగళవారం జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఎదుట లొంగిపోయారు. రమేశ్‌పై రూ. 8లక్షల రివార్డు ఉండగా, తక్షణ సాయంగా రూ.25 వేలు అందించారు. లోకేటి రమేశ్ అలియాస్ అశోక్ 2005లో తన సోదరి లావణ్యతో కలిసి సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడు. ఏడాది పాటు సెంట్రల్ కమిటీ సభ్యురాలు పోతుల కల్పన అలియాస్ సుజాత దగ్గర పనిచేసి చైతన్యనాట్య మంచ్(సీఎన్ఎం)కు బదిలీ అయ్యాడు. 2016లో పామేడ్ ఏరియా కమిటీ మెంబర్ లొగొట్టా బొజ్జి అలియాస్ కమలను వివాహం చేసుకున్నాడు. కమల 2023లో అరెస్టై రిమాండ్‌లో ఉంది. రమేశ్ తండ్రి లోకేటి రాజేందర్‌రావు అలియాస్ చందర్ ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వెస్ట్ సబ్‌జోనల్ బ్యూరో సెక్రటరీ పనిచేస్తున్నాడు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని డీసీపీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఎస్టీ వసతి గృహంలో ఫుడ్ పాయిజన్

14 మంది విద్యార్థులకు అస్వస్థత

గద్వాల క్రైం/న్యూటౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లాలోని ఎస్టీ వసతి గృహంలో ఫుడ్ పాయిజన్‌తో 14 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఉదయం అల్పాహారంగా వడ్డించిన ఉప్మా తిన్న విద్యార్థులు.. పాఠశాలకు వెళ్లిన కొద్దిసేపటికే కడుపునొప్పితో ఇబ్బంది పడ్డారు. వెంటనే స్పందించిన సిబ్బంది, వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పురుగులు పడిన ఉప్మా తినడం వల్లే అస్వస్థతకు గురయ్యామంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. కాగా, కొందరు విద్యార్థులు ఉప్మా తినడం లేదని తెలిసి అరటిపండ్లు, బిస్కెట్లు ఇచ్చామని.. పాఠశాలకు వెళ్లిన తర్వాత ఎండలో నిలబడటం వల్లే ఇలా జరిగిందంటూ హాస్టల్ వార్డెన్ పవన్ వివరణ ఇచ్చారు. జిల్లా సంక్షేమాధికారి నుషిత.. ఆస్పత్రికి వచ్చి విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో డిశ్చార్జి చేశామని ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ హేమ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకోవడం ఇటీవలి కాలంలో ఇది మూడోసారి కావడం గమనార్హం.

కొత్త పాలసీతో రూ.870 కోట్ల కిక్కు!

- ఎక్సైజ్ శాఖకు ఓపెనింగ్ సేల్స్ అదుర్స్
- 30న ఆల్ టైమ్ రికార్డు అమ్మకాలు
- ఆ ఒక్క రోజే 350 కోట్ల మద్యం విక్రయాలు

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ (2025-27) ఈ నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభం కాగా.. ఆ పాలసీ అమలుకు రెండు రోజుల ముందు నుంచే అమ్మకాలు రికార్డు స్థాయికి చేరాయి. పాలసీ ప్రారంభంలోనే అనూహ్యంగా పెరిగిన విక్రయాలతో ఎక్సైజ్ శాఖకు రూ.870 కోట్ల ఆదాయం సమకూరింది. కొత్త పాలసీ కింద ఈ నెల 1 నుంచి దుకాణాలు తెరవడానికి అవసరమైన మద్యాన్ని బేవరేజెస్ కార్పొరేషన్ నుంచి వ్యాపారులు డిసెంబరు 29 నుంచే భారీగా కొనుగోలు చేశారు. దీంతో ప్రారంభంలోనే అత్యధిక అమ్మకాలను నమోదు చేశారు. సాధారణంగా రాష్ట్రంలో రోజుకు సగటున రూ.90 కోట్లకు మించని అమ్మకాలు జరిగేవి. కానీ.. కొత్త దుకాణాల ప్రారంభానికి ముందు రెండు రోజులు.. ప్రారంభమయ్యాక రెండు రోజులు కలిపి నాలుగు రోజుల్లోనే ఈ సగటు రెట్టింపునకు పైగా పెరిగింది. నవంబరు 29న రూ.200 కోట్లు, 30న రూ.350 కోట్లు, డిసెంబరు ఒకటిన రూ.170 కోట్లు, 2న రూ.150 కోట్ల చొప్పున మొత్తం విక్రయాలు రూ.870 కోట్లకు చేరింది. ఈ నాలుగు రోజుల్లో సగటున రోజుకు రూ.150 కోట్లకు పైగా అమ్మకాలు నమోదయ్యాయి. ఇంత పెద్దమొత్తంలో మద్యం విక్రయాలు జరగడం ఇదే ప్రథమం అని ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2620 (ఏ4) మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. వాటికి దరఖాస్తులు ఆహ్వానించి.. లాటరీ ద్వారా దుకాణదారులను ఎంపిక చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 98 శాతం మందికి లైసెన్స్‌లను మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ భారీ విక్రయాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆదాయం లభించింది.

డబ్బుల చెల్లింపుల్లో ఆన్‌లైన్ విధానం

వ్యాపారులు దుకాణాలకు అవసరమైన మద్యం కొనుగోళ్లలోనూ ఎక్సైజ్‌శాఖ మార్పులు చేసింది. దుకాణదారులకు మరింత సౌలభ్యంగా ఉండేలా ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తోంది. దుకాణదారు అవసరమైన మద్యం బాటిళ్లను ఎంపిక చేసుకుని.. వాటికి అయ్యే ఖర్చును ఆన్‌లైన్ ద్వారానే చెల్లించేలా సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

ఆప్తమిత్రుని ఆగమనం

ఎంతోకాలానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన ఆప్తమిత్ర దేశంలో అడుగుపెడుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన గతకాలపు మిత్రుడైన నరేంద్రమోదీని పలురీతుల ఇరకాటంలో పెడుతూ, భారతదేశాన్ని ఇబ్బందుల పాల్జేస్తున్న నేపథ్యంలో, రష్యా అధినేత భారత పర్యటనకు ఎంతో ప్రాధాన్యం వచ్చింది. డిసెంబరు 4–5 తేదీల్లో జరగబోయే పుతిన్ పర్యటనకు సంబంధించిన పలు ఆసక్తికర, విశేష కథనాలను మీడియా అందిస్తోంది. ఆయన తినేతిండి, తాగేనీరు, వాడే టాయ్‌లెట్ సహా సర్వమూ రష్యా నుంచే తరలివస్తాయనీ, మలమూత్రాదులు సైతం వెనక్కు తీసుకుపోతారనీ, ఆయన ప్రయాణించే విమానం భద్రమైనదీ, దుర్భేద్యమైనదంటూ మాధ్యమాలు వివరిస్తున్నాయి. ఒక్కడు కాదు, అచ్చం ఆయనలాగే ఉండే అనేకులు కూడా వస్తున్నారన్న కథనాలు సైతం ఎప్పటిలాగానే దర్శనమిస్తున్నాయి. పుతిన్ వైభవాన్నీ, భద్రతనూ అటుంచితే, మన భద్రత, ఉభయదేశాల స్నేహం, వాణిజ్యం ఇత్యాది అంశాల్లో ఉభయదేశాధినేతలూ పలు కీలకమైన ఒప్పందాల మీద సంతకాలు చేయబోతున్నారు.

అమెరికా ఒత్తిడికి లొంగి, రష్యా ముడిచమురు కొనుగోళ్ళను విపరీతంగా తగ్గించేసిన పరిస్థితిలో, ఆర్థికంగా రష్యాను ఆదుకోవాల్సిన అవసరం, బాధ్యత భారత్ మీద ఉన్నాయి. భారీ రక్షణ, ఇంధన ఒప్పందాలతో పాటుగా, రష్యాకు వివిధ మార్గాల్లో చేయూతనివ్వగలిగే కొత్త తరహా అవగాహనలమీద ఉభయదేశాలు దృష్టిపెట్టాయి. రైఫిళ్ళ నుంచి సుఖోయ్ యుద్ధవిమానాలు, క్షిపణి రక్షణవ్యవస్థల వరకూ పలురకాల కొనుగోళ్ళతో పాటు, రష్యా సాయంతో నిర్మితమవుతున్న కూడాంకుళం అణువిద్యుత్ ప్లాంట్ తదుపరిదశలను వేగవంతం చేయడం, ఉపగ్రహనిర్మాణ, నిర్వహణలతో సహా అంతరిక్ష రంగంలో సహకరించుకోవడం వంటివి ఎజెండాలో ఉన్నాయట. ముడిచమురు స్థానాన్ని కొంతమేరకు సహజవాయువుతో భర్తీ చేయడమే కాక, రష్యా ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెంచడం ద్వారా భారత్‌కు ఇంధన భద్రత, రష్యాకు నిలకడైన ఆదాయం అందే ఏర్పాటు జరుగుతోందని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఆగిన భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి నాలుగేళ్ళ తరువాత పుతిన్ వస్తున్నారు. యుద్ధంలో అణ్వాయుధాలు వాడతామంటూ పుతిన్ దూకుడుగా చేసిన వ్యాఖ్యలు భారత్‌ను అప్పట్లో మరింత ఇబ్బందిపెట్టాయి. అయితే, గత ఏడాది అక్టోబర్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రష్యాలోనే జరగడంతో పుతిన్–మోదీ భేటీకి అడ్డులేకపోయింది. దీనికిముందు జూలైలో నరేంద్రమోదీ తన మూడవ పదవీకాలంలో జరిపిన తొట్టతొలి ద్వైపాక్షిక పర్యటనకు రష్యానే ఎంచుకున్నారు. నైబర్‌ఫస్ట్ అన్న గత విధానానికి భిన్నంగా ఆయన మన చిరకాల ఆప్తమిత్రదేశంలో తొలిగా కాలూనారు. అయితే, మోదీ అక్కడ ఉండగానే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని పిల్లల ఆస్పత్రిమీద రష్యా క్షిపణి దాడిచేసింది. ఈ పర్యటనలో పుతిన్‌ను మోదీ కౌగలించుకొని ఆప్తమిత్రుడుగా అభివర్ణించినందుకు జెలెన్‌స్కీ ఆగ్రహించి, ఒక అతిపెద్ద ప్రజాస్వామ్యదేశాధినేత ఓ అత్యంత క్రూరుడైన నేరగాడిని ఆలింగనం చేసుకున్న దృశ్యం అంటూ దానినీ, ధ్వంసమైన చిన్నారుల ఆస్పత్రి చిత్రాన్నీ ట్విటర్‌లో పోస్టుచేశారు. రష్యాతో యుద్ధం మొదలైన తరువాత జెలెన్‌స్కీ భారతదేశాన్ని నేరుగా తప్పుబట్టడం అదే తొలిసారి. అనంతరకాలంలో పలుమార్లు ఇటువంటి సంకటస్థితినీ, పలు రకాల అంతర్జాతీయ ఒత్తిళ్ళనూ ఎదుర్కొంటూనే, రష్యాను సాధ్యమైనంత కాపాడుకొస్తూ, మొత్తానికి ఈ యుద్ధకాలాన్ని భారత్ నెట్టుకురాగలిగింది. యుద్ధం ఆపేందుకు పట్టుదలతో ప్రయత్నిస్తున్న ట్రంప్ భారత్, రష్యాలను తీవ్రంగా ఇక్కట్లపాల్జేస్తున్న తరుణంలో పుతిన్ పర్యటన భారత వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి నిదర్శనమంటున్నారు నిపుణులు.

భారత్–అమెరికా వాణిజ్య చర్చలు కొలిక్కివచ్చాయని, త్వరలోనే ఒప్పందం కుదరబోతోందని వార్తలు వస్తున్నాయి. ట్రంప్ చొరవతో, పుతిన్ పక్షాన తయారైన శాంతి ప్రణాళిక పట్టాలెక్కబోతోందనీ వింటున్నాం. ఇవి రెండూ సవ్యంగా జరిగిపోయిన పక్షంలో, భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం సందర్భంగా తీసుకొనే నిర్ణయాలు, కుదుర్చుకొనే ఒప్పందాల అమలులో అమెరికా వేలుపెట్టే, అడ్డంకులు సృష్టించే అవకాశాలు పెద్దగా ఉండవు. పునాది బలం దిట్టంగా ఉన్న భారత్–రష్యా స్నేహం ఎన్నటికీ చెరగనిది, చెదరనిది. గత ఏడాది జూలైలో మోదీ రాకకు రష్యా ఎంతో సంతోషిస్తూ ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేసే పరిణామంగా దానిని అభివర్ణించింది. అదేవిధంగా, పుతిన్ ప్రస్తుత పర్యటన ఉభయదేశాల సంబంధాలను మరో ఎత్తుకు తీసుకుపోబోతున్న మాట వాస్తవం.

మోదీ సలహా విపక్షాలు పాటిస్తాయా?



■ ఎ. కృష్ణారావు

ఇండియాగేట్

'ఇక్కడ శీతాకాలానిదే విజయం. అధికార సోపానాల మంచు సామ్రాజ్యాలకోసం పోటీపడాలంటే ఇక్కడ రక్తం చల్లపడాలి..' అని ఒక కవి రాసినట్లు బిహార్ ఎన్నికల తర్వాత ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు చాలా స్తబ్దంగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో దేశ రాజధానిని, పొరుగు ప్రదేశాలను గజగజా వణికిస్తున్న చలి గాడ్పులు తీవ్రమవుతున్నాయి. మరోవైపు చలితో పోటీపడుతున్న వాయు కాలుష్యం మరింత దట్టమై ఊపిరితిత్తుల్లోకి దూసుకుపోయి శ్వాసించడాన్ని దుర్భరంగా మారుస్తోంది. కళ్ల ముందు పొగమంచు కమ్ముకుని ఉదయాలూ, సాయంత్రాలూ కారుమబ్బుల మధ్య ప్రయాణిస్తున్నట్లు అనిపించే వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఊపిరి పీల్చడానికి కష్టపడుతూనే కళ్లు మండుతున్నా ఢిల్లీ వాసులు తమ ప్రయాణాలు సాగిస్తున్నారు. 'కాలుష్య నివారణకు మీరేం చేస్తున్నారో చెప్పండి..' అని సుప్రీంకోర్టు కేంద్రంపై మరోసారి మండిపడింది! చాలా మంది మనుషుల మాదిరే సుప్రీంకోర్టుకూ జ్ఞాపకశక్తి తక్కువేనేమో? గత ఏడాది సరిగ్గా ఇవే రోజుల్లో వాయు కాలుష్యం నివారణ విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు గట్టిగా నిలదీసింది. న్యాయమూర్తులు మారుతున్నారు కాని ప్రజలకు న్యాయం మాత్రం గగన కుసుమంగా మారింది సుమా!

ఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాలూ ప్రభుత్వ, ప్రతిపక్షాల తీరుతెన్నుల్లో మార్పేమీ లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది శీతాకాల సమావేశాల్లో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాల సమయం దాదాపు పూర్తిగా స్తంభించిపోయింది. మణిపూర్‌లో అల్లర్లు తదితర అంశాలపై చర్చకు అనుమతించలేదంటూ అప్పటి రాజ్యసభ చైర్మన్ దన్‌ఖడ్‌ను తొలగించేందుకు ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని సైతం ప్రవేశపెట్టాయి. ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని అధికార పక్షం తిరస్కరించింది. అయితే ఆ తర్వాతి రోజుల్లో అదే చైర్మన్‌పై ప్రభుత్వమే విశ్వాసాన్ని కోల్పోయి ఆయనను ఇంటికి పంపిస్తుందని కానీ, ఈ ఏడాది శీతాకాల సమావేశాలు కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతాయని కాని నాడు ఎవరూ ఊహించలేదు. గత ఏడాది హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత సమధికోత్సాహంతో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షాలను పూచికపుల్లల్లా పరిగణించింది. ఈ ఏడాది కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విజయం తర్వాత జరుగుతున్న ఈ శీతాకాల సమావేశాల్లో పాలకపక్షం సహజంగానే విజయోత్సాహంతో ఉన్నది. మరి మరింత బలహీనపడిన ప్రతిపక్షాలను బీజేపీ లెక్కచేస్తుందని మాత్రం ఎవరనుకుంటారు? ఎన్నికల్లో విజయాలు, చట్టసభల్లో సంఖ్యాబలం మాత్రమే ఒక పార్టీ జయాపజయాలకు కొలమానం కదా.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాల తొలిరోజే విపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'బిహార్ ఎన్నికలకు ముందు దేశంలో తమకు అనుకూల వాతావరణాన్ని సృష్టించుకునేందుకు ప్రతిపక్షాలు వర్షాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకున్నాయని, ఇప్పుడు ఓటమి తర్వాత తమ నిరాశా నిస్పృహలను వ్యక్తం చేసేందుకు శీతాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకుంటున్నాయని' ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని, వైఖరిని మార్చుకోవాలని, కావాలంటే తాను అవి తమ పనితీరు మెరుగుపరుచుకునేందుకు వాటికి సలహాలు ఇస్తానని కూడా ఆయన అన్నారు. డ్రామాలు, నినాదాలకు పార్లమెంటు వెలుపల అనేక వేదికలు ఉన్నాయని, పార్లమెంట్‌ను ఎట్టి పరిస్థితులలోను వాటికి వేదికగా చేసుకోకూడదని ఆయన హితవు చెప్పారు.

నిజానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో ఇంటా బయటా అనేక ఒత్తిళ్లను ఎదుర్కొన్న మోదీ సర్కార్‌ను గత వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలు నిర్దాక్షిణ్యంగా నిలదీశాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కూడా అవి గందరగోళం సృష్టించాయి. ప్రతిరోజూ పార్లమెంట్ ఆవరణలోనూ, ఉభయ సభల్లోనూ ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేయడం ద్వారా మోదీ సర్కార్‌ను ఆత్మరక్షణలో పడవేసినట్లు ప్రతిపక్షాలు భావించాయి. కేవలం ఆపరేషన్ సిందూర్‌పై మాత్రమే రెండున్నర రోజులు చర్చించిన ఆ సమావేశాలు అంతకు మించి ఒక్క రోజు కూడా సాగకపోయినప్పటికీ ప్రభుత్వం ఉభయ సభల్లోనూ 15 ముఖ్యమైన బిల్లులను గందరగోళం మధ్యే ఆమోదించుకోగలిగింది.

వర్షాకాల సమావేశాల తర్వాత జరిగిన బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు విజయం సాధించలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమే. ఆపరేషన్ సిందూర్‌ను ఆకస్మికంగా నిలిపి వేయడంపై విపక్షాల విమర్శలను బిహార్ ప్రజలు పట్టించుకోలేదా? పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టారని తీవ్ర రభస చేసిన విపక్షాలను ఓటర్లు ఎందుకు విస్మరించారు? పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలు ప్రజలపై ప్రభావం చూపించడం లేదా? పార్లమెంట్ లోపలే కాదు, బయట కూడా 'సర్'పై విపక్షాలు నిరసన యాత్రలు, సభలు నిర్వహించాయి. అయినా ఎన్నికల ఫలితాలు మాత్రం వారు ఊహించని విధంగా వచ్చాయి.

అయినప్పటికీ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు నుంచే 'సర్'పై విపక్షాలు ఉభయ సభలను స్తంభింపచేయడం మొదలుపెట్టాయి. ఢిల్లీలో ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లపై చర్చ జరగాలని డిమాండ్ చేశాయి పార్లమెంట్ ఆవరణలో సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకతో సహా ప్రతిపక్ష నేతలు అందరూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మోదీ సర్కార్ వీటన్నింటినీ మాత్రం లెక్కచేయకుండా మొదటి రోజునుంచే గందరగోళం మధ్య బిల్లులను ఆమోదింపచేసుకోవడం మొదలుపెట్టింది. చివరకు 'సర్'పై నిర్దిష్టంగా కాకపోయినా స్థూలంగా ఎన్నికల సంస్కరణలపై వచ్చే వారం చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. చర్చించినంత మాత్రాన ఏమి జరుగుతుంది? సవరణ పేరుతో దళితులు, ఓబీసీలు, అణగారిన వర్గాల ఓటర్లను తొలగిస్తున్నారని విపక్ష నేతలు చేసే ఆరోపణలను ప్రభుత్వం అంగీకరిస్తుందా? ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారన్న విపక్షాల విమర్శలకు ప్రభుత్వం ఏ విధంగా ప్రతిస్పందిస్తుంది? ఓటర్ల జాబితా సవరణను వేగవంతం చేయడంతో భయాందోళనలను, పని ఒత్తిళ్లను ఎదుర్కోలేక ఒక్క బెంగాల్‌లోనే నలుగురు బీఎల్‌ఓలతో సహా దాదాపు 39 మంది మరణించారని ప్రతిపక్షాలు చెప్పిన విషయాల్లో వాస్తవాలు ఉన్నాయని కేంద్రం ఏకీభవిస్తుందా?

'సర్'పై చర్చకు ముందు ప్రభుత్వం ఈ నెల 8, 9 తేదీల్లో వందేమాతరం లిఖించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్‌లో చర్చను నిర్వహించడం ఈ శీతాకాల సమావేశాల్లో చెప్పుకోదగ్గ విశేషం. బంకించంద్ర చటర్జీ రచించిన ఈ గీతాన్ని రవీంద్రుడు తొలుత కాంగ్రెస్ సదస్సులో ఆలపించారు. తదాది ఆ గీతం భారత స్వాతంత్ర్య పోరాట చైతన్య గీతమై పల్లవించింది. వందేమాతరం ఆలపించినందుకే నిజాం ప్రభుత్వం పీవీ నరసింహారావుతో సహా పలువురు విద్యార్థులను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బహిష్కరించింది. నిజానికి స్వాతంత్ర్య పోరాటం నిర్వహించిన చరిత్ర తమకు ఉన్నదని చెప్పుకుంటున్న కాంగ్రెస్ వందేమాతరం శతాబ్దిన్నర ఉత్సవాలను తానే ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్లాల్సిన విలువైన సందర్భమిది. కానీ కాంగ్రెస్‌కు దక్కాల్సిన ఘనతను బీజేపీయే ఇప్పుడు దక్కించుకోవడమే కాక జాతీయవాద భావాలను పురికొల్పి తన రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునేందుకు పెద్ద ఎత్తున సంకల్పించింది. పైగా మతశక్తులను బుజ్జగించేందుకు వందేమాతరంలో కొన్ని చరణాలను తొలగించడం ద్వారా దేశ విభజన బీజాలను కాంగ్రెస్ నాటిందని మోదీతో పాటు బీజేపీ నేతలు గుప్పించిన ఆరోపణలు కాంగ్రెస్‌ను మరింత ఆత్మరక్షణలో పడవేశాయి. ఏ చారిత్రక సందర్భంలో తాము అలా చేయవలసి వచ్చిందో, రాజ్యాంగ సభ దాన్ని ఎలా ఆమోదించిందో కాంగ్రెస్ సమర్థంగా సమర్థంగా వివరించలేకపోతున్నదా అన్న భావన కలుగుతోంది. ఇప్పుడు వందేమాతరంపై జరిగే చర్చను కూడా బీజేపీ పార్లమెంట్‌లో తమకే పూర్తిగా అనుకూలంగా, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మార్చేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తుంది. ఇలాంటి విషయాల్లో కాంగ్రెస్‌కు కాలం అనుకూలంగా లేదన్న వాస్తవాన్ని ఆ పార్టీ నేతలు అంగీకరించలేకపోతున్నారు. పార్లమెంట్ సమావేశాల సమయంలోనే డిసెంబర్ 4, 5 తేదీల్లో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌లో రెండు రోజులు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రష్యాతో కీలకమైన సైనిక, వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేయడం మోదీ సర్కార్‌కు మరింత ఆత్మస్థైర్యం కలిగించే విషయం. రష్యాతో సంబంధాలను తగ్గించుకోవాలని అమెరికా తీవ్ర ఒత్తిడి చేస్తున్న సమయంలో ఆ దేశంతో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు భారత్ నిర్ణయించుకోవడం ఒక కీలక పరిణామం, సందేహం లేదు. పుతిన్ పర్యటననూ మోదీ తన ప్రతిష్ఠను పెంచుకునేందుకు ఆయన సద్వినియోగం చేసుకుంటారనడంలో సందేహం లేదు.

ఈ మొత్తం పరిణామాల క్రమంలో కాంగ్రెస్, ప్రతిపక్షాలు తమ భావి కార్యాచరణను ఏ విధంగా నిర్ణయించుకోవాలన్న విషయమై అయోమయంలో ఉన్నాయని చెప్పక తప్పదు. పార్లమెంటులో నినాదాలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేయడం వల్ల సాధించేదేమీ ఉండదు. విపక్షాలను ఉద్దేశించి మోదీ చేసిన వ్యాఖ్యలను సలహాలుగా అవి ఎందుకు పాటించకూడదు? అందులో తప్పేమీలేదు. ప్రతిపక్షాలే కాదు, మన ప్రజాస్వామ్యం సుస్థిరంగా, క్షేమంగా ఉండాలని, ప్రజలు చైతన్యవంతులు కావాలని కోరుకునేవారంతా తమ పోరాట రూపాల్ని మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉన్నదేమో!

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)



AKBAR

> " పార్లమెంటులో నినాదాలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేయడం వల్ల సాధించేదేమీ ఉండదు. తమను ఉద్దేశించి మోదీ చేసిన వ్యాఖ్యలను సలహాలుగా విపక్షాలు ఎందుకు పాటించకూడదు? అందులో తప్పేమున్నది? ప్రతిపక్షాలే కాదు, మన ప్రజాస్వామ్యం సుస్థిరంగా, క్షేమంగా ఉండాలని, ప్రజలు చైతన్యవంతులు కావాలని కోరుకునేవారంతా తమ పోరాట రూపాల్ని మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉన్నది.

ఆ చట్టం... వ్యవసాయానికి ఉరితాడు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన '2025 విత్తన చట్టం' ముసాయిదా కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడం కోసమే. ప్రతిపాదిత చట్టంలో కేంద్ర విత్తన కమిటీకి చైర్మన్ సహా మరో 27 మందిని ఎన్నుకోవాలనీ, షెడ్యూల్ 1 పార్ట్–ఎలో చూపిన నామినేట్ కమిటీలో మెజార్టీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నవారినే నియమిస్తారని వేరే చెప్పనవసరం లేదు. సెక్షన్ 9 ప్రకారం రిజిస్ట్రేషన్, సబ్ కమిటీలు, సెక్షన్ 10 ప్రకారం వేసే రాష్ట్ర విత్తన కమిటీల ఎంపికలో పారదర్శకత ఉండదు. 1966 విత్తన చట్టం, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983 బదులుగా... 2025 విత్తనాల ముసాయిదా బిల్లును మోదీ ప్రభుత్వం విడుదల చేసింది. రానున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును ఆమోదించటానికి ముందు డిసెంబర్ 11వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలను కోరుతూ ఈ ముసాయిదా బిల్లును ప్రకటించింది.

టాటా, బిర్లా, ఐటీసీ లాంటి సంస్థలే కాక విదేశీ కార్పొరేట్ సంస్థలైన 'మోన్‌సాంటో', బేయర్, డుపాంట్, సింజెంటా, కార్గిల్ సంస్థలు విత్తనరంగంపై పూర్తి ఆధిపత్యాన్ని సంపాదించాయి. విత్తన ధరలను ఇష్టారీతిగా పెంచటం, నాణ్యతలేనివి, పాలినేషన్ తక్కువ ఉన్నవి రైతులకు అంటగట్టి లాభాలు పొందుతున్నాయి. వాస్తవానికి విత్తన చట్టం రాజ్యాంగం రీత్యా రాష్ట్ర జాబితాలోనిది. 2017లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని



ఆమోదించకుండా కేంద్రం అడ్డుకున్నది. స్థానికంగా పరిశోధన జరిపిన విత్తనాలే రైతులకు ఉపయోగపడ్డాయి. విదేశీ వాతావరణంలో జరిపిన ప్రయోగాలు ఇక్కడ ఉపయోగపడవు. గతంలో బీటీ విత్తనాల వల్ల రైతులు అనేక విధాలుగా నష్టపోయారు. నాణ్యత లేని విత్తనాలు సరఫరా చేస్తే లైసెన్సులు రద్దు చేయటం, జైలుశిక్షలు విధించటం లాంటి పెనాల్టీలు ఈ ముసాయిదా చట్టంలో లేవు.

రైతుల ప్రయోజనాలకు అనుకూలంగా దేశీయ టెక్నాలజీని వినియోగించి వాతావరణ జోన్లలో ప్రయోగాలు, పరిశోధనలు చేసి రైతులకు అందించే విధంగా విత్తన చట్టాన్ని రూపొందించినప్పుడే రైతులకు మేలు జరుగుతుంది. విత్తన నాణ్యతపైనా, జెర్మినేషన్ పైనా మరింత స్పష్టత కావాలి. రాష్ట్రాల స్థాయిలో నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేసి విత్తన చట్ట ముసాయిదాను రూపొందించటం అవసరం. కార్పొరేట్ సంస్థలు విత్తనాల వ్యాపారం ద్వారా ఏటా వేల కోట్లు రైతుల నుంచి దోచుకుంటున్నాయి. అందుకు అవకాశం లేకుండా రైతులకు రక్షణ కల్పించేలా చట్టంలో మార్పులు చేయాలి.

రైతుల సృజనాత్మక చొరవను పెంచే గ్రామీణ విత్తన కేంద్రాల అభివృద్ధిని పాలకులు గాలికి వదిలేశారు. విత్తనాలను రైతులే సొంతంగా తయారు చేసుకునే హక్కును ప్రోత్సహించకపోగా, వారిపై దొంగ అనే ముద్రలు వేసే స్థితికి వెళ్లారు. భారతదేశ విత్తన సంపదను కాపాడవలసిన అవసరం గురించి ఏనాడో మరిచిపోయారు. విత్తన స్వావలంబనను అందుబాటులోకి తీసుకురావటం, విత్తన సరఫరాలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచటం ద్వారా రైతుల హక్కులను కాపాడే లక్ష్యాన్ని విస్మరించారు. రైతులు తయారు చేసిన విత్తనాలను ఏదో ఒక కంపెనీ కొనుక్కుని తమ బ్రాండ్ వేసుకుని మార్కెట్లో అమ్ముకుని పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నది. పేటెంట్ ఉన్న బ్రాండెడ్ విత్తనాలను మాత్రమే వాడాలనే ప్రమాదకరమైన అంశాన్ని ఈ ముసాయిదా బిల్లులో ప్రతిపాదించారు. ఈ బిల్లు విత్తన దిగుమతులను సరళీకరించి, బడా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టే విధంగా రూపొందించారు. ప్రపంచ విత్తన వెరైటీలను భారతదేశంలోకి విచక్షణారహితంగా అనుమతించి, దేశీయ విత్తనాభివృద్ధికి సమాధి కట్టే విధంగా ఈ బిల్లు ఉన్నది. ముసాయిదా చట్టంలో రూపొందించిన నిబంధనలన్నీ బడా కార్పొరేట్ కంపెనీలు భారతదేశ విత్తన మార్కెట్లో మరింత స్వేచ్ఛగా, దూకుడుగా ముందుకు వెళ్లటానికి ఉపయోగపడతాయి. రైతు ప్రయోజనాలకు, అంతిమంగా మన వ్యవసాయ రంగానికి ఉరితాడును బిగించే విధంగా ఉన్న ఈ విత్తన బిల్లును రైతు సంఘాలు సమైక్యంగా తిప్పికొట్టాలి.

● ముప్పాళ్ళ భార్గవశ్రీ
సీపీఐ ఎంఎల్ నాయకులు

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా

ఎడిట్‌పేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76,
అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70,
జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033.
మెయిల్: editpage@andhrajyothy.com



తొలి జాతీయగీతం @ 1857!

1857 నాటి స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర వహించిన నానా సాహెబ్ ఆంతరంగిక కార్యదర్శి అజీమ్ ఉల్లాఖాన్. అతను వ్యవహారదక్షుడే గాక గొప్ప యుద్ధ వ్యూహకర్త కూడా. 1857 సంగ్రామ కాలంలో అజీమ్ ఉల్లాఖాన్ 'పయామ్–ఎ–ఆజాదీ' పేరుతో ఒక రహస్య పత్రికను నడిపాడు. అందులో అవధి (లక్నో) ప్రాంతానికి చెందిన సమరయోధుడు మౌల్వీ లియాఖత్ ఆలీ రాసిన గేయం ఒకటి ప్రచురితమైంది. మనం జాతీయ గీత రచయితలుగా ప్రముఖంగా చెప్పుకునే బంకించంద్ర, మహమ్మద్ ఇక్బాల్, రవీంద్రనాథ్ టాగోర్, గురజాడ, సుబ్రహ్మణ్య భారతి తదితరులు రాసిన గీతాలన్నిటికంటే ముందుగానే మౌల్వీ లియాఖత్ ఆలీ ఈ గీతాన్ని రాశారు కాబట్టి దీనినే తొట్టతొలి జాతీయ గీతం అనుకోవచ్చు. గుంటూరువాసి సయ్యద్ నశీర్ అహ్మద్ రాసిన 'స్వాతంత్ర్య సంగ్రామంలో ముస్లిం యోధులు' పుస్తకంలో ఈ ఉర్దూ గేయాన్ని తెలుగు అక్షరాలలో ప్రచురించారు. నేడు జాతీయ గీతాలపై చర్చ నేపథ్యంలో ఈ గీతం తెలుగులో....

హిందుస్థాను మన దేశం –
దీనికి మనమే వారసులం
పవిత్రమైనది మా దేశం –
స్వర్గం కంటే మహాప్రియం
సమస్త సంపద మాదేలే–హిందుస్థాను మనదేలే!

దీని వైభవం దీని ప్రాభవం
వెలుగులు చిమ్మును జగమంతా
అతి ప్రాచీనం ఎంతో ధాటి
దీనికి లేదుర ఇలలో సాటి!
హిందుస్థాను మన దేశం–దీనికి మనమే వారసులం!

గంగా యమునలు పారు నిండుగా
మా నేలల్లో బంగారు పండగ
దిగువన పరుచుకు మైదానాలు
దిగ్గున ఎగసే సంద్రపుటలలు
మంచు నిండినా ఎత్తు కొండలు
కావలి దండిగ, మాకు అండగా!
హిందుస్థాను మన దేశం–దీనికి మనమే వారసులం!

దూరం నుండి వచ్చిన దుష్టులు
చేసిరి కంతిరి మాయ చేష్టలు
ప్రియాతి ప్రియమవు దేశాన్నంత
దోచివేసిరి రెండు చేతులా!
హిందుస్థాను మన దేశం–దీనికి మనమే వారసులం!

అమరవీరులు విసిరిన సవాలు
దేశవాసులు వినరండి
బానిస సంకెలు తెంచండి
నిప్పుల వానై కురవండి!
హిందుస్థాను మన దేశం–దీనికి మనమే వారసులం!

హిందూ, ముస్లిం, సిక్కులందరం
ప్రియాతి ప్రియమవు సోదరులం
అదిగదిగో మన స్వతంత్ర జెండా
చేస్తాం సలాము గుండెల నిండా!
చేస్తాం సలాము గుండెల నిండా!

ఉర్దూ మూలం:
మౌల్వీ లియాఖత్ అలీ
తెలుగు అనువాదం: **దివికుమార్**

వికలాంగుల ప్రతిభను గౌరవించాలి!

కొన్నిసార్లు శరీర లోపాలను చూసి మనుషులను తక్కువగా అంచనా వేస్తాం. కానీ చరిత్ర చెబుతుంది– ప్రపంచాన్ని మార్చిన మహానుభావుల్లో ఎంతమంది వికలాంగులు ఉన్నారో. ఆ లోపం వారికి అడ్డంకి కాలేదు. వారు ముందుకు సాగడంలో అత్యంత అడ్డంకి శారీరక లోపం కాదు, సమాజపు దృక్కోణమే. అంగవైకల్యం శరీరంలో ఉండాలి గాని, మనసులో కాదు. మనసులో ధైర్యం ఉన్న వారికి ప్రపంచం కూడా నమస్కారం చేస్తుంది.



వికలాంగులు ఏ పని చేయలేరని కాదు, చేయనివ్వకపోవడం మనం చేస్తున్న పెద్ద తప్పు. అవకాశం ఇచ్చే చేయి, ప్రోత్సహించే మాట, అంగీకరించే మనసు– ఇవే వారికి నిజమైన ఆసరాలు. ప్రేమ, ఆదరణ, గౌరవం– ఇవి ఎడతెగని మానవ హక్కులు. వికలాంగులకు ఇవి దయ కాదు, వారి హక్కులు. ప్రభుత్వం ఇటీవల వికలాంగులకు కల్పిస్తున్న రాయితీలు, పింఛన్లు, విద్యా సదుపాయాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, వైద్య పరికరాలు వంటి పథకాలు ఎంతో అభినందనీయం. కానీ పథకాలు పెరగడం సరిపోదు, వాటి చేరువ పెరగాలి. గ్రామాల దాకా, ప్రతి వ్యక్తికీ అవి చేరాలి.

వికలాంగుల విద్య మనకు ఒక గొప్ప బాధ్యత. పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతులు, సహాయక ఉపాధ్యాయులు, ప్రత్యేక వనరులు అవసరం. చదువుతో వారు సమర్థులవుతారు, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఉద్యోగావకాశాలు వికలాంగులను ఆధారపడే స్థితి నుంచి ఆత్మగౌరవం దిశగా తీసుకెళ్తాయి. వారి కోసం రూపొందించే ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, ప్రయాణ సదుపాయాలు వికలాంగులకు సౌకర్యం కలిగించే విధంగా ఉండాలి. ఒక ర్యాంప్ వారు నడవడానికి కాదు, వారి గౌరవం కోసం నిర్మించాలి. వికలాంగులపై కనికరం చూపడం కాదు, మనతో వారిని సమానంగా చూడడం నేర్చుకోవాలి. వారు సమాజానికి ఒక ఆస్తి. వారిలో ప్రతిభను కనుగొనడానికి మనకు మంచి సంకల్పం కావాలి. మానవత్వం అనేది మాటల్లో కాదు, అండగా నిలిచే చిన్న చిన్న పనుల్లో ఉంటుంది.

డిసెంబర్ 3ను ఒక ఉత్సవంలా జరపడం కాదు, ఒక ప్రమాణంలా స్వీకరించాలి. మనం ఎక్కడ ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా, ఒక వికలాంగుడికి సహాయం చేయడానికి ముందుండాలి. వికలాంగుల ఆనందం మన ఆనందంగా భావించే రోజు వచ్చినప్పుడు, అదే నిజమైన వికలాంగుల దినోత్సవం.

– తరిగోపుల నారాయణస్వామి

(నేడు ప్రపంచ వికలాంగుల దినోత్సవం)

రహదారి భద్రత.. చేరుకోలేనంత దూరమా?

రహదారులపై మృత్యు విలయం కొనసాగుతూనే ఉంది. తెలుగు రాష్ట్రాల్లో వరుస బస్సు ప్రమాదాలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. కర్నూలు దుర్ఘటన మరువకముందే చేవెళ్ల వద్ద జరిగిన మరో ప్రమాదం, ఆ తర్వాత పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న అయిదు బస్సు ప్రమాదాలు– ఇది కేవలం దురదృష్టకర ఘటనల పరంపర కాదు; ఇది వ్యవస్థాపరమైన లోపాలకు, నిర్లక్ష్యానికి అద్దం పడుతున్న విషాదం.



కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఈ ఏడాది విడుదల చేసిన నివేదిక ప్రకారం 2023లో దేశ వ్యాప్తంగా 4.80 లక్షల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, వాటిలో 1.72 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. 4.62 లక్షల మంది గాయపడ్డారు. గత అయిదేళ్లలో ప్రమాదాల సంఖ్య 10శాతం పెరగడం చూస్తే రహదారి భద్రత గాల్లో దీపమైందని స్పష్టంగా తెలుస్తోంది. జాతీయ, రాష్ట్ర హైవేలపైనే దాదాపు 60 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారులపై మృత్యుఘోష పరంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా 8, 9 స్థానాల్లో ఉన్నాయి. బాధితుల్లో ఎక్కువమంది మధ్యతరగతి, పేద ప్రజలే. సంపాదించే వయసులోని వ్యక్తులను బలి తీసుకుంటున్న ప్రమాదాలు– అనేక కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా ఛిద్రం చేస్తున్నాయి. తాజాగా తమిళనాడులోని శివగంగ జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం పదిమందిని బలితీసుకోవడంతోపాటు ఎంతో మందిని క్షతగాత్రులుగా మార్చింది.

మన తెలుగు రాష్ట్రాల్లో ఇటీవలి కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు కేవలం యాదృచ్ఛిక ఘటనలు కాదు. రహదారి మౌలిక వసతుల లోపాలు, అతివేగం, ఓవర్ లోడింగ్, డ్రైవర్లకు శిక్షణ లోపం, పథకాల ప్రభావం... ఇవన్నీ కలిసి భద్రతను తుంచేస్తున్నాయి. అధికారుల లెక్కల ప్రకారం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగమే. అంతేకాదు, రహదారి రూపకల్పనలో లోపాలు, తప్పుడు ప్రాజెక్టు నివేదికలు, ఇంజనీరింగ్ వైఫల్యాలు, నిర్లక్ష్య పర్యవేక్షణ.. ఇవే నిజమైన హంతకులు. హైవేల బ్లాక్‌స్పాట్లను సరిదిద్దడంలో యంత్రాంగం విఫలమైందని ఇటీవలే పార్లమెంటరీ కమిటీ తేల్చింది.

ఏఐ, సెన్సార్లు, బ్రీత్ ఎనలైజర్లు, స్పీడ్ కెమెరాలు, డివైడర్లు, ఫ్లై ఓవర్లు... అన్నీ మనకు ఉన్నాయి. కానీ మన నగరాలు ఇంకా ప్రమాదాల గుట్టలే! టోక్యో, షాంఘై వంటి అధిక జనసాంద్రత నగరాలు భద్రతతో ఉన్నాయంటే.. అది మౌలిక వసతులు, చట్టపరమైన క్రమశిక్షణ ఫలితం. మన దగ్గర మాత్రం లైసెన్సుల జారీ అవకతవకలు, మద్యం దుకాణాలు హైవే పక్కనే, అశిక్షిత డ్రైవర్లు, ఇరుకు రోడ్లు.. ఇవన్నీ రోడ్డు ప్రమాదానికి కారణాలే.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాదిలో ఇప్పటివరకు 3,000కు పైగా మరణాలు నమోదయ్యాయి. విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో అతివేగం 373 ప్రాణాలను బలితీసుకుంది. తెలంగాణలోనూ అదే పరిస్థితి! ఎన్‌హెచ్–65, ఎన్‌హెచ్–44, ఎన్‌హెచ్–163 వంటి జాతీయ రహదారులపై అత్యధిక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మహిళల ఉచిత ప్రయాణ పథకాలు 'మహాలక్ష్మి', 'స్త్రీ శక్తి' సమాజానికి ఆశీర్వాదమే. కానీ బస్సుల సంఖ్య పెంచకుండా రద్దీ పెరగడం డ్రైవర్లపై ఒత్తిడిని పెంచుతోంది.

ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కోవాలి. డ్రైవర్లకు శిక్షణనివ్వాలి. నియమిత శిక్షణా కార్యక్రమాలు, లైసెన్స్ ప్రక్రియలో పారదర్శకత ఉండేలా చూసుకోవాలి. అతివేగ నియంత్రణకు స్పీడ్ కెమెరాలు, భారీ జరిమానాలు, ట్రాఫిక్ మానిటరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ప్రమాదకర రోడ్ల విస్తరణ, సైనేజ్, లైటింగ్, బారియర్లు ఏర్పాటు చేయాలి. మహాలక్ష్మి, స్త్రీ శక్తి వంటి పథకాల కోసం కొత్త బస్సులు సమకూర్చాలి. మీడియా, విద్యా సంస్థల ద్వారా ప్రజల్లో భద్రతా చైతన్యం పెంచాలి.

■ ముద్దం నరసింహస్వామి

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
బుధవారం • 3 డిసెంబరు 2025



సినీ నటి సమంతకు పెళ్లయిపోయింది. ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు రాజ్ నిడిమోరును ఆమె వివాహం చేసుకున్నారు. పెళ్లిలో సమంత ఎర్రని చీర ధరించి బంగారు ఆభరణాలు పెట్టుకుని, పూల కొప్పుతో అందంగా మెరిసిపోయారు. సింపుల్ మేకప్, చేతులకు ఎర్రగా పండిన గోరింటాకు ఆమె అందాన్ని మరింత పెంచాయి. ముఖ్యంగా ఆమె ఎడమచేతి వేలికి ఉన్న పెళ్లి ఉంగరం అందరి దృష్టినీ ప్రత్యేకంగా ఆకర్షించింది.

ఆ వేడుకలో ఆకర్షణలివే



అందమైన చీర

ఎర్రని బనారస్ పట్టుచీరను సంప్రదాయ పద్ధతిలో కట్టుకుని ఆకర్షణీయంగా కనిపించారు సమంత. చీర బార్డర్ మొత్తం గోల్డ్ జరీ వర్క్, సీక్విన్ వర్క్, జర్దోసి వర్క్‌లతో నిండి ఉంది. చీర అంతటా జరీ పూల మోటిఫ్‌లు ప్రత్యేకంగా కనిపించాయి. చీర కొంగు కూడా జరీ దారాల ఎంబ్రాయిడరీ వర్క్‌తో విభిన్నంగా టెంపుల్ డిజైన్‌ను తలపించేలా ఉంది. ఈ చీర మీద సమంత ధరించిన ఫుల్ స్లీవ్ రెడ్ కలర్ బ్లౌజ్ చక్కగా మ్యాచ్ అయ్యింది. నెక్ లైన్ మీద, చేతుల అంచులకు చేసిన జరీ ఎంబ్రాయిడరీ వర్క్, అద్దాల వర్క్‌లు కలిసి రిచ్‌లుక్ నిచ్చాయి. రాజ్ నిడిమోరు కూడా తెల్లని కుర్తా, పైజమా, గోధుమ రంగు నెహ్రూ జాకెట్‌తో హుందాగా కనిపించారు.

పెళ్లి ఉంగరం ప్రత్యేకమైనదే...

గత రెండు రోజులుగా సమంత పెళ్లి ఉంగరం ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆ ఉంగరంలో ఉన్నది వజ్రమా? క్రిస్టలా? దాని ధర ఎంత? ఆ మోడల్ ప్రత్యేకత ఏంటి? అంటూ నెట్టింట్లో తెగ వెతికేస్తున్నారు అమ్మాయిలు. సమంత పెళ్లి ఉంగరం.. పొడవాటి షడ్భుజి (హెక్సాగోనల్) ఆకృతిలో పారదర్శకంగా మెరుస్తూ కనిపించింది. దీనికి స్పష్టమైన కోణీయ ముఖాలు ఉన్నాయి. ప్రముఖ జ్యువెలరీ డిజైనర్ అభిలాష భండారి చెప్పిన వివరాల ప్రకారం ఇది వజ్రపుటుంగరం. దీన్ని పోర్ట్రెయిట్ కట్‌తో ప్రత్యేకంగా రూపొందించారు. దీని ఉపరితలం పెద్దగా పలుచగా ఉంటుంది. చూడడానికి ఓ పెద్ద రాంబస్ మధ్యలో మరో చిన్న రాంబస్ ఉన్నట్లు కనిపిస్తుంది. ఉంగరం మధ్యలో ఉన్న పోర్ట్రెయిట్ కట్ డైమండ్ దాదాపు రెండు క్యారెట్ల బరువుంటుంది. దీని చుట్టూ ఎనిమిది సన్నని పోర్ట్రెయిట్ కట్ వజ్రాల రేకులను పొందికగా



కూర్చారు. ఈ ఉంగరం మీద కాంతి పడినప్పుడు తళతళ మెరుస్తూ తెల్లగా కాంతులీనుతుంది. విలక్షణమైన ఈ పోర్ట్రెయిట్ కట్‌కు చారిత్రక నేపథ్యం కూడా ఉంది. మొఘలుల కాలంలో వజ్రాన్ని సన్నని పలకల మాదిరి కట్ చేసేవారు. అరుదైన పెయింటింగ్‌లు, రాజుల తైలవర్ణ చిత్రాలను భద్రపరచేందుకు వాటి మీద ఈ తరహా డైమండ్ కట్ ప్లేట్‌ను పెట్టి ఉంచేవారు. అద్దంలా మెరుస్తూ పారదర్శకంగా ఉండే ఈ ప్లేట్‌లో నుంచి పెయింటింగ్‌లు, చిత్రాలు స్పష్టంగా కనిపించేవి. ఈ డైమండ్ పలకలతో పలుచని ఉంగరాలను కూడా తయారుచేసేవారు. షాజహాన్ భార్య ముంతాజ్ ఇలాంటి ఉంగరాలను అమితంగా ఇష్టపడేవారు. ఈ టెక్నికల్ కట్ ఆధారంగానే సమంత పెళ్లి ఉంగరాన్ని థియోడోరోస్ జ్యువెలరీ బ్రాండ్ ప్రత్యేకంగా కస్టమైజ్ చేసింది. దీని ధర సుమారు 50 లక్షల వరకు ఉండవచ్చని అంచనా! బలం, తేజస్సు, వ్యక్తిత్వం, స్పష్టత, నిబద్ధత, ప్రేమ, విశ్వాసం, నిజాయితీలకు ప్రతీకగా నిలుస్తుందీ ఉంగరం.

అలంకరణ

సమంత తన పొడవైన శిరోజాలను కొప్పులా చుట్టి దాని చుట్టూ మల్లెమాల పెట్టుకున్నారు. ముఖానికి సింపుల్ మేకప్ మాత్రమే వేసుకున్నారు. మెడలో గుండ్రని పెద్ద బంగారు చోకర్, చెవులకు జుంకాలు, బంగారు గాజులు, వేళ్లకు బంగారు ఉంగరాలు పెట్టుకుని చిరునవ్వుతో ఆహ్లాదంగా కనిపించారు సమంత. భూత శుద్ధి పద్ధతిలో వివాహం జరిగింది కాబట్టి ఆన వాయితీ ప్రకారం సమంత మెడలో నల్ల పూసల గొలుసుకు దేవీ మాత పెండెంట్ కనిపించింది.

బహుమతులు

వివాహానికి హాజరైన అతిథులకు అరుదైన బహుమతులను అందించారు. వీటిలో... సద్గురువు సందేశం, ఈషా పూలతో తయారుచేసిన అగరుబత్తులు, ఇండియాలో తయారైన చాక్లెట్ బార్లు, సమంతకు ఇష్టమైన సీక్రెట్ ఆల్కెమిస్ట్ బ్రాండ్ పెర్ఫ్యూమ్ తదితరాలు ఉన్నాయి.

సంకల్పం



అభినయం... అద్భుతం. నాట్యం సమ్మోహనం. కోవెలలో దీపంలా... సుప్రభాత సేవలా... దేవతలను నాట్యాభినయంతో అర్చిస్తోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు శిథిల ఆలయాల జీర్ణోద్ధరణకు పూనుకొని... సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వాలను కదిలించేందుకు ప్రయత్నిస్తోంది. 'టెంపుల్ డ్యాన్స్'ను నెలకొల్పి... కూచిపూడి వైభవాన్ని దేశవిదేశాల్లో ఘనంగా చాటుతోంది. ప్రత్యేక ప్రదర్శనలతో నిధులు సేకరించి... ప్రకృతి విపత్తు బాధితులకు అండగా నిలుస్తున్న నాట్య మయూరి... 24 ఏళ్ల **కాట్రగడ్డ హిమాన్సీ చౌదరి**ని 'నవ్య' పలుకరించింది.

కోవెలలో దీపంలా


"మా అమ్మ శ్రీలక్ష్మికి ఒక కల... నన్ను కూచిపూడి నర్తకిగా చూడాలని. తన అభీష్టాన్ని గ్రహించి నేను నాట్యం నేర్చుకోవాలని అనుకున్నాను. ఇంటర్ చదివే రోజుల్లో కూచిపూడి శిక్షణలో చేరాను. తరువాత మద్రాస్ ఆర్కిటెక్చర్ కళాశాలలో సీటు వచ్చింది. అయితే అప్పటికే కూచిపూడితో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. దాంతో సీటు వదులుకుని, మా స్వస్థలం వరంగల్‌లోనే బీటెక్ చదవాలని నిర్ణయించుకున్నాను. ఇంజనీరింగ్‌తో పాటు నాట్యాన్ని కూడా కొనసాగించాను. పోటీల్లో పాల్గొన్నాను. పలు ప్రదర్శనలు కూడా ఇచ్చాను. ఈ క్రమంలోనే అమెరికాలో జరిగే 'తానా, ఆటా' సభల్లో కూచిపూడి ప్రదర్శించాను. ఆహూతులు, ప్రముఖుల నుంచి ఎన్నో ప్రశంసలు అందాయి. రానురాను కూచిపూడితో నాకు విడదీయరాని అనుబంధం ఏర్పడింది. నా జీవితంలో ఒక భాగం అయిపోయింది.

రాష్ట్రపతి ప్రశంసలు...

మహారాష్ట్ర ఖజురహోలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక నృత్య పోటీల్లో నాకు ఎన్నో బహుమతులు వచ్చాయి. మహాకుంభమేళా, గంగా ఉత్సవాలతో పాటు చిదంబరం, అయోధ్య తదితర ప్రముఖ ఆలయాల్లో ప్రదర్శనలు ఇచ్చాను. ముఖ్యంగా రెండేళ్ల కిందట జరిగిన రిపబ్లిక్ పరేడ్ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధాని సమక్షంలో నర్తించడం, ప్రముఖుల ప్రశంసలు అందుకోవడం మరిచిపోలేని అనుభవం.

శిథిల ఆలయాల జీర్ణోద్ధరణకు...

ప్రదర్శనలు, పోటీల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లే క్రమంలో పురాతన ఆలయాలు నన్ను ఆకర్షించాయి. శిథిలావస్థలో ఉన్న వాటిని చూసినప్పుడు బాధనిపించింది. చారిత్రక ప్రాధాన్యం గల వాటిని పునరుద్ధరించేందుకు నా వంతు ప్రయత్నం చేయాలని అనుకున్నాను. అందుకు కూచిపూడి నాట్యాన్ని ఒక సాధనంగా మలచుకున్నాను. తద్వారా ప్రజలు, ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం నాది. దాని కోసం 'టెంపుల్ డ్యాన్స్' పేరిట ఒక సంస్థను నెలకొల్పాను. దాని ద్వారా కశ్మీర్ నుంచి



కన్యాకుమారి వరకు దేశంలోని శిథిల ఆలయాల జీర్ణోద్ధరణకు సంకల్పించాను. ఎక్కడెక్కడ ఇలాంటి ఆలయాలు ఉన్నాయో తెలుసుకోవడానికి, వాటి వివరాలు పొందుపరచడానికి ఒక వెబ్‌సైట్ కూడా ప్రారంభించాను. కొందరు కళాకారులతో కలిసి ఈ మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టాను.

భావితరాలకు అందించేందుకు...

మా కార్యక్రమంలో భాగంగా మా దృష్టికి వచ్చిన దేవాలయాలకు వెళతాం. ఆ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తాం. ఆధ్యాత్మికత మిళితమైన గీతాలతో కూచిపూడి నాట్య ప్రదర్శన ఇస్తాం. దానిపై ఒక డాక్యుమెంటరీ రూపొందించి, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పిస్తాం. దీనివల్ల రెండు ప్రయోజనాలు. ఒకటి ఆలయ ప్రాశస్త్యం, ప్రాముఖ్యత దేశమంతటికీ తెలుస్తుంది. ప్రభుత్వాల దృష్టిని ఆకర్షిస్తుంది. తద్వారా మరమ్మతులు జరిగి, పూర్వ వైభవం సంతరించుకొంటుందనేది మా ఆలోచన. మా ఈ ప్రయత్నంవల్ల ఇప్పటికే కొన్ని ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలు పునఃప్రారంభమయ్యాయి. ఏదిఏమైనా మన ఘనమైన వారసత్వ సంపదను భావితరాలకు అందించడమే ధ్యేయంగా పెట్టుకున్నాం.

విశ్వమోహతి అకాడమీ...

నా జీవితం కళకు అంకితం. నాట్యంతో సమాజంలో మార్పు తేవచ్చనేది నా నమ్మకం. అందుకే నా నాట్య, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు ఒక వేదిక ఉండాలనుకున్నాను. దాని కోసం వరంగల్‌లో 'విశ్వమోహతి అకాడమీ' నెలకొల్పాను. ఈ అకాడమీ ద్వారా కూచిపూడి నేర్పిస్తున్నాను. ప్రస్తుతం 130 మంది మా అకాడమీలో నాట్యం అభ్యసిస్తున్నారు. నా ఆశయాలకు అనుగుణంగా, సామాజిక బాధ్యతగా వారిని కూడా సేవా మార్గం వైపు నడిపిస్తున్నాను.

బాధితులకు అండగా...

ప్రస్తుతం నేను న్యాయశాస్త్రం అభ్యసిస్తున్నాను. చదువు, నాట్యం, శిథిల ఆలయాల జీర్ణోద్ధరణ సంకల్పం... ఇవన్నీ చేయగలుగుతున్నానంటే అందుకు మా అమ్మ శ్రీలక్ష్మీ, నాన్న శ్రీనివాసరావు సహకారం, ప్రోత్సాహంవల్లే సాధ్యమవుతోంది. బాల్యం నుంచి నేను ఏది అడిగినా వారు కాదనలేదు. అయితే నా ప్రదర్శనలు ఆలయాలకే పరిమితం కాలేదు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. వారి కోసం ఆయా ప్రాంతాల్లో నాట్య ప్రదర్శనలు ఇచ్చి, నిధులు సేకరిస్తాను. ఆ సొమ్మును బాధితులకు అందచేస్తాను."

• ఎస్.మల్లిఖార్జునరావు, నందిగామ

పిల్లల పెంపకానికి పుస్తకమా?

పిల్లలను పెంచడం కత్తిమీద సాములాంటిది. అయితే ఈ తరంలో చాలామందికి పిల్లలను ఎలా పెంచాలో తెలియదు. పిల్లల పెంపకంలో ఏమైనా సమస్యలు వస్తే ఒకప్పుడు అమ్మనో, అమ్మమ్మనో అడిగేవారు. ప్రస్తుతం ఉద్యోగాలు, ఇతరత్రా కారణాలతో కుటుంబానికి దూరంగా ఉంటుండంతో ఆ వెసులుబాటు లేకుండా పోయింది. దీంతో ఇప్పుడు ఏ సమస్య వచ్చినా వెంటనే తమ ఫోన్లలో ఇన్‌స్టాగ్రామ్‌ను తెరుస్తున్నారు. ఇప్పుడిది కొత్త పేరెంటింగ్ పుస్తకంగా మారిపోయింది. పిల్లలకు



ఏం పెట్టాలి? రాత్రంతా నిద్రపోవాలంటే ఏం చేయాలి? వంటి ప్రతి ప్రశ్నకు ఇక్కడ సమాధానం దొరకడమే ఇందుకు కారణం. మానసిక నిపుణులు మాత్రం దీనితో ఏకీభవించడం లేదు. ఇది ఆకర్షణీయంగా, సులభంగా కనిపిస్తుంది కానీ, ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయమైన ఆహార పదార్థాలతో కూడిన ప్లేట్‌ను చూసినప్పుడు, తమ పిల్లలకు అలాంటి దానిని అందించలేకపోతున్నామన్న అపరాధ భావానికి తల్లిదండ్రులు గురవుతారని అంటున్నారు. నిజమైన పేరెంటింగ్ అనేది కొంత కష్టంగా ఉంటుందని, ఇన్‌స్టాగ్రామ్ పేరెంటింగ్ దీనికి పూర్తి విరుద్ధంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

విశ్వాసం కోల్పోయే ప్రమాదం

ప్రతి చిన్న విషయానికి ఆన్‌లైన్‌లో సలహాల కోసం వెతకడం వల్ల తల్లిదండ్రులు తమపై తమకుండే విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతి రోజు ఇంట్లో ఐదు రకాల ఆహార పదార్థాలను సిద్ధం చేయకపోతే తాము మంచి తల్లిదండ్రులం కాదేమోనని భావించడం, ఇతరులతో పోలికలు వంటివి వారిని అపరాధ భావంలోకి నెట్టేస్తాయని అంటున్నారు. నిజానికి పిల్లలకు ఇన్‌స్టాగ్రామ్ తల్లిదండ్రులు అవసరం లేదని, వారికి అందుబాటులో ఉండి, తమ అవసరాలకు వెంటనే స్పందించేవారు మాత్రమే కావాలని చెబుతున్నారు. ఇంకా చెప్పాలంటే పిల్లలకు వారి సహజ సిద్ధమైన ఎదుగుదలకు తోడ్పడటమే నిజమైన పేరెంటింగ్ అని అంటున్నారు.

బొమ్మలు సర్దేద్దాం రండి..!

ఇంట్లో పిల్లలు బొమ్మలతో ఆడుకునే క్రమంలో వాటిని ఇల్లంతా చిందరవందరగా పడేస్తుంటారు. తరువాత వాటిని సర్దడం పెద్ద పని అయిపోతుంది. దీనివల్ల ఇంటి అందం పాడవుతుంది. అలాకాకుండా ఆడుకున్న తరువాత బొమ్మలను చక్కగా ఎలా సర్దాలో తెలుసుకుందాం.

- పిల్లలు ఆడుకోవడానికి ఇంట్లో ఒక చోటును కేటాయించాలి. అలా కుదరని పక్షంలో హాల్ లేదా పడకగదిలో ఓ పక్కగా ఆడుకోమని పిల్లలకు చెప్పాలి. దీనివల్ల బొమ్మలు సర్దడం సులువవుతుంది. రోజూ రాత్రి పడుకునేముందు పిల్లలతో కలిసి బొమ్మలు సర్దుతుంటే వాళ్లు కూడా దాన్నే అలవాటు చేసుకుంటారు.



- ఇంట్లో చాలా రకాల బొమ్మలు ఉన్నట్లయితే వాటిని కేటగిరీల వారీగా విభజించాలి. సాఫ్ట్ టాయ్స్, బిల్డింగ్ బ్లాక్స్, మాగ్నటిక్ ఆల్ఫాబెట్స్, రైల్ ట్రాక్‌లు, కార్లు, ట్రక్కులు, పజిల్స్, ఎలక్ట్రిక్ టాయ్స్, కిచెన్ సెట్ ఇలా అన్నింటినీ వేరుచేసి పెట్టాలి. తరువాత వాటిని ప్లాస్టిక్ బాక్స్‌లు, షూ బాక్స్‌లు, జిప్‌లాక్ కవర్లలో వేసి అరల్లో సర్దేయాలి. పారదర్శకంగా ఉండే స్టోరేజ్ బాక్సులను ఎంచుకుంటే లోపల ఏ బొమ్మలు ఉన్నాయో కనిపిస్తుంటుంది. అలా లేని పక్షంలో బాక్సుల మీద లేబుల్స్ రాసి పెట్టాలి. బొమ్మలన్నింటినీ ఒకేసారి తీయకుండా.. కావాల్సిన వాటిని తీసుకుని ఆడుకునేలా పిల్లలకు అలవాటు చేయాలి.
- నాలుగైదు వరుసల్లో నిలువుగా అయిదారు అరలు ఉండే ప్లాస్టిక్ స్టాండ్‌ను కొని పిల్లలు ఆడుకునే చోట ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. టెడ్డీబేర్లు, కిండర్‌జాయ్ లాంటివాటిలో వచ్చే బొమ్మలు, డ్యాన్సింగ్ డాల్, బార్బీ గర్ల్స్, ఎలక్ట్రిక్ టాయ్స్‌ను ఒక క్రమంలో అందంగా కనిపించేలా స్టాండ్‌లో సర్దాలి. ఆడుకున్న తరువాత వాటిని ఎక్కడి నుంచి తీశారో అక్కడే పెట్టాలని పిల్లలకు గట్టిగా చెప్పాలి.
- డ్రాయింగ్‌కు సంబంధించిన కలర్ పెన్సిల్స్, వాటర్ కలర్స్, ఆయిల్ కలర్స్, బ్రష్‌లు, కలరింగ్ బుక్స్, క్లే సింబల్స్ క్లే మెటీరియల్ తదితరాలను ఒక అరలో సర్దాలి. స్టోరీ బుక్స్, కామిక్ బుక్స్, పజిల్ బుక్స్, ట్యాబ్ తదితరాలను మరో అరలో పెట్టాలి.

ఫ్యాషన్



కాలి వేళ్లకు ధరించే మట్టెలు తాజా ఫ్యాషన్‌గా మారిపోయాయి. వెండితో పాటు బంగారంతోనూ రూపొందుతున్న ఈ మట్టెలు, పలు రకాల డిజైన్లతో మహిళల మనసులను దోచుకుంటున్నాయి. అలాంటి కొన్ని టో రింగ్స్ మీకోసం...

మనసు దోచే మట్టెలు



పెళ్లైన హిందూ మహిళలు తప్పనిసరిగా ధరించే ఆభరణమిది. వీటిని ధరించడం వెనక కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా దాగి ఉన్నాయి. పాదంలోని రెండో వేలుకు ధరించే మట్టెలతో కీలకమైన నాడులు ప్రేరేపితమై పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని



అంటారు. తాజాగా మట్టెల ఫ్యాషన్ మళ్లీ ఊపందుకుంది. ఎనామిల్, జాతిరాళ్లను పొదిగి తయారుచేసే మట్టెలు మార్కెట్లో దొరుకుతున్నాయి. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ రోజుల్లో ఆకట్టుకునే మెట్టెలు కొనడాన్ని తెలివైన పెట్టుబడిగానే భావించవచ్చు. తాజాగా ట్రెండ్ అవుతున్న మట్టెలను ఎంచుకోవడంలో కొన్ని చిట్కాలు పాటిస్తే, ట్రెండ్ సెటర్‌గా కూడా మారిపోవచ్చు. అవేంటో తెలుసుకుందాం!

- ధరించే దుస్తులకు తగిన మట్టెలు ఎంచుకోవాలి. చీరకట్టుకు సంప్రదాయబద్ధంగా కనిపించే వెండి మట్టెలు బాగుంటాయి. మువ్వలు, వంకీల మట్టెలు చాలా బాగా నప్పుతాయి
- ఆధునిక దుస్తులతో ధరించే మట్టెలు కూడా ఆధునికంగానే ఉండాలి. వీలైనంత సన్నగా, ట్రెండీగా ఉండే మట్టెలు ఎంచుకోవాలి. రంగురంగుల ఎనామిల్ కలిగిన మట్టెలు డ్రస్సులతో మ్యాచ్ అవుతాయి
- కాళ్లకు బంగారం ఆభరణాలు పెట్టుకోకూడదనే నమ్మకాలకు రోజులు చెల్లాయి. కాబట్టి మట్టెల విషయంలో ఈ నియమం పాటించవలసిన అవసరం లేదు



- పార్టీ వేర్ ధరించినప్పుడు కాస్త భారీగా ఉండే రాళ్ల మట్టెలు ఎంచుకోవచ్చు
- మట్టెలు, పట్టీలు సరిజోడి కాబట్టి రెండూ మ్యాచ్ అయ్యేలా చూసుకుంటే పాదాల అందం రెట్టింపు అవుతుంది
- మువ్వల పట్టీలు వినసొంపైన ధ్వనిని వెలువరిస్తాయి. వీటికి అదే తరహా మట్టెలు జోడించుకోవచ్చు.

మొటిమల మచ్చలు మాయం ఇలా

శరీరంలో హార్మోన్ల మార్పులు, ఒత్తిడి, వాతావరణ కాలుష్యం తదితర కారణాల వల్ల ముఖం మీద మొటిమలు వాటి నుంచి మచ్చలు ఏర్పడుతుంటాయి. మొటిమల మచ్చలను త్వరగా మాయం చేసే చిట్కాలు ఇవే...

- కలబంద గుజ్జును తీసుకుని మచ్చల మీద రాసి సున్నితంగా మర్దన చేయాలి. కలబందలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల చర్మం పొరలు వేగంగా వృద్ధి పొంది మచ్చలు తొలగిపోతాయి.
- రాత్రి పడుకునేముందు మొటిమల మీద కొద్దిగా తేనె రాయాలి. తేనెలోని మైక్రోబియల్ గుణాల వల్ల మొటిమలు త్వరగా తగ్గిపోతాయి. చర్మం మీద మచ్చలు ఏర్పడవు.
- ఒక గిన్నెలో రెండు చెంచాల పసుపును తీసుకుని అందులో పాల చుక్కలు చిలకరిస్తూ ముద్దలా చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించుకుని అరగంట తరువాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకుంటే క్రమంగా మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి.
- చిన్న గిన్నెలో రెండు చెంచాల టీ ట్రీ ఆయిల్, ఒక చెంచా ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ నూనెల మిశ్రమాన్ని చూపుడు వేలితో కొద్దికొద్దిగా తీసుకుంటూ మచ్చల మీద మర్దన చేయాలి. అరగంట తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తుంటే మచ్చలు తగ్గిపోతాయి.
- రోజుకు రెండుసార్లు రోజ్ హిప్ సీడ్ ఆయిల్‌తో ముఖాన్ని సున్నితంగా మర్దన చేసుకోవాలి. ఈ నూనెలోని ఎ, సి, ఇ విటమిన్లు; యాంటీ ఆక్సిడెంట్లు కలిసి చర్మానికి పోషణను అందిస్తాయి. మచ్చలు, ముడుతలు, గీతలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది.
- మచ్చల మీద.. చల్లారిన గ్రీన్ టీ, కీరా గుజ్జు, వేపాకుల పేస్టు, బంగాళదుంపల రసం లాంటివి రాసినా మంచి ఫలితం కనిపిస్తుంది.



పోలీసు శాఖలో ఉద్యోగం చేస్తావా?

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా.. 'పోలీసు శాఖలోకి వచ్చి, సైబర్ క్రైమ్ విభాగంలో పనిచేస్తావా? మంచి జీతం కూడా ఇస్తాం' అని అడిగినట్లు తెలిసింది. రవి మాత్రం వారి ఆఫర్‌ను తిరస్కరించినట్లు సమాచారం. ఇమ్మడి రవిని కస్టడీలోకి తీసుకొని విచారించిన పోలీసులు అనేక కొత్త విషయాలు రాబట్టినట్లు తెలిసింది. విచారణలో భాగంగా 'నీ బొమ్మ క్లోజ్ అయింది. తర్వాత ఏంటి?' అని పోలీసులు ప్రశ్నించగా.. కరేబియన్ దీవుల్లో ఒక రెస్టారెంట్ పెట్టి తెలంగాణ, ఆంధ్రాతో పాటు దేశంలోని ప్రముఖ వంటకాలను అక్కడి ప్రజలకు రుచి చూపించి డబ్బు సంపాదిస్తానని రవి చెప్పినట్లు తెలిసింది. రెస్టారెంట్‌కు ఏం పేరు పెడతావని పోలీసులు ప్రశ్నించారు. 'ఐ బొమ్మ' పేరే పెడతానని రవి బదులివ్వడం విశేషం. కొద్ది రోజుల్లోనే కరేబియన్ దీవుల్లోని అన్ని దేశాల్లో ఐ బొమ్మ రెస్టారెంట్ శాఖలను ఏర్పాటు చేస్తానని, భారత వంటకాలకు అక్కడి ప్రజలు అలవాటు పడేలా చేస్తానని రవి చెప్పినట్లు తెలిసింది.

అనుభవించు రాజా.. అదే లక్ష్యం..

ఐ బొమ్మ రెస్టారెంట్‌తో వచ్చే డబ్బుతో జీవితాన్ని ఉల్లాసంగా గడపడమే తన లక్ష్యమని రవి పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. అతను లక్ష డాలర్లు (రూ.80 లక్షలు) వెచ్చించి, కరేబియన్ దీవుల్లోని సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వాన్ని తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు సంపాదించిన రూ.20 కోట్లలో ఎంజాయ్ చేయడానికే రూ.17 కోట్లు ఖర్చు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇకపై కూడా తాను అనుకున్నట్లుగానే వారానికో దేశం తిరుగుతూ తనకు నచ్చినట్లు, హాయిగా గడుపుతానని వెల్లడించినట్లు తెలిసింది. కాగా, రవి ఖాతాల్లో దొరికిన రూ.3 కోట్ల డబ్బుతో పాటు హైదరాబాద్‌లోని ఫ్లాటు, విశాఖపట్నంలో ఉన్న ఆస్తులను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. త్వరలోనే అతనికి బెయిల్ వచ్చే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి.

కాలితో తన్ని.. మంచానికి బాది.. పది నెలల పాపను చంపిన తండ్రి

- భర్త వివాహేతర బంధాన్ని ప్రశ్నించిన భార్య
- ఆమెతో గొడవ.. ఆ క్రమంలో చిన్నారి హత్య

సుల్తానాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వివాహేతర బంధాన్ని సాగిస్తున్న భర్తను.. ఆ ఇల్లాలు ప్రశ్నించింది. కోపోద్రిక్తుడైన అతడు.. దగ్గరికి వచ్చిన పది నెలల పాపను కాలితో తన్నాడు. మంచానికేసి కొట్టాడు. దీంతో ఆ పసికందు చనిపోయింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం దేవునిపల్లిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దేవునిపల్లికి చెందిన శేర్ల హరీశ్‌కు అదే గ్రామానికి చెందిన భవానితో వివాహమైంది. వారికి పాప విష్ణు ప్రియ(10 నెలలు)ఉంది. హరీశ్ ఇతరులతో వివాహేతర సంబంధం కలిగి ఉన్న విషయం భార్యకు తెలిసింది. దీంతో వారి మధ్య కొంతకాలంగా వాగ్వాదం జరుగుతోంది. గత నెల 18న రాత్రి ఇంటికి వచ్చిన భర్తను ఈ విషయమై ప్రశ్నించగా.. భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. అదే సమయంలో చిన్నారి తల్లిదండ్రుల వద్దకు పాకుతూ వచ్చింది. కోపోద్రిక్తుడైన హరీశ్.. పాపను కాలితో తన్నాడు. చిన్నారిని చేతులతో లేపి మంచానికి బాదాడు. అనంతరం పాప పాలు తాగకపోవడతో తల్లి.. పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లింది. అయితే, అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని హరీశ్.. భార్యను బెదిరించాడు. పాప మంచంపై నుంచి పడి చనిపోయిందని అందరినీ నమ్మించి ఖననం చేశాడు. ఇటీవల గ్రామంలో ఓ వివాహేతర సంబంధం విషయంలో గత నెల 29న బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఆ ఘటనలో హరీశ్‌పై పోక్సో కేసు నమోదైంది. ఈ క్రమంలో కన్న కూతురిని హరీశ్ చంపాడని భార్య భవాని ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో చిన్నారి హత్య వెలుగు చూసింది. పోలీసులు, రెవెన్యూ అధికారులు దేవునిపల్లిలో పాప మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు.



హైదరాబాద్‌కు వచ్చిన మెస్సీ బృందం

హైదరాబాద్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రపంచ దిగ్గజ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనీ మెస్సీ బృందం మంగళవారం హైదరాబాద్‌కు వచ్చింది. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరగబోయే ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి జట్లు తలపడనున్న విషయం తెలిసిందే. ఈ మేరకు హైదరాబాద్ చేరుకున్న మెస్సీ బృందం.. ఉప్పల్ స్టేడియంను సందర్శించింది. మెస్సీ పర్యాటక సలహాదారులు క్రిస్టోఫర్, పాబ్లో నెగ్రే, కమిటీ కోఆర్డినేటర్ రోహిన్ రెడ్డి, పార్వతీ రెడ్డి, శతద్రు దుత్త తదితరులు ఉన్నారు.

వసూళ్లు ఎక్కువ.. ఇచ్చింది తక్కువ

- ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ రూపంలో తెలంగాణ నుంచి 4.32 లక్షల కోట్ల వసూలు
- కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చింది 1.84 లక్షల కోట్లే

న్యూఢిల్లీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో రాష్ట్రాల వారీగా సేకరించిన ప్రత్యక్ష పన్నులు, స్థూల జీఎస్టీ వసూళ్ల మొత్తం రూ.111.75లక్షల కోట్లు కాగా ఆ కాలంలో రాష్ట్రాలకు పన్ను పంపిణీ, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల రూపేణా కేంద్రం బదిలీ చేసిన మొత్తం రూ.75.12 లక్షల కోట్లు మాత్రమేనని కేంద్రం అంగీకరించింది. రాజ్యసభలో సీపీఎం సభ్యుడు జాన్ బ్రిటాస్ అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈమేరకు సమాధానం ఇచ్చారు. ఏపీకంటే తెలంగాణలోనే ప్రత్యక్ష పన్నులు, స్థూల జీఎస్టీ వసూళ్ల మొత్తం అధికంగా ఉంటుందని వెల్లడించారు. ఏపీ నుంచి రూ.3.32లక్షల కోట్లు వసూలు కాగా తెలంగాణ నుంచి రూ.4.32లక్షల కోట్లు వసూలు అయ్యాయని ఆయన తెలిపారు. గత ఐదేళ్లలో ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ వసూళ్లలో ఏపీ వాటా 2.97% కాగా తెలంగాణ వాటా 3.87% ఉందని తెలిపారు. అయితే ఆసక్తికరమైన విషయమేమిటంటే పన్ను పంపిణీ, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల రూపేణా 2020-21 నుంచి 2024-25 వరకు ఏపీకి రూ.3.23 లక్షల కోట్లు బదిలీ కాగా తెలంగాణకు కేవలం రూ.1.84లక్షల కోట్లు మాత్రమే బదిలీ కావడం గమనార్హం. మొత్తం కేంద్ర నిధుల పంపిణీలో గత ఐదేళ్లలో 4.30% ఏపీకి బదిలీ కాగా తెలంగాణకు 2.45% నిధులు మాత్రమే బదిలీ అయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. ఆయన రాజ్యసభకు సమర్పించిన జాబితా ప్రకారం ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ వసూళ్ల మొత్తం మహారాష్ట్రలోనే అత్యధికంగా జరిగింది. ఆ తర్వాతి స్థానం కర్ణాటకకు దక్కుతుందని తేలింది. మహారాష్ట్ర నుంచి రూ.40.30 లక్షల కోట్లు వసూలు కాగా కర్ణాటక నుంచి రూ.14.14 లక్షల కోట్లు వసూలయ్యాయి.

పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు

సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా!.. లేదంటే ఇక్కడ నీ సినిమాలు ఆడవు: మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): "పవన్‌కల్యాణ్.. తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు! క్షమాపణలు చెబితే నీ సినిమాలు నైజాంలో రెండు రోజులైనా ఆడుతయి. క్షమాపణలు చెప్పనిపక్షంలో ఇక్కడ నీ సినిమాలు నడవవు. ఇది నేను తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా!" అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. తెలంగాణపైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తాము 60 ఏళ్ల పాటు బాధలు పడ్డామని, ఫ్లోరైడ్ నీళ్లు తాగి బతికామని, వాళ్లు తెలంగాణ నిధులు, నీళ్లు, ఉద్యోగాలనూ తీసుకెళ్లారన్నారు. హైదరాబాద్ ఆదాయంతో విజయవాడ, వైజాగ్ సహా సీమాంధ్రలోని మిగిలిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటై దాదాపు 13 ఏళ్లయిన తర్వాతా పవన్ కల్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అవసరమా అని నిలదీశారు. ఆయన ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతో కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి ఉంటారని, కానీ ఇలాంటి వ్యాఖ్యలు సరికావని అన్నారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి మంచి వ్యక్తి అని, ఆయన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు ఎన్నడూ చేయలేదని కితాబునిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశారని, తాము ఆ అప్పులు కడుతూ ఇప్పుడే రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. ఇలాంటి సమయంలో తెలంగాణ సమాజాన్ని పవన్ కళ్యాణ్ తక్కువ చేసి మాట్లాడటం మంచిదికాదన్నారు.

తలతిక్క మాటలు మానుకోవాలి: వాకిటి

తెలంగాణలోని వనరులను వాడుకుని ఈ స్థాయికి ఎదిగిన పవన్ కల్యాణ్.. తన తలతిక్క మాటలను మానుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రెండు ప్రాంతాల మధ్య విద్వేషం పెంచే మాటలు సరికాదని పేర్కొన్నారు. తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను పవన్ కల్యాణ్ వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో తెలంగాణలో ఆయన ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఇది సినిమా కాదు: ఎంపీ చామల

స్క్రిప్టు చదివి వెళ్లడానికి ఇది రెండున్నర గంటల సినిమా కాదని, ఒక చోటకి వెళ్లినప్పుడు అక్కడి సమస్యలపైన మాట్లాడాలని పవన్ కల్యాణ్‌కు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు. డిప్యూటీ సీఎం అన్న సంగతి మరిచిపోయి ఆయన మాట్లాడుతున్నారని విమర్శించారు. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత కోనసీమకు దిష్టి తగిలినట్లుందని ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

కోనసీమకు మా దిష్టి తగలడమేంటీ ?

హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): "కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతే తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం. అయినా మా దిష్టి తగలడం ఏందీ" ఈ ప్రాంత ప్రజలను అవమానపరిచేలా మాట్లాడిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్నదమ్ములమన్న భావనతో ఉండే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించడం తగదన్నారు.

వెనక్కి తీసుకోవాలి: జగదీశ్ రెడ్డి

సూర్యాపేట(కలెక్టరేట్), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గురించి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలో ఆయన మాట్లాడుతూ.. పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలపై పదిరోజుల తర్వాత స్పందించిన రాష్ట్ర మంత్రుల తీరు బాధాకరమని విమర్శించారు.

పవన్ మాటలు వక్రీకరించవద్దు: జనసేన

అమరావతి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఏపీలోని రాజోలు పర్యటన సందర్భంగా కోనసీమ పచ్చదనంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని జనసేన పార్టీ కోరింది. పవన్ మాటలపై తెలంగాణలో కొన్నాళ్లుగా దుమారం రేగుతున్న నేపథ్యంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. పవన్ కల్యాణ్ రాజోలు పర్యటన సందర్భంగా రైతులతో ముచ్చటిస్తూ చెప్పినమాటలను వక్రీకరిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొంది. ఇటీవల పవన్ కల్యాణ్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో పర్యటించారు. అక్కడ ఉప్పునీటి కారణంగా అధిక లవణ సాంద్రతతో ఎండిపోతున్న కొబ్బరి తోటలను పరిశీలించారు. అక్కడే రైతులతో మాట్లాడుతూ.. "గోదావరి జిల్లాలను అన్నపూర్ణగా పిలుస్తారు. రాష్ట్రం విడిపోవడానికి గోదావరి పచ్చదనం కూడా కారణమేమో! ఆ శాపం తగిలినట్టుంది. కోనసీమ పచ్చని కొబ్బరి చెట్లతో చాలా అందంగా ఉంటుందని తెలంగాణ నాయకులు కూడా అంటుంటారు. ఇప్పుడు కొబ్బరిచెట్ల మొండేలు కూడా లేవు. కోనసీమకు అంత దిష్టి తగిలింది. కోనసీమ పచ్చదనం ఎంతమంది కళ్లలోపడి దిష్టి తగిలిందో తెలీదు కానీ.. ఈ రోజు కొబ్బరిచెట్ల మొండేలు కూడా మిగల్లేదు' అని పవన్ పేర్కొన్నారు.



తేనెటీగల పెంపకాన్ని పరిశీలిస్తున్న సౌమ్యామిశ్రా

వికారాబాద్‌లోనే నేషనల్ ప్రిజన్స్ అకాడమీ!

- ఏర్పాటుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కసరత్తు
- మరోసారి ప్రతిపాదనలు పంపనున్న రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్యామిశ్రా వెల్లడి


వికారాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ప్రిజన్స్ అకాడమీని వికారాబాద్‌లోనే ఏర్పాటు చేసేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యామిశ్రా తెలిపారు. వికారాబాద్ శివారులోని కొత్రేపల్లి సమీపంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఖైదీల వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సౌమ్యామిశ్రా మాట్లాడుతూ.. జైళ్లకు సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రిజన్స్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న స్థలం అకాడమీ ఏర్పాటుకు అనుకూలంగా ఉందని చెప్పారు. ఈ అకాడమీ కోసం పదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని, వాటిలో కొన్ని సవరణలు చేసి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మళ్లీ పంపుతుందని వెల్లడించారు. పోలీసు శాఖకు నేషనల్ పోలీస్ అకాడమీ మాదిరిగానే జైళ్ల శాఖకు నేషనల్ ప్రిజన్స్ అకాడమీ ఏర్పాటు కానుందన్నారు. ఇందులో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వ్యవసాయ క్షేత్రంలో తేనెటీగల పెంపకాన్ని పరిశీలించారు. ఆమె వెంట జైళ్ల శాఖ డీఐజీ శ్రీనివాస్, జిల్లా అధికారి శ్రీనివాస్‌రెడ్డి, పరిగి జైలు జైలర్ రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

బొమన్ సాబ్ లుక్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాజాసాబ్'. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. జనవరి 9న విడుదలవుతోంది. ఈ చిత్రంలో అతీంద్రియ శక్తుల పరిశోధకుడిగా బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్‌గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.





కథను మలుపుతిప్పే పాత్ర పోషించాను

- సంయుక్త

'అఖండ 2: తాండవం' చిత్రంలో అవకాశం వచ్చినప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఒక మంచి సినిమాలో అవకాశం వస్తే తిరస్కరించకూడదు అని భావించి డేట్స్ అడ్జెస్ట్ చేసుకొని నటించాను. ఈ సినిమాలో కథను మలుపు తిప్పే పాత్ర పోషించాను' అని సంయుక్త అన్నారు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2: తాండవం'. నందమూరి తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించారు. ఈ నెల 5న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కథానాయిక సంయుక్త సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

- "అఖండ 2: తాండవం' చిత్రం 'అంచనాలకు మించి ఉండబోతోంది. బోయపాటి గారు గ్రేట్ విజన్‌తో తెరకెక్కించారు. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి.
- ఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకంగా, స్టైలిష్‌గా ఉంటుంది. నా కెరీర్‌లో తొలిసారి ఓ మాస్ సాంగ్ చేశాను. ఇలాంటి మాస్ సాంగ్ ఇప్పటివరకూ చేయలేదు. చాలా కష్టపడ్డాను. ప్రాక్టీస్ చేసే సమయంలో మోకాలు దెబ్బతిని సహకరించకపోవడంతో ఫిజియోథెరపీ చేయించుకున్నా.
- బాలకృష్ణ గారు దర్శకుల నటుడు. వారు ఎలా చెబితే అలా చేస్తారు. నటుడిగానూ ఆయన విజన్ అద్భుతం. సెట్‌లో ఆయన చాలా స్నేహంగా ఉండేవారు. ఆయన నటించిన 'డాకూ మహరాజ్' నా ఫేవరేట్ చిత్రం.
- తమన్ సంగీతం, ముఖ్యంగా సంస్కృత శ్లోకాలతో సాగే నేపథ్య సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. మా నిర్మాతలు రామ్, గోపీ గారు మేకింగ్‌లో రాజీ పడలేదు. సినిమాను ప్రేక్షకులకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కథానాయికగా స్వయంభు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలు చేస్తున్నాను.

అఖండ 2 టికెట్ ధరల పెంపు

- ఏపీ ప్రభుత్వ అనుమతి

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'అఖండ 2' సినిమా టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం అనుమతిచ్చింది. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతోంది. నిర్మాతల వినతి మేరకు భారీ బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి జారీ చేస్తోంది. అందులో భాగంగానే ఈ సినిమా విడుదలైన తొలి పది రోజులు టికెట్ ధరలు పెంచుకునేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు పూర్తి అనుమతి లభించింది. సింగిల్ స్క్రీన్లలో సాధారణ రేటుపై రూ. 75, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 100 పెంపునకు అనుమతించింది. ఈ నెల నాలుగున ప్రదర్శించే ప్రీమియర్ షో టికెట్ ధర రూ. 600గా నిర్ణయించారు.

విందు భోజనంలా ఎంజాయ్ చేసే సినిమా



క్రికెట్ క్రీడ నేపథ్యంలో కామెడీ ప్రధానాంశంగా రూపుదిద్దుకున్న చిత్రం 'గేట్'. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించారు. ఎం. చంద్రశేఖర్ నిర్మించారు. మంగళవారం నిర్మాత దిల్‌రాజు టీజర్‌ను విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 'అడ్డంకులను దాటుకొని ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దాం. మంచి అభిరుచితో చేసిన సినిమా ఇది. ప్రేక్షకులు విందు భోజనంలా ఎంజాయ్ చేస్తారు. మణిశర్మ నేపథ్య సంగీతం సినీ ప్రియులను మెప్పిస్తుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం' అని చెప్పారు. సహ నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ సినిమాను మాస్ ఎంటర్‌టైనర్‌గా తీశాం. చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు' అని తెలిపారు. ఆద్యంతం వినోదం పంచే చిత్రమిదని దివ్యభారతి తెలిపారు.

యువతకు కనెక్ట్ అయ్యే కథ



రివేంజ్ స్టోరీతో సాగే థ్రిల్లింగ్ ప్రేమకథా చిత్రం 'సైక్ సిద్ధార్థ్'. శ్రీనందు, యామిని భాస్కర్ జంటగా నటించారు. వరుణ్‌రెడ్డి దర్శకత్వంలో శ్రీనందు, శ్యామ్ సుందర్‌రెడ్డి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీనందు మాట్లాడుతూ 'ఇప్పుడున్న సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథతో తెరకెక్కిన చిత్రమిది. సురేశ్‌బాబు గారు సినిమా చూసిన వెంటనే పంపిణీ చేసేందుకు అంగీకరించారు. సురేశ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను తీసుకోవడంతో నా కల నెరవేరినట్లయింది' అని చెప్పారు. వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు చక్కని ప్రేక్షకాధరణ దక్కింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చిత్రమిది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా స్ర్కీన్‌ప్లేలో చాలా మార్పులు చేశాం' అని చెప్పారు.

అనుమాన పక్షి వచ్చేది అప్పుడే



రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ జంటగా 'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అనుమాన పక్షి'. చిలక ప్రొడక్షన్స్‌పై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్గియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. తాజాగా సినిమా విడుదల తేదీని వెల్లడిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు మేకర్స్. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. వినోద ప్రధానంగా సాగే ఈ సినిమా విమల్ కృష్ణ మార్క్‌తో స్టైలిష్‌గా ఉండనుందని చెప్పారు. రాగ్ మయూర్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. అతిగా ఆలోచిస్తూ, అతి జాగ్రత్తతో ఉండే ఆయన రోల్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాక, కడుపుబ్బా నవ్విస్తుందని మేకర్స్ అన్నారు. బ్రహ్మాజీ, ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: సునీల్‌కుమార్ నామా, సంగీతం: శ్రీచరణ్ పాకాల.

ప్రేమ కోసం యుద్ధం



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా 'కలర్ ఫొటో' ఫేమ్ సందీప్ రాజ్ తెరకెక్కించిన చిత్రం 'మోగ్లీ 2025'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించారు. ఈ నెల 12న సినిమా విడుదలవుతోంది. మంగళవారం చిత్రం ట్రైలర్‌ను హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌లో పాత్రలను, కథా నేపథ్యాన్ని పరిచయం చేసిన విధానం ఆకట్టుకుంది. 'తన ప్రేమ కోసం యుద్ధం చేసే ప్రతీవాడు హీరోనే' అంటూ కథానాయకుడు పలికిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. బండి సరోజ్‌కుమార్ ఈ సినిమాలో విలన్‌గా నటించారు. హర్ష చెముడు కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ఎడిటర్: కోదాటి పవన్‌కల్యాణ్, డీఓపీ: రామ మారుతి ఎమ్, సంగీతం: కాలభైరవ.

కాంతారపై కామెడీ

రణ్‌వీర్ క్షమాపణలు



కాంతార చిత్రంపై తాను చేసిన వ్యాఖ్యలకు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ మంగళవారం క్షమాపణలు చెప్పారు. ఎవరినీ కించపరచడం తన ఉద్దేశం కాదని తెలిపారు. 'రిషబ్ శెట్టి బాగా నటించారని చెప్పడం కోసమే నేను అలా నటించాను. అలాంటి సన్నివేశాల్లో నటించాలంటే చాలా కష్టం. అయినా ఏ ఇబ్బంది లేకుండా అటువంటి సన్నివేశాలను ఎంతో ఈజ్‌తో చేసే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని ప్రతీ సంప్రదాయం మీద నాకు అపారమైన గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొన్నారు. 'కాంతార'పై రణ్‌వీర్ చేసిన వ్యాఖ్యలపై హిందూ జనజాగృతి సమితి ఫిర్యాదు చేసింది. ఆయన చేసిన కామెంట్స్ హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని పేర్కొంది. గోవాలో ఇటీవలె ముగిసిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల్లో రణ్‌వీర్ 'కాంతార' చిత్రంపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. వేదికపై మాట్లాడుతూ "కాంతార' సినిమాలో రిషబ్ శెట్టి నటన అద్భుతం. హీరో పాత్రలోకి దెయ్యం ప్రవేశించినప్పుడు వచ్చే సన్నివేశాలు చాలా బాగున్నాయి" అని రణ్‌వీర్ పేర్కొన్నారు. ఆ సినిమాలో ఎంతో పాపులర్‌గా మారిన 'ఓ' అనే శబ్దాన్ని స్టేజీపై అనుకరించారు. దేవతను ఆయన దెయ్యంగా పోల్చడని కర్ణాటక వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

వినూత్నంగా వన్ బై ఫోర్



నూతన నటీనటులతో సరికొత్త తరహాలో తెరకెక్కిన కామెడీ థ్రిల్లర్ 'వన్ బై ఫోర్'. వెంకటేశ్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్ జంటగా నటించారు. బాహుబలి పళని కె. దర్శకత్వంలో రంజన రాజేశ్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్ పెద్దపాలెం మాట్లాడుతూ 'కొత్త తరహా కథాంశంతో ఈ క్రైమ్ డ్రామాను తీశాం. పళని గారి టేకింగ్ సినిమాకు ప్రత్యేకాకర్షణ. 'హారర్, సస్పెన్స్ అంశాలు, పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'క్రైమ్ అంశాలతో పాటు మానవ సంబంధాలను చర్చిస్తూ సందేశాత్మకంగా సాగే చిత్రమిది. పతాక ఘట్టాలే సినిమాకు హైలెట్' అని చెప్పారు. కథ మీద నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించాం, ప్రేక్షకులు ఆశించే అంశాలతో ఆసక్తికరంగా సాగుతుంది అని నిర్మాతలు తెలిపారు.

విడుదలకు సిద్ధం



భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'విధాత'. మణికంఠ రాజేంద్రబాబు దర్శకత్వంలో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించారు. విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మణికంఠ రాజేంద్రబాబు మాట్లాడుతూ 'ఇదో వైవిధ్యభరితమైన చిత్రం. పాత్రలన్నీ సహజ సిద్ధంగా ఉంటాయి' అని అన్నారు. 'ఓ యధార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాము' అని అప్పిని పల్లె భాస్కర చారి తెలిపారు.

గెజిట్ అనంతరం.. పునర్విభజన



ముసాయిదా ప్రకటించనున్న కమిషనర్

అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ

టీసీఆర్‌యూఆర్‌కు చట్టబద్ధత.. ప్రత్యేక గెజిట్ విడుదల?

శివారు మునిసిపాలిటీల్లో మొదలైన కసరత్తు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ విస్తరణ ముసాయిదాకు గవర్నర్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో తదుపరి కసరత్తుపై ప్రభుత్వ విభాగాలు దృష్టి సారించాయి. నేడు లేదా రేపు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఇందులో విలీన ప్రక్రియ ఎలా ఉంటుంది? సర్కారు ఏం చేయాలనుకుంటోంది? జీహెచ్ఎంసీ, పురపాలక చట్టసవరణ తదితర అంశాలపై స్పష్టత వస్తుందని సమాచారం. గెజిట్ విడుదలైన మూడు, నాలుగు రోజుల అనంతరం పునర్విభజనకు సంబంధించి జీహెచ్ఎంసీ కమిషనర్ నోటిఫికేషన్ ప్రకటించనున్నారు. ఇప్పటికే పునర్విభజన ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో ముసాయిదా వివరాలు బహిర్గతం చేస్తూ నిర్ణీత కాల వ్యవధి పాటు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. అనంతరం వాటిని పరిశీలించి అవసరం మేరకు మార్పుచేర్పులు చేసి విలీనంపై తుది ప్రకటన

మిగతా 8వ పేజీలో..

ఏకరీతిన డివిజన్లు, సర్కిళ్లు..!

భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా పునర్విభజన చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. మౌలిక వసతులు, పౌర సేవలకు సంబంధించిన ప్రభుత్వ విభాగాలకు సంబంధించి భౌగోళిక సరిహద్దులో ఏకరీతిన ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిసింది. ఈ క్రమంలోనే అన్ని విభాగాలకు సంబంధించి డివిజన్లు, సర్కిళ్లు, జోన్లు ఒకే ఏరియా పరిధిలో ఉండేలా పునర్విభజన చేయాలని అధికారులు భావిస్తున్నారు. అదే సమయంలో పోలీస్‌స్టేషన్ల పరిధి కూడా రెండు డివిజన్లకు ఒకటి లేదా మధ్యే మార్గంగా మరేదైనా ప్రతిపాదన ఉందా? అన్నది పరిశీలించనున్నట్టు సమాచారం.



సాధ్యమేనా?

జీహెచ్ఎంసీలో డివిజన్ (వార్డు), సర్కిల్, జోనల్ స్థాయిలో పాలన జరుగుతోంది. వాటర్‌బోర్డులో సెక్షన్, సబ్ డివిజన్, డివిజన్, సర్కిళ్లుగా తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ చేస్తున్నారు. టీజీఎస్‌పీడీసీఎల్‌లో డివిజన్, సర్కిల్, జోన్లు ఉన్నాయి. గ్రేటర్ పరిధిలో జీహెచ్ఎంసీకి 150 డివిజన్లు, 30 సర్కిళ్లు, ఆరు జోన్లు, వాటర్‌బోర్డులో 115 సెక్షన్లు, 27 డివిజన్లు, ఆరు సర్కిళ్లు, టీజీఎస్‌పీడీసీఎల్‌లో 26 డివిజన్లు, 10 సర్కిళ్లు, మూడు జోన్లు ఉన్నాయి. ఒక్కో విభాగంలోని డివిజన్, సర్కిళ్ల పరిధి వేర్వేరుగా ఉంది. జీహెచ్ఎంసీతో పోలిస్తే వాటర్‌బోర్డు, టీజీఎస్‌పీడీసీఎల్‌ల పరిధిలో డివిజన్ల పరిధి ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో జనాభా ఆధారంగా చేపట్టనున్న డివిజన్ల పునర్విభజనలో ఆయా విభాగాల డివిజన్ల పునర్వ్యవస్థీకరణ సాధ్యమవుతుందా? డివిజన్లు, సర్కిళ్ల సంఖ్య పెంచితే అందుకు ఉద్యోగులు, సిబ్బంది ఎంత అవసరం? తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకున్నారు. పాలనాపరమైన ఇబ్బందులు లేకుంటేనే ఏకరీతిన డివిజన్లు, సర్కిళ్లు, జోన్ల విభజన సాధ్యమవుతుందని ఉన్నతాధికారొకరు తెలిపారు.



అభివృద్ధి పనుల చిత్రపటాన్ని పరిశీలిస్తున్న రంగనాథ్

బ్యూటీ.. బుమ్‌రుక్‌నుదౌలా!

- పునరుద్ధరణ పనులు తుది దశకు
- పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పాతబస్తీలోని బుమ్‌రుక్‌నుదౌలా చెరువు పునుద్ధరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. వరద నీరు చెరువులోకి వచ్చేలా నిర్ణీత స్థాయి దాటిన అనంతరం దిగువకు వెళ్లేలా అలుగుల పునరుద్ధరణ, చెరువు చుట్టూ స్థానికులు వాకింగ్ చేసేలా, సరదాగా గడిపేలా వాకింగ్ ట్రాక్‌లు, ల్యాండ్ స్కేపింగ్ పనులను హైడ్రా చేపట్టింది. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ, మున్ముందు ఆక్రమణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు స్థానికులకు ఆరోగ్యం పెంచేలా ఔషధ మొక్కలు నాటుతున్నారు. చెరువుకు మూడు వైపులా ప్రవేశ మార్గాలుచ లైటింగ్, పిల్లల కోసం ప్లే ఏరియా, వయోధికులు సేదతీరేలా సీటింగ్ జోన్, ఓపెన్ జిమ్‌లు, పార్కు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మంగళవారం చెరువు పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి హైడ్రా ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేయాలని సూచించారు.

ఇస్లామిక్ సంప్రదాయంతో..

నిజాం కాలంలోని ఈ చెరువుకు ఎంతో చరిత్ర ఉంది. ఈ నేపథ్యంలో ఇస్లామిక్ సంప్రదాయాలు ఉట్టిపడేలా గుమ్మటాలు, ప్రవేశ ద్వారం అభివృద్ధి చేయాలని రంగనాథ్ సూచించారు. వరద కట్టడితోపాటు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. చెరువులో ఆక్రమణలను గతేడాది ఆగస్టులో తొలగించారు. కబ్జాలతో 4.12 ఎకరాల మేర మిగిలిన చెరువును 18 ఎకరాలకు విస్తరించారు.

గొప్ప పరిపాలనాదక్షుడు మర్రి చెన్నారెడ్డి



మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న గడ్డం ప్రసాద్‌కుమార్, గుత్తా సుఖేందర్‌రెడ్డి, బండ ప్రకాష్, మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు

కవాడిగూడ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గొప్ప పరిపాలనాదక్షుడు, రాజనీతిజ్ఞుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత మర్రి చెన్నారెడ్డి అని పలువురు వక్తలు కొనియాడారు. మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాపార్కులోని రాక్‌గార్డెన్‌లో ఆయన సమాధి వద్ద 29వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరంతోపాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పేదలకు మర్రి శశిధర్‌రెడ్డి దుప్పట్లను పంపిణీ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ కొమురయ్య, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రి డీకే సమర సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి చంద్రశేఖర్‌జీ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, మర్రి చెన్నారెడ్డి కుమారులు మర్రి శశిధర్‌రెడ్డి, మర్రి రవీందర్‌రెడ్డి, మనుమలు పురోవర్‌రెడ్డి, ఆదిత్యరెడ్డి తదితరులు సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి

మిగతా 8వ పేజీలో..




జూబ్లీహిల్స్‌లో స్థలం కబ్జాకు యత్నం

- సినీ నిర్మాతపై కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : జూబ్లీహిల్స్‌లో విలువైన స్థలం కబ్జాకు యత్నించిన సినీ నిర్మాతపై పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 70లో సర్వే నెంబరు 403 టీఎస్ నెంబరు 1, బ్లాక్ ఎఫ్, వార్డు 9లో ప్రభుత్వానికి చెందిన సుమారు 600 గజాల స్థలం ఉంది. తనిఖీల్లో భాగంగా రెవెన్యూ సిబ్బంది రెండు రోజుల క్రితం స్థలం దగ్గరకు వెళ్లగా అందులో కంటైయినర్ కనిపించింది. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలంలో కంటైనర్ చూసిన సిబ్బంది వెంటనే తహసీల్దార్ అనితారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విచారించగా సినీ నిర్మాత బషీద్ షేక్‌తోపాటు మరికొంత మంది కంటైనర్ ఏర్పాటు చేసినట్టు తేలింది. రాయదుర్గం సర్వే నెంబరు 5కు చెందిన బోగస్ పత్రాలతో బషీద్‌షేక్ జూబ్లీహిల్స్‌లో స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొంటూ తహసీల్దార్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






అగ్నివీర్ పోరాట దృశ్యాలు

గోల్కొండ కోటలోని అథ్లెటిక్స్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన అగ్నివీర్ పోరాట దృశ్యాలు ఆకట్టుకున్నాయి. దేశభక్తిని చాటేలా ప్రదర్శనలు అలరించాయి. అగ్నితో విన్యాసాలు గగుర్పాటు కలిగించాయి.

- ఫొటోలు : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్



గంజాయి విక్రయాలపై నజర్

ఎస్‌ఓటీ పోలీసుల ముమ్మర తనిఖీలు



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు నిఘా పెంచారు. మాదకద్రవ్యాల ముఠాల నెట్‌వర్క్‌ను పూర్తిగా కూల్చివేయాలనే లక్ష్యంతో స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్‌ఓటీ)లు రంగంలోకి దిగి పలు ప్రాంతాల్లో సమీక్షలు, సోదాలు కొనసాగిస్తున్నాయి. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మియాపూర్, మాదాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో డ్రగ్ పెడ్లర్లు సోషల్ మీడియా, డార్క్ వెబ్, కొరియర్ సర్వీసుల ద్వారా గంజాయిని అమ్ముతున్నారని గుర్తించిన సైబరాబాద్ పోలీసులు నివారణకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ నుంచి 41.9 కేజీ గంజాయిని తెచ్చి విక్రయిస్తుండగా మాదాపూర్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.

వెస్ట్ బెంగాల్ నుంచి..

ఇప్పటి వరకు నగరానికి గంజాయిని ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచే తెచ్చేవారు. తాజాగా ఎస్‌ఓటీ పోలీసులు ఓ గంజాయి ముఠాను విచారిస్తే పశ్చిమ బెంగాల్ నుంచి కూడా తెచ్చి విక్రయిస్తున్నట్టు గుర్తించారు. నగర శివారు ప్రాంతాల్లో ముఖ్యంగా ఐటీ కారిడార్ వైపు భారీ సంఖ్యలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు పని చేస్తున్నారు. వీరంతా బిహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల నుంచే వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారు. వారిలో కొందరు పశ్చిమ బెంగాల్ నుంచి నగరానికి వచ్చే సమయంలో బ్యాగుల్లో గంజాయిని తెచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఎస్‌ఓటీ బృందాలు సరిహద్దుల్లో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. గంజాయిని అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.



హార్దిక్, అభిషేక్ కోసం పోటెత్తిన ఫ్యాన్స్..

సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో భాగంగా ఉప్పల్ స్టేడియంలో మంగళవారం జరిగిన పంజాబ్-బరోడా మ్యాచ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. భారత స్టార్ క్రికెటర్లు హార్దిక్ పాండ్యా (బరోడా), అభిషేక్ శర్మ (పంజాబ్) ఈ మ్యాచ్‌లో ఆడడం, స్టేడియంలోకి ప్రవేశం ఉచితం కావడంతో ఈ ఇరువురిని ప్రత్యక్షంగా చూసేందుకు ఫ్యాన్స్ పోటెత్తారు. మ్యాచ్ మధ్యలో ఒక అభిమాని హార్దిక్‌ను కలిసేందుకు మైదానంలోకి పరిగెత్తుకొని వెళ్లగా, భద్రతా సిబ్బంది వెళ్లి అతడిని వెనక్కి తీసుకొచ్చారు. - (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి-హైదరాబాద్)



డిజిటల్ డేటాపై సైబర్ కన్ను

- 'డిజిలాకర్' పేరుతో నకిలీ యాప్‌లు
- వినియోగదారులకు సైబర్ నిపుణుల హెచ్చరిక

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ సేవలు విస్తరిస్తున్న నేపథ్యంలో అసలు/నకిలీ యాప్‌లను గుర్తించడం కష్టంగా మారుతోంది. అధికారిక మూలాల నుంచి మాత్రమే యాప్‌లు డౌన్‌లోడ్ చేయడం, అనుమానాస్పద లింక్‌లను నివారించడం ద్వారా సైబర్ మోసాల నుంచి కాపాడుకోవచ్చని పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్రజలకు సంబంధించిన అత్యంత విలువైన డిజిటల్ డేటా ఉండే డిజిలాకర్‌పై సైబర్ నేరగాళ్ల దృష్టి పడిందని అధికారులు హెచ్చరిస్తున్నారు. డిజిటల్ డాక్యుమెంట్ స్టోరేజ్ సేవలందించే డిజిలాకర్ పేరుతో నకిలీవి విస్తరిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇటీవల కొన్ని అనధికారిక యాప్‌లు 'డిజిలాకర్' మాదిరిగా ఉండి వినియోగదారుల వ్యక్తిగత పత్రాలు, ఆర్థిక సమాచారం వంటి సున్నితమైన డేటాను దొంగిలించే ప్రయత్నాలు చేస్తున్నాయని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. డిజిలాకర్ అధికారిక మొబైల్ యాప్‌ను నేషనల్ ఈ-గవర్నెన్స్ డివిజన్ (ఎన్ఈజీడీ) మాత్రమే యాప్ స్టోర్‌లలో అందిస్తోంది. వాటినే వినియోగించాలని, ఇతర అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేస్తే, వ్యక్తిగత డాక్యుమెంట్లు, బ్యాంకు వివరాలు, ఆధార్ సంబంధిత సమాచారం లీక్ అయ్యే ప్రమాదం ఉందని సైబర్ సెక్యూరిటీ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మోసపూరిత యాప్‌లు మాల్‌వేర్‌ను ఉపయోగించి



మిగతా 8వ పేజీలో..



మందుల నిల్వలకు అవస్థలు

ఆరోగ్య కేంద్రాల్లో సరైన స్టోరేజీ లేక సమస్యలు

10



ఫ్యూచర్ సిటీ పెద్ద స్కామ్

10

ఏ అభివృద్ధి అయినా విధ్వంసం లేకుండా జరగడం లేదు

ప్రభుత్వానికి ఇండస్ట్రీ పాలసీ మీద స్పష్టత లేదు

సమ్మర్ యాక్షన్ పనులు 30 నాటికి పూర్తి కావాలి

- సీఈలను ఆదేశించిన సీఎండీ
- అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీలు



కొత్త సబ్‌స్టేషన్ పనులు పరిశీలించిన సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, మెట్రోజోన్ సీఈ కామేష్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సమ్మర్ యాక్షన్ పనులు డిసెంబరు 30 నాటికి పూర్తి చేయాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ చీఫ్ ఇంజనీర్లను (సీఈ) ఆదేశించారు. ఉన్నతాధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సమ్మర్‌యాక్షన్ ప్లాన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సర్కిళ్లలో చేపడుతున్న కొత్త సబ్‌స్టేషన్లు, 33 కేవీ, 11 కేవీ కొత్త ఫీడర్ల ఏర్పాటుతో పాటు ఫీడర్ల విభజన పనులను ఆకస్మిక తనిఖీలు చేయాలని ఎస్ఈలను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో విద్యుత్ కనెక్షన్లు పెరుగుతున్న నేపథ్యంలో డిమాండ్ భారీగా పెరిగే అవకాశాలుంటాయన్నారు. మేడ్చల్, రంగారెడ్డి జోన్లలో సమ్మర్‌లో సాధారణం కంటే 20-25 శాతం అధిక విద్యుత్ డిమాండ్ నమోదవుతుందనే ముందస్తు అంచనాలతో దక్షిణ డిస్కం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రేటర్‌లో వచ్చే వేసవిలో విద్యుత్ డిమాండ్ 5 వేల మెగావాట్లు దాటుతుందని అధికారులు అంచనావేస్తున్నారు. సబ్‌స్టేషన్లలో 150 యాంప్స్ లోడ్ మించితే అలర్ట్ కోసం ప్రత్యేక ఆలారం సిస్టంను సబ్‌స్టేషన్ల పరిధిలో అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

సమ్మర్ యాక్షన్ పనులు

కేటగిరి	సంఖ్య
33 కేవీ ఫీడర్లు (కొత్తవి/ విభజన)	101
11 కేవీ ఫీడర్లు (కొత్తవి/ విభజన)	327
అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు	13
పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు	123
డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (కొత్తవి)	3,241

అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు

వేసవి కాలం నాటికి కొత్త సబ్‌స్టేషన్లు రానున్నాయి. 24 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని దక్షిణ డిస్కం అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.



పనిచేయని పోలీస్ వెబ్‌సైట్

- వారం రోజులుగా సమస్య

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్ పని చేయడం లేదు. సాంకేతిక సమస్య తలెత్తిందని పోలీసులు చెబుతున్నారు. వెబ్‌సైట్ నిర్వహణలో తలెత్తిన సమస్యలను నిపుణులు పరిశీలిస్తున్నారని సైబర్ క్రైం డీసీపీ సుధీంద్ర తెలిపారు. 'వెబ్ (https://cyberabadpolice.gov.in/) బ్రౌజర్ ఓపెన్ చేస్తుంటే గేమింగ్ సైట్‌కు వెళ్తున్నట్లు గుర్తించాం. ఈ సమస్య వారం రోజుల క్రితం ఉత్పన్నమైంది. సమస్య ఎక్కడ ఉందో ఐటీ నిపుణులు గుర్తిస్తున్నారు. పునరుద్ధరణకు వారం రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలి' అని సూచించారు.



ఓయూలో అర్ధరాత్రి రోడ్డెక్కిన విద్యార్థులు

పాచిపోయిన అన్నం పెడుతున్నారంటూ ఆందోళన


రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న విద్యార్థులు


పాడైన అన్నం

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ సమస్యలపై ఓయూలో విద్యార్థులు అర్ధరాత్రి రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. ఈ-1 హాస్టల్లో పాడైన అన్నం, కూరలు వడ్డిస్తున్నారంటూ లా కాలేజీ విద్యార్థులు అన్నం వండిన పాత్రలతో మంగళవారం రాత్రి క్యాంపస్ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. వైస్ చాన్సలర్, చీఫ్ వార్డెన్, ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మెస్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, పాడైన ఆహార పదార్థాలు వడ్డిస్తున్నారని, మినరల్ వాటర్ సరఫరా చేయడం లేదని, నెల రోజులుగా ఈ సమస్య ఉందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ప్రిన్సిపాల్, చీఫ్ వార్డెన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు వెంటనే ఇక్కడికి వచ్చి సమస్యను ఇక్కడి కిక్కడే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లా కళాశాల ప్రిన్సిపాల్ ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. త్వరలో సమస్య పరిష్కరిస్తామని వారికి సర్ది చెప్పడంతో వారు శాంతించారు.

హైదరాబాద్ రుచులను ఇష్టంగా తింటా: సన్నీలియోన్


పుష్పగుచ్ఛంతో సన్నీలియోన్‌కు స్వాగతం పలుకుతున్న గౌతమి

బంజారాహిల్స్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రుచులంటే తనకు చాలా ఇష్టమని, ఇక్కడి రుచులను ఎప్పుడు ఆస్వాదిస్తుంటానని బాలీవుడ్ నటి సన్నీలియోన్ అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్‌సిటీ వద్ద ఓ జైలు మండిని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా రెస్టారెంట్ ఫౌండర్ గౌతమి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నేడు జర్నలిస్టుల మహాధర్నా

హైదరాబాద్,డిసెంబర్2(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో గడిచిన పన్నెండేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న మాసాబ్‌ట్యాంక్ సమాచార భవన్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అధ్యక్షుడు కె.విరాహత్ అలీ తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన జర్నలిస్టులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం అదే పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలపై స్పందించని పక్షంలో జర్నలిస్టుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

టీజీ సెట్ పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్‌షిప్‌నకు అర్హత సాధించేందుకు నిర్వహించే టీజీ సెట్-2025 పరీక్షలను వాయిదా వేసినట్లు సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10నుంచి మూడురోజుల పాటు నిర్వహించాల్సిన ఈ పరీక్షలను గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసినట్లు వెల్లడించారు.

రేపు సీడాక్‌లో ఫ్యాకల్టీ మీట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డాక్) హైదరాబాద్ శాఖ ఈనెల 4వ తేదీన ఫ్యాకల్టీ మీట్‌ను నిర్వహి స్తోందని సీ-డాక్ సెంటర్ హెడ్ డా.పీఆర్ లక్ష్మీ ఈశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పాల్గొనే వారికి సీ-డాక్‌లో పనిచేసే ఆర్ అండ్ డీ శాస్త్ర వేత్తలు, ఇంజనీర్లతో చర్చించే అవకాశం, ఆధునిక సాంకేతిక రంగాల్లో తాజా ధోరణులు, ఉద్యోగావకాశాలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. వివరాలకు 7207265580 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.


శిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు సర్టిఫికెట్‌ను ప్రదానం చేస్తున్న వైఎల్ శ్రీనివాస్, తదితరులు

నిథమ్‌లో ముగిసిన ఈవెంట్ మేనేజ్‌మెంట్ శిక్షణ

రాయదుర్గం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ(టీసీఈఐ) ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ అందించారు. గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్(నిథమ్)లో ఐదు రోజుల పాటు ఇచ్చిన శిక్షణలో 180మంది మహిళలు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్‌చాన్సులర్ వైఎల్ శ్రీనివాస్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఐటీహెచ్ఎం డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ, టీసీఈఐ జనరల్ సెక్రటరీ రవిబూరాతో పాటు పలువురు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థి ఆత్మహత్య


విజ్ఞాన్(ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థి సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, రాజాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి విజ్ఞాన్ తేజ్ ఓయూ మైనింగ్ ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతూ, కిన్నెర హాస్టల్‌లో ఉంటున్నాడు. సోమవారం మధ్యాహ్నమే క్లాస్ నుంచి హాస్టల్‌కు వెళ్లిపోయాడు. రాత్రి ఓయూలోని ఆక్సిజన్ పార్క్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన పలువురు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అతన్ని గాంధీ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, అధికారులు ఆస్పత్రికి వెళ్లి మృతుడి తల్లిదండ్రులను పరామర్శించారు. విద్యార్థులు క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోకూడదని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని వీసీ సూచించారు. విజ్ఞాన్ చురుకైన, తెలివైన విద్యార్థి అని రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి తెలిపారు. అతనికి ఎలాంటి అకడమిక్, అటెండెన్స్ సమస్యలు లేవని స్పష్టంచేశారు. ఘటనపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

పర్యావరణాన్ని కాపాడుతూ అభివృద్ధిలో ముందుకు సాగాలి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : దేశంతో పాటు అన్ని రాష్ట్రాల్లో పర్యావరణాన్ని కాపాడుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగాలని పర్యావరణవేత్త, ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లోని డా.బి.ఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో జాతీయ కాలుష్య నియంత్రణా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ప్రధాన ప్రాజెక్టులపై పర్యావరణ ప్రభావం అంచనా' అంశంపై మంగళవారం వెబినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అందరి భాగస్వామ్యం ఉండాలన్నారు. రాష్ట్రాల్లో అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ చట్టాలను అమలు చేస్తే వాతావరణంలో వచ్చే మార్పులను అరికట్టేందుకు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐసీ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ వైఎస్.కిరణ్మయి, ఎఫ్‌సీటీఎం డీన్ ప్రొఫెసర్ ఐ.ఆనంద్ పవార్, తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ప్రధాన కార్యాలయంలో మంగళవారం కాలుష్య నియంత్రణ సందేశాలతో సిద్ధం చేసిన పోస్టర్లను ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీజీపీసీబీ ఆధ్వర్యంలో బేగంపేట్‌లోని నేషనల్ హైస్కూల్ విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించారు.

వుడ్‌బ్రిడ్జ్ హోటల్‌లో ఐటీ సోదాలు

హైదరాబాద్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని వుడ్ బ్రిడ్జి హోటల్‌లో, దాని యజమాని అర్షద్ అలీఖాన్ ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఆదాయపుపన్ను శాఖాధికారులు మంగళవారం సోదాలు చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని పిస్తాహౌస్, మెహఫిల్,షాగౌస్ హోటళ్లలో మూడు రోజులకు పైగా ఐటీ అధికారులు సోదాలు నిర్వహించి దాదాపు రూ.600 కోట్ల మేరకు పన్ను ఎగవేత జరిగినట్లు గుర్తించారని సమాచారం. ఈ క్రమంలోనే ఆయా హోటళ్ల యజమాన్యాలతో దగ్గరి సంబంధాలున్న వుడ్ బ్రిడ్జ్ హోటల్‌లోనూ తనిఖీలు నిర్వహించి పన్ను ఎగవేతకు సంబంధించిన సాక్ష్యాధారాలను ఐటీ అధికారులు సేకరించినట్లు తెలుస్తోంది.



ఎక్సైజ్ దాడుల్లో ముగ్గురి అరెస్టు

- 1.900 కేజీల గంజాయి స్వాధీనం

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్న ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు స్మగ్లర్స్‌ను అరెస్టు చేసి 1.900 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి పరిధిలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో ఎస్టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు దాడులు చేశారు. ఒడిశాకు చెందిన పరిమళ, బసంతిలను అరెస్టు చేశారు. వారి నుంచి 1,200 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారికి సహకరించిన సాకేత్‌బాబు, కాంబ్లే మురళి పరారీలో ఉన్నారు.

- శేరిలింగంపల్లి నెహ్రూనగర్ ప్రాంతంలో ఎస్టీఎఫ్ ఎస్సై మంజు తన బృందంతో రంగంలోకి దిగి మంగ్లీ నరేష్ అనే స్మగ్లర్‌ను పట్టుకున్నారు. అతని నుంచి 710 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.


నాంపల్లిలో పట్టుబడిన ఇద్దరు మహిళా స్మగ్లర్స్

రూ.50లక్షలతో పరార్

- మెడికల్ కోడింగ్‌లో కోచింగ్ ఇస్తానని మోసం
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

హైటెక్‌సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మెడికల్ కోడింగ్‌లో కోచింగ్ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని నమ్మించి పలువురు విద్యార్థుల నుంచి సుమారు రూ.50లక్షలు వసూలు చేసి ఓ వ్యక్తి పరారయ్యాడు. మాదాపూర్ పోలీసు స్టేషన్‌పరిధిలోని కొండాపూర్‌లో జరిగిన ఘటనకు సంబంధించి బాధితులు, ,పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొండాపూర్‌లో మైండ్ స్పార్క్ పేరుతో దిలీప్ ఓ సంస్థను నిర్వహిస్తున్నాడు. అయితే అతని వద్ద శ్రీకాంత్ జోషి అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. సంస్థలో కోడింగ్ కోసం వచ్చే విద్యార్థినులకు మాయమాటలు చెప్పాడు. కోడింగ్ క్లాస్ పాస్ చేయిస్తానని, అనంతరం ఉద్యోగం కూడా ఇప్పిస్తానని నమ్మించాడు. ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష చొప్పున వసూలు చేశాడు. అలా 50 మంది నుంచి డబ్బు వసూలు చేసి పరారయ్యాడు. అయితే సంస్థలో ఇంతటి మోసం జరుగుతున్నా.. .సంస్థ సీఈఓ తనకు ఏమీ తెలియదని, తాను కూడా మోసపోయానని చెబుతున్నాడు. బాధితులు మంగళవారం మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రూ.50 లక్షల మోసం

పాఠశాలలో పెట్టుబడుల పేరిట చీటింగ్.. ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పాఠశాలలో పెట్టుబడుల పేరిట రూ.50 లక్షలు తీసుకొని మోసం చేసిన ముగ్గురిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. పోలీసుల కథనం ప్రకారం జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 44లో నివాసముంటున్న నీరజ్ అగర్వాల్ ఓ ప్రైవేటు కంపెనీ నిర్వహిస్తున్నారు. 2023 డిసెంబరులో కమలాపురికాలనీలోని రిథమ్ ఎడ్యుకేషనల్ సొసైటీకి సంబంధించి చన్నబోయిన గోవిందు, చన్నబోయిన శ్రీదేవి, కె.లక్ష్మీప్రసన్నతో పరిచయం ఏర్పడింది. వారు పాఠశాలలను విస్తరిస్తున్నామని, పెట్టుబడి పెట్టాలని నీరజ్‌ను కోరారు. ప్రతి నెలా 25శాతం లాభాలు వస్తాయని నమ్మించాడు. దీంతో నీరజ్ రూ.50 లక్షలు పెట్టుబడిగా పెట్టాడు. ఓ నెల రాబడి ఇచ్చిన ముగ్గురు ఆ తరువాత నుంచి ముఖం చాటేశారు. మోసపోయినట్టు గ్రహించిన బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గొప్ప పరిపాలనాదక్షుడు మర్రి చెన్నారెడ్డి

(7వ పేజీ తరువాయి)

అంకురార్పణ చేసి తెలంగాణకు గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి మర్రి చెన్నారెడ్డి అని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఏ విషయాన్నైనా సమగ్రంగా తెలుసుకోవాలన్న ఆసక్తి మర్రి చెన్నారెడ్డి కనబర్చే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గౌసుద్దీన్, వాజిద్ హుస్సేన్, కేశవ్, శ్రీరాముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


డిజిటల్ డేటాపై సైబర్ కన్ను

(7వ పేజీ తరువాయి)

ఫోన్లలోకి చొరబడవచ్చని, పాస్‌వర్డ్స్ ఓటీపీ వంటి కీలక సమాచారాన్ని చోరీ చేయవచ్చని పేర్కొంటున్నారు.

పాటించాల్సిన జాగ్రత్తలు

- స్పాన్సర్డ్ లింక్స్‌కి దూరంగా ఉండాలి. సెర్చ్ ఇంజిన్‌లు లేదా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో కనిపించే ప్రకటనల ద్వారా వచ్చిన యాప్ లింక్స్ క్లిక్ చేయకూడదు.
- ఏదైనా యాప్ డౌన్‌లోడ్‌కు ముందు రేటింగ్స్, రివ్యూలు పరిశీలించండి. అనుమానాస్పద వ్యాఖ్యలున్న యాప్‌ల జోలికి వెళ్లొద్దు.



గెజిట్ అనంతరం.. పునర్విభజన

(7వ పేజీ తరువాయి)

చేయనున్నట్టు సమాచారం. ముసాయిదా ప్రకారం మునిసిపాల్టీలు, కార్పొరేషన్లను సమీపంలోని జోన్ల పరిధిలోకి తీసుకువస్తారని తెలుస్తోంది. ఇక నుంచి అక్కడ అభివృద్ధి పనులకు సంబంధించిన ఆమోదం జోనల్ కమిషనర్ స్థాయిలో జరగనుంది. ఆయా సంస్థలకు ప్రత్యేకంగా జోన్లు ఏర్పాటుచేసే అవకాశమూ లేకపోలేదన్న వాదనా వినిపిస్తోంది. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ వరకు జీహెచ్ఎంసీని విస్తరించాలన్న ప్రతిపాదనకు గెజిట్ నోటిఫికేషన్‌తో చట్టబద్ధత వస్తుందని, దీనికి సంబంధించి ప్రత్యేక గెజిట్ విడుదలవుతుందని ఓ అధికారి తెలిపారు.

విలీనం.. డేటా బదిలీ..

ముసాయిదాపై గవర్నర్ సంతకంతో విలీన ప్రక్రియ అధికారికంగా జరిగినట్టే అని, గెజిట్ ప్రకటనతో ఇది పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శివారు కార్పొరేషన్లు, మునిసిపాల్టీల్లోని ప్రత్యేక అధికారులు డేటా సిద్ధం చేస్తున్నారు. ఆయా స్థానిక సంస్థల్లో ఉద్యోగులు, ఆస్తులు, ఆస్తిపన్ను, నిర్మాణ అనుమతుల జారీ, ట్రేడ్ లైసెన్స్‌లు, తదితర ఆదాయ వనరులు, ఏటా ఎన్ని జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారు..? పారిశుధ్య కార్మికులు, రహదారుల విస్తీర్ణం, వరద కాలువల సమాచారం వంటివి సిద్ధం చేస్తున్నారు. నిత్యం ఎంత చెత్త వెలువడుతోంది? వాటిని ఎలా సేకరిస్తున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? సంస్థ ఆదాయం, వ్యయం వివరాలతో నివేదిక సిద్ధం చేసినట్టు తెలిసింది. ఓ కార్పొరేషన్‌కు ప్రత్యేక అధికారిగా ఉన్న జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ ఒకరు మంగళవారం అక్కడి కార్యాలయంలోనే ఉన్నారు. సమస్త సమాచార సేకరణ, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి ఉద్యోగులతో చర్చించారు. మరో స్పెషల్ ఆఫీసర్.. గతంలో తాను పాలనాపరమైన అనుమతులు జారీ చేసిన పార్కుల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం తదితర పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం గెజిట్ విడుదల చేస్తే ఆయా మునిసిపాల్టీలు, కార్పొరేషన్ల విలీనం పూర్తయినట్టే అని, భౌగోళికంగా, అధికారిక సమాచార మార్పిడి పూర్తి చేయాల్సి ఉంటుందని, సంబంధిత వివరాల రికార్డులు జీహెచ్ఎంసీ ఆధీనంలోకి తీసుకోవాల్సి ఉంటుందని ఓ అధికారి చెప్పారు. డేటాతో సహ ఇతరత్రా అధికారిక విలీన ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను ఓ డిజిగ్నేటెడ్ ఆఫీసర్‌కు అప్పగిస్తారని తెలుస్తోంది.

జీవోలో అవకతవకలపై విచారణ జరిపించాలి

● తెలంగాణ ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్

బర్కత్‌పుర, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆటోడ్రైవర్లను ఆదుకోవడానికి జారీ చేసిన జీవోలో జరిగిన అవకతవకలపై, ఫైనాన్సర్ల దోపిడీపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గ్రేటర్ అధ్యక్షుడు షభాంకర్ దయానంద్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణగూడ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకానికి కొంత మంది షోరూమ్ యజమానులు, కార్పొరేట్, ఫైనాన్సర్ల డీలర్లు కలిసి తమ లాభాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. అర్హులైన ఆటోడ్రైవర్లకు ఆటోలు ఇవ్వకుండా ప్రభుత్వ అనుమతితో వచ్చిన ఆటో వాహనాలను కొంత మంది షోరూమ్ యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు నర్సింహరెడ్డి, మల్లేష్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, అంబుదాసు, సైదులు, నాగమల్లు, అమిత్, నాగరాజు, ఎండీ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్‌గా రామకృష్ణ



బర్కత్‌పుర, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్‌గా వేముల రామకృష్ణ నియమితులయ్యారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్న రామకృష్ణ జేఏసీ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, శాతావాహన, తెలంగాణ మహాత్మా గాంధీ యూనివర్సిటీల విద్యార్థి నాయకులు మంగళవారం సమావేశమై వేముల రామకృష్ణను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'కార్మికుల సంక్షేమానికి కృషి'

మంగళ్‌హాట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాంక్రీట్ మిల్లర్ లేబర్ అసోసియేషన్ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకిటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బి.గోపాల్ అన్నారు. కాంక్రీట్ మిల్లర్స్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మిల్లర్ మేస్త్రీలకు చేయూత కార్యక్రమం చేవెళ్లలో జరిగింది. ఈకార్యక్రమానికి చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సతీష్ పాల్గొని ఇటీవల అకాల మరణం పొందిన పవన్‌కుమార్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏజీటీయూసీ జిల్లా అధ్యక్షుడురామస్వామి, సత్యనారాయణ, సౌత్ జోన్ అధ్యక్షుడు శాంతమ్మ, ఈస్ట్‌జోన్ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, స్టేట్‌జాయింట్ సెక్రెటరీ పుట్ట భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యో పాపం!

● పంచాయతీ ఎన్నికలు లేవు.. ● పుర పోరు ఎప్పుడూ చూడలేదు

● ఆ రెండు గ్రామాలను ఆగం చేసిన విలీన ప్రక్రియ



జన్వాడ, మిర్జాగూడ గ్రామాలకు వెళ్లే ప్రధాన ద్వారం

పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా, మున్సిపాలిటీలను కార్పొరేషన్‌లుగా, అక్కడి నుంచి గ్రేటర్‌లో కలుపుతూ ఉంటారు. ఇది వ్యవస్థలో కీలకమైన అంశం. అయితే ఇటీవల ప్రభు త్వం శివారు మున్సిపాలిటీలను గ్రేటర్‌లో కలిపిన విషయం తెలిసిందే. తుది నిర్ణయం రెండు గ్రామాలకు శాపంగా మారింది. ప్రస్తు తం ఆ రెండు గ్రామాలు అటు పంచాయతీ ఎన్నికలకు నోచుకోకా, ఇటు మున్సిపాలిటీ ఎన్నికలు ఏనాడు ఎదుర్కోలేక గ్రేటర్‌లో కలిసిపోయాయి. ఆ రెండు గ్రామాల ప్రజలను, నాయకులను అయ్యో పాపం అంటున్నారు. ఆ రెండు గ్రామాలు ఉన్న మండలం, ప్రస్తు తం పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. వీరు మాత్రం ఇటు మున్సిపల్ లేక అటు పంచాయతీ లేక లబోదిబో మంటున్నారు.

నార్సింగ్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గండిపేట మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలతో నార్సింగ్ మున్సిపాలిటీ ఏర్పడింది. వీరికి ఒక దఫా మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. 18 మంది కౌన్సిలర్లుగా గెలిచారు. ఐదేళ్ల హోదా, అధికారం అనుభవించారు. ఈ మున్సిపాలిటీ పక్కనే శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ, మిర్జాగూడ గ్రామాలను ఆరు నెలల క్రితం నార్సింగ్ మున్సిపాలిటీలో ప్రభుత్వం కలిపింది. నార్సింగ్ మున్సిపల్ కౌన్సిల్ ముగిసిన తర్వాత అటు గ్రామ పంచాయతీల కాల పరిమితి ముగిసిన తర్వాత ఈ రెండు గ్రామాలను నార్సింగ్ మున్సిపాలిటీలో విలీనం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు ఈ రెండు గ్రామాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇటీవలె ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు నగారా మోగించింది. శంకర్‌పల్లి మండలంలో మొత్తం 20 గ్రామాలు ఉండగా, ఈ రెండు గ్రామాలు తప్ప మిగతా గ్రామాల్లో పంచాయతీ హడావిడి నడుస్తోంది. జన్వాడా, మిర్జాగూడ గ్రామాల నాయకులు మాత్రం తమకు త్వరలో మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని సంబర పడ్డారు.

అయితే ప్రభుత్వం వీరి ఆశలపై నీళ్లు చల్లింది. నార్సింగ్ మున్సిపాలిటీని గ్రేటర్‌లో విలీనం చేస్తున్నామని ప్రకటించడంతో పాటు ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీంతో ఈ రెండు గ్రామాల ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. అటు పంచాయతీ ఎన్నికలు లేక, ఇటు మున్సిపల్ ఎన్నికలు లేక అక్కడి నాయకుల రాజకీయ భవిష్యత్తుకు శుభం కార్డు పడింది. ఎందుకంటే గ్రేటర్‌లో నార్సింగ్ మున్సిపాలిటీ అంతా ఒకే డివిజన్‌గా మారబోతుంది. అక్కడ నాయకులకు పోటీచేసే అవకాశం లేకుండా పోయింది. పంచాయతీ పరిపాలన ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో కనీసం 20మంది స్థానిక ప్రజా ప్రతినిధులు ఉండేవారు. ఇప్పుడు ఆ అవకాశం లేదు. నార్సింగ్ మున్సిపాలిటీగా ఉండి ఎన్నికలు జరిగినా జన్వాడలో ముగ్గురు, మిర్జాగూడలో ఇద్దరు కౌన్సిలర్లు ఉండేవారు. అక్కడ ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. ఈ రెండు గ్రామాల్లో హేమాహేమీ నాయకులు ఉన్నా, వారు పోటీచేసే పరిస్థితి మాత్రం పోయింది. ఈ రెండు గ్రామాల్లో రాజకీయ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మిగతా బడా నాయకులు, మంత్రులు చాలా మంది పరిచయాలు ఉన్నా, ఆ పరిచయాలు ఎందుకూ పనికిరాకుండా పోతుంది. మా రాజకీయ జీవితం ముగిసిపోతుందని, గ్రేటర్‌లో పోటీ చేసినా గెలిచే అవకాశం లేదని, గెలిచినా ఏ ఒక్కరో మున్సిపాలిటీ మొత్తానికి ఉంటారని ఆ స్థాయి రెండు గ్రామాల నాయకులు లేదనేది స్పష్టమవుతోంది. శంకర్‌పల్లి మండలం గ్రామాలు కావడంతో, గండిపేట మండలంలోని మిగతా ఐదు గ్రామాల్లో వారికి ఉనికి ఉండదు కాబట్టి, స్థానికేతరులు అవుతారు, కాబట్టి గెలవరనేది స్పష్టమైంది.



తెలంగాణ తల్లికి నివాళులర్పిస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్

ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారు

గోషామహల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని, రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆపార్టీ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం గోషామహల్ గోడేకీ ఖబర్ వద్ద తెలంగాణ తల్లికి ప్రత్యేక పూజలు చేసి కార్యకర్తలతో కలిసి పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శీలం సరస్వతి, రామరాజు, రియాజ్, గోపీ, శ్రీనివాస్, గోపాల్, రాకేశ్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాండింగ్ కేబుల్స్ దొంగల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 2 (ఆంధ్రజ్యోతి):బాండింగ్ కేబుల్స్ దొంగిలించి తక్కువ ధరకు స్క్రాప్‌లో విక్రయిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతం తెలిపిన వివరాల ప్రకారం... బండ్లగూడ జాగీర్ ప్రాంతానికి చెందిన దంగ్గే ఓంకార్, శ్రీవతి అరుణ్‌కుమార్, సంధ్యాపాగుల కార్తీక్, దేవరెంటి నరసింహ, పీరం చెరువు ప్రాంతానికి చెందిన పూజారి సాయి కిరణ్ కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఐదు మంది కలిసి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నార్సింగి, గచ్చిబౌలి, మోకిల, శంకర్‌పల్లి, ఆర్‌జీఐఏ, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో బాండింగ్ కేబుల్స్ దొంగిలించారు. చెడు అలవాట్లకు బానిసలై సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో దొంగతనాలకు పాల్పడ్డారు. ఇలా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ శాఖకు చెందిన విద్యుత్ కేబుల్స్‌ను దొంగిలించి, వాటిని స్క్రాప్ దుకాణాల్లో విక్రయించారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు 4ముఠా సభ్యులతో పాటు దొంగతనం చేసి తెచ్చిన సామాగ్రిని కొనుగోలు చేసిన వ్యక్తిని సైతం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి బాండింగ్ కేబుల్స్‌తో పాటు రూ.1.27లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారని డీసీపీ తెలిపారు.

తప్పిపోయిన బాలుడిని పట్టుకున్న పోలీసులు

చాంద్రాయణగుట్ట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన బాలుడిని పోలీసులు అరగంటలో పట్టుకుని తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈ సంఘటన వట్టేపల్లి అల్ మదీనాలో మంగళవారం జరిగింది. ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. వట్టేపల్లి అల్ మదీనా హోటల్ ప్రాంతానికి చెందిన సయ్యద్ కరీమ్ దంపతులు తమ కుమారుడు జోహన్(3)ను మంగళవారం సాయంత్రం ఇంటివద్ద వదిలి మార్కెట్‌కు వెళ్లారు. తిరిగి వారు ఇంటికి వచ్చేసరికి జోహన్ కనిపించలేదు. తల్లిదండ్రులు ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఫలక్‌నుమా పోలీసులను ఆశ్రయించారు. వారు హుటాహుటిన స్థానిక బస్తీల్లో సీసీ కెమెరాలను పరిశీలించారు. వాటి ఆధారంగా బాలుడి ఆచూకీని అరగంటలో కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

'ఉద్యోగులకు వర్సిటీల ద్వారానే వేతనాలు చెల్లించాలి'

రాజేంద్రనగర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో స్వయం ప్రతిపత్తి కలిగిన విశ్వవిద్యాలయాలకు ఆయా విశ్వవిద్యాలయాల ద్వారా గతంలో ఇచ్చిన మాదిరిగానే నెలనెల వేతనాలు చెల్లించాలని ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా విశ్వవిద్యాలయాలకు ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నారని, అలా చేయవద్దన్నారు. ఉద్యోగుల వివరాలు, వారి ఆధార్, పాన్ కార్డులు తీసుకొని, వేతనాలు మాత్రం విశ్వవిద్యాలయాల ద్వారా చెల్లించాలన్నారు. ఆర్థికశాఖ కార్యదర్శి నిర్వాహకంతో గత నెలలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీకి 12వ తేదీన వేతనాలు ఇచ్చారన్నారు. డిసెంబరు 2వతేదీ వచ్చినా వేతనాలు ఇవ్వలేదన్నారు. ప్రతి నెలా విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే చెక్ బౌన్స్‌లు అవుతాయని, లోన్స్ చెల్లింపునకు ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు. ఈవిషయమై ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులతో పాటు విశ్వవిద్యాలయాల నాయకత్వంతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామన్నారు.

మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/tHiie0Cలో చదవండి.
Note: Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు. నోట్: htpps://epaper.andhra-jyothy .comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.

సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తుల ఆహ్వానం

బర్కత్‌పుర, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నేషనల్ అకాడమి ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్న సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు అకాడమి డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆమె తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హాకింగ్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హాకింగ్ తదితర కోర్సులలో శిక్షణ పొందవచ్చని ఆమె తెలిపారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్లను ప్రదానం చేస్తామన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాలకు 7893141797 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

చెస్ విజేతలు ప్రణవ్, నాగేశ్వరి



ట్రోఫీతో విజేతలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లో ప్రణవ్, కె.నాగేశ్వరి విజేతలుగా నిలిచారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఈ టోర్నీ అండర్-15 బాలుర విభాగంలో ప్రణవ్ ఐదు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ట్రోఫీ కైవసం చేసుకున్నాడు. పడాల రిత్విక్ 35 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచాడు. బాలికల విభాగంలో నాగేశ్వరి 4పాయింట్లతో విజేతగా చర్విశ్రీ 2 పాయింట్లతో రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది. ఈ పోటీల్లో మొత్తం 165 మంది పాల్గొన్నారు. అంతర్జాతీయ చెస్ ఆర్బిటర్ చంద్రమౌళి విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.

ఘరానా దొంగ అరెస్ట్

● రూ. పది లక్షల విలువైన సొత్తు స్వాధీనం

మదీన, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దొంగతనాలు చేస్తూ తప్పించుకొని తిరుగుతున్న ఓ ఘరాన దొంగను బండ్లగూడ పోలీసులు అదుపులోకి తీసుకొని అతడి నుంచి రూ. పది లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్ వివరాలను వెల్లడించారు. గత నెల 6న ఖుబా కాలనీలో జరిగిన ఓ దొంగతనం కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు బాలాపూర్‌లో నివసిస్తున్న మహ్మద్ సలీమ్ అలియాస్ సునిల్ శెట్టి(52)ని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడు. అతడి నుంచి రూ. పది లక్షల విలువ చేసే పది తులాల బంగారు, పది తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో బండ్లగూడ ఇన్‌స్పెక్టర్ ఆర్.దేవేందర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నిందితుడి నేర చరిత్ర

మహ్మద్ సలీమ్ అలియాస్ సునిల్ శెట్టి సుమారు 150 దొంగతనం కేసుల్లో నిందితుడని ఏసీపీ సుధాకర్ తెలిపారు. 2018, 2021లో పీడీ యాక్ట్‌పై రెండు సార్లు జైలుకు వెళ్లొచ్చాడు. తాజాగా 2025 ఆగస్టులో జైలు నుంచి విడుదలై తిరిగి దొంతనాలకు పాల్పడుతున్నాడు. తాజాగా మూడు ఇళ్లల్లో దొంగతనానికి పాల్పడినట్టు నిందితుడు అంగీకరించాడు.



వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభంలో కలెక్టర్ హరిచందన, హనుమంతరావు

చదువుతోపాటు టెక్నాలజీలోనూ ముందుండాలి

కలెక్టర్ హరిచందన

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంచుతాయని కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లోని శ్రీహనుమాన్ వ్యాయామశాల పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ ఎగ్జిబిషన్, జిల్లాస్థాయి బాల్ వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు టెక్నాలజీలో కూడా ముందుండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుండడంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. కాగా, ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్‌లో 179 ఎగ్జిబిట్లు, అలాగే బాల్ వైజ్ఞానిక ప్రదర్శనలో 130కి పైగా ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ సురేఖ, డీఈఓ ఆర్. రోహిణి, డిప్యూటీ డీఈఓ వెంకటేశ్వర్లు, మైథిలి శరన్, జిల్లా సైన్స్ అధికారి ధర్మేందర్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ హరిచందన దాసరి అధికారులకు సూచించారు. డిసెంబర్ 7న జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో విధివిధానాలపై మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ శిల్పవల్లి, డీఆర్ఓ వెంకటాచారితో కలిసి ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో మొత్తం 37,000 మందికి పైగా ఓటర్లు బ్యాలెట్ విధానంలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని, ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర ముంబై, రాజస్థాన్‌లోని జైపూర్, బిల్వాడ, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాలో ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 7వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉంటుందని, ఓట్ల లెక్కింపు డిసెంబర్ 8న జరుగుతుందని చెప్పారు. సమావేశంలో ఏసీపీ ప్రవీణ్, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్స్‌కు త్వరలో పోస్టింగ్స్ : చిన్నారెడ్డి



సీఎం ప్రజావాణిలో చిన్నారెడ్డికి
వినతి పత్రం అందజేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్స్

బేగంపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పోటీ పరీక్షల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 1260మంది ల్యాబ్ టెక్నీషియన్స్‌కు త్వరలో పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి డా.చిన్నారెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం జరిగిన సీఎం ప్రజావాణికి భారీఎత్తున ల్యాబ్ టెక్నీషియన్స్ తరలి వచ్చారు. తమకు పోస్టింగ్స్ త్వరగా ఇప్పించాలని వారు కోరారు. వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడిన చిన్నారెడ్డి కొద్ది రోజుల్లో పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు ల్యాబ్ టెక్నీషియన్స్‌కు తెలిపారు. దీంతో వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

విమానంలో ప్రయాణికురాలికి అస్వస్థత

శంషాబాద్ రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): భువనేశ్వర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న 6ఈ 6912 ఇండిగో విమానంలో జాష్నంది దేబోశ్రీ(40)కి విమానం గాల్లో ఉండగా విపరీతమైన కడుపు నొప్పి వచ్చింది. గమనించిన తోటి ప్రయాణికులు విమాన సిబ్బందికి సమాచారం అందించారు. సాయంత్రం 4.05 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం విమానం ల్యాండ్ కాగానే ఏఎంసీ సిబ్బంది ఆమెను ఎయిర్‌పోర్టులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి అనంతరం మెరుగైన వైద్యం కోసం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండడంతో ఆ తర్వాత ఆమెను ఇంటికి పంపించినట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు తెలిపాయి.

రెజ్లింగ్‌లో రాణిస్తున్న కానిస్టేబుల్‌కు ప్రోత్సాహకం



కానిస్టేబుల్ చరణ్‌కు నగదు ప్రోత్సాహకం
అందజేస్తున్న కమిషనర్ హరికిరణ్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూనే.. రెజ్లింగ్‌లో అద్భుతంగా రాణిస్తున్నారు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ చరణ్. 2024-25లో జరిగిన ఆల్ ఇండియా సర్వీసెస్ రెజ్లింగ్ టోర్నమెంట్ జాతీయ స్థాయిలో మూడో స్థానం సాధించిన చరణ్‌ను ఆబ్కారీ శాఖ కమిషనర్ హరికిరణ్ అభినందించి ప్రోత్సహించారు. మెరుగైన శిక్షణ తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. శిక్షణ కోసం తనవంతుగా రూ. 75వేలు ఆర్థిక సాయం చేశారు. కమిషనర్‌తోపాటు ఇన్‌చార్జి అడిషనల్ కమిషనర్ ఖురేషి, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ ఉన్నారు. 2025లో రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో చరణ్ రెండోస్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. 2024-25లో ఆల్ ఇండియా సర్వీసెస్ రెజ్లింగ్ టోర్నమెంట్ జాతీయ స్థాయిలో మూడో స్థానం సాధించాడు. 2025-26లో జరగనున్న ఆల్ ఇండియా సర్వీసెస్ రెజ్లింగ్ టోర్నమెంట్‌కు సన్నద్ధమవుతున్నాడు.

మందుల నిల్వలకు అవస్థలు

ఆరోగ్య కేంద్రాల్లో సరైన స్టోరేజీ లేక సమస్యలు



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లోని కొన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో మందుల నిల్వకు సరైన స్టోరేజీ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మందుల నిల్వ చాలా ముఖ్యం. లేకపోతే వాటి విలువను కోల్పోయే ముప్పు ఉంటుంది. జబ్బులపై మందుల పనిచేయాలంటే సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయాల్సిన అవసరముంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 125 వరకు యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీలున్నాయి. ఇందులో సగానికి పైగా ఆరోగ్య కేంద్రాల్లో డ్రగ్ స్టోరేజీలు లేవు. దీంతో మందులను అల్మారా, సెల్ఫ్, డబ్బాల్లో మందులను నిల్వ ఉంచుతున్నారు. యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీలలో సాధారణ మందులే కాకుండా పిల్లలకు ఇచ్చే వ్యాక్సినేషన్లు, గర్భిణులకు ఇచ్చే ఇంజెక్షన్లు ఉంటాయి. పిల్లలకు దగ్గు, జలుబు, జ్వరం, ఇతర సమస్యలకు నిల్వ చేయలేని పరిస్థితి. ఆరోగ్య కేంద్రాల్లో చాలా చోట్ల ఏసీ సదుపాయం లేదు. నిబంధనల ప్రకారం తగిన ఉష్ణోగ్రతలో మందులను ఉంచడం లేదు. ఇలా సరైన స్థలంలో మందులను నిల్వ చేయకపోతే వాటి ప్రాపర్టీస్ కోల్పోతాయని నిపుణులు చెబుతున్నారు. సరైన నిల్వ లేని మందుల ఇవ్వడం వల్ల జబ్బు నయం అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెబుతున్నారు. ఆరోగ్య కేంద్రాల్లో అత్యంత ముఖ్యమైన డ్రగ్ స్టోరేజీని ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపాల్సిన అవసరముందంటున్నారు.

మంత్రి అజారుద్దీన్‌కు సత్కారం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్. విజయానంద్ సత్కరించారు. మంగళవారం సచివాలయంలో అజారుద్దీన్‌ను ఆయన కార్యాలయంలో విజయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. క్రికెటర్‌గా, హెచ్‌సీఏ అధ్యక్షుడిగా రాణించిన అజారుద్దీన్ మంత్రిగా కూడా ప్రజాసేవ బాగా చేసి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఫ్యాక్టరీల్లో నైపుణ్యాభివృద్ధి మెరుగుపడాలి

- ప్రతీ భద్రతా చర్య ప్రాణాలను కాపాడుతుంది
- పారిశ్రామిక ఎల్‌పీజీ, సీఎన్‌జీ భద్రతా అవగాహన వర్క్‌షాప్‌లో దానకిశోర్



మాట్లాడుతున్న దానకిశోర్

హైదరాబాద్‌సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఫ్యాక్టరీల్లో నైపుణ్యాభివృద్ధి మెరుగుపడాల్సి ఉందన్నారు తెలంగాణ కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్. రెడ్‌హిల్స్‌లోని సురానా ఆడిటోరియంలో జరిగిన 'పారిశ్రామిక ఎల్‌పీజీ, సీఎన్‌జీ భద్రతా అవగాహన మరియు అత్యుత్తమ పద్ధతులు' పై సోమవారం జరిగిన ఒక రోజు వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణాలోని పలు ఫ్యాక్టరీల నుంచి హాజరైన అతిథులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీలలో భద్రత పరంగా తీసుకునే అతి చిన్న జాగ్రత్త కూడా కొంత మంది ప్రాణాలను కాపాడేందుకు తోడ్పడుతుందన్నారు. భద్రతా ప్రమాణాలను అనుసరించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని సూచించారు. ఇళ్లతోపాటుగా పారిశ్రామిక ప్రాంతాల్లో ఎల్‌పీజీని సురక్షితంగా నిర్వహించాల్సిన ఆవశ్యకతను వివరించిన ఆయన భద్రతా ప్రమాణాలను క్రమం తప్పకుండా సమీక్షించుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు అనుసరించే అత్యుత్తమ పద్ధతులను పారిశ్రామిక ఎల్‌పీజీ వినియోగదారులు కూడా అనుసరించాలని సూచించారు. తెలంగాణా ఫ్యాక్టరీస్ డైరెక్టర్ వై.మోహన్‌బాబు మాట్లాడుతూ కార్మిక, ఉపాధి శాఖ మార్గదర్శకాల ప్రకారం తాము ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమాన్ని రెండు నెలల క్రితం నిర్వహించామని, ఈ శిక్షకులు గత రెండు నెలల కాలంలో 35వేల మంది ఉద్యోగులకు భద్రతా ప్రక్రియల పట్ల శిక్షణ అందించారన్నారు. రాబోయే నెలల్లో జిల్లా స్థాయిలో ఫ్యాక్టరీల కార్మికులకు శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సేఫ్టీ కౌన్సిల్, తెలంగాణ చాప్టర్ గౌరవ కార్యదర్శి వైవీ శశికుమార్ సహా పలువురు పాల్గొన్నారు.

అభ్యసనంలో అనుభవశాలి 'రంగాచార్య'

ప్రభుత్వ పూర్వ సలహాదారు కేవీ రమణాచారి



రంగాచార్యకు పురస్కారం అందజేస్తున్న కేవీ రమణాచారి,
కసిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అధ్యయనం, అభ్యసనంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ రంగాచార్య విశేష అనుభవశాలి అని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ 40వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎన్టీఆర్ కళామందిర్‌లో రంగాచార్యకు విశిష్ట పురస్కారం-2024 ప్రదానం చేశారు. పురస్కారం కింద రూ.లక్ష నగదు, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీ రమణాచారి మాట్లాడుతూ.. సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్న మహనుభావులకు ఏటా తెలుగువర్సిటీ అందించే విశిష్ట పురస్కారం ఈ ఏడాది రంగాచార్యకు ఇవ్వడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తనకు సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, భిక్ష పెట్టిన గురువు రంగాచార్య అని అన్నారు. పురస్కార గ్రహీత రంగాచార్య మాట్లాడుతూ పాలెం కళాశాలలోనే తన మొదటి ఉద్యోగమని, అక్కడే రిటైర్డ్ అయ్యానని తెలిపారు. పాలెంలో చదువుకున్న వాళ్లందరూ వివిధ రంగాల్లో నిష్ణాతులయ్యారని, విశ్వజనకీర్తియుడినై ఉన్నానంటే పాలెం జిల్లా నీళ్ల గొప్పతనమేనని చెప్పారు. రిజిస్ట్రార్, ఆచార్య కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ.. 1985 డిసెంబర్ 2న తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు కాగా 40 ఏళ్లలో 1800 మంది కళాకారులను, సాహితీవేత్తలను సన్మానించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో 2023లో బాచుపల్లి క్యాంపస్‌లో అత్యాధునిక భవనాలు, సౌకర్యాలతో విశ్వ విద్యాలయం రూపు దిద్దుకున్నట్లు వెల్లడించారు.

30 ఏళ్ల మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్



హిమాయత్‌నగర్- ఆదర్శనగర్ బస్తీలో
పర్యటిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): హిమాయత్‌నగర్- ఆదర్శనగర్ బస్తీ పరిసరాల్లో 30 ఏళ్లుగా పరిష్కారం కానీ మురుగు సమస్యను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్యకు గల కారణాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. మురుగునీరు సాఫీగా వెళ్లక, ఇళ్లలోకి, బోరు బావుల్లోకి చేరడం, నాలాల్లో కలవడం వల్ల తాగునీరు కలుషితమవుతుందని వచ్చిన ఫిర్యాదులు పరిశీలించారు. మురుగు, వరద నీరు ఎటువైపు వాలుగా వెళ్తుందో పరిశీలించి వెంటనే పనులు మొదలుపెట్టాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఆదేశించారు. 6 మీటర్ల మేర కొన్ని పైపులైన్లు దెబ్బతిన్నాయని, వాటిని మార్చితే సరిపోతుందని స్థానిక వాటర్‌బోర్డు అధికారులు కమిషనర్‌కు వివరించారు. పైనుంచి వస్తున్న వరద, మురుగు నీటిని అంచనా వేసి, తదనుగుణంగా పెద్ద పైపులు వేయాలని సూచించారు. హుస్సేన్‌సాగర్ రిటైనింగ్ వాల్ కూడా 35 మీటర్ల మేర దెబ్బతిందని, ఆ పనులు పూర్తి చేయాలని తెలిపారు. కమిషనర్‌తో పాటు హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్, హైడ్రా డీఎఫ్ఓ యజ్ఞనారాయణ, వాటర్‌బోర్డు డీజీఎం కృష్ణయ్య, జీహెచ్ఎంసీ ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, హైడ్రా ఎస్ఎఫ్ఓలు పి.దత్తు, సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలల రక్షణ అందరి బాధ్యత : సీతాదయాకర్

మేడ్చల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): విద్య వ్యాపారం కాదని.. బాలలను అన్ని కోణాల్లో కాపాడాల్సిన బాధ్యత పాఠశాలల యాజమాన్యాలదేనని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సీతాదయాకర్ అన్నారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద చిల్డ్రన్ ఇన్ ద స్కూల్ అనే కార్యక్రమానికి కమిషన్ సభ్యులు చందన, సరిత, డీఈఓ విజయకుమారితో కలిసి ఆమె హాజరయ్యారు. సీతాదయాకర్ మాట్లాడుతూ ఇటీవల చిన్నారిపై ఆయమ్మ చేయి చేసుకున్న ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలన్నారు.

మద్యం మత్తులో యువతి హల్‌చల్

జీడిమెట్ల, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): జీడిమెట్లలో సోమవారం అర్ధరాత్రి ఓ యువతి మద్యం మత్తులో హల్‌చల్ చేసింది. గాజులరామారం చౌరస్తాలో వచ్చిపోయే వాహనాలను ఆపేసి హంగామా సృష్టించింది. అక్కడి పోలీసులు వచ్చి ఆ యువతిని అడ్డుకునే ప్రయత్నం చేసినా వారిపైనా తిరగబడింది. ఆ తర్వాత 108 సిబ్బంది ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆ యువతి పేరు ఇందు(25) అని, సూరారం కాలనీలో ఉంటుందని పోలీసులు గుర్తించారు. నగరంలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్న యువతి ప్రేమలో విఫలం కావడంతోనే ఇలా వ్యవహరిస్తున్నట్లు తెలుసుకున్నారు. అనంతరం ఆమె బంధువులకు అప్పగించారు.

జీహెచ్ఎంసీ ఆఫీసు ఆవరణలో సుందరీకరణ పనులు పూర్తి

- రేపు గాంధీ, అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో చేపట్టిన సుందరీకరణ పనులు పూర్తయ్యాయి. గతంలో ముసుగులు వేసి ఉన్న మహాత్మా గాంధీ, బీఆర్ అంబేడ్కర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను తొలగించిన అధికారులు.. ఆ స్థానంలో ఫౌంటెయిన్ ఏర్పాటు చేశారు. దాంతోపాటు ల్యాండ్ స్కేపింగ్, పెయింటింగ్ పనులూ పూర్తి చేశారు. కార్యాలయ ఆవరణలో మేయర్ ప్రవేశ ద్వారం వైపు గాంధీ, కమిషనర్ ప్రవేశ ద్వారం వైపు అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. గురువారం విగ్రహాలతోపాటు ఫౌంటెయిన్‌ను ప్రారంభించనున్నారు. ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి.నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి పి.మురళికృష్ణ, రఘు కోరారు.



డంపింగ్ నుంచి వస్తున్న రసాయన జలాలను పరిశీలిస్తున్న రాజేందర్

డంపింగ్ యార్డు రసాయనాలు మూసీ నీటి కన్నా ప్రమాదకరం

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

బిట్స్ పిలానీ, డిసెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి వస్తున్న దుర్వాసన, రసాయన కాలుష్యంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు పరిసరాలను మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డు ద్వారా వెలువడే రసాయనాలు మూసీ నీటి కన్నా ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. లిచెట్ ట్రీట్మెంట్ అంటూ ప్రభుత్వం, రాంకీ ప్రచార ఆర్భాటాలే చేస్తున్నాయి తప్ప అమలులో ఏమీ లేదని విమర్శించారు. డంపింగ్ యార్డు ప్రభావంతో పరిసర చెరువులన్నీ విషతుల్యమై చేపలు కూడా మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రోజుకు 300 టన్నుల చెత్త తెచ్చేవారని, ఇప్పుడు ఒక్క రోజుకే 10 వేల మెట్రిక్ టన్నులకు పెరిగిందని తెలిపారు. దీంతో స్థానికంగా ఐదు లక్షల మంది ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పటిష్ట చర్యలు తీసుకొని డంపింగ్ దుర్వాసనను తగ్గించాలని, లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఆయన వెంట విక్రమ్‌రెడ్డి, బుద్ధి శ్రీనివాస్, ఆనంద్‌రెడ్డి, మనుగుని సుదర్శన్‌రెడ్డి, చంద్రారెడ్డి, కమల్, మహేందర్‌రెడ్డి, సందీప్, పుణ్యరాజు, సన్నీ, లింగయ్యరెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు ఉన్నారు.

మాన్యువల్ సాయిల్ టెస్టింగ్ కిట్ ప్రజాదరణ కోసం అవగాహన ఒప్పందం



అవగాహన ఒప్పందం చేసుకుంటున్న భారత వరి పరిశోధన సంస్థ,
నోవల్టిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు

రాజేంద్రనగర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మాన్యువల్ సాయిల్ టెస్టింగ్ కిట్ తయారీ, ఉత్పత్తి, మార్కెటింగ్, ప్రజాదరణ కోసం రాజేంద్రనగర్‌లోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్), హైదరాబాద్‌లోని నోవల్టిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (అగ్రి ఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్, న్యూఢిల్లీ ద్వారా)తో టెక్నాలజీ లైసెన్స్ ఒప్పందం కుదుర్చుకుంది. రాజేంద్రనగర్‌లోని ఐఐఆర్ఆర్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, నోవల్టిస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బిపిన్ కుమార్ సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. శాస్త్రవేత్తలు బ్రజేంద్ర, కన్నన్, ఆర్.మహేంద్ర కుమార్, ఎంబీబీ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

గంజాయి లేడీడాన్ నీతూబాయ్ ఇంట్లో సోదాలు

- బీర్లు, బ్రీజర్లు, గంజాయి స్వాధీనం



పోలీసులు పట్టుకున్న బీర్లు, గంజాయి, చిత్రంలో అరెస్టయిన నిందితులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): గంజాయి లేడీడాన్‌గా పేరొందిన నీతూబాయి ఇంట్లో ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు మంగళవారం సోదాలు నిర్వహించారు. గంజాయితోపాటు బీర్లు, బ్రీజర్లు, నగదు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. నానక్‌రామ్‌గూడలో కొన్నేళ్లుగా గంజాయి డాన్‌గా పేరుగాంచిన నీతూబాయ్.. మళ్లీ గంజాయి అమ్మకాలు సాగిస్తున్నట్లు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులకు సమాచారం అందింది. దాంతో ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ ప్రదీప్‌రావు పర్యవేక్షణలో సీఐ భిక్షారెడ్డి, ఎస్ఐ బాలరాజు తన సిబ్బందితో కలిసి నీతూబాయ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఆమె ఇంట్లో 786 గ్రాముల గంజాయి, 110 బీర్లు, కొన్ని బ్రీజర్లు, గంజాయి విక్రయించగా వచ్చిన నగదు రూ. 60,890 దొరికాయి. దాంతో పోలీసులు నీతూబాయ్ కుమారుడు దుర్గాప్రసాద్, గోవింద్, దుర్గేష్‌ను అరెస్టు చేశారు. ఒడిషా నుంచి గంజాయిని తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని పోలీసులు వెల్లడించారు.

ఫ్యూచర్ సిటీ పెద్ద స్కామ్

- ఏ అభివృద్ధి అయినా విధ్వంసం లేకుండా జరగడం లేదు
- ప్రభుత్వానికి ఇండస్ట్రీ పాలసీ మీద స్పష్టత లేదు
- రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్,
చిత్రంలో శివారెడ్డి, విజయ్ కుమార్, పాపారావు, కోటేశ్వరరావు,
శైలేష్ రెడ్డి, అయాచితం శ్రీధర్, బక్క జడ్సన్ తదితరులు

పంజాగుట్ట, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పారిశ్రామికీకరణ వల్ల దెబ్బతిన్న దేశాలు చాలా ఉన్నాయని, మానవీయ కోణం లేకుండా ఏ అభివృద్ధి అయినా విధ్వంసానికి దారి తీస్తుందని పలువురు వక్తలు అన్నారు. ఫ్యూచర్ సిటీ అనేది పెద్ద స్కామ్ అని, రాష్ట్ర ప్రభుత్వం హిల్ట్ పాలసీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిగ్నల్ టీవీ ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో హిల్ట్ పాలసీ స్కీమా.. స్కామా అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్ శివారెడ్డి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ పారిశ్రామికీకరణ జరిగినంత మాత్రాన మానవ అభివృద్ధి జరగదని, ఇలాంటి అభివృద్ధితో ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. మానవ విలువలు, జీవన ప్రమాణాలు మెరుగు పడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వానికి ఇండస్ట్రీ పాలసీ మీద స్పష్టత లేదని, పాశ్చాత్య అభివృద్ధి నమూనాపై జాగ్రత్తగా ఆలోచించాలని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూ 9 వేల ఎకరాలు హిల్ట్ పాలసీలో భాగంగా ఇతర అవసరాల కోసం కేటాయించారని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో ఓ శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. చండీగఢ్‌పై జరిగిన కుట్ర మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ఇతర నగరాలపై కూడా కన్నేసిందని ఆరోపించారు. రాజకీయ నాయకుల స్వార్థంతో హైదరాబాద్ నగరం పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి దాపురించిందని, బీజేపీ కూడా దీనికి సహకరిస్తున్నట్లు తెలుస్తున్నదని అన్నారు. పర్యావరణ వేత్త పాపారావు మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ అనేది పెద్ద స్కామ్ అని, సెంట్రల్ యూనివర్సిటీ భూములను కూడా సేకరించాలని చూశారని, సుప్రీంకోర్టు చీవాట్లు పెడితే ఊరుకున్నారని తెలిపారు. కాలుష్యంపై అవగాహన లేకుండా భూములు సేకరించాలని చూస్తున్నారని చెప్పారు. ఎంఎస్‌ఎంఈ జేఏసీ చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు భూముల అవసరమని, భూములు విక్రయిస్తారా? లీజుకు ఇస్తారా? అనేది ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ శైలేష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజకీయాలన్నీ భూముల చుట్టే తిరుగుతున్నాయన్నారు. హిల్ట్ పాలసీ పెద్ద భూ దోపిడీ అని విమర్శించారు. బక్క జడ్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ తెచ్చిన ప్రతి పాలసీ దోపిడీ కోసమే, రేవంత్‌రెడ్డి ఆలోచనలన్నీ లాక్కోవడానికేనని అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ మాట్లాడుతూ నగరం రూపురేఖలు మార్చే హిల్ట్ పాలసీపై తొందర ఎందుకని, దీనిపై విస్తృత చర్చ జరగాలని అన్నారు. ఇన్ని వేల ఎకరాలు అన్యాక్రాంతం చేస్తుంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని తెలిపారు. విస్తృత చర్చ లేకుండా ఈ పాలసీ ఎలా తెచ్చారని బీఆర్ఎస్ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్ రెడ్డి, మర్రి ప్రభాకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.



క్వార్టర్స్‌లో యువ భారత్

జూనియర్ హాకీ ప్రపంచకప్

మధురై: జూనియర్ పురుషుల హాకీ వరల్డ్‌కప్‌లో భారత యువ జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రవేశించింది. మంగళవారం జరిగిన తమ గ్రూప్-బి ఆఖరి మ్యాచ్‌లో భారత్ 5-0తో స్విట్జర్లాండ్‌ను చిత్తుచేసింది. మన్మీత్ (2వ నిమిషం, 11వ), శార్దానంద్ తివారీ (13వ., 54వ) చెరో రెండు గోల్స్, అర్ష్‌దీప్ సింగ్ (28వ) ఒక గోల్ చేశారు. దీంతో తన గ్రూప్‌లో ఆడిన మూడు మ్యాచ్‌లనూ నెగ్గిన భారత్.. 9 పాయింట్లతో టాపర్‌గా నిలిచి క్వార్టర్స్ బెర్త్ ఖాయం చేసుకుంది. ఇక, గ్రూప్-డి నుంచి స్పెయిన్, బెల్జియం క్వార్టర్స్ చేరాయి. స్పెయిన్ తమ ఆఖరి పూల్ మ్యాచ్‌లో 13-0తో నమీబియాపై, బెల్జియం 10-0తో ఈజిప్టుపై గెలిచాయి. గ్రూప్-ఈలో 11-0తో ఆస్ట్రియాపై భారీ విజయాన్ని సాధించిన నెదర్లాండ్స్ క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత సాధించింది.

'హజారే' బరిలో కోహ్లీ

న్యూఢిల్లీ: దాదాపు 15 ఏళ్ల తర్వాత దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడేందుకు టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈనెల 24 నుంచి జరిగే హజారే టోర్నీలో తలపడే ఢిల్లీ జట్టు సెలెక్షన్‌కు అందుబాటులో ఉంటానని కోహ్లీ తమకు సమాచారం ఇచ్చాడని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ మంగళవారం వెల్లడించాడు. బెంగళూరులో జరిగే తమ తొలి మ్యాచ్‌లో ఆంధ్ర జట్టుతో ఢిల్లీ తలపడనుంది. వన్డే ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీలో ఢిల్లీ మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడనుండగా.. కోహ్లీ ఎన్ని మ్యాచ్‌ల్లో బరిలోకి దిగుతాడన్నది స్పష్టత లేదు. కాగా, కోహ్లీ హజారే టోర్నీలో చివరిసారిగా 2010 ఫిబ్రవరిలో ఆడాడు.

సిరీస్ ఇక్కడే

- జోష్‌లో టీమిండియా
- గెలుపే ధ్యేయంగా సఫారీలు
- నేడు రెండో వన్డే

పట్టేస్తారా!

రాయ్‌పూర్: దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో వెటరన్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అదిరే ఆటతో ఈ సిరీస్‌పై ఆసక్తిని అమాంతం పెంచేశారు. వీరి జోరుతోనే రాంచీలో భారత్ బోణీ చేయగలిగింది. ఇక మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం కీలకమైన రెండో మ్యాచ్ జరుగనుంది. మరోసారి అందరి చూపు ఈ స్టార్ బ్యాటర్లపైనే ఉంటుందనడంలో సందేహం లేదు. తమ ఆట మరెవరికో సమాధానమన్నట్టుగా చెలరేగుతున్న రో-కో తమ ధాటిని కొనసాగించాలనుకుంటున్నారు. ఆ ఊపులోనే సిరీస్‌ను కూడా టీమిండియా ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. అదే జరిగితే, టెస్టు సిరీస్ వైట్‌వాష్‌కు ఈ ఫలితంతో కాస్త ఉపశమనం లభిస్తుంది. సఫారీలు మాత్రం కసి మీదున్నారు. సిరీస్‌లో నిలవాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్ కావడంతో పట్టు వదలకూడదనే భావనలో వారు ఉన్నారు.

యువ బ్యాటర్లు రాణిస్తే..

ఆస్ట్రేలియా గడ్డపై శతకంతో మెరిసిన రోహిత్ ఈ సిరీస్ తొలి మ్యాచ్‌లో అర్ధసెంచరీతో మెరిశాడు. ఈ నేపథ్యంలో అతను రాయ్‌పూర్‌లో మరింతగా చెలరేగి శతకం బాదాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఇక విరాట్ తొలి వన్డేలో తన సహజశైలికి భిన్నంగా ఎదురుదాడికి దిగి సరికొత్త ఆటను చూపాడు. సిక్సర్లకు దూరంగా ఉండే అతను రాంచీలో ఏకంగా ఏడు బంతులను బౌండరీ దాటించాడు. కోహ్లీ మరోసారి సఫారీ బౌలర్లపై అదే ధాటిని కొనసాగిస్తే జట్టు సిరీస్‌ను పట్టేయడం ఖాయం. 2027 వన్డే వరల్డ్ కప్‌లో చోటు ఆశిస్తున్న రో-కోకు ప్రతీ మ్యాచ్ పరీక్ష లాంటిదే. ఇక, ఓపెనర్ జైస్వాల్‌తో పాటు మిడిలార్డర్‌లో రుతురాజ్ తమకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది. బ్యాటింగ్ స్థానాల్లో మార్పులు అంతగా ఫలితాన్ని ఇవ్వలేదు. నెంబర్-4లో రుతురాజ్, ఐదో స్థానంలో వాషింగ్టన్ సుందర్ ఆకట్టుకోలేకపోయారు. కెప్టెన్ రాహుల్, జడేజా బ్యాటింగ్‌లో మెరవడం సానుకూలాంశం. బౌలింగ్‌లో స్పిన్నర్ కుల్దీప్ 4 వికెట్లు తీసినా పరుగులు మాత్రం ధారాళంగా ఇచ్చుకున్నాడు.





మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

ప్రాక్టీస్‌లో కోహ్లీ, జైస్వాల్

జట్టులోకి కెప్టెన్ బవుమా

తొలి వన్డేలో 350 పరుగుల లక్ష్యం ముందున్నా సౌతాఫ్రికా బ్యాటర్లు అంత సులువుగా మ్యాచ్‌ను వదల్లేదు. 130/5 స్కోరుతో భారీ ఓటమి ఖాయమే అనుకున్న దశలో.. బ్రీట్‌స్కే, యాన్సెన్, బాష్‌ల అసాధారణ ఆట తీరుతో ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగానే సాగింది. తేడా కేవలం 17 పరుగులే కావడం పర్యాటక జట్టులోనూ ఆత్మవిశ్వాసాన్ని పెంచేదే. అందుకే సఫారీలు రెండో వన్డేలో గెలుపు తమదే అవ్వాలనుకుంటున్నారు. దీనికి తోడు కెప్టెన్ బవుమాతో పాటు స్పిన్నర్ కేశవ్ మహరాజ్ జట్టులో చేరారు. దీంతో ఓపెనర్ రికెల్టన్, సుబ్రయేన్ బెంచీకే పరిమితం కానున్నారు.

తుది జట్లు (అంచనా)

భారత్: జైస్వాల్, రోహిత్, విరాట్, రుతురాజ్, సుందర్, రాహుల్ (కెప్టెన్), జడేజా, హర్షిత్, కుల్దీప్, అర్ష్‌దీప్, ప్రసిద్ధ్.

దక్షిణాఫ్రికా: డికాక్, మార్‌క్రమ్, బవుమా (కెప్టెన్), బ్రీట్‌స్కే, డి జోర్జి, బ్రెవిస్, యాన్సెన్, బాష్, కేశవ్, బర్గర్, బార్ట్‌మన్.

పిచ్

రాయ్‌పూర్‌లో కేవలం ఒక్క అంతర్జాతీయ వన్డే మాత్రమే జరిగింది. రెండేళ్ల క్రితం కివీస్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో భారత పేసర్లు చెలరేగి 108కే కట్టడి చేశారు. ఈసారి కూడా పేస్, స్పిన్‌కు అనుకూలంగా ఉండనుంది. మంచు ప్రభావం చూపే అవకాశం ఉంది.

ఆ వరల్డ్ కప్‌లో రోహిత్ ఆడినప్పుడు నేను పాఠశాల విద్యార్థిని

"వన్డే సిరీస్ కోసం రోహిత్, విరాట్ చేరడంతో భారత జట్టులో ఒక్కసారిగా బలం పెరిగింది. నిస్సందేహంగా ఆ ఇద్దరికీ అపార అనుభవంతో పాటు అద్భుత నైపుణ్యం ఉంది. కచ్చితంగా ఇది భారత్‌కు సానుకూలాంశమే. అయితే మాకు ఆ ఇద్దరితో ఆడిన అనుభవం ఉంది. వాస్తవానికి రోహిత్ 2007లో టీ20 వరల్డ్‌కప్ ఆడుతున్నప్పుడు నేనింకా పాఠశాలలో చదువుతున్నా."

- టెంబా బవుమా

పాండ్యా ఫామ్‌లోకి..



పంజాబ్‌పై బరోడా గెలుపు

హైదరాబాద్: గాయం నుంచి కోలుకొన్న టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా (42 బంతుల్లో 77 నాటౌట్) పునరాగమనంలో అజేయ అర్ధ శతకంతో అదరగొట్టాడు. దీంతో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ గ్రూప్-సిలో భాగంగా మంగళవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో బరోడా 7 వికెట్లతో పంజాబ్‌ను చిత్తు చేసింది. తొలుత పంజాబ్ 20 ఓవర్లలో 222/8 స్కోరు చేసింది. అన్‌మోల్ ప్రీత్ (69), అభిషేక్ శర్మ (50) హాఫ్ సెంచరీలు వృథా అయ్యాయి. ఛేదనలో బరోడా 19.1 ఓవర్లలో 224/3 స్కోరు చేసి గెలిచింది. విష్ణు సోలంకి (43) రాణించాడు. శివాలిక్ శర్మ (47)తో కలసి మూడో వికెట్‌కు 101 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన పాండ్యా.. మరో ఐదు బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు.

వైభవ్ రికార్డు శతకం వృథా



కోల్‌కతా: చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ (61 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 108) శతకంతో చెలరేగినా.. బిహార్‌కు ఓటమి తప్పలేదు. పృథ్వీ షా (66) దూకుడుగా ఆడడంతో.. గ్రూప్-బిలో జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర 3 వికెట్లతో బిహార్‌పై నెగ్గింది. తొలుత బిహార్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 176 పరుగులు చేయగా.. లక్ష్యాన్ని మహారాష్ట్ర 19.1 ఓవర్లలో 182/7 స్కోరు చేసి ఛేదించింది. కాగా, 'ముస్తాక్ అలీ'లో సెంచరీ చేసిన పిన్న వయస్కుడిగా 14 ఏళ్ల వైభవ్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో 2013లో మహారాష్ట్ర బ్యాటర్ విజయ్ జోల్ (18 ఏళ్ల 111 రోజులు) రికార్డును వైభవ్ అధిగమించాడు.

హైదరాబాద్ గెలుపు

కోల్‌కతా: తన్మయ్ అగర్వాల్ (43) రాణించడంతో.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హైదరాబాద్ మూడో విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్-బిలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్లతో యూపీపై గెలిచింది. తొలుత యూపీ 19.2 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. మాధవ్ కౌశిక్ (37) ఫర్వాలేదనిపించాడు. తనయ్ త్యాగరాజన్, రక్షణ్ చెరో 3, మిలింద్ 2 వికెట్లు తీశారు. ఛేదనలో హైదరాబాద్ 17.1 ఓవర్లలో 129/7 స్కోరు చేసి గెలిచింది. అమన్ (22), రాహుల్ (21) రాణించారు. ఇక..గ్రూప్-ఎలో భాగంగా లఖ్‌నవూ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర 5 వికెట్లతో రైల్వేస్‌పై గెలిచింది.

న్యూజిలాండ్ 231/9

క్రైస్ట్‌చర్చ్: వెస్టిండీస్‌తో మంగళవారం మొదలైన తొలి టెస్టులో ఆతిథ్య న్యూజిలాండ్ ఆట ముగిసే సరికి మొదటి ఇన్నింగ్స్‌లో 231/9 స్కోరు సాధించింది. ఏడాది విరామం తర్వాత ఈ ఫార్మాట్‌లో ఆడిన మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (52)తో పాటు బ్రేస్‌వెల్ (47) రాణించాడు. మ్యాచ్‌కు పలుమార్లు వర్షం అంతరాయం కలిగించింది. ఓజే షీల్డ్స్, గ్రీవ్స్, రోచ్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ప్రస్తుతం క్రీజులో ఫౌకెస్ (4), డఫీ (4) ఉన్నారు.

వేలానికి మ్యాక్స్‌వెల్ దూరం



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌కు దూరమైనట్టే. డిసెంబరు 16న జరిగే మినీ వేలంలో తన పేరును నమోదు చేసుకోలేదని 37 ఏళ్ల మ్యాక్సీ ప్రకటించాడు. ఐపీఎల్‌తో తనకెన్నో మధురానుభూతులున్నాయని, అయితే ఈ ఏడాది వేలంలో ఉండకూడదని నిర్ణయించుకున్నట్టు, త్వరలోనే మళ్లీ ఆడతానేమోనని ఇన్‌స్టాలో తెలిపాడు. ఇక.. ఈ ఏడాది జరిగిన లీగ్‌లో పంజాబ్‌కు ఆడిన మ్యాక్సీ ఏడు మ్యాచ్‌ల్లో 48 పరుగులే చేశాడు. పేలవ ఫామ్‌తో పాటు కెరీర్ చరమాంకంలో ఉన్న మ్యాక్సీని ఏ జట్టూ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపకపోవచ్చని విశ్లేషకుల అంచనా.

బంగ్లాదేశ్‌దే టీ20 సిరీస్

ఛట్టోగ్రామ్: ఐర్లాండ్‌తో మూడు టీ20ల సిరీస్‌ను బంగ్లాదేశ్ 2-1తో దక్కించుకుంది. మంగళవారం ఆఖరిదైన మూడో మ్యాచ్‌లో బంగ్లా 8 వికెట్లతో నెగ్గింది. మొదట ఐర్లాండ్ 19.5 ఓవర్లలో 117 రన్స్‌కే కుప్పకూలింది. కెప్టెన్ స్టిర్లింగ్ (38) టాప్‌స్కోరర్. అలాగే ఒకే టీ20 మ్యాచ్‌లో ఐదు క్యాచ్‌లు అందుకున్న ఫీల్డర్‌గా వెడగె (మాల్దీవ్స్), సెడిక్ సహక్ (స్వీడన్) సరసన తన్‌జీద్ హసన్ నిలిచాడు. ఆ తర్వాత స్వల్ప ఛేదనలో బంగ్లా 13.4 ఓవర్లలో 119/2 స్కోరుతో గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', ఓపెనర్ తన్‌జీద్ హసన్ (55 నాటౌట్), పర్వేజ్ (33 నాటౌట్) రాణించారు.

డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలపై.. బజ్‌రంగ్, వినేష్ పిటిషన్ల కొట్టివేత

న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఎన్నికలను సవాల్ చేస్తూ రెజ్లర్లు బజ్‌రంగ్ పూనియా, వినేష్ ఫొగట్, సత్యవర్త్ కడియాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. వాయిదాలకు హాజరై తమ వాదనలు వినిపించాలని కోర్టు పలుమార్లు నోటీసులు జారీ చేసినా.. వీరు హాజరుకాలేదు. దీంతో ప్రత్యర్థికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. 2023 డిసెంబరులో డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష పదవికి ఈ ముగ్గురూ బలపర్చిన అభ్యర్థి అనితా షెరాన్‌పై సంజయ్ సింగ్ గెలిచాడు. అయితే, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించలేదని రెజ్లర్లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

బిజినెస్



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,30,200 ▼	1,19,350 ▼	1,96,000 ▲
విజయవాడ	1,32,200 ▼	1,20,000 ▼	1,80,000 ▲
విశాఖపట్నం	1,32,110 ▼	1,19,350 ▲	1,96,000 ▲
రాజమండ్రి	1,30,200 ▼	1,19,350 ▼	1,79,000 ▲
ప్రొద్దుటూరు	1,27,900 ▲	1,17,670 ▲	1,75,000 ▲
ముంబై	1,27,593 ▼	1,16,875 ▼	1,74,650 ▼

జోస్ అలుక్కాస్ శుభ మాంగళ్యం వెడ్డింగ్ కలెక్షన్



హైదరాబాద్: జోస్ అలుక్కాస్.. వివాహాల సీజన్‌ను పురస్కరించుకుని 'శుభ మాంగళ్యం' పేరుతో వెడ్డింగ్ కలెక్షన్‌ను తీసుకువచ్చింది. ఈ కలెక్షన్‌ను సంస్థ బ్రాండ్ అంబాసిడర్ కీర్తి సురేశ్ ఆవిష్కరించారు. సాంప్రదాయ, అధునాతన డిజైన్ల మేళవింపుతో జోస్ అలుక్కాస్ ఈ కలెక్షన్‌ను రూపొందించింది. దక్షిణ భారతంలోని ఆలయాల్లోని శిల్పకళ స్ఫూర్తితో శుభ మాంగళ్యం వివాహ కలెక్షన్‌ను రూపొందించినట్లు జోస్ అలుక్కాస్ ఎండీ పాల్ అలుక్కాస్ తెలిపారు. ప్రతి ఆభరణం బీఐఎస్ హెచ్‌యూఐడీ సర్టిఫికేషన్‌ను కలిగి ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జోస్ అలుక్కాస్ ఈ కలెక్షన్ అందుబాటులో ఉండనుంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



3వ తేదీ			
హైదరాబాద్	645	విజయవాడ	670
వరంగల్	647	గోదావరి	645
చిత్తూరు	663	విశాఖపట్నం	640
		డజను గుడ్లు రూ.	90

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	122	విజయవాడ	118
వరంగల్	122	గుంటూరు	125
కరీంనగర్	122	ఒంగోలు	125
మహబూబ్‌నగర్	122	చిత్తూరు	113
కర్నూలు	122	నెల్లూరు	118
విశాఖపట్నం	117	అనంతపురం	118
గోదావరి	118		

డాలర్ @90

సరికొత్త జీవితకాల కనిష్ఠానికి కరెన్సీ విలువ



ఇంట్రాడేలో రూ. 90కి డాలర్-రూపీ మారకం

43 పైసల నష్టంతో రూ. 89.96 వద్ద ముగింపు

ముంబై: దేశీయ కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒక దశలో 47 పైసలు క్షీణించి తొలిసారిగా రూ.90 స్థాయికి చేరింది. చివరికి 43 పైసల నష్టంతో రూ.89.96 వద్ద ముగిసింది. ఇది ఆల్‌టైమ్ కనిష్ఠ ముగింపు కూడా. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం, దిగుమతిదారుల నుంచి అమెరికన్ కరెన్సీకి డిమాండ్ పెరగడం, ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటం, స్పెక్యులేషన్ ట్రేడర్ల షార్ట్ కవరింగ్ మన కరెన్సీపై ఒత్తిడి పెంచాయని ఫారెక్స్ వర్గాలు తెలిపాయి. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జాప్యమవుతుండటం, వాణిజ్య లోటు ఆందోళనలు కూడా ఇందుకు మరో కారణమని వారన్నారు. ఈ ఏడాదిలో రూపాయి విలువ 5 శాతం మేర క్షీణించింది. ఆసియాలోకెల్లా అత్యధికంగా నష్టపోయిన కరెన్సీ మనదే.

సంవత్సరం	మారకం రేటు (రూ.)	సంవత్సరం	మారకం రేటు (రూ.)
1947	3.30	2005	44.10
1948	3.31	2010	45.73
1949	3.67	2014	62.33
1950	4.76	2015	62.97
1955	4.76	2016	66.46
1960	4.76	2017	67.79
1965	4.76	2018	70.09
1970	7.50	2019	70.39
1975	8.38	2020	76.38
1980	7.86	2021	74.57
1985	12.37	2022	81.35
1990	17.50	2023	81.94
1991	22.74	2024	84.83
1995	32.43	2025	89.96
2000	44.94		(ప్రస్తుతం)

మున్ముందు మరింత క్షీణత

"డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటుకు రూ.90 ప్రధాన నిరోధక స్థాయిగా ఉండనుంది. ఒకవేళ ఈ స్థాయిని కూడా అధిగమిస్తే, ఎక్స్ఛేంజ్ రేటు రూ.91 లేదా ఆపై దిశగా పయనించవచ్చు"ని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ విభాగ అధిపతి అనింద్య బెనర్జీ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత తరుణంలో రూపాయిని ఆదుకునేందుకు ఫారెక్స్ కార్యకలపాల్లో ఆర్‌బీఐ జోక్యం చేసుకోవాలని, లేదంటే కరెన్సీ విలువ మరింత పతనం కావచ్చని, అది మారకం విలువలో తీవ్ర హెచ్చుతగ్గులకు కూడా దారితీయవచ్చని ఆయన పేర్కొన్నారు. కాగా, ఫెడ్ రేట్ల తగ్గింపు అవకాశాలు, ఆర్‌బీఐ జోక్యంతో రూపాయికి మద్దతు లభించవచ్చని, మున్ముందు సెషన్లలో డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.89.60-90.20 శ్రేణిలో కదలాడవచ్చని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు.

78 ఏళ్ల స్వతంత్ర భారతంలో రూ.3.30 నుంచి రూ.90 వరకు..

భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది (1947)లో రూ.3.3గా ఉన్న డాలర్-రూపాయి మారకం విలువ.. 1990 దశకం వరకు చాలా నెమ్మదిగానే తగ్గుతూ వచ్చింది. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు హయాంలో (1991) తొలి తరం ఆర్థిక సంస్కరణలు చేపట్టినప్పటి నుంచి రూపాయి విలువ వేగంగా కరుగుతూ వచ్చింది. నరేంద్ర మోదీ తొలిసారి అధికారంలోకి వచ్చిన 2014లో రూ.62 స్థాయిలో ఉన్న రూపాయి మారకం విలువ.. గడిచిన 11 ఏళ్లలో మరింత వేగంగా క్షీణిస్తూ వచ్చింది. ఏటేటా పెరుగుతూ వస్తున్న వాణిజ్య లోటు, ముడి చమురు, పసిడి సహా పలు దిగుమతులపై ఆధారం పెరగడం, అధిక ధరలు వంటి అంశాలు ఇందుకు కారణమయ్యాయి.

నెలాఖరుకి కిలో వెండి రూ.2 లక్షలు

- ఈటీఎఫ్‌ల కొనుగోళ్లే దన్ను
- 11 నెలల్లో రెట్టింపైన వెండి ధర
- కేడియా అడ్వైజరీ

న్యూఢిల్లీ: వెండి ధర రేసు గుర్రంలా పరుగెడుతోంది. గత 11 నెలల్లోనే దేశీయ మార్కెట్లో పసిడి ధర 60 శాతం పెరిగితే.. వెండి ధర ఏకంగా రెట్టింపై ఇన్వెస్టర్లకు బంపర్ లాభాలు పంచింది. మల్టీ కమోడిటీస్ ఎక్స్ఛేంజీ (ఎంసీఎక్స్)లో చూసినా గత పది రోజుల్లోనే వెండి ధర దాదాపు 20 శాతం పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఇప్పటికే రూ.1.8 లక్షల మార్కును అధిగమించింది. ఢిల్లీలో మంగళవారం ఒక్క రోజే కిలో వెండి రూ.4,360 లాభంతో రూ.1,81,360 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ ఔన్స్ (31.10 గ్రాములు) వెండి 57 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో ఈ నెలాఖరుకల్లా దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర రూ.2 లక్షల మార్క్‌కు చేరే అవకాశం ఉందని కేడియా అడ్వైజరీ అనే సంస్థ ఒక నివేదికలో తెలిపింది. కాగా ఐషేర్స్ సిల్వర్ ట్రస్ట్ అనే సంస్థ ఒక్కటే గత వారం రోజుల్లో 324 టన్నుల వెండి కొనుగోలు చేసింది. ఈ ఏడాది జూలై నుంచి చూస్తే లండన్ వాల్ట్స్‌లో ఈటీఎఫ్‌ల వెండి నిల్వలు 47.5 శాతం పెరిగాయి.

మూడో రోజూ నష్టాలే..

సెన్సెక్స్ 504 పాయింట్లు డౌన్

ముంబై: స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా మూడో రోజూ నష్టపోయాయి. సెన్సెక్స్ 503.63 పాయింట్లు పతనమై 85,138.27 వద్దకు జారుకుంది. నిఫ్టీ 143.55 పాయింట్లు కోల్పోయి 26,032.20 వద్ద ముగిసింది. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.2.06 లక్షల కోట్లు తగ్గి రూ.472.46 లక్షల కోట్లకు పడిపోయింది. మార్కెట్ దిగ్గజాలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లలో అమ్మకాలతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, రూపాయి క్షీణత ఇందుకు కారణమయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 21 నష్టపోగా.. యాక్సిస్ బ్యాంక్ షేరు 1.29 శాతం తగ్గి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది.

వేక్‌ఫిట్ ఐపీఓ ధరల శ్రేణి రూ.185-195: హోమ్ అండ్ ఫర్నిషింగ్ కంపెనీ వేక్‌ఫిట్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ రూ.1,289 కోట్ల ఐపీఓ ఈ నెల 8న ప్రారంభమై 10న ముగియనుంది. ఇష్యూ ధరల శ్రేణిని కంపెనీ రూ.185-195గా నిర్ణయించింది.

ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ కీలక బ్యాంకులు

ఆర్‌బీఐ

ముంబై: సంస్థాగతంగా చూస్తే ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు దేశంలో అత్యంత ప్రధానమైన బ్యాంకుల (డీ-ఎస్ఐబీ)ని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మరోసారి తెలిపింది. అనుకోకుండా తలెత్తే రిస్కులను (నష్ట భయాలు) తట్టుకునేందుకు ఈ మూడు బ్యాంకులు తమ కీలక మూలధన నిల్వలను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక బ్యాంకులను ఆర్‌బీఐ 2015 నుంచి డీ-ఎస్ఐబీలుగా ప్రకటిస్తోంది. ఇలాంటి బ్యాంకుల్లో ఎలాంటి సంక్షోభం తలెత్తినా ఆ ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపైనా ఉంటుంది. దీంతో ఈ మూడు బ్యాంకుల్లో సంస్థాగతంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటుంది.

ట్రంప్ సుంకాలతో బేఫికర్

3.2 శాతానికి పెరగనున్న ప్రపంచ జీడీపీ : ఓఈసీడీ

వాషింగ్టన్: ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ సుంకాల ప్రభావం ఈ సంవత్సరం భయపడినంత స్థాయిలో ఉండక పోవచ్చని ప్రపంచంలోని 38 సంపన్న దేశాలకు ప్రాతినిధ్యం వహించే ఆర్థిక సహకారం, అభివృద్ధి సంస్థ (ఓఈసీడీ) ఒక నివేదికలో తెలిపింది. కొన్ని ఇబ్బందులు ఉన్నా ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ హుషారుగానే ఉందని పేర్కొంది. దీంతో ఈ ఏడాది ప్రపంచ జీడీపీ వృద్ధి రేటు 3.2 శాతం వరకు ఉండొచ్చని అంచనా వేసింది. ఈ ఏడాది జూన్‌లో అంచనా వేసిన 2.9 శాతం కంటే ఇది 0.3 శాతం ఎక్కువ. భారత జీడీపీ వృద్ధి రేటు కూడా ఈ ఏడాది గత ఏడాది కంటే 0.2 శాతం పెరిగి 6.7 శాతానికి చేరే అవకాశం ఉందని తెలిపింది. చైనా జీడీపీ వృద్ధి రేటు మాత్రం గత ఏడాదిలా ఈ సంవత్సరం కూడా 5 శాతం వద్ద కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

ప్రైవేటు పరపతిపై జర జాగ్రత్త

ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

సింగపూర్: ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న ప్రైవేటు రుణాలపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్న ఈ రుణాలతో కొంప కొల్లేరయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సింగపూర్‌లో జరిగిన 'క్లిఫోర్డ్ క్యాపిటల్ ఇన్వెస్టర్స్ డే' సమావేశంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుతో నిధుల లభ్యత పెరిగి ఈ ప్రమాదం మరింత పెరిగిందన్నారు. బ్యాంకులతో పోలిస్తే ప్రైవేటు పరపతి సంస్థలపై కేంద్ర బ్యాంకులకు పెద్దగా నియంత్రణలు ఉండక పోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు, భారీగా అందుబాటులో ఉన్న ప్రైవేటు పరపతితో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అనేక ప్రమాదాలు పొంచి ఉన్నట్టు రాజన్ తెలిపారు.

అంతా భ్రమ: పెరుగుతున్న ప్రైవేటు కంపెనీల లాభాలు, కృత్రిమ మేధ (ఏఐ) విజయ గాథలతో ఈ ప్రైవేటు రుణ వితరణ బూమ్ నిరవధికంగా కొనసాగుతుందనే భ్రమలో ప్రస్తుత ప్రపంచం ఉందని రాజన్ తెలిపారు. విచ్చలవిడిగా ప్రైవేటు రుణ వితరణ పెరగడం ఆర్థిక వ్యవస్థల్లో గాలి బుడగలు ఏర్పడేందుకు సరైన సమయం అనే విషయాన్ని గుర్తించాలన్నారు. బ్యాంకింగ్ రంగంతో పోలిస్తే ప్రైవేట్ రుణ సంస్థలపై పెద్దగా నియంత్రణలు ఉండకపోవడమే ఇందుకు కారణమన్నారు. ఈ కారణంగా అధిక రుణాలు లేదా నిధుల కొరత సమయాల్లో ప్రైవేటు పరపతి సంస్థలకు కేంద్ర బ్యాంకుల నుంచి నేరుగా ఎలాంటి సాయం అందదన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
ఫారం -VII

హైదరాబాద్ జిల్లా గెజిట్
విశేష పత్రము
అధికారిక ప్రకటన

గెజిట్ నెం.29 హైదరాబాద్ నవంబర్ 14, 2025

(నియమం-25లోని ఉప-నియమం (1) చూడండి.
మరియు చట్టం-30/2013లోని సెక్షన్-19(1))
రూఢీ ప్రకటన

నెం. బి/424/2024-1

తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ దృష్టిలో, హైదరాబాద్ జిల్లాలోని సికింద్రాబాద్ మండలం, బోలక్‌పూర్ గ్రామం మరియు తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామంలో ప్రజా ప్రయోజనం కోసం, అంటే NH-44 లో ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం మొత్తం **8,312** చదరపు గజాల భూమి అవసరమని తెలుస్తోంది.

అందువల్ల హైదరాబాద్ జిల్లాలోని సికింద్రాబాద్ మండలం, భోలక్‌పూర్ గ్రామం మరియు తిరుమలగిరి మండలలోని, తోకట్ట గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం సేకరించబడుతున్న ప్రామాణిక కొలతలో **8,312** చదరపు గజాల భూమిని ఈ క్రింది విధంగా వివరించినట్లు ప్రకటన చేయబడింది.

జిల్లా : హైదరాబాద్ మండలం : సికింద్రాబాద్ గ్రామం: భోలక్‌పూర్

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు/టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	సికింద్రాబాద్ అజాది	సర్కారీ	ప్రభుత్వం	సికింద్రాబాద్ పి.జి.కాలేజ్	295	పంప్ హౌస్	పారడైజ్ సర్కిల్	రోడ్డు	పిజి కళాశాల లోభాగం	-	-	కాంపౌండ్ వాల్	0

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: తోకట్ట

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు/టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	204	సర్కారీ	ప్రభుత్వం	స్మశాన వాటిక	4467	రోడ్డు	సమాధి ప్రాంగణంలో ఒక భాగం	రోడ్డు	సమాధి ప్రాంగణంలో ఒక భాగం	-	-	సమాధి ప్రాంగణం	0
2	201	అమ్మకపు దస్తావేజు	పట్టా	భరత్ కుమార్ సింఘి	226	ప్లాట్ నెం. 54	ప్లాట్ నెం. 56	రోడ్డు	రోడ్డు	-	-	RCC +AC షీట్	10003.8
3	228		ప్రభుత్వం	ఆలయం	82	నాల	రోడ్డు	రోడ్డు	బహిరంగ భూమి	-	-		
4	242	అమ్మకపు దస్తావేజు	పట్టా	లక్ష్మీ నారాయణ	360	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	పద్మావతి కాటేజెస్	టి. మల్లేష్ యాదవ్	-	-	RCC +AC షీట్	3370.49
5	242	బహుమతి పత్రం	పట్టా	1)తుమ్మల మల్లేష్ యాదవ్ 2)తుమ్మల సుశీల	307	రోడ్డు	వీరేందర్ రెడ్డి	లక్ష్మీ నారాయణ	వీరేందర్ రెడ్డి	-	-	RCC +AC షీట్	3965.49
6	242	అమ్మకపు ఒప్పందం	పట్టా	సత్య నారాయణ రెడ్డి	228	రోడ్డు	రోడ్డు	తుమ్మల మల్లేష్ యాదవ్	రోడ్డు	-	-	RCC	11873.77
7	242	విభజన పత్రం	పట్టా	1)హరీష్ కుమార్ 2)శ్రీనివాస్ 3)సర్వజ 4)కుమారాణి	1138	రోడ్డు	ఇతరులు	రోడ్డు	కె. రమేష్	-	-	RCC +AC షీట్	21738.19
8	243	అమ్మకపు దస్తావేజు	పట్టా	1)కె.రమేష్ 2)కె.సురేష్	329	శ్రీనివాస్ రెడ్డి	హరీష్ కుమార్	రోడ్డు	కిరణ్ కుమార్	-	-	RCC	8177.28
9	243	విభజన పత్రం	పట్టా	కంకుల శ్రీనివాస రెడ్డి	314.5	గోపాల్‌రెడ్డి & ఇతరులు	కె. రమేష్	రోడ్డు	గోపాల్ రెడ్డి & ఇతరులు	-	-	RCC	4682.43
10	244	విభజన పత్రం	ఇనామ్	గ్యారాల కృష్ణ గౌడ్	198	నక్షత్ర బార్	అనురాధ టింబర్	రోడ్డు	అనురాధ టింబర్	పండు	2	ACC	239.17
11	244	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	ఇనామ్	1)జి. సంతోష్ కుమార్ 2)జి.శ్రీనివాస్	270	సుగుణ	జి. కృష్ణ గౌడ్	రోడ్డు	ఓపెన్	-	-	ఓపెన్ ల్యాండ్	
12	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	డి. సుగుణ	98	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	-	-	ఆర్ సిసి	1562.67

భూసేకరణ చట్టం నెం-30/2013లోని 15వ సెక్షన్‌లో పేర్కొన్నట్లుగా, ఆసక్తి ఉన్న వ్యక్తుల అభ్యంతరాలను విని, తగిన విచారణ తర్వాత ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య 16, వీరికి పునరావాసం పరిహారం చెల్లించబడుతుంది.

ప్రాజెక్టు నిర్మాణ దశలో, భూమిని సేకరించే సమయంలో తవ్వాల్సిన లేదా తొలగించాల్సిన లేదా ఉపయోగించాల్సిన గనులు మరియు ఖనిజాల భాగాలు తప్ప, పేర్కొన్న భూమి లేదా పేర్కొన్న భూమిలోని ఏదైనా నిర్దిష్ట భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప రాయి, స్లేట్ లేదా ఇతర ఖనిజాల గనులు అవసరం లేదు.

భూమి యొక్క ప్లాన్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం; స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్టేట్ ఆఫీస్ కార్యాలయం, సికింద్రాబాద్ & LAO NH-44, ఏ పని దినంలోనైనా తనిఖీ చేయవచ్చు.

పునరుద్ధరణ మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జతచేయబడింది.

హైదరాబాద్
14.11.2025

సం/- జిల్లా కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా.

హైదరాబాద్ జిల్లా గెజిట్
విశేష పత్రము
అధికారిక ప్రకటన

గెజిట్ నెం.30 హైదరాబాద్ నవంబర్ 14, 2025

ఫారం-VII
(నియమం-25లోని ఉప-నియమం (1) చూడండి.
మరియు చట్టం-30/2013లోని సెక్షన్-19(1))
రూఢీ ప్రకటన

నెం. బి/424/2024-2

తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ దృష్టిలో, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామంలో ప్రజా ప్రయోజనం కోసం, అంటే NH-44 లో ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం మొత్తం **7,054.63** చదరపు గజాల భూమి అవసరమని తెలుస్తోంది.

అందువల్ల, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం సేకరించబడుతున్న ప్రామాణిక కొలతలో **7,054.63** చదరపు గజాల భూమిని ఈ క్రింది విధంగా వివరించినట్లు ప్రకటన చేయబడింది.

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: తోకట్ట

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు/టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	261	-	పట్టా	ఆలయం	11.12	అంజలి	ఓపెన్	రోడ్డు	అంజలి	-	-	ఆలయం	0
2	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	అన్ అంజలి	98.84	అన్నపూర్ణ	ఉపేందర్	రోడ్డు	ఆర్ దశరథ్	-	-	మద్రాస్ + ఎసిసి	920.52
3	261	బహుమతి ఒప్పందం	పట్టా	1)బంగారు ఉపేందర్ 2) బంగారు సురేందర్	100	అంజలి	సుగుణ	రోడ్డు	చిల్కమ్మ	-	-	ఆర్ సిసి+ ఎసిసి	2050.82
4	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	లేట్ రాపోల్ ఎల్ఆర్‌లు సాతమ్మ 1) ఆర్. ధనరాజ్	100	బి లావణ్య	రోడ్డు	ఎస్ అంజలి	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	875.70
5	261		పట్టా	దివంగత బి చిల్కమ్మ ఎల్ఆర్‌లు 1) బంగారి శ్రీకాంత్ 2)బంగారి హేమంత్	86.87	లేన్	పి రతన్ ప్రసాద్	బి ఉపేందర్	రోడ్డు	పండు	1.1	ఎసిసి	480.79
6	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్	పట్టా	పి రతన్ ప్రసాద్	71.5	బి శ్రీకాంత్	సంతోష్ కుమార్	సంతోష్ కుమార్	రోడ్డు	-	-	ఆర్‌సీసీ	1785.01
7	261	సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	జి. అన్నపూర్ణ	60	జి. ప్రసన్న లక్ష్మి	అంజలి	రోడ్డు	లావణ్య	-	-	ఆర్‌సీసీ (జి+2)	1422.16
8	261	సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	జి. ప్రసన్న లక్ష్మి	30	లేన్	అన్నపూర్ణ	రోడ్డు	లావణ్య	-	-	ఎసిసి	248.97
9	261	అసైన్‌మెంట్ డీడ్	పట్టా	బంగారు లావణ్య	95.87	పి. అనసూయ	దశరధుడు	జి. అన్నపూర్ణ	రోడ్డు	-	-	ఆర్‌సీసీ + మద్రాస్	248.97
10	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	జె. సుధాకర్	95	ఎయిర్ టెల్ జోన్	నరేష్	రోడ్డు	ఈర్తిక	పండు కాని	1.1	ఆర్‌సీసీ + ఎసిసి	1788.16
11	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	పి. నరేష్	50	సుధాకర్	అన్నపూర్ణ	రోడ్డు	అనసూయ	-	-	ఆర్‌సీసీ (జి+2)	991.50
12	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	జి. నాగరాజు	50	సుధాకర్	అన్నపూర్ణ	రోడ్డు	అనసూయ	-	-	ఆర్‌సీసీ (జి+2)	991.50
13	261	అసైన్‌మెంట్ డీడ్	పట్టా	పి. అనసూయ	85.8	జి. సంపూర్ణ	లావణ్య	నరేష్	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	830.45
14	261	అసైన్‌మెంట్ డీడ్	పట్టా	గద్దం సంపూర్ణ	45.33	జి. ఊర్మిళ	పి. అనసూయ	కె. సుధాకర్	రోడ్డు	పండు	1.1	ఆర్ సిసి	816.06
15	261	విడుదల డీడ్	పట్టా	భగవంత్ యాదవ్	50	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	పొరుగు వారు	-	-	ఆర్ సిసి	1452.40
16	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	కె.ఆర్. జయశ్రీ పుంజు రజని	98.27	క్రాంతి కిరణ్	జి. ఊర్మిళ	ఎయిర్ టెల్ జోన్	రోడ్డు	-	-	ఏ సిసి	1041.08
17	261	అసైన్‌మెంట్ డీడ్	పట్టా	గద్దం ఊర్మిళ	45.33	పి. రజని	పి. సంపూర్ణ	కె. సుధాకర్	రోడ్డు	పండు	1.1	ఏ సిసి	212.16
18	261	అసైన్‌మెంట్ డీడ్	పట్టా	బి పోచమ్మ	90.17	లేన్	ఎయిర్ టెల్ జోన్	రోడ్డు	క్రాంతి కిరణ్	-	-	మద్రాస్ + ఎసిసి	919.12
19	261	విల్ డీడ్	పట్టా	జి.క్రాంతి కిరణ్	100	లేన్	పి. రజని	బి.పోచమ్మ	రోడ్డు	-	-	ఆర్‌సీసీ (జి+1)	2318.33
20	261	అసైన్‌మెంట్ డీడ్	పట్టా	ఎం. ప్రసూన	87	దినేష్ దాతర్	రోడ్డు	రోడ్డు	పి. లక్ష్మి	-	-	మద్రాస్ + ఎసిసి	1070.80
21	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	పి. లక్ష్మి	84	బి. వీరమణి	లేన్	ఎం ప్రసూన	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	1119.80
22	261	రవాణా దస్తావేజు	పట్టా	దివంగత ఎస్. వీరమణి ఎల్ఆర్‌లు 1) బంగారి రమేష్ 2) బంగారి మురళీ మోహన్	55.72	1-20-203/బి	పి. లక్ష్మి	పి.నెం. 92	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	736.90
23	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	దినేష్ దాతర్	91.66	నవీన్	ఎం ప్రసూన	రోడ్డు	వీరమణి	-	-	ఆర్‌సీసీ (జి+1)	1954.0
24	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	బి. మొగులమ్మ	50	తహ్సీన్ సుల్తానా	బి. రమేష్	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	-	-	ఆర్ సిసి	1128.98
25	261	అమ్మకపు ఒప్పందం	పట్టా	తహ్సీన్ సుల్తానా	50	బి. రహీం దర్	1-ఆర్1-024	1-20-203/బి	రోడ్డు	-	-	ఎసిసి	271.47
26	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత బంగారి సాయన్న ఎల్ఆర్‌లు 1) నవీన్ 2) నరేష్	91.66	వెంకటేష్& బాలమణి	దినేష్ దాతర్	రోడ్డు	తహ్సీన్ సుల్తానా	-	-	ఆర్ సిసి	2999.17
27	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత బి.లిలమ్మ యొక్క ఎల్ఆర్‌లు 1) బి. నవీందర్	50	కె. వెంకయ్య	పొరుగు వారి ఇల్లు	నరసింహ	రోడ్డు	-	-	ఆర్ సిసి	1071.54
28	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత బి.ముత్తమ్మ యొక్క ఎల్ఆర్‌లు 1) వెంకటేష్	121.15	ఎస్. సంతోష	బి. నరసింహ	రోడ్డు	బి. నవ్యంతి	-	-	మద్రాస్ + ఎసిసి	809.57
29	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	ఎస్ సంతోష	99.55	డి. యశోద బాయి	బి. ముత్తమ్మ	రోడ్డు	చంద్రకళ	-	-	ఆర్ సిసి+ ఎసిసి	1981.34
30	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత వెంకయ్య యొక్క ఎల్ఆర్‌లు 1) బంగారి నవ్యంతి	100	లేన్	బి. రహీం దర్	బి. ముత్తమ్మ	రోడ్డు	-	-	మద్రాస్	1234.68
31	261	బహుమతి పత్రం	పట్టా	దాసరి లావణ్య	77	జీప్	1-20-207	డి. యశోద బాయి	రోడ్డు	-	-	ఆర్‌సీసీ	1801.35
32	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఫరీదా ముర్తుజా	34	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	-	-	ఆర్‌సీసీ	436.16
33	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	దాసరి యశోద బాయి	68.24	బి. విజయలక్ష్మి	సంతోష	రోడ్డు	డి. రఘుపతి	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	1381.08
34	261		పట్టా	టీజీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం	63.44	రోడ్డు	దాసరి లావణ్య	జయమ్మ	రోడ్డు	-	-	మద్రాస్	932.40
35	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	బి ఇందు	55.5	రోడ్డు	బి. వెంకటేష్	రోడ్డు	బజరంగ్ వ్యాయామశాల	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	1698.24
36	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	బి పద్మావతి	55.5	బి. ఇందు	జయమ్మ	రోడ్డు	బజరంగ్ వ్యాయామశాల	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	499.09
37	261		పట్టా	అంగన్వాడీ తెలంగాణ ఎసి ఎస్టి ఐకెసి	230	వై సునీల్ మరియు సురేష్	రోడ్డు	రోడ్డు	రోడ్డు	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	1201.21
38	261	విల్ డీడ్	పట్టా	దండు లలిత	80	లేట్ పోచమ్మ	అంగన్ వాడీ	రోడ్డు	అంగన్ వాడీ	-	-	ఎసిసి +	313.34
39	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	యెల్లోలు సురేష్ కుమార్	50	బి. నరసింహ	అంగన్ వాడీ	పి.అరుంధతి	రోడ్డు	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	511.12
40	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	యెల్లోలు సునీల్	50	బి. నరసింహ	అంగన్ వాడీ	పి.అరుంధతి	రోడ్డు	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	511.12
41	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత పి.పోచమ్మ ఎల్ఆర్‌లు 1) పోలో రజని	50	డి.నాగమణి	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	వై సునీల్	-	-	మద్రాస్ + ఎసిసి	569.34
42	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత పి.పోచమ్మ యొక్క ఎల్ఆర్‌లు 1) పోలో అరుంధతి	50					-	-	ఎసిసి	313.02
43	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత బంగారి నర్సింహ ఎల్ఆర్‌లు	99.59	భారతమ్మ	వై సునీల్ & సురేష్	పి. అరుంధతి	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	797.51
44	261		పట్టా	1)బి.భాను శేఖర్ 2) బి భాను ప్రకాష్		భారతమ్మ	వై సునీల్ & సురేష్	పి. అరుంధతి	రోడ్డు	-	-	ఎసిసి	232.18
45	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	భారతమ్మ	100	దివంగత సుక్కు లక్ష్మీ బాయి	బి. నరసింహ	వాగమణి	రోడ్డు	-	-	ఎసిసి	326.13
46	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా			దివంగత సుక్కు లక్ష్మీ బాయి	బి. నరసింహ	వాగమణి	రోడ్డు	-	-	ఎసిసి	45.58
47	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	డి. విజయలక్ష్మి	100	బి.నరసింహా రెడ్డి	డి. నాగమణి	రోడ్డు	లక్ష్మీ బాయి	-	-	ఆర్ సిసి	3199.92
48	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	బి.నరసింహా రెడ్డి	100	బి. అంజయ్య	దివంగత డి. పోచయ్య	రోడ్డు	దివంగత ఇ. మల్లయ్య	-	-	ఆర్ సిసి+ ఎసిసి	1725.07
49	261		పట్టా			బి. అంజయ్య	దివంగత డి. పోచయ్య	రోడ్డు	దివంగత ఇ. మల్లయ్య	-	-		
50	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	దివంగత సుక్కు లక్ష్మీబాయి ఎల్ఆర్‌లు	86	దివంగత ఇ. మల్లయ్య	భారతమ్మ	డి.పోచయ్య	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	548.11
51	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	1)ఎస్‌వై ప్రవీణ్ 2) వినోద్ 3) సుజాత		దివంగత ఇ. మల్లయ్య	భారతమ్మ	డి.పోచయ్య	రోడ్డు	-	-	ఎసిసి	312.49
52	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	మల్లయ్య యొక్క ఎల్ఆర్	100	కె. స్వరూప	దివంగత సుక్కు లక్ష్మీ బాయి	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	775.71
53	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	ఎల్ఆర్‌లు దివంగత బి.అంజయ్య 1)యాదగిరి 2) మంజుల భర్త:వెంకటేష్	100	కిషోర్	బి.నరసింహ రెడ్డి	రోడ్డు	కె. స్వరూప	-	-	మద్రాస్	1725.85
54	261		పట్టా	3)ప్రభాకర్ 4) అన్నపూర్ణ		కిషోర్	బి.నరసింహ రెడ్డి	రోడ్డు	కె.స్వరూప	-	-	ఎసిసి	242.37
55	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత దారా రాజమణి ఎల్ఆర్‌లు 1) దారా విజయ్	100	బి.పోచయ్య	కె. రేణుక	కృష్ణుడు	రోడ్డు	-	-	ఎసిసి	338.09
56	261		పట్టా	కుమార్ 2) దారా ప్రభావతి 3)దారా వీణ		బి.పోచయ్య	కె. రేణుక	కృష్ణుడు	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	505.18
57	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	లేట్ కృష్ణ ప్రస్తుతం ఉన్న ఎల్ఆర్‌లు 1) కిషోర్ [illegible] 2) స్వప్న	100	పి. రమేష్	దివంగత బి. అంజయ్య	రోడ్డు	రాజమణి	-	-	మద్రాస్ + ఎసిసి	796.92
58	261		పట్టా	లేట్ కృష్ణ ప్రస్తుతం ఉన్న ఎల్ఆర్‌లు 1) కిషోర్ [illegible] 2) స్వప్న	32	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	-	-	ఎసిసి	274.21
59	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	లేట్ బి పోచయ్య యొక్క ఎల్ఆర్‌లు 1) రాజు	100	రోడ్డు	దారా రాజమణి	ఆదిలక్ష్మి	రోడ్డు	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	1585.43
60	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత ఆదిలక్ష్మి ప్రస్తుతం 1) రమేష్	100	రోడ్డు	దివంగత కృష్ణ	రోడ్డు	దివంగత బి.ఎం. పోచయ్య	-	-	ఆర్‌సీసీ + మద్రాస్ +ఎసిసి	1566.17
61	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత జిఎస్ ముత్యాల బాయి ఎల్ఆర్‌లు 1) జి.ఎస్ రామ్‌ప్రసాద్	60	ఎస్ విజయలక్ష్మి	రోడ్డు	రోడ్డు	రఘురాం	-	-	మద్రాస్ + ఎసిసి	1046.63
62	261	అమ్మకపు ఒప్పందం	పట్టా	దివంగత ఎం.ఎ. హఫీజ్ యొక్క ఎల్ఆర్‌లు 1) మొహమ్మద్ సమదానీ	20	శ్రీరామ వరప్రసాద్	రోడ్డు	రోడ్డు	స్వప్నా బ్యూటీ పార్లర్	-	-	ఎసిసి	189.98
63	261	అమ్మకపు ఒప్పందం	పట్టా	బలరాజ్ మైలా	16	శ్రీరామ వరప్రసాద్	రోడ్డు	ఎండి సంధాని	శ్రీరామ వరప్రసాద్	-	-	ఆర్‌సీసీ	403.52
64	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	బ్రాహ్మ యజీ సురు	100	జిఎస్ శ్రీ రామ వరప్రసాద్	రోడ్డు	రోడ్డు	కె. కమల	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	1447.88
65	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎస్ విజయలక్ష్మి	100	నర్సింగ్ రావు	1-ఆర్ 1-040	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	3042.84
66	261	బహుమతి పత్రం	పట్టా	కె. కమల	71.55	జి. మల్లేష్	రోడ్డు	రఘురాం	పద్మావతి	-	-	ఆర్‌సీసీ	1957.61
67	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత శంకరమ్మ ఎల్ఆర్‌లు 1)ఎస్.నర్సింగ రావు	100	రాములమ్మ	ఎస్ విజయలక్ష్మి	రోడ్డు	దివంగత పూర్ణమ్మ	-	-	మద్రాస్ + ఎసిసి	1086.53
68	261	GO59 కింద దరఖాస్తు చేసుకున్నారు	పట్టా	బి.ఆర్. కమలాకర్	51	పద్మ	బి.రంగమ్మ	నర్సింగ్ రావు	రోడ్డు	-	-	మద్రాస్ + ఎసిసి	531.13
69	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	బైండ్ల పద్మావతి	42	బి.ఆర్. కృష్ణ	కె. కమల	రాములమ్మ	రోడ్డు	-	-	ఎసిసి	325.72
70	261		పట్టా	1)ఎస్.ఆర్ మధు 2) ఎస్.ఆర్ రవి	62	రోడ్డు	యజమాని ఇంటిలో కొంత భాగం	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	-	-	ఆర్ సిసి	601.39
71	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	LR లు లేట్ గంగాధర్ 1)ఎస్.లక్ష్మి	50	రోడ్డు	యజమాని ఇంటిలో కొంత భాగం	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	-	-	ఆర్‌సీసీ	507.01
72	261	-	పట్టా	వి.రాములమ్మ	100	కె. ఉమారాణి	దివంగత శంకరమ్మ	రోడ్డు	రంగమ్మ	-	-	మద్రాస్ + ఎసిసి	920.68
73	261	అసైన్‌మెంట్ పట్టా	పట్టా	బంగారు రంగమ్మ	87	ఇమశ్యాలు	బి.ఆర్. కృష్ణ	రాములమ్మ	రోడ్డు	-	-	ఆర్‌సీసీ	192.59
74	261	సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	కటిపాగ ఉమారాణి	100	లియో వాలెంటైన్	వి. రాములమ్మ	రోడ్డు	కృష్ణుడు	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	1728.15
75	261	GO59 కింద దరఖాస్తు చేసుకున్నారు	పట్టా	ఇ.ము శ్యాలా	91	డి. పుష్పలత	బాలమ్మ	దశరథుడు	రోడ్డు	-	-	ఆర్‌సీసీ (జి+1)	288.40
76	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	లియో వాలెంటైన్	98	రాజ్ కుమార్ అగర్వాల్	కె. ఉమారాణి	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	-	-	మద్రాస్	1014.76
77	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	డి. పుష్పలత	100	డియెషయ్య	ఇ. ముత్యాలు	లియో వాలెంటైన్	రోడ్డు	-	-	ఆర్‌సీసీ (జి+1)	2600.03
78	261	అమ్మకపు ఒప్పందం	పట్టా	రాజ్ కుమార్ అగర్వాల్	100	ఎస్ పాండు	లియో వాలెంటైన్	రోడ్డు	వై కేశయ్య	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	881.24
79	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	లేట్ దుద్దు యొక్క ఎల్ఆర్‌లు యెషయ్య	100	భూమి శ్రీ శైలం	డి. పుష్పలత	రాజ్ కుమార్ అగర్వాల్	రోడ్డు	-	-	ఆర్‌సీసీ + మద్రాస్+	769.83
80	261		పట్టా	1)దుద్దు సరళ						-	-	ఎసిసి	
81	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	లేట్ దుద్దు యొక్క ఎల్ఆర్‌లు యెషయ్య 1)ప్రేమ్‌కుమార్						-	-	ఆర్‌సీసీ + (జి+1)	1329.38
82	261	విభజన పత్రం	పట్టా	ఎస్ పాండు అలియాస్ బాలకృష్ణ	50	దివంగత శ్రీరాములు	రాజ్ కుమార్ అగర్వాల్	రోడ్డు	భూమి శ్రీశైలం	-	-	ఆర్‌సీసీ + మద్రాస్	1247.70
83	261	విభజన పత్రం	పట్టా	దివంగత ఎస్ శ్రీరాములు ఎల్ఆర్‌లు 1)శోభారాణి	50	రోడ్డు	ఎస్ పాండు	రోడ్డు	భూమి శ్రీశైలం	-	-	ఆర్‌సీసీ + మద్రాస్ ఎసిసి	1574.29
84	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	భూమి కృష్ణవేణి	90	రోడ్డు	డి. యెషయ్య	శోభారాణి	రోడ్డు	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	973.76
85	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	చప్పాల సురేందర్	100	పొరుగు వారు	రోడ్డు	రోడ్డు	పొరుగు వారు	-	-	ఓపెన్	0
86	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత చంద్రయ్య యొక్క ఎల్ఆర్‌లు 1) డి.లలిత	100	కృష్ణుడు	రోడ్డు	రోడ్డు	అరుణ	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	688.43
87	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	LRs of Late Gangaram 1) అరుణ భర్త: శ్రీనివాస్	24	షోబన్	రోడ్డు	లలిత	షోబన్	-	-	మద్రాస్ + ఎసిసి	318.10
88	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత గంగారాం యొక్క ఎల్ఆర్‌లు 2) కవిత ఆనంద్ భార్య	24	షోబన్	రోడ్డు	లలిత	షోబన్	-	-	మద్రాస్	93.83
89	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	మరి సుధాకర్	90	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	-	-	మద్రాస్	1305.80
90	261	సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	చనిగరం కుమారి	53.97	సుధాకర్	రోడ్డు	కవిత	దివంగత దయానంద్	-	-	ఆర్‌సీసీ (జి+2)	1730.53
91	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	ఎల్ శ్రీధర్	50	పొరుగు వారు	రోడ్డు	సుదర్శి	ఆశాయ	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	600.39
92	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	జయ ప్రకాష్	95	రోడ్డు	సుదర్శి	చిన్నా	నరసింహ	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	1337.5
93	261	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	దివంగత దయానంద్ ఎల్ఆర్‌లు 1)డి.సుదర్శిని	50	పొరుగు వారు	రోడ్డు	జి షోబన్	శ్రీధర్	-	-	ఆర్‌సీసీ + (జి+1)	1062.89
94	261	విభజన పత్రం	పట్టా	ఎం. నరసింహా	100	పొరుగు వారు	రోడ్డు	ఎల్ శ్రీధర్	నర్సింగ్ రావు	-	-	ఎసిసి	307.52
95	261	విభజన పత్రం	పట్టా	మూల పుష్ప		రోడ్డు	రాజు	జయ ప్రకాష్	విజయలక్ష్మి	-	-	ఎసిసి	292.46
96	261	అమ్మకపు ఒప్పందం	పట్టా	ఎండి రఫీ యూసుఫ్						-	-	ఎసిసి	292.46
97	261	సాంఘిక సంక్షేమ పట్టా	పట్టా	దివంగత మూల ఆశయ్య ఎల్ఆర్‌లు 1) మూల పద్మ	100	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	-	-	మద్రాస్ + ఎసిసి	708.00
98	261		పట్టా	1)జి.నర్సింగ్ రావు 2) జి.నవీన్ కుమార్ జి.శ్రావణ్ కుమార్	60	అబ్దుల్ కలాం	రోడ్డు	యాదగిరి	నారాయణ	-	-	ఎసిసి	514.20
99	261	విడుదల డీడ్	పట్టా	టి.విజయలక్ష్మి	140	రోడ్డు	నర్సింగ్ రావు	విజయ్	అబ్దుల్ కలాం	-	-	ఆర్‌సీసీ +మద్రాస్ +ఎసిసి	1636.10
100	261	అమ్మకపు దస్తావేజు	పట్టా	సయ్యద్ అబ్దుల్ కలాం	50	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	-	-	ఆర్‌సీసీ + ఎసిసి	2149.13
101	261		పట్టా	ఎస్. పుష్పమ్మ	50	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	-	-	ఎసిసి	29.28
102	261		పట్టా	జి. శోభిత	100	పొరుగు వారు	రోడ్డు	జి.నర్సింగ్ రావు	రోడ్డు	-	-	మద్రాస్ +ఎసిసి	579.05
103	261		పట్టా	దివంగత కట్టాస్వామి ఎల్ఆర్‌లు 1)బంగారు నారాయణ	3.5	పొరుగు వారు	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	-	-	ఎసిసి షాప్ షాప్	242.73

భూసేకరణ చట్టం నెం-30/2013లోని 15వ సెక్షన్‌లో పేర్కొన్నట్లుగా, ఆసక్తి ఉన్న వ్యక్తుల అభ్యంతరాలను విని, తగిన విచారణ తర్వాత ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య 115, వీరికి పునరావాసం పరిహారం చెల్లించబడుతుంది.

ప్రాజెక్టు నిర్మాణ దశలో, భూమిని సేకరించే సమయంలో తవ్వాల్సిన లేదా తొలగించాల్సిన లేదా ఉపయోగించాల్సిన గనులు మరియు ఖనిజాల భాగాలు తప్ప, పేర్కొన్న భూమి లేదా పేర్కొన్న భూమిలోని ఏదైనా నిర్దిష్ట భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప రాయి, స్లేట్ లేదా ఇతర ఖనిజాల గనులు అవసరం లేదు.

భూమి యొక్క ప్లాన్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం; స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్టేట్ ఆఫీస్ కార్యాలయం, సికింద్రాబాద్ & LAO NH-44, ఏ పని దినంలోనైనా తనిఖీ చేయవచ్చు.

పునరుద్ధరణ మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జతచేయబడింది.

హైదరాబాద్
14.11.2025

సం/- జిల్లా కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా.

హైదరాబాద్ జిల్లా గెజిట్
విశేష పత్రము
అధికారిక ప్రకటన

గెజిట్ నెం.31 హైదరాబాద్ నవంబర్ 14, 2025

ఫారం-VII
(నియమం-25లోని ఉప-నియమం (1) చూడండి.
మరియు చట్టం-30/2013లోని సెక్షన్-19(1))
రూఢీ ప్రకటన

నెం. బి/424/2024-3

తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ దృష్టిలో, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామం ఇరువైపుల ప్రజా ప్రయోజనం కోసం, అంటే NH-44 లో ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం మొత్తం **11,890.07** చదరపు గజాల భూమి అవసరమని తెలుస్తోంది.

అందువల్ల, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామం ఇరువైపుల, పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం సేకరించబడుతున్న ప్రామాణిక కొలతలో **11,890.07** చదరపు గజాల భూమిని ఈ క్రింది విధంగా వివరించినట్లు ప్రకటన చేయబడింది.

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: తోకట్ట

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు/టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	270		ప్రభుత్వం	స్మశాన వాటిక	3115	రోడ్డు	స్మశాన వాటికలో ఒక భాగం	రోడ్డు	రోడ్డు	-	-		0
2	270		ప్రభుత్వం	ట్రాఫిక్ పోలీస్ క్వార్టర్స్	1793	జెడ్ పిహెచ్ఎస్	రోడ్డు	రోడ్డు	GHMC సర్కిల్	-	-	ఆర్‌సీసీ	7189.83
3	270			ట్రాఫిక్ పోలీస్ క్వార్టర్స్						-	-	ఆర్‌సీసీ +ఎసిసి	6491.66
4	270		ప్రభుత్వం	ZPHS స్కూల్ గ్రౌండ్ ఓపెన్ ల్యాండ్	309	రెడ్ క్రాస్	పోలీస్ క్వార్టర్స్	రోడ్డు	పాఠశాల	-	-		0
5	270		ప్రభుత్వం	పబ్లిక్ టాయిలెట్లు	45	బస్టాప్	పోలీస్ క్వార్టర్స్	రోడ్డు	గ్రౌండ్	-	-	ఆర్‌సీసీ	883.40
6	270		ప్రభుత్వం	బస్టాప్	76	రెడ్ క్రాస్	టాయిలెట్లు	రోడ్డు	గ్రౌండ్	-	-	ఎసిసి	675
7	270		ప్రభుత్వం	రెడ్‌క్రాస్ సొసైటీ	180	కంటోన్మెంట్ సర్కిల్ ఆఫీస్	బస్టాప్	రోడ్డు	యుపిహెచ్‌సి	-	-	ఆర్‌సీసీ	6509.37

(మిగతా 13వ పేజీలో)

(12వ పేజీ తరువాయి)

8	270		ప్రభుత్వం	కంటోన్మెంట్ సర్కిల్ ఆఫీస్	131	గ్రౌండ్ ఆఫీస్	రెడ్ క్రాస్	రోడ్డు	యుపిహెచ్‌సి	-	-	ఆర్‌సిసి	1868.15
9	270		ప్రభుత్వం	తపాలా కార్యాలయం	422	టీజీఎస్పీ డీసీఎల్	సర్కిల్ ఆఫీస్	రోడ్డు	టి.బి. సెంటర్	-	-	ఆర్‌సిసి +ఎసిసి	2744.70
10	270		ప్రభుత్వం	టి.బి. సెంటర్		టీజీఎస్పీ డీసీఎల్	సర్కిల్ ఆఫీస్	రోడ్డు	ఆట స్థలం	-	-	ఆర్‌సిసి (జి+1)	3713.06
11	270		ప్రభుత్వం	TGSPDCL కార్యాలయం	241	ఆట స్థలం	టిబి సెంట్రల్ పోస్ట్ ఆఫీస్	రోడ్డు	ఆట స్థలం	-	-	ఆర్‌సిసి ఎసిసి	4512.02
12	270		ప్రభుత్వం	ప్లే గ్రౌండ్	75	రోడ్డు	ఆట స్థలం	రోడ్డు	గుడి	-	-	ఆర్‌సిసి	1343.49
13	270		ప్రభుత్వం	ప్లే గ్రౌండ్	65	రోడ్డు	ఆట స్థలం	రోడ్డు	ఆట స్థలం	-	-	ఎసిసి	598.04
14	270		ప్రభుత్వం	పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్	390	రక్షణ భూమి	రోడ్డు	రోడ్డు	ఆర్మీ ల్యాండ్	-	-	ఆర్‌సిసి +ఎసిసి	2461.45
15	270		ప్రభుత్వం	గవర్నమెంట్ ఇండోర్ స్టేడియం	930	రోడ్డు	సర్కిల్ ఆఫీస్	రోడ్డు	ఆట స్థలం	-	-	ఓపెన్	-

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: తోకట్ట

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు /టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	270		ప్రభుత్వం	స్మశాన వాటిక (కాథలిక్ చర్చి ల్యాండ్)	660	పొరుగు వారి ఇల్లు	ప్రధాన రహదారి	కె.ఎస్. బేకర్స్	పొరుగు వారి ఇల్లు	లేదు	లేదు	ఓపెన్ ల్యాండ్	0
2	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	ఎ.రవి తేజ	136	జిషా మజ్జా	రోడ్డు	క్యాథలిక్ స్మశాన వాటిక	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	4095.02
3	270	బహుమతి పత్రం	ప్రభుత్వం	జి.శామ్యూల్ (శ్యామ్ రావ్)	78	లావణ్య	ఎండి ఉస్మాన్	పొరుగు వారి ఇల్లు వాటిక	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	2383.68
4	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	ఎస్.లావణ్య (లేట్ ఎస్. శ్రీనివాస్ ఎల్ఆర్ఎస్)	78	క్రాంతి కుమార్	జిషా మజ్జా	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	1301.45
5	270	సెటిల్‌మెంట్ డీడ్	ప్రభుత్వం	జుబేదా ఖాటూన్	160	ఏఆర్ మొబైల్స్ & షాలీమార్ హోటల్	అశోక్ రెడ్డి	రోడ్డు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి (జి+1)	5992.13
6	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	మస్రత్ కానమ్ ముజాహెద్-ఉల్-ఇస్లాం	108	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	4861.10
7	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	1) టి.మల్లేష్ యాదవ్ 2)ఎల్ఆర్ఎస్ లేట్ టి.కృష్ణ యాదవ్	110	1-ఆర్ 3-015	లేన్	హాస్టర్ & లేన్	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	5939.43
8	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	ఎండీ రఫీక్	47	మల్లయ్య యాదవ్	లేన్	లేన్	మల్లయ్య యాదవ్	లేదు	లేదు	ఆర్‌సిసి	1688.33
9	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	ఎండీ. ఒమర్ (దివంగత హఫీజ్ ఉన్నిసాబేగం ఎల్ఆర్ఎస్)	7	నజీర్ అహ్మద్	మల్లయ్య యాదవ్	నరహరి చారి	రోడ్డు	లేదు	లేదు	ఎసిసి	59.95
10	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	నజీర్అహ్మద్ (ఎల్ఆర్ఎస్ లేట్ హఫీజ్ ఉన్నిసాబేగం) ఎండి.ఇలియాస్ (ఎల్ఆర్ఎస్ లేట్ హఫీజ్ ఉన్నిసాబేగం)	17.5	లేన్	1-ఆర్ 3-015	నరహరి చారి	రోడ్డు	లేదు	లేదు	ఎసిసి	68.03
11	270	విభజన పత్రం	ప్రభుత్వం	ఎం. నరహరిచారి	28.33	లేన్	మల్లయ్య యాదవ్	వేణు గోపాల్ చారి	నజీర్ అహ్మద్	లేదు	లేదు	ఎసిసి	222.17
12	270	బహుమతి ఒప్పందం	ప్రభుత్వం	ఎం. వేణుగోపాల చారి	28.33	లేన్	మల్లయ్య యాదవ్	ఎం. ప్రభాకర్ చారి	నరహరి చారి	లేదు	లేదు	ఎసిసి	308.28
13	270	విభజన పత్రం	ప్రభుత్వం	ఎం. ప్రభాకరా చారి	28.66	లేన్	మల్లయ్య యాదవ్	వేణు గోపాల్ చారి	మల్లయ్య యాదవ్	లేదు	లేదు	ఎసిసి	299.24
14	270	విభజన పత్రం	ప్రభుత్వం	మహమ్మద్ అహ్మద్& లేట్ మహమ్మద్ వహీద్ ఎల్ఆర్ఎస్	75	దర్గా	లేన్	అమీనా బేగం	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	2937.77
15	270		ప్రభుత్వం	అమీనా బేగం	100	దర్గా	లేన్	బాలా భాయ్	ఎండి అహ్మద్	లేదు	లేదు	మద్రాస్	610.42
16	270		ప్రభుత్వం	దర్గా	493	లేన్	ఎండీ అహ్మద్	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	మత పరమైన	0
17	270		ప్రభుత్వం	కంటోన్మెంట్ పంపు హౌస్	620	టీడీం గ్రూప్	లేన్	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	1091.25
18	270		ప్రభుత్వం	కంటోన్మెంట్ బోర్డ్ (స్వామి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్)	155	రోడ్డు	పంపు హౌస్	జలయం	రోడ్డు	లేదు	లేదు	కాంపౌండ్ లోపల ఖాళీ స్థలం	1091.25
19	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	ఎస్. గీతా రాణి	77.44	1-11-099	లేన్	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	బహిరంగ భూమి	0
20	270	విడుదల డీడ్	ప్రభుత్వం	దుబ్బ్యా సమ్మబాయి (దివంగత దుబ్బ్యా కృష్ణస్వామి యొక్క ఎడమ /కుడి)	53	లేన్	సతీష్ కుమార్	లేన్	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి +ఎసిసి + మద్రాస్	2083.88
21	270	విభజన పత్రం	ప్రభుత్వం	దుబ్బ్యా రంగయ్య	108.6					లేదు	లేదు	ఆర్‌సిసి +ఎసిసి	2494.74
22	270	పార్టిషన్ డీడ్ / రిలీజ్ డీడ్	ప్రభుత్వం	ఎస్. సాయి నిఖిల్ / ఎస్.లలిత నటిన్	66.66					లేదు	లేదు	ఆర్‌సిసి +ఎసిసి	2826.48
23	270	విభజన పత్రం	ప్రభుత్వం	ఎస్. గీతా రాణి	33.55					లేదు	లేదు	ఆర్‌సిసి	1230.21
24	270		ప్రభుత్వం	విజయ లక్ష్మి	40	పొరుగు వారి ఇల్లు	లేన్	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	2104.22
25	270		ప్రభుత్వం	వి.ఉష్ణ కృష్ణన్ (ఎల్ఆర్ఎస్ దివంగత వి.పరమేశ్వరన్)	32	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	360.06
26	270		ప్రభుత్వం	నరేంద్ర రెడ్డి	300	విశాల్	రోడ్డు	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	లేదు	లేదు	ఆర్‌సిసి	7475.52
27	270	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	బి.ఉమ రాణి యాదవ్		విఠల్ రెడ్డి	పిస్ జాన్ రెస్టారెంట్	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	లేదు	లేదు	ఆర్‌సిసి	3050.61
28	270		ప్రభుత్వం	జి.విఠల్ రెడ్డి జి.నారాయణరెడ్డి జి.చంద్రశేఖర్‌రెడ్డి	200	దివంగత బాల్ రెడ్డి	విశాల్	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	లేదు	లేదు	ఆర్‌సిసి	2615.41
29	270		ప్రభుత్వం	పి.మాధవి భర్త: పి.మహేందర్‌రెడ్డి పి.సురేందర్‌రెడ్డి	45	రమేష్	జి. విఠల్ రెడ్డి	రోడ్డు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	1539.03
30	270		ప్రభుత్వం	కె. కొమురమ్మ	25	పొరుగు వారి ఇల్లు	ఓపెన్ ల్యాండ్	పొరుగు వారి ఇల్లు	సురేష్	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	239.49
31	270		ప్రభుత్వం	డి. ఇందిరా	77	శ్రీనివాస్	ఓపెన్ ల్యాండ్	కొమరమ్మ	లేన్	పండు	1.1	ఎసిసి	696.21
32	270		ప్రభుత్వం	డి.రాజు శ్రీనివాస్	40	దివంగత నర్సమ్మ	సురేష్	పొరుగు వారి ఇల్లు	లేన్	పండ్లు లేని పండ్లు	4 1	ఎసిసి	368.02
33	270		ప్రభుత్వం	జి.హరికుమార్ ప్రేమలత జి.నవిత	12	1-14-028/1	శ్రీనివాస్	పొరుగు వారి ఇల్లు	లేన్	లేదు	లేదు	ఆర్‌సిసి (జి+2)	1141.94
34	270		ప్రభుత్వం	పెరికా కుమార్	28	పొరుగు వారి ఇల్లు	ఓపెన్ ల్యాండ్	లేన్	సైనిక భూమి	లేదు	లేదు	ఎసిసి	249.29

భూసేకరణ చట్టం నెం-30/2013లోని 15వ సెక్షన్‌లో పేర్కొన్నట్లుగా, ఆసక్తి ఉన్న వ్యక్తుల అభ్యంతరాలను విని, తగిన విచారణ తర్వాత ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య 39, వీరికి పునరావాసం పరిహారం చెల్లించబడుతుంది.

ప్రాజెక్టు నిర్మాణ దశలో, భూమిని సేకరించే సమయంలో తవ్వాల్సిన లేదా తొలగించాల్సిన లేదా ఉపయోగించాల్సిన గనులు మరియు ఖనిజాల భాగాలు తప్ప, పేర్కొన్న భూమి లేదా పేర్కొన్న భూమిలోని ఏదైనా నిర్దిష్ట భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప రాయి, స్లేట్ లేదా ఇతర ఖనిజాల గనులు అవసరం లేదు.

భూమి యొక్క ప్లాన్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం; స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్టేట్ ఆఫీస్ కార్యాలయం, సికింద్రాబాద్ & LAO NH-44, ఏ పని దినంలోనైనా తనిఖీ చేయవచ్చు.

పునరుద్ధరణ మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జతచేయబడింది.

హైదరాబాద్
14.11.2025

సం/- జిల్లా కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా.

హైదరాబాద్ జిల్లా గెజిట్
విశేష పత్రము
అధికారిక ప్రకటన

గెజిట్ నెం.32 హైదరాబాద్ నవంబర్ 14, 2025

ఫారం-VII
(నియమం-25లోని ఉప-నియమం (1) చూడండి.
మరియు చట్టం-30/2013లోని సెక్షన్-19(1))
రూఢీ ప్రకటన

నెం. బి/424/2024-4

తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ దృష్టికివస్తే, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, బోయిన్‌పల్లి గ్రామం ఇరువైపుల మరియు సీతారాంపూర్ గ్రామంలో ప్రజా ప్రయోజనం కోసం, అంటే NH-44 లో ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం మొత్తం **12,922.4** చదరపు గజాల భూమి అవసరమని తెలుస్తోంది.

అందువల్ల హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, బోయిన్‌పల్లి గ్రామం ఇరువైపుల మరియు సీతారాంపూర్ గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం సేకరించబడుతున్న ప్రామాణిక కొలత కలిగిన **12,922.4** చదరపు గజాల భూమిని ఈ క్రింది విధంగా వివరణాత్మకంగా ప్రకటిస్తున్నాము:

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: బోయిన్‌పల్లి

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు /టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	22/1 బోయిన్‌పల్లి	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	మూల సర్వమ్మ	461	ప్లాజా వరల్డ్	లేన్	రోడ్డు	పొరుగు వారి భూమి	-	-	మద్రాస్	5202.68
2	22/1 బోయిన్‌పల్లి	నిజమైన కాపీ	ప్రభుత్వం	మూల సర్వమ్మ	85	ఇల్లు	లేన్	రోడ్డు	పొరుగు వారి భూమి	-	-	ఆర్‌సిసి	973.13
3	22/1 బోయిన్‌పల్లి	అమ్మకపు దస్తావేజు	ప్రభుత్వం	కె.వి. శ్రీనివాస రావు	552	పొరుగు వారి భూమి	రోడ్డు	రోడ్డు	పెట్రోల్ పంపు భాగం	-	-	ఎసిసి	2788.6
4	22/1 బోయిన్‌పల్లి	సెటిల్‌మెంట్ డీడ్	ప్రభుత్వం	కె.వి. లలిత్	158	కె.వి. వీణ	పెట్రో పంప్	రోడ్డు	యజమానుల భూమిలో కొంత భాగం	-	-	ఆర్ సిసి	5050.21
5	22/1 బోయిన్‌పల్లి	సెటిల్‌మెంట్ డీడ్	ప్రభుత్వం	కె.వి. వీణ	302	విందేజ్ లేజ్ (ఓపెన్ ల్యాండ్)	కె.వి. శ్రీనివాస రావు భూమిలో భాగం	రోడ్డు	పొరుగు వారి భూమి	-	-	ఆర్ సిసి (జి+1)	9299.35
6	22/1 బోయిన్‌పల్లి		ప్రభుత్వం	శివశక్తి ఆలయం	335	న్యూ టింబర్ ఎస్టేట్	ఓపెన్ ల్యాండ్	రోడ్డు	బహిరంగ భూమి	-	-	ఆర్ సిసి	4782.17
7	22/1 బోయిన్‌పల్లి		ప్రభుత్వం	ఆంజనేయ స్వామి ఆలయం మరియు భాస్కర్	598	ఓపెన్	ఓపెన్	రోడ్డు	ఓపెన్	-	-	ఆలయం+ ఓపెన్ ల్యాండ్+ షట్టర్	0

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: బోయిన్‌పల్లి

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు /టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	102/1	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎస్. సుదర్శన్ రెడ్డి ఎం.నాగిరెడ్డి	930	ఓపెన్ ల్యాండ్	ఓపెన్ ల్యాండ్	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	23309.24
2	102/1	అమ్మకపు దస్తావేజు	పట్టా	డి.దుర్గ రెడ్డి	292	రోడ్డు	పంటిల్లు రెస్టారెంట్	షేక్స్ ఫుడ్ కోర్ట్	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	1820.93
3	102/1	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎస్. సరిత	502	దుర్గా రెడ్డి	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి (జి+1)	5510.9
4	33/1	అమ్మకం మరియు కొనుగోలు ఒప్పందం	పట్టా	ఎస్. నిఖిల్ కుమార్	142	నిఖిల్	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	1608.99
5	33/1	అమ్మకం మరియు కొనుగోలు ఒప్పందం	పట్టా	ఎస్. నిఖిల్ కుమార్	820	నిఖిల్	ఎస్.ఎస్. బ్యాటరీ జోన్	నిఖిల్	రోడ్డు	లేదు	లేదు	ఓపెన్ ల్యాండ్	0
6	33/1	అమ్మకం మరియు కొనుగోలు ఒప్పందం	పట్టా	ఎస్. నిఖిల్ కుమార్	563	ఎస్.బి.ఎం టర్ ప్రైవేట్	హెచ్ పి పెట్రోల్ పంప్	నిఖిల్	రోడ్డు	లేదు	లేదు	ఎసిసి	1258.95

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: సీతారాంపూర్

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు /టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	సిహెచ్ నర్సింహా రెడ్డి	358	పొరుగు వారి ఇల్లు	ప్రధాన రహదారి	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	లేదు	లేదు	ఆర్ సిసి	16052.84
2	11	విభజన పత్రం	పట్టా	కె. మల్లారెడ్డి	310	యజమానిలో భాగం	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	లేదు	లేదు	ఆర్ సిసి	1643.31
3	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	జె. మానిరెడ్డి	300	పి.నెం. 21	పి.నెం. 23	పి.నెం. 24	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	4045.71
4	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	జి.వీరమణి జి.అన్నపూర్ణ	300	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	5163.23
5	11	సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	అమిత్ దుర్జీన్ సుష్మాదుర్జీన్	150	పొరుగు వారి	రోడ్డు	ఎండీ అబ్దుల్ ఖాదర్	జి వీర మణి	లేదు	లేదు	ఆర్ సిసి+ ఎసిసి	4052.30
6	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎస్. మల్లారెడ్డి	48	యజమానిలో భాగం	ఎండి అబ్దుల్ ఖాదర్	పొరుగు వారి ఇల్లు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	2308.85
7	11	బహుమతి పత్రం	పట్టా	అబ్దుల్ ఖాదర్	150	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	6825.50
8	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	(ఎల్ఆర్ఎస్ డి.అంజనేయులు) డి.లలితాబాయి	300	జి. వాగేశ్వ రావు	రోడ్డు	ఎండీ అబ్దుల్ ఖాదర్	రాఘవేంద్ర	లేదు	లేదు	ఆర్ సిసి	4466.70
9	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	కె.ఉషారెడ్డి (దివంగత కె. వెంకట్‌రెడ్డి యొక్క ఎల్ ఆర్ఎస్)	60	యజమానిలో భాగం	రాఘవేంద్ర	జి నాగేశ్వరావు	దబ్బా సమ్మ బాయి	లేదు	లేదు	ఆర్ సిసి+ ఎసిసి	608.31
10	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	సుమన్ లత ఘల్ సుభాష్ చంద్రఘల్	300	పి.నెం 16	పి.నెం 18	పి.నెం 29	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	9378.19
11	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	దబ్బా సమ్మబాయి (దివంగత దబ్బా కృష్ణస్వామి యొక్క ఎడమ/కుడి)	34	యజమానిలో భాగం	సమస్థల	కె ఉషా రెడ్డి	ఆర్మీ నివాసులు	లేదు	లేదు	ఆర్ సిసి	608.16
12	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఆర్. శ్రీనివాసులు	21	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	7983.27
13	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	దాచేపల్లి రాజేశ్వర్	18	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	1090.82
14	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	ముర్తజా బాను	325	1-13-071	ప్రధాన రహదారి	1-ఆర్1-072	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి+ ఎసిసి	7610.40
15	11	విడుదల డీడ్	పట్టా	టి.పి.వేద కుమార్ టి.ఉషారాణి టి.ఎం.నాగరాణి	300	పొరుగు వారు	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి+ ఎసిసి	10639.80
16	11	విడుదల డీడ్	పట్టా	గులాబ్ చంద్ అగర్వాల్	200	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి+ ఎసిసి	
17	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	1.కె.ప్రకాష్ 2.కె.రమ్య (ఎల్ ఆర్ఎస్ కె.లక్ష్మణ్)	400	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	398.80 2065.81
18	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	1.ఎస్. శ్రీనివాస్ 2.ఎస్. సాయితేజ	300	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	1952.58
19	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	అమిత్ కుమార్ అగర్వాల్ లక్ష్మీదేవి అగర్వాల్	150	ప్లాట్ నెం. 35	రోడ్డు	వేద కుమారి	సీతా రాం చౌదరి	లేదు	లేదు	ఆర్ సిసి	2019.85
20	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	శ్రీరాం చౌదరి	150	ప్లాట్ నెం. 35	రోడ్డు	అమిత్	నరేష్	లేదు	లేదు	ఆర్ సిసి+ ఎసిసి	2009.80
21	11	విడుదల డీడ్	పట్టా	జి. అరవింద్	73.3	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	2528.79
22	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	జి.నరేష్ కుమార్	80.05	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	2528.79
23	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	జి.ప్రవీణ్ కుమార్	80.05	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	2528.79
24	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	కె.కాశీదాస్ రెడ్డి	300	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి+ మద్రాస్	10950.42
25	11	విడుదల డీడ్	పట్టా	టి.పి. జ్యోతి	300	పి.నెం. 38	రోడ్డు	పి.నెం. 8	పి.నెం. 6	లేదు	లేదు	ఆర్ సిసి	9264.91
26	11	విడుదల డీడ్	పట్టా	టి.వి.మనోహర్‌రావు టి.వి. జ్ఞానేంద్రరావు టి.డి.ప్రదీప్ కుమార్	300	పొరుగు వారు	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	7708.90
27	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	డి. శృంగారం	300	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	1789.84
28	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	నజ్మా బేగ్	300	పి.నెం. 4	పి.నెం. 6	పి.నెం. 40	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	9917.45
29	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	పి.మహిపాల్‌రెడ్డి	300	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్ సిసి	2436.08
30	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎం. అమరేందర్ రెడ్డి	685	యజమాని	రోడ్డు	పి.నెం. 4	పి.నెం. 1	లేదు	లేదు	ఆర్ సిసి+ ఎసిసి	4458.63
31	11		పట్టా	ఎం. అమరేందర్ రెడ్డి					గల్లీ బేకరి	లేదు	లేదు	ఆర్ సిసి	3790.94
32	11	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎండీ ముస్తఫా	300	ఇల్లు	రోడ్డు	పి.నెం. 2	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి+ ఎసిసి	15468.70

భూసేకరణ చట్టం నెం-30/2013లోని 15వ సెక్షన్‌లో పేర్కొన్నట్లుగా, ఆసక్తి ఉన్న వ్యక్తుల అభ్యంతరాలను విని, తగిన విచారణ తర్వాత ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య 49, వీరికి పునరావాసం పరిహారం చెల్లించబడుతుంది.

ప్రాజెక్టు నిర్మాణ దశలో, భూమిని సేకరించే సమయంలో తవ్వాల్సిన లేదా తొలగించాల్సిన లేదా ఉపయోగించాల్సిన గనులు మరియు ఖనిజాల భాగాలు తప్ప, పేర్కొన్న భూమి లేదా పేర్కొన్న భూమిలోని ఏదైనా నిర్దిష్ట భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప రాయి, స్లేట్ లేదా ఇతర ఖనిజాల గనులు అవసరం లేదు.

భూమి యొక్క ప్లాన్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం; స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్టేట్ ఆఫీస్ కార్యాలయం, సికింద్రాబాద్ & LAO NH-44, కార్యాలయంలో ఏ పని దినంలోనైనా తనిఖీ చేయవచ్చు.

పునరుద్ధరణ మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జతచేయబడింది.

హైదరాబాద్
14.11.2025

సం/- జిల్లా కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా.

హైదరాబాద్ జిల్లా గెజిట్
విశేష పత్రము
అధికారిక ప్రకటన

గెజిట్ నెం.33 హైదరాబాద్ నవంబర్ 14, 2025

ఫారం-VII
(నియమం-25లోని ఉప-నియమం (1) చూడండి.
మరియు చట్టం-30/2013లోని సెక్షన్-19(1))
రూఢీ ప్రకటన

నెం. బి/424/2024-5

తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ దృష్టిలో, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామంలో ప్రజా ప్రయోజనం కోసం, అంటే NH-44 లో ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం మొత్తం **144** చదరపు గజాల భూమి అవసరమని తెలుస్తోంది.

అందువల్ల, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం సేకరించబడుతున్న ప్రామాణిక కొలతలో **144** చదరపు గజాల భూమిని ఈ క్రింది విధంగా వివరణాత్మకంగా ప్రకటిస్తున్నాము:

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: తోకట్ట

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు /టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	77, 78	అమ్మకపు దస్తావేజు	పట్టా	నిర్మలా రెడ్డి మొదలు	144	సుభాష్	సుధాకర్ రెడ్డి	నల	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + మద్రాస్	5570.44

భూసేకరణ చట్టం నెం-30/2013లోని 15వ సెక్షన్‌లో పేర్కొన్నట్లుగా, ఆసక్తి ఉన్న వ్యక్తుల అభ్యంతరాలను విని, తగిన విచారణ తర్వాత ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య 01, వీరికి పునరావాసం పరిహారం చెల్లించబడుతుంది.

ప్రాజెక్టు నిర్మాణ దశలో, భూమిని సేకరించే సమయంలో తవ్వాల్సిన లేదా తొలగించాల్సిన లేదా ఉపయోగించాల్సిన గనులు మరియు ఖనిజాల భాగాలు తప్ప, పేర్కొన్న భూమి లేదా పేర్కొన్న భూమిలోని ఏదైనా నిర్దిష్ట భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప రాయి, స్లేట్ లేదా ఇతర ఖనిజాల గనులు అవసరం లేదు.

భూమి యొక్క ప్లాన్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం; స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్టేట్ ఆఫీస్ కార్యాలయం, సికింద్రాబాద్ & LAO NH-44, కార్యాలయంలో ఏ పని దినంలోనైనా తనిఖీ చేయవచ్చు.

పునరుద్ధరణ మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జతచేయబడింది.

హైదరాబాద్
14.11.2025

సం/- జిల్లా కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా.

హైదరాబాద్ జిల్లా గెజిట్
విశేష పత్రము
అధికారిక ప్రకటన

గెజిట్ నెం.34 హైదరాబాద్ నవంబర్ 14, 2025

ఫారం-VII
(నియమం-25లోని ఉప-నియమం (1) చూడండి.
మరియు చట్టం-30/2013లోని సెక్షన్-19(1))
రూఢీ ప్రకటన

నెం. బి/424/2024-6

తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ దృష్టికివస్తే, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామంలో మొత్తం **4,044.1** చదరపు గజాల భూమి ప్రజా ప్రయోజనం కోసం, అంటే NH-44 లో ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం అవసరమని తెలుస్తోంది.

అమరావతి మళ్లీ భూసేకరణ

- ఈసారి 20,494 ఎకరాల భూసమీకరణ
- సీఆర్డీయేకు బాధ్యతలిస్తూ ఉత్తర్వులు
- మరింత భవ్య రాజధాని దిశగా అడుగు
- రైతులను స్వయంగా ఒప్పించిన సీఎం
- రెండు జిల్లాలు,ఏడు గ్రామాల్లో ప్రక్రియ
- రైతుల నుంచి 16,666.57 ఎకరాలు
- ప్రభుత్వ భూములు 3,828 ఎకరాల సమీకరణ

గుంటూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): అమరావతి విస్తరణ, అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణ కోసం ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. మొత్తం 20,494 ఎకరాలను సమీకరించే బాధ్యతను సీఆర్డీయేకు అప్పగించింది. రెండో విడత భూసమీకరణకు రాజధాని రైతులను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒప్పించిన విషయం తెలిసిందే. చంద్రబాబు మాటపై తొలి విడత భూసమీకరణకు ఆనాడు అంగీకరించిన రైతులు, తిరిగి అదే స్ఫూర్తిని కనపరిచారు. ఈ నేపథ్యంలోనే రెండో విడత కోసం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాల్లోని రెండు మండలాల్లో మొత్తం 16,666.57 ఎకరాలను రైతుల నుంచి సమీకరిస్తారు. మరో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా విస్తరణకు వినియోగించుకోనున్నారు. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని నాలుగు గ్రామాల నుంచి 9,616 ఎకరాల భూమిని సమీకరిస్తారు. ఇందులో 7,465 ఎకరాలు రైతుల పట్టా భూములు, 97 ఎకరాలు అసైన్డ్ భూములు, 2,054.23 ఎకరాలు ప్రభుత్వ భూములున్నాయి. గుంటూరు జిల్లాలో 10,878 ఎకరాల భూమిని సమీకరిస్తుండగా, అందులో 9,097 ఎకరాలు రైతులకు చెందిన పట్టా భూములు, 7.01 ఎకరాలు అసైన్డ్ భూములు, 1,774.07 ఎకరాలు ప్రభుత్వ భూములున్నాయి. కాగా, మలి విడత భూసమీకరణ విషయంలో రైతుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. గతంలో పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సీఆర్డీఏ అధికారులు.... రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో పలువురు రైతులు రెండో విడత భూసమీకరణను వ్యతిరేకించారు. అదే సమయంలో తొలివిడత భూసమీకరణలో భూములిచ్చిన 29 గ్రామాల రైతుల్లో కూడా మలి విడత భూసమీకరణ పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. తమకు రావాల్సిన రిటర్నబుల్ ప్లాట్లను అభివృద్ధి చేసి తమకు అందించి, ఆ తరువాత భూ సమీకరణకు వెళ్లాలని రైతులు కోరుతున్నారు.

అందువల్ల, హైదరాబాద్ జిల్లాలోని తిరుమలగిరి మండలం, తోకట్ట గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం సేకరించబడుతున్న ప్రామాణిక కొలత కలిగిన **4,044.1** చదరపు గజాల భూమిని ఈ క్రింది విధంగా వివరించినట్లు ప్రకటన చేయబడింది :

జిల్లా : హైదరాబాద్ మండలం : తిరుమలగిరి గ్రామం: తోకట్ట

వరుస సంఖ్య	సర్వే నం.	హక్కు /టైటిల్ రకం	భూమి రకం	ఆసక్తి ఉన్న వ్యక్తి పేరు & చిరునామా	విస్తీర్ణం (చదరపు గజాలు)	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెరైటీ	సంఖ్య	రకం	ప్లింత్ ఏరియా చదరపు అడుగులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	77, 78	అమ్మకపు దస్తావేజు	పట్టా	బి. సుభాష్	300	నాల	రోడ్డు	రెడ్డి	రాజు	లేదు	లేదు	ఎసిసి	122.60
2	77, 78	అమ్మకపు దస్తావేజు	పట్టా	పి. లక్ష్మి	240	సుభాష్	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	2479.36
3	77, 78	అమ్మకపు దస్తావేజు	పట్టా	మొహమ్మద్ అక్బర్ అలీ	49	యజమానిలో భాగం	ఆలయం	నాల	రోడ్డు	లేదు	లేదు	ఎసిసి	59.95
4	77, 78	అమ్మకపు దస్తావేజు	పట్టా	సయ్యద్ షకీల్	240	వర్మ	సుభాష్	నల	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	6167.09
5	77, 78	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎం. రాజేష్ వర్మ	320	పొరుగు వారు	షకీల్	ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	6990.80
6	77, 78	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎం.ధనలక్ష్మి భర్త: సిద్ది రామయ్య	55.82	యజమానిలో భాగం	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్ సిసి	925.69
7	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	డి. శ్రీనివాస్ గౌడ్	355	యజమానిలో భాగం	రోడ్డు	ఆలయం	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్‌సిసి +ఎసిసి	23520.60
8	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	వి. తులసి బాయి	25	యజమానిలో భాగం	పొరుగు వారు	లేన్	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి +ఎసిసి	2822.61
9	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎం. అశోక్ కుమార్ జైన్	113	పొరుగు వారు	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	4234.09
10	69, 67	విల్ డీడ్	పట్టా	1.ఇ.రవికుమార్ 2.ఇ.రాజశేఖర్ 3.ఇ.రఘునాథ్ 4.ఇ.పవన్‌కుమార్ 5.జె.కవిత	18	యజమానిలో భాగం	పొరుగు వారు	రోడ్డు	పొరుగు వారు	లేదు	లేదు	ఆర్‌సిసి	1282.64
11	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	1.పి.వాగలక్ష్మి 2. నిర్మలా పూర్ణిమ	200	రోడ్డు	పొరుగు వారు	పొరుగు వారు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	8430.28
12	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎస్. ప్రమోదిని ఎ.విద్యాశ్రీ	266.55	రాయల్ ఫస్ట్ చర్	సాయి శ్రీ అపార్ట్‌మెంట్స్	వి. మల్లేష్	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	3788.23
13	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	వి.మల్లేష్ గౌడ్	100	లేన్	సాయి శ్రీ అపార్ట్‌మెంట్స్	అశోక్	వి. మల్లేష్	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	5826.45
14	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎస్. సమీక్ష రెడ్డి	188.22	లేన్	లేన్	1-02-117	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి +మద్రాస్ +ఎసిసి	8023.34
15	69, 67		పట్టా	దర్గా	50	లేన్	లేన్	సమీక్ష రెడ్డి	రోడ్డు	పండ్లు కానివి	1.1		0
16	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	షాహీన్ ఫాతిమా	62	సమీక్ష రెడ్డి	లేన్	లేన్	సమీక్ష రెడ్డి	లేదు	లేదు	మద్రా+ ఎసిసి	1036.67
17	69, 67	సెటిల్‌మెంట్ డీడ్	పట్టా	ఎన్ నిఖిల్ గౌతమ్	165.52	లేన్	లేన్	లేన్	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	2565.58
18	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	జి. శ్రీనివాస్	84	అశోక్	లేన్	లేన్	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	4305.76
19	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎన్ అశోక్ కుమార్	110	రోడ్డు	1-11-64/1	11-11-64	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	3856.81
20	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎం. శ్రీకాంత్ ఎం. విజయలక్ష్మి	265	టైర్ల దుకాణం	లేన్	లేన్	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి + ఎసిసి	4238.81
21	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	అనితా జోధాని	340	పొరుగు వారి ఇల్లు	శ్రీకాంత్	పొరుగు వారి ఇల్లు	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి +ఎసిసి	9762.41
22	69, 67	అమ్మకపు దస్తావేజు	పట్టా	ఎల్ ధనంజయ గౌడ్	345	రమేష్	రోడ్డు	పొరుగు వారి ఇల్లు	ప్రధాన రహదారి	లేదు	లేదు	ఆర్‌సిసి	9263.32
23	69, 67	విభజన పత్రం	పట్టా	ఎల్. రమేష్ కుమార్	152	పొరుగు వారి ఇల్లు	ధనుంజయ	రూపా	రోడ్డు	లేదు	లేదు	ఆర్‌సిసి	7051.64

భూసేకరణ చట్టం నెం-30/2013లోని 15వ సెక్షన్‌లో పేర్కొన్నట్లుగా, ఆసక్తి ఉన్న వ్యక్తుల అభ్యంతరాలను విని, తగిన విచారణ తర్వాత ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య 30, వీరికి పునరావాసం పరిహారం చెల్లించబడుతుంది.

ప్రాజెక్టు నిర్మాణ దశలో, భూమిని సేకరించే సమయంలో తవ్వాల్సిన లేదా తొలగించాల్సిన లేదా ఉపయోగించాల్సిన గనులు మరియు ఖనిజాల భాగాలు తప్ప, పేర్కొన్న భూమి లేదా పేర్కొన్న భూమిలోని ఏదైనా నిర్దిష్ట భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప రాయి, స్లేట్ లేదా ఇతర ఖనిజాల గనులు అవసరం లేదు.

భూమి యొక్క ప్లాన్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం; స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్టేట్ ఆఫీస్ కార్యాలయం, సికింద్రాబాద్ & LAO NH-44, కార్యాలయంలో ఏ పని దినంలోనైనా తనిఖీ చేయవచ్చు.

పునరుద్ధరణ మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జతచేయబడింది.

హైదరాబాద్
14.11.2025

సం/- జిల్లా కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా.

DIPR RO.NO: 894/LA/PP/ADVT/AGENCY/2025-26

4,332 స్థానాలకు

17వేలకు పైగా నామినేషన్లు

ముగిసిన రెండోవిడత నామినేషన్ల స్వీకరణ.. కొనసాగుతున్న ఏకగ్రీవాలు

గ్రామాభివృద్ధికి నిధులు ఇస్తామన్న వాళ్లకి పదవులు

నేటి నుంచి మూడో విడత ఎన్నికలకు నామినేషన్లు

హైదరాబాద్/గుర్రంపోడు/సంగారెడ్డి/నంగునూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండో విడతలో ఎన్నికలు జరిగే స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో పూర్తయింది. రెండో విడతలో ఈ నెల 14న పోలింగ్ జరగనున్న 4,332 సర్పంచ్ స్థానాలకు 17వేలకు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. తొలి రోజు 2,975మంది, రెండో రోజు 9,503, మూడో రోజు 5వేల పైచిలుకు మంది నామినేషన్లు సమర్పించారు. అలాగే, 38,342 వార్డు సభ్యుల స్థానాలకు మొదటి రోజు 3,608 మంది, రెండో రోజు 26, 438మంది నామినేషన్లు వేశారు. చివరి రోజు కు సంబంధించిన సమాచారం తెలియాల్సి ఉంది. మరోపక్క, ఏకగ్రీవాలు కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధికో, ఆలయాల నిర్మాణానికో నిధులు ఇస్తామన్న వారికి సర్పంచ్ పదవులు సొంతమవుతున్నాయి. నల్లగొండ జిల్లాల్లో రెండు పంచాయతీలు, సంగారెడ్డి జిల్లాలో ఐదు పంచాయతీలు మంగళవారం ఏకగ్రీవం అయ్యాయి. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని బుడ్డరెడ్డిగూడెం సర్పంచ్‌గా సింగం బాలకృష్ణను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుడ్డరెడ్డిగూడెం, బోడపాడు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అంజనేయస్వామి దేవాలయాల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రూ.25.20లక్షలు ఖర్చు చేస్తానని బాలకృష్ణ హామీ ఇవ్వడమే ఇందుకు కారణం. అలాగే, గ్రామంలోని అంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.10లక్షలు ఖర్చు చేస్తానని ముందుకు రావడంతో వాడపల్లి వెంకన్న అనే వ్యక్తిని యలమోనిగూడెం సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కుసునూరు, కొడిపల్లి మండలం కుషాన్‌గడ్డ తండా, ధర్మసాగర్ గేట్ తండా, పీర్ల తండా, సిర్గాపూర్ మండల పరిధి సర్పంచ్ తండా పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. కుసునూరు సర్పంచ్‌గా రాజశేఖర్ గౌడ్, ఉప సర్పంచ్‌గా జయపాల్ రెడ్డిని గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ భవనం కోసం ఐదు గుంటల భూమి ఇస్తానని హామీ ఇవ్వడంతో కుషాన్‌గడ్డ తండా సర్పంచ్ పదవి రాజుకు దక్కింది. ధర్మసాగర్ గేట్ తండాలో రూ. 7 లక్షలు, పీర్ల తండాలో రూ. 10 లక్షలు గ్రామాభివృద్ధికి ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వారికి మద్దతు ఇచ్చారు.

నేటినుంచి మూడోవిడత నామినేషన్లు

మూడోవిడత ఎన్నికల్లో భాగంగా 4,159 సర్పంచ్, 36,452 వార్డుసభ్యుల స్థానాలకు ఈనెల 17న, పోలింగ్ జరగనుంది. ఇందుకు గాను నేటి (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈనెల 5 నామినేషన్ల దాఖలుకు చివరి తేది. కాగా వాటి పరిశీలన 6న, అభ్యంతరాల స్వీకరణ/పరిష్కారం 7, 8తేదీల్లో చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణ పూర్తయ్యాక 9న పోటీలోఉన్న అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తారు. ఇక, ఈనెల 11న పోలింగ్ జరగనున్న తొలివిడత ఎన్నికలకోసం నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కాగానే.. పోటీలోఉన్న అభ్యర్థుల జాబితాను ఎన్నికల విభాగాలు బుధవారం ప్రకటించనున్నాయి.

అన్న మద్దతివ్వడంలేదని తమ్ముడి ఆత్మహత్యాయత్నం

సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన తనకు తోడబుట్టిన అన్న మద్దతు ఇవ్వడం లేదనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఘనపూర్ గ్రామ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన గణపురం ఎల్లయ్య ఈ పని చేశారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ అయిన ఎల్లయ్య ప్రచారంలో భాగంగా తన అన్న, మాజీ సర్పంచ్ బాల్ నరసయ్యను కలిసి మద్దతు కోరాడు. నేను వేరే వాళ్లకు మాటిచ్చా నువ్వు పోటీ నుంచి తప్పుకోరా.. అని అన్న నరసయ్య చెప్పడంతో మనస్తాపానికి గురైన ఎల్లయ్య గడ్డి మందు తాగి చివరికి ఆస్పత్రి పాలయ్యాడు..



సిద్దరాములు దాసు

అన్నదమ్ముల సవాల్

వారిద్దరిది ఒకే రక్తం, ఒకే పార్టీ.. కానీ సర్పంచ్ పదవి కోసం ప్రత్యర్థులుగా మారారు. మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి సర్పంచ్ స్థానానికి నెల్లూరి సిద్దరాములు, నెల్లూరి దాసు అనే సొంత అన్నదమ్ములు మంగళవారం నామినేషన్లు వేసి స్థానికంగా చర్చకు తెరలేపారు. - చేగుంట



కల్పన

హైకోర్టులో గెలిచి నామినేషన్ వేసి..

మాడ్గులపల్లి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితాలో తన పేరు చేర్చాలని హైకోర్టును ఆశ్రయించి విజయం సాధించిన ఓ మహిళ.. వెంటనే తమ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం చౌళ్లతండాకు చెందిన ధరావత్ కల్పన రెండేళ్ల క్రితం మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామానికి చెందిన చింతమళ్ల రాంప్రసాద్‌ను పెళ్లి చేసుకున్నారు. తన ఓటును మాడ్గులపల్లి మండలానికి బదిలీ చేయాలని కల్పన దరఖాస్తు చేసుకోగా ఆన్‌లైన్ జాబితాలో ఆమె పేరు మాడ్గులపల్లి మండలంలో కనిపిస్తోంది. కానీ అధికారులు ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితాలో మాత్రం లేదు. దీంతో ఇందుగల సర్పంచ్ పదవికి నామినేషన్ వేసేందుకు ఆమెకు అడ్డంకి ఎదురైంది. దీంతో కల్పన హైకోర్టును ఆశ్రయించగా.. కల్పన పేరును తక్షణమే మాడ్గులపల్లి మండల ఓటరు జాబితాలో చేర్చాలని హైకోర్టు డివిజన్ బెంచ్ మంగళవారం తీర్పు ఇచ్చింది. నామినేషన్ దాఖలుకు మంగళవారం చివరి రోజు కాగా.. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఇందుగులలోని రిటర్నింగ్ అధికారికి కల్పన తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.

సారూ.. ఈ ఒక్కటి తీసుకోండి



ఈ ఫొటోలో పోలీసు కానిస్టేబుల్‌తో మాట్లాడుతున్న వ్యక్తి పేరు గొల్ల కిష్టయ్య. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌కు చెందిన కిష్టయ్య వార్డు సభ్యుడిగా పోటీ చేయాలని ఆలస్యంగా నిర్ణయించుకున్నాడు. నామినేషన్ దాఖలుకు మంగళవారం చివరి రోజు కాగా.. మరో రెండు నిమిషాల్లో గడువు ముగుస్తుందనగా తూప్రాన్‌లోని ఐడీవోసి భవనానికి వెళ్లాడు. ఎలాగోలా దరఖాస్తు సంపాదించి పూర్తి చేశాడు. కానీ టైమ్ అయిపోయిందని అధికారులు కౌంటర్లు మూసేశారు. దీంతో సార్... ఈ ఒక్కటి తీసుకోండి.. అంటూ కిష్టయ్య కనిపించిన ప్రతీ అధికారిని వేడుకున్నాడు. కానీ నిరాశే మిగిలింది. - తూప్రాన్

ఎన్నికల్లో యువరక్తం

- అక్రమంగా సంపాదిస్తే జప్తు చెయ్యండి
- బాండ్ పేపర్‌పై రాసిచ్చి ఓటు అడుగుతున్న ఓ యువకుడు



జైపాల్‌నాయక్

తుంగతుర్తి, భగత్‌నగర్, నంగునూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల యువతరం పోటీలోకి దిగుతోంది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గుడితండాకు చెందిన గుగులోతు జైపాల్‌నాయక్ కూడా తమ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేశాడు. అయితే, జైపాల్ నాయక్ ఓటర్లను ఆకర్షించేందుకు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. తాను సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత తాను కానీ, తన కుటుంబసభ్యులు కానీ ఒక్క రూపాయి అక్రమంగా సంపాదించినా దానిని పంచాయతీ జప్తు చేసుకోవచ్చునని ఓ బాండ్ పేపర్‌పై రాశాడు. ఆ పత్రంతో ఓటర్ల దగ్గరకు వెళ్లి తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాడు. ఇక, కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం నాగుల మల్యాల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మల్యాల జాహ్నవి(25) అనే యువతి పోటీ పడుతున్నారు. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగిని అయిన జాహ్నవి.. ఉద్యోగానికి రాజీనామా చేసి మరీ ఎన్నికల బరిలో నిలిచారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేటకు చెందిన అనరాజుల రోహిణి అనే యువతి తమ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. పీజీ పూర్తి చేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న రోహిణి ఉద్యోగానికి రాజీనామా చేశారు.



నామినేషన్ దాఖలు చేసిన రోహిణి

నామినేషన్ ఉపసంహరణకు ఒత్తిడి..

వార్డు మెంబర్ అభ్యర్థి ఆత్మహత్య

షాద్‌నగర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నామినేషన్ ఉపసంహరణ అంశంలో ప్రత్యర్థుల నుంచి ఎదురైన ఒత్తిడి తాళలేక వార్డు మెంబర్‌గా ఎన్నికల బరిలో నిలిచిన ఓ అభ్యర్థి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. షాద్‌నగర్‌లో మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. బాధిత కుటుంబం కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం కంసానిపల్లికి శేఖర్ గ్రామంలోని నాలుగో వార్డు అభ్యర్థిగా నామినేషన్ వేశారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ఉండటంతో ఎలాగైన బరిలో నుంచి తప్పుకోవాలంటూ ఒక పార్టీకి చెందిన అభ్యర్థి శేఖర్‌పై ఒత్తిడి తెస్తున్నాడు. మంగళవారం రాత్రి కూడా పలువురితో కలిసి శేఖర్ ఇంటికి వెళ్లిన ఆ వ్యక్తి శేఖర్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చాడు. ఈ క్రమంలో శేఖర్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

బిల్లులు అడిగితే జైలుకు పంపారు

- మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులేవీ?: హరీశ్‌రావు



గజ్వేల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బిల్లులు అడిగిన గత సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం జైలుపాలు చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా రిమ్మనగూడలోని ఓ హోటల్ వద్ద గజ్వేల్, కుకునూరుపల్లి, జగదేవ్‌పూర్ మండలాలకు చెందిన పలువురు హరీశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో హరీశ్ మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లుల చెల్లింపు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన అధ్వానంగా మారిందని, గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని, గ్రామాలను అధోగతి పాలు చేసిన కాంగ్రెస్ నాయకులకు, ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు.

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

- అమిత్ షాకు ఎంపీ ఆర్.కృష్ణయ్య వినతి

న్యూఢిల్లీ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరినట్లు బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. మంగళవారం, పార్లమెంట్‌లో అమిత్ షాతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ సమస్యలకు సంబంధించి 17 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశానని చెప్పారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీల భద్రత కోసం చట్టాన్ని తీసుకురావాలని అమిత్‌షాను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

మరో 2,080 కోట్ల బకాయిలు చెల్లించాలి

- మహాలక్ష్మి' భారం ఆర్టీసీపై రుద్దడం సరికాదు: కార్మికులు

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): 'మహాలక్ష్మి' పథకం నిధుల బకాయిలు రూ. 2,080 కోట్లను తక్షణమే విడుదల చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. మహాలక్ష్మి పథకం భారాన్ని ఆర్టీసీపై రుద్ది ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సమంజసం కాదని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈదురు వెంకన్న అన్నారు. ఈ పథకం కింద ఆర్టీసీకి ప్రభుత్వం రూ. 8,700 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ. 6,620 కోట్లు మాత్రమే విడుదల చేసింది. వాస్తవ బకాయిలు రూ. 2,080 కోట్లు ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం మొత్తం చెల్లించినట్లు ప్రకటించడాన్ని సంఘం నాయకులు తప్పుబట్టారు. జీరో టిక్కెట్లకు ప్రతి నెల రూ. 350 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు అరకొర నిధులు విడుదల చేస్తూ, నెలవారీ చెల్లింపుల్లో కోత పెట్టడం సరైంది కాదన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆర్టీసీపై ప్రభుత్వ బకాయిలు అదనపు భారంగా మారాయని విమర్శించారు. సంఘం నాయకులు మంగళవారం నాడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీకి బకాయిపడ్డ మొత్తాన్ని తక్షణమే విడుదల చేసి ఇచ్చిన మాట నిలుపుకోవాలని కార్మిక సంఘం డిమాండ్ చేసింది.

సర్పంచ్‌ల ఏకగ్రీవానికి వ్యతిరేకం కాదు

- వేలం, బెదిరింపులకు పాల్పడితే మళ్లీ ఎన్నికలు జరపాలి
- సర్పంచ్ పదవికి వేలం ప్రజాస్వామ్యానికి ముప్పు
- ఎఫ్‌జీజీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

పంజాగుట్ట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల ఏకగ్రీవ ఎన్నికల ఫలితాలను వారం నిలిపివేసి, సీనియర్ అధికారులతో విచారించాకే వెల్లడించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) ఆధ్వర్యంలో సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఫోరం అధ్యక్షుడు ఎం. పద్మనాభ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎంఎస్ రెడ్డి, ఆర్వీ చంద్రవదన్, ఫోరం కార్యదర్శి సోమ శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడారు. తాము సర్పంచ్ పదవి ఏకగ్రీవ ఎన్నికలకు వ్యతిరేకం కాదని చెప్పారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా చర్చించుకుని మంచి అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అభ్యంతరం లేదన్నారు. కానీ, వేలం లేదా బెదిరింపులతో ఏకగ్రీవం చేసిన పంచాయతీల్లో మళ్లీ ఎన్నికలు జరిపించాలన్నారు. సర్పంచ్ పదవికి వేలం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని స్పష్టం చేశారు. వేలంలో లక్షలు పోసి సర్పంచ్ పదవి కొన్న వ్యక్తి సేవ చేయక పోగా, అవినీతికి పాల్పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు దఫాల పోలింగ్ జరిగిన తర్వాత 17న ఫలితాలు విడుదల చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. లేకపోతే 2వ, 3వ దశల పోలింగ్ సరళిపై ప్రభావం పడుతుందన్నారు. సమావేశంలో సామాజిక కార్యకర్తలు, ఫోరం సభ్యులు వివేక్, మోహన్‌రావు, రవీందర్ రెడ్డి, పార్థసారథి, బుచ్చయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు 10 ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్/ హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శబరిమల వెళ్లేవచ్చే భక్తుల సౌకర్యార్థం 10 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. ఇందులో చర్లపల్లి నుంచి కొల్లాం జంక్షన్‌కు 3, సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి కొల్లాంకు 1, హజూర్ సాహెబ్ నాందేడ్ నుంచి కొల్లాంకు 1, కొల్లాం నుంచి చర్లపల్లికి 5 ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్లు ఈనెల 13 నుంచి జనవరి 2 వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. బెర్తుల బుకింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అలాగే, అంబేద్కర్ మహాపరినిర్వాణ్ దివస్ (డిసెంబర్ 6)ను పురస్కరించుకుని ఆదిలాబాద్-దాదర్ సెంట్రల్ మధ్య డిసెంబర్ 5, 7 తేదీల్లో ప్రత్యేక రైలు నడుపుతున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. కాగా, లింగంపల్లి- విశాఖపట్నం మధ్య నడిచే జన్మభూమి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఇకపై ఎక్స్‌ప్రెస్‌గా మారనుంది. ఈ నిర్ణయం వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుతం 12805/06 నంబర్లతో నడుస్తున్న ఈ రైలునుకు 18501/02 నంబర్లను రైల్వేశాఖ కేటాయించింది.

పింఛన్ బకాయిలకు ప్రత్యేక నిధులివ్వాలి: జేఏసీ

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పింఛనుదారుల బకాయిలను వెంటనే చెల్లించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వ పింఛనుదారుల జేఏసీ కోర్ కమిటీ డిమాండ్ చేసింది. జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం నాడు సమావేశమైన కోర్ కమిటీ, నిధుల పంపిణీలో జరుగుతున్న వివక్షను తీవ్రంగా తప్పుబట్టింది. ప్రభుత్వం పెండింగ్ బిల్లుల కోసం రూ.700 కోట్ల చొప్పున మూడు విడతలుగా నిధులు విడుదల చేసినప్పటికీ, అందులో 80 శాతం నిధులు ఉద్యోగులకు కేటాయించి, 20 శాతం మాత్రమే పింఛనుదారులకు చెల్లిస్తున్నారని పేర్కొంది. గ్రాట్యుటీ, కమ్యుటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌తో పాటు పెద్దమొత్తంలో ఉన్న జీపీఎఫ్ లాంటివి చెల్లించడం లేదని ఆరోపించింది. బకాయిలను ఈనెల 20 లోపు చెల్లించని పక్షంలో, 24న అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్ల ఎదుట పింఛనుదారులతో నిరాహారదీక్ష చేపట్టాలని జేఏసీ కోర్ కమిటీ తీర్మానించింది.



తెలంగాణ అమరవీరుల స్మృతిలో రక్తదానం చేస్తున్న కవిత

ఉద్యమ కారుల పట్ల కేసీఆర్ సర్కారు నిర్లక్ష్యం

- త్యాగధనులను గౌరవించని గత మంత్రులు, ఎమ్మెల్యేలు
- ఉద్యమ కారులకిచ్చిన హామీలపై ముందడుగు వేయని రేవంత్ సర్కారు
- ఇంటిస్థలం, పింఛన్‌లపై 9న ప్రకటన చేయాలి: కవిత

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలోని గత ప్రభుత్వంపై ఆయన కూతురు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు గుప్పించారు. ఉద్యమంతో సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నా.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కారులను నాటి మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్ర సాధనకు త్యాగాలు చేసిన వారిని గౌరవించక పోవడం అందరినీ బాధించిందన్నారు. సొంత రాష్ట్ర సాధనకు జరిగిన ఉద్యమంలో 1200 మంది అమరులయ్యారని తామే చెప్పినా.. 540 కుటుంబాలకు మాత్రమే సాయం చేశామని కవిత పేర్కొన్నారు. తెలంగాణ అమర వీరులను స్మరిస్తూ జాగృతి కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమర వీరుల బలి దానాలు, విద్యార్థుల త్యాగాలు, కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. వారికి కనీస గౌరవం ఇవ్వలేదని కవిత వ్యాఖ్యానించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను సరి చేస్తామని, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆ హామీ అమలు దిశగా ముందడుగు వేయలేదని కవిత పేర్కొన్నారు. ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుపై ఈ నెల 9న సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసి, వారికి పింఛన్లతోపాటు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఉద్యమ కారులకు 250 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఒకవేళ 9న సీఎం ప్రకటన చేయకుంటే.. జాగృతి భూపోరాటాలు ప్రారంభిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల వద్దకు ఉద్యమకారులను తీసుకెళ్లి, జాగృతి జెండాలు పాతి వారికి ఆ భూములు పంపిణీ చేస్తామని హెచ్చరించారు.

దేవుళ్లను ఎందుకు అవమానిస్తున్నారు..?

- అల్లా గురించి మాట్లాడే ధైర్యముందా..?
- రేవంత్ వ్యాఖ్యలపై రాంచందర్‌రావు ఫైర్
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు
- బీజేపీ చెప్పిందే నిజమవుతోంది: సంజయ్
- రేవంత్‌కు ఓట్లతో బుద్ధి చెప్పాలి: కిషన్‌రెడ్డి



హైదరాబాద్/న్యూఢిల్లీ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): హిందూ దేవుళ్లను ఎందుకు అవమానిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు.. సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. హిందూ దేవుళ్లపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సీఎం.. ముస్లింలు ఆరాధించే అల్లా గురించి మాట్లాడగలరా..? అని సవాల్ చేశారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ కూడా హిందువులను కించపరిచేలా మాట్లాడారని.. రేవంత్ కూడా ఆయన బాటలోనే నడుస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. "హనుమంతుడికి పెళ్లి కాలేదన్న సంగతిని ఈ సమయంలో రేవంత్ చెప్పాలా..? ప్రజలకు తెలియదా..? మజ్లిస్‌తో సహవాసం తర్వాత రేవంత్ ఇస్లాంలోకి మారినట్లు అనిపిస్తోంది. రేవంత్‌లో హిందూ వ్యతిరేక లక్షణాలు కనిపిస్తున్నాయి" అని రాంచందర్‌రావు అన్నారు. హిందూ దేవుళ్లను అవమానపరిచేలా మాట్లాడిన రేవంత్ వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయాలని రాంచందర్‌రావు.. పార్టీ శ్రేణులకు సూచించారు. ఉదయం 11.30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించనున్నారు.

కాంగ్రెస్ ద్వేషం బట్టబయలైంది: సంజయ్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో బీజేపీ చెప్పిందే నిజమవుతోందని, హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. "కాంగ్రెస్ ముమ్మాటికీ మజ్లిస్‌కు కొమ్ము కాసే పార్టీ. ముస్లిం అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే ముస్లిం పార్టీ అని రేవంత్ చెప్పడమే ఇందుకు నిదర్శనం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పొరపాటున కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ గెలిస్తే హిందువులు బయట తలెత్తుకుని తిరగలేని ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించాం. సీఎం వ్యాఖ్యలను చూశాక ఇదే నిజమని తేలిపోయింది. హిందువుల పట్ల, హిందూ దేవుళ్ల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న ద్వేషం బట్టబయలైంది" అని సంజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, రేవంత్‌రెడ్డి.. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ డిమాండ్ చేశారు.

దేవతలను హేళన చేస్తారా..?: కిషన్‌రెడ్డి

హిందూ దేవీ దేవతలను అవహేళన చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన అహంకారపూరిత మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఏ ఓట్లతో అధికార పీఠమెక్కి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారో, ఆ ఓట్లతోనే రేవంత్, కాంగ్రెస్‌కు పట్టిన మైకాన్ని, అహంకారాన్ని వదిలించాలని పిలుపునిచ్చారు. బహుశా ఎంఐఎం సహవాస దోషం వల్లే రేవంత్ హిందువులు, దేవీ దేవతల మీద బరితెగించి మాట్లాడుతున్నట్లున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

రాజ్‌భవన్ పేరు లోక్‌భవన్‌గా మార్పు..

తెలంగాణ రాజ్‌భవన్ పేరు మంగళవారం నుంచి లోక్‌భవన్‌గా మారింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం మంగళవారం జారీ చేసింది.

ఎన్నికల నిర్వహణకు డబ్బులేవి?

(మొదటిపేజీ తరువాయి)

భరించాల్సి వస్తోంది. సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలకోసం ఓటరుజాబితా వెల్లడి నుంచి.. పంచాయతీల వారీగా ఆయాస్థానాల్లో రిజర్వేషన్లు, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితాల ప్రచురణ వంటివి చేపట్టారు. అదేవిధంగా నామినేషన్ల స్వీకరణ మొదలు పోలింగ్, ఫలితాల వెల్లడివరకు అయ్యే ఖర్చులకు నిధులు రాకపోవడంతో వాటిని ఎలా భరించాలో అర్థం కావడంలేదనే ఆందోళన కిందిస్థాయి అధికారుల నుంచి వ్యక్తమవుతోంది. జిల్లాకేంద్రం నుంచి ఎన్నికలసామగ్రిని తీసుకొచ్చేందుకు వాహనాల అద్దెలు, పంచాయతీలకు ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణకోసం రవాణా చార్జీలు, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, సిబ్బందికి భోజనాలు తదితర ఖర్చులకు డబ్బులు సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుదిజాబితా వెల్లడివంటి వాటికోసం.. ఓటరు జాబితాల ప్రింటింగ్, స్టేషనరీ, జిరాక్సులు, ఇతర వస్తుసామగ్రి కొనుగోలు చేయాల్సిన తక్షణ అవసరాలకు ప్రభుత్వ అధికారులే సర్దుబాటు చేయాల్సి వస్తోంది. సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించేందుకు నాలుగైదు గ్రామాలకు ఒకటిచొప్పున క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఒక్కో మండలంలో ఐదు నుంచి పదివరకు కేంద్రాలు ఏర్పాటుచేసి నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. అక్కడ ఎన్నికల అధికారులు, గ్రామపంచాయతీల సిబ్బంది, పోలీసులు, ఇలా 20మంది వరకు పనిచేస్తుంటారు. వారికి భోజనం, వసతిసౌకర్యాల భారమంతా సంబంధిత పంచాయతీ కార్యదర్శులపైనే పడనుండటం గమనార్హం. గ్రామపంచాయతీ, మండలపరిషత్తుల పరిధిలో నిధులలేమి, ప్రస్తుత అవసరాల దృష్ట్యా ఎన్నికల నిర్వహణ కోసం మంజూరైన నిధులను వంద శాతం ఒకేసారి విడుదలచేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సృజనకు ఎంపీడీవోలు విజ్ఞప్తిచేశారు. ఈమేరకు తెలంగాణ మండల పరిషత్తు అధికారులు, సెంట్రల్ అసోసియేషన్ ఫోరం అధ్యక్షురాలు జె.పద్మావతి, పలువురు ఎంపీడీవోలు సృజనను కలిసి వినతి పత్రం సమర్పించారు. నిధుల విడుదలలో ఏసీ/డీసీ (అడ్వాన్స్ కన్సాలిడేషన్/డైరెక్ట్ క్రెడిట్) నిబంధనలు అమలు చేయడంవల్ల క్షేత్రస్థాయిలో పలు ఇబ్బందులు ఎదుర్కోనాల్సి ఉంటుందని, ఇందుకుగాను ఏకమొత్తంలో గ్రాంట్ ఇవ్వాలని వారు కోరారు. స్టేషనరీ, హ్యాండ్ బుక్స్, ఎన్నికల సామగ్రి తరలించేందుకు వాహనాల అద్దె, సిబ్బందికి భోజన, వసతి సౌకర్యాలు వంటివి కల్పించేందుకు పాక్షికంగా గ్రాంటు విడుదలచేస్తే.. తక్కువ సమయంలో వనరులను సమీకరించుకోవడం కష్టమవుతుందని తెలిపారు.

జనాభా లేని వర్గానికి రిజర్వేషన్ వస్తే పరిస్థితి ఏమిటి?

- ఆ పంచాయతీకి ఎన్నికలు నిలిపివేయాల్సిందేనా?:హైకోర్టు

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు కొన్ని చోట్ల సంక్లిష్టంగా మారినట్టు హైకోర్టు అభిప్రాయపడింది. జనాభా లేనప్పటికీ కొన్ని స్థానాలను ఆ వర్గాలకు రిజర్వు చేయడంతో అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితులు తలెత్తాయి. పోనీ రిజర్వేషన్లలో మార్పులు చేయాలనుకుంటే దాని ప్రభావం రోస్టర్ సిస్టంపై పడి మరికొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఈ కారణంగా ఎన్నికను నిలిపివేయాల్సి వస్తోంది. అందువల్ల ఈ సమస్యలపై లోతుగా విచారణ జరపాలని నిర్ణయించింది. తమ పంచాయతీల్లో రిజర్వేషన్ వచ్చిన వర్గం జనాభా తగినంతగా లేదని, అందువల్ల రిజర్వేషన్ మార్చాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొంటూ హైకోర్టులో ఆరు రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిని జస్టిస్ టీ మాధవీదేవి ధర్మాసనం మంగళవారం పరిశీలించి, సంక్లిష్టతను గుర్తించింది. న్యాయమూర్తి మాట్లాడుతూ 'పరిపాలనలో భాగస్వామ్యం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల కోసం రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ల రోస్టర్‌ను ప్రకటించారు. ఇందుకోసం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 2011 జనాభా లెక్కలు, బీసీల కోసం 2024 కులగణన లెక్కలు ఆధారంగా తీసుకున్నారు. ఈ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని పేర్కొంటూ పిటిషన్‌లు వచ్చాయి. ప్రస్తుత జనాభా ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించాలని కోరుతున్నారు. ప్రభుత్వం మాత్రం ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కలు పరిగణనలోకి తీసుకోవడం తప్ప వేరే మార్గం లేదని చెబుతోంది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేకపోయినా ఆ వర్గాలకు రిజర్వేషన్ రావడం వల్ల ఎన్నికలు జరిగే పరిస్థితి లేదు. పోనీ రిజర్వేషన్ మార్చాలంటే అది రోస్టర్‌పై ప్రభావం చూపుతుంది' అని అభిప్రాయపడ్డారు. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో లోతుగా విచారించడానికి వీలుగా ఈ పిటిషన్లను బుధవారం డివిజన్ బెంచ్ ఎదుట ఉంచాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేశారు.

'ఆఫీస్ ఆటోమేషన్' పరీక్ష పాసవ్వాల్సిందే

- కంప్యూటర్ల వాడకంలో ఈ నైపుణ్య పరీక్ష అవసరం
- సచివాలయ, హెచ్‌వోడీల సిబ్బందికి సర్కారు కొత్త నిబంధన

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కంప్యూటర్ల వినియోగంలో అవసరమైన 'ఆఫీస్ ఆటోమేషన్' నైపుణ్య పరీక్షలో ఇక తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సిందే. సచివాలయంలోని సిబ్బంది, సచివాలయం వెలుపల ఉండే విభాగాధిపతుల (హెచ్‌వోడీ) కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులకు ప్రభుత్వం ఈ కొత్త నిబంధన విధించింది. వీరంతా ఆఫీస్ ఆటోమేషన్ నైపుణ్య పరీక్షలో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని స్పష్టం చేసింది. 2014 మే 12 తర్వాత నియమితులైన ఉద్యోగులు ఈ శాఖాపరమైన పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు సచివాలయ సబార్డినేట్ సర్వీస్ రూల్స్-1997, ది తెలంగాణ మినిస్టీరియల్ సర్వీస్ రూల్స్-1998లను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం రెండు వేర్వేరు జీవోలను జారీ చేశారు. సచివాలయంలోని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, సీనియర్ స్టెనోగ్రాఫర్లు, జూనియర్ స్టెనోగ్రాఫర్లు, టైపిస్ట్ కమ్ అసిస్టెంట్లు, హెచ్‌వోడీల్లో పని చేసే జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్టులు, సీనియర్, జూనియర్ స్టెనోగ్రాఫర్లు, యూడీ, ఎల్‌డీ టైపిస్టులకు ఈ పరీక్షను తప్పనిసరి చేసింది. ప్రొబేషనరీ కాలంలో ఈ పరీక్షలో పాస్ కాని వారు మాత్రమే మళ్లీ ఈ ఆఫీస్ ఆటోమేషన్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

మోడల్ స్కూల్ టీచర్లకు సమ న్యాయం

- నోషనల్ సీనియార్టీని ఆమోదించిన సీఎం

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రెండు విడతల్లో నియామకమైన మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రతిభ ఆధారంగా సమన్యాయం జరిగేలా నోషనల్ సీనియారిటీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని మొత్తం 194 మోడల్ పాఠశాలల్లో దాదాపు 3 వేలమంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా 2013 నోటిఫికేషన్‌లో నియామకమైనా 2013, 2014లో రెండు దశల్లో నియమించారు. దీంతో వీరి మధ్య వేతన వ్యత్యాసం ఏర్పడింది. దీనిపై హైకోర్టులో విచారణ సాగింది. 2013లో నియామకమైన ఉపాధ్యాయులతో సమానంగా 2014 వారికీ 2025 ఏప్రిల్ నుంచి మూల వేతనం అమలుచేయాలని హైకోర్టు ఆదేశించింది. డిసెంబరు 4వ తేదీ లోపు దీన్ని అమలుచేయాలని హైకోర్టు గడువు విధించింది. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం అనుమతించడంతో ఆమేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 1,346 మంది పీజీటీ, టీజీటీ మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులు లబ్ధి పొందుతారని 'ప్రొగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్'(పీఎంటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీష్ పేర్కొన్నారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చావ రవి, వెంకట్ హర్షం వ్యక్తం చేశారు. గత 12 సంవత్సరాలుగా జరుపుతున్న పోరాటం విజయవంతం అయిందని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్(టీఎంఎస్‌టీఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భూతం యాకమల్లు, కె.నగేశ్ తెలిపారు.

మహిళా సాధికారతే లక్ష్యం: సీతక్క

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విజన్ డాక్యుమెంట్- 2047 రూపకల్పనలో మహిళా సాధికారత, ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ప్రజా భవన్‌లో మంగళవారం నాడు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం 52.7 శాతం ఉన్న మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటును 2047 నాటికి 95 శాతానికి చేరేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని మంత్రి పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే లక్ష్యంతో, విభిన్న వ్యాపారాల్లో వారిని ప్రోత్సహించేలా డాక్యుమెంట్ ఉండాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లు, హాస్టళ్ల యూనిఫాం తయారీ పనులను కూడా మహిళా సంఘాలకే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బహుళజాతి కంపెనీల కోసమే కేంద్ర విత్తన చట్టం

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కేంద్రం తెస్తున్న విత్తన బిల్లులో మల్టీనేషనల్ విత్తన కంపెనీల ప్రయోజనమే కనిపిస్తోందే తప్ప, రైతుల ప్రయోజనం ఏ మాత్రం కనిపించటంలేదని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. విత్తనం రైతు హక్కు అని.. కానీ ప్రస్తుతం విత్తనం విత్తన కంపెనీల చేతుల్లోకి వెళ్లిందని ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్రం తెస్తున్న చట్టంలో విత్తనాల ధరలపై నియంత్రణ లేదని, స్వీయ ధ్రువీకరణతో కంపెనీలు అమ్ముకునే అవకాశం ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. కేంద్రం విడుదలచేసిన విత్తన చట్టం- 2025 ముసాయిదాపై రైతు కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్‌కే భవన్‌లో సదస్సు నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, రైతుసంఘాల నాయకులు, అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయరంగ నిపుణులు, రైతులు పాల్గొన్నారు. అందరి సూచనలు, సలహాలతో ఒక నివేదిక తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని కోదండరెడ్డి తెలిపారు. సవరణలు చేయకపోతే రైతులకు ఉరివేసినట్లేనని అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ... రైతులకు ప్రయోజనం చేకూరేలా విత్తన చట్టంలేదని అన్నారు. తెలంగాణ రైతు సంఘం నాయకుడు మల్లారెడ్డి మాట్లాడుతూ... కేంద్రం తెస్తున్న విత్తన చట్టంపై ఏ రాష్ట్రంలోనూ చర్చ జరగడంలేదని, మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ రాజిరెడ్డి మాట్లాడుతూ... యూనివర్సిటీలో అన్ని జాగ్రత్తలు తీసుకొని నాణ్యమైన విత్తనాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు. వ్యవసాయరంగ విశ్లేషకులు దొంతి నరసింహారెడ్డి మాట్లా డుతూ... విత్తన ధరల నియంత్రణ ప్రభుత్వాల చేతుల్లో లేకుండా పోయిందని అన్నారు.

మరో 6 వేల కోట్ల రుణం తీసుకున్న రాష్ట్రం

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.6 వేల కోట్లు అప్పు తీసుకుంది. రిజర్వు బ్యాంకు మంగళవారం నిర్వహించిన మార్కెట్ రుణాల ఈ-వేలంలో ఈ రుణం సేకరించింది. ఆంధ్రప్రదేశ్ రూ.3 వేల కోట్లు తీసుకుంది. మొత్తంగా దేశంలోని 13 రాష్ట్రాలు కలిపి రూ.29,724.99 కోట్లు రుణాలు తీసుకున్నాయి. అయితే ఇందులో తెలుగు రాష్ట్రాల రుణాలపై స్వల్పంగా ఎక్కువ వడ్డీ పడింది. తెలంగాణ 7.49% వార్షిక వడ్డీ, 14 ఏళ్ల కాల పరిమితితో రూ.1,500 కోట్లు, 7.68 శాతం వడ్డీ, 19 ఏళ్ల కాల పరిమితితో రూ.1,500 కోట్లు, 7.55 శాతం వడ్డీ, 21 ఏళ్ల కాల పరిమితితో రూ.1,500 కోట్లు, 7.52 శాతం వడ్డీ, 27 ఏళ్ల కాల పరిమితితో రూ.1,500 కోట్లు కలిపి రూ.6,000 కోట్ల రుణం తీసుకుందిది. ఏపీ ప్రభుత్వం 7.35% వడ్డీ, 11 ఏళ్ల కాల పరిమితితో రూ.1,000 కోట్లు, 7.53% వడ్డీ, 15 ఏళ్ల కాల పరిమితితో రూ.1,000 కోట్లు, 7.59% వడ్డీ, 19 ఏళ్ల కాల పరిమితితో రూ.1,000 కోట్లు కలిపి రూ.3,000 కోట్లు తీసుకుంది. మంగళవారం నాటి ఈ-వేలంలో తెలంగాణకు పడిన 7.68 శాతం వడ్డీ.. అన్ని రాష్ట్రాలకన్నా ఎక్కువ. ఏపీకి కూడా 7.59 శాతం వడ్డీరేటు పడింది.

సీఎం సారూ.. పరిహారం ఇప్పించరూ

- నాడు మాకోసం దీక్ష చేసి, నేడు మరిచారు
- సీఎం రేవంత్‌కు మల్లన్నసాగర్ నిర్వాసితుల లేఖ

గజ్వేల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మల్లన్నసాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన తమకు పరిహారం ఇప్పించాలని నిర్వాసిత రైతులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు సీఎం వస్తున్న నేపథ్యంలో మంగళవారం వారు సీఎంకు లేఖ రాశారు. 'నాడు శాంతియుత మార్గంలో మేం 963 రోజులు దీక్షలు చేయగా, రెండు రోజుల పాటు మీరు మాకు మద్దతుగా రెండురోజుల పాటు దీక్షలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా మా సమస్యలు అలాగే ఉన్నాయి. ఇప్పటికైనా పరిష్కరించండి' అని రేవంత్‌రెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు.

హాఫ్‌కు, ఫుల్‌కు ఆశపడొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం భూములు కోల్పోయిన వారికి కాకుండా.. ఇతర ప్రాంతాల వారికి నాడు ఉద్యోగాలిస్తే తెలంగాణ ఉద్యమానికి పాల్వంచ ప్రాంతంలోనే పునాదులు పడ్డాయని తెలిపారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి ఇక్కడే పునాదిరాయి పడిందని గుర్తు చేశారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌లకు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రాధాన్యమిచ్చి భారతావనిని ప్రపంచ చిత్రపటంలో నిలబెట్టారని, దేశంలో ఆకలి కేకలను తీర్చేందుకు కృషి చేశారని సీఎం రేవంత్ అన్నారు. నేడు దేశంలో అత్యధిక ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేసి ప్రతి వ్యక్తికీ అన్నం పెడుతున్న ఘనత తెలంగాణకే దక్కిందని తెలిపారు. భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకు, శ్రీశైలం నుంచి శ్రీరాంసాగర్ వరకు ప్రాజెక్టులన్నీ నాటి ప్రధాని నెహ్రూ హయాంలో ప్రారంభమైనవేనన్నారు. ఆనాడే అత్యధిక యూనివర్సిటీలను నెహ్రూ ప్రారంభించారని, తమ ప్రభుత్వం అదే స్ఫూర్తితో ముందుకెళుతోందని చెప్పారు. ప్రపంచంలోని ఖనిజ సంపదపై పరిశోధనలు జరగాలని, సింగరేణి లాంటి సంస్థలను పెంపొందించుకునేందుకు కొత్తగూడెంలో ఈ యూనివర్సిటీ స్థాపించామని అన్నారు. కృష్ణా, గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి ఇక్కడ పంటలు పండించి సిరులు కురిపించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అందుకే ఈ ప్రాంత ప్రాజెక్టులన్నీ పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి , మంత్రులు తుమ్మల, పొంగులేటి, వాకిటి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి, అవినీతికి గురయ్యాయని ఆరోపించారు. కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిసిందే తప్ప.. ఖమ్మం జిల్లాకు నీళ్లు పారలేదని అన్నారు.

ఆయువుపట్టు లాంటి శాఖలన్నీ ఆ ముగ్గురి వద్దే..

పాలనకు ఆయువుపట్టు అయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల వద్దనే ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ఆ ముగ్గురు అనుకుంటే ప్రభుత్వంలో జరగనిదేమీ ఉండదన్నారు. ప్రజలు పదేళ్లు తమకు అండగా ఉంటే... రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు రఘురాంరెడ్డి, బలరాం నాయక్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అయితే హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం పీసీసీ సమావేశం జరగడంతో.. కొత్తగూడేనికి సీఎం రాక ఆలస్యమైంది. దీంతో యూనివర్సిటీ ప్రారంభోత్సవం, బహిరంగ సభా కార్యక్రమాలను చకచకా కానిచ్చేశారు. సాయంత్రం 4.50 గంటలకు సీఎం కొత్తగూడెం చేరుకోగా.. తిరిగి 5.46 గంటలకే వెళ్లిపోయారు. కేవలం 12 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు.



భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన సభకు హాజరైన జనం

నేడు హుస్నాబాద్‌కు సీఎం

హుస్నాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు రానున్నారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద జరిగే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. ఈ సభాస్థలిలోనే దాదాపు రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సీఎం సభ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి తొలిసారి హుస్నాబాద్‌కు వస్తుండటంతో నియోజకవర్గం నుంచి ప్రజలు ఈ సభకు తరలివస్తారని భావిస్తున్నారు.

పట్టుబట్టి.. మంజూరు చేయించి

- ఎర్త్ వర్సిటీని ప్రారంభింపజేసిన మంత్రి తుమ్మల
- ఫలించిన కృషి.. నెరవేరిన విశ్వ విద్యాలయ కల

ఖమ్మం/కొత్తగూడెం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీ లేని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పట్టుబట్టి మరీ ప్రభుత్వ విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలని రెండున్నర దశాబ్దాలుగా ఆయన ప్రయత్నం చేస్తున్నారు. 1976లో సింగరేణి మైనింగ్ కళాశాలగా ఏర్పడిన ఈ కాలేజీని 1994లో మంత్రిగా ఉన్న తుమ్మల.. కాకతీయ వర్సిటీ పరిధిలోకి తీసుకువెళ్లి ఇంజనీరింగ్ కాలేజీగా అభివృద్ధి చేశారు. మైనింగ్ కోర్సుతో పాటు ఇతర టెక్నికల్ కోర్సులను బోధించేలా చర్యలు తీసుకున్నారు. సుమారు 300 ఎకరాలపైగా భూమి ఉన్న ఈ కాలేజీని వర్సిటీగా అభివృద్ధి చేయాలని తుమ్మల భావించారు. అప్పట్లో అది సాధ్యం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం.. వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల బాధ్యతలు చేపట్టడంతో ఆయన ఆలోచన కార్యరూపం దాల్చింది. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పలువురు విద్యావంతులతో ఆయన చర్చించారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌దృష్టికి తీసుకువెళ్లి.. వర్సిటీ ఏర్పాటుతో జరిగే ప్రయోజనాలను చర్చించారు. ఆ విద్యాలయానికి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరును సూచించారు. వర్సిటీ ప్రతిపాదన, మంజూరు, ప్రారంభం కోసం తుమ్మల పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల కల నెరవేరింది. మంగళవారం జరిగిన ప్రారంభోత్సవ సభలో విశ్వవిద్యాలయ ఏర్పాటులో మంత్రి తుమ్మల చేసిన కృషిని సీఎం రేవంత్ ప్రశంసించారు.

దేశానికి దిక్సూచిగా తెలంగాణ

- ఎర్త్‌సైన్స్ వర్సిటీ ప్రారంభోత్సవ సభలో భట్టి విక్రమార్క
- ప్రపంచంలోనే యూనిక్ వర్సిటీ: తుమ్మల
- మన్మోహన్ సేవలను గుర్తించిన కాంగ్రెస్ సర్కార్: పొంగులేటి

ఖమ్మం/కొత్తగూడెం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భూమి లోపల పొరలు, ఖనిజాలు, ఉపరితల అంశాలపై పరిశోధనలతో పాటు ప్రపంచ విజ్ఞానాన్ని అందించే విశ్వవిద్యాలయంగా డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్స్ వర్సిటీ దేశానికే తలమానికంగా నిలుస్తుందని చెప్పారు. మంగళవారం భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగిన ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. వర్సిటీకి అవసరమైన సకల సౌకర్యాలు త్వరలో ఏర్పాటు చేస్తామని, దీనిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. దేశానికే ఎర్త్‌సైన్స్ వర్సిటీ తలమానికంగా నిలవనుండగా.. ప్రపంచంలో కూడా యూనిక్ వర్సిటీగా వర్ధిల్లనుందని అన్నారు. ప్రపంచ దేశాల్లో కొన్ని సబ్జెక్టులకే పరిమితమైన వర్సిటీలు ఉన్నాయని మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్స్ వర్సిటీ అన్ని విభాగాలతో రూపుదిద్దుకుందని చెప్పారు. ఇక్కడ చదివే విద్యార్థులు దేశ, విదేశాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. గత పదేళ్లు పాలించిన వారు మన్మోహన్ సింగ్‌ను విస్మరించారని, ఒక్క పథకానికి కూడా ఆయన పేరు పెట్టలేదని విమర్శించారు.

కొత్తగూడెంపై సీఎంకు ప్రత్యేక అభిమానం: కూనంనేని

కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డికి కొత్తగూడెం నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానం ఉందని, తాము ఏ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పరిష్కరించారని ప్రశంసించారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు, సీతారామ ప్రాజెక్టు, కేటీపీఎస్ ద్వారా 800మెగావాట్ల విద్యుత్ కేంద్రం పునరుద్ధరణ జరిపించారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

డ్రామా సెంటర్‌లా పార్లమెంట్: మల్లు రవి

న్యూఢిల్లీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ డ్రామా సెంటర్‌లా మారిపోయిందని కాంగ్రెస్ ఎంపీల ఫోరం తెలంగాణ కన్వీనర్ మల్లు రవి ఆరోపించారు. మోదీ నేతృత్వంలో అధికార పక్షం పార్లమెంట్ వేదికగా రోజుకో డ్రామాకు తెరలేపుతోందన్నారు. అధికార పక్షమే డ్రామాలు ఆడుతూ, మరోపక్క కాంగ్రెస్ డ్రామాలాడుతోందని అంటోందని మండిపడ్డారు. ప్రతిపక్ష సభ్యులు చర్చల కోసం డిమాండ్ చేస్తే.. ప్రధాని డ్రామాలు అంటున్నారని, ప్రజల తరఫున ప్రశ్నలు అడగటం డ్రామానా.. ఇదెక్కడి ప్రజాస్వామ్యం? అని ప్రశ్నించారు. మెజార్టీ ఉంది కదా అని ఏకపక్షంగా బిల్లులు ఆమోదించడం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానమని ఆయన విమర్శించారు.

తెలంగాణకు పెట్టుబడుల వర్షం

- భారీ పరిశ్రమలకు నిలయంగా రాష్ట్రం
- భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయడమే లక్ష్యం
- తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా గ్లోబల్ సమ్మిట్: మంత్రి శ్రీధర్‌బాబు

కందుకూరు/మహేశ్వరం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం భారీ పరిశ్రమలకు నిలయంగా మారనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, సమ్మిట్ వేదికగా రాష్ట్రంలో అభివృద్ధి సంస్థల ఏర్పాటుకు పెట్టుబడుల వర్షం కురుస్తుందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025 పనులను మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రి పరిశీలించారు. మహేశ్వరం మండలం కేసీ తండా సమీపంలోని ఎలక్ట్రానిక్ సిటీలో జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న డ్రోన్ల తయారీ కేంద్రానికి భూమిపూజ అంతకుముందు కందుకూరులో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ఈ నెల 9న తమ ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన ప్రగతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తారని తెలిపారు. ఈ ప్రాంతం పరిశ్రమలకు అనుకూలమైనదని, ఆ మేరకే ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఇక హైదరాబాద్, వరంగల్‌లో ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముందుగా వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కాగా, 16 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 వేల కోట్ల పెట్టుబడులతో దేశంలో ఎక్కడా లేని డ్రోన్ల తయారీ కేంద్రం మహేశ్వరంలో ఏర్పాటు కావడం అభినందనీయమని మంత్రి అన్నారు. భారత సాయుధ బలగాల అవసరాలకు తగ్గట్టుగా భారత్‌లో పెద్ద ఎత్తున వీ బ్యాట్‌లను ఉత్పత్తి చేసేందుకు జేఎస్‌డబ్ల్యూ సంస్థ ముందుకు రావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రతినిధులు సర్జన్ షా, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మిలటరీ డ్రోన్ల తయారీ

800కోట్ల వ్యయంతో జేఎస్‌డబ్ల్యూ ప్లాంట్.. వచ్చే ఏడాది నవంబరు నాటి కల్లాసిద్ధం చేస్తాం

- ఏటా 300 వీ-బీఏటీ డ్రోన్ల తయారీ
- శంకుస్థాపనకార్యక్రమంలో పార్థజిందాల్
- డిఫెన్స్ హబ్‌గా తెలంగాణ: శ్రీధర్‌బాబు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్)/హైదరాబాద్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు చెందిన జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ సంస్థ.. హైదరాబాద్‌లో మిలిటరీ డ్రోన్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా సంస్థ షీల్డ్ ఏఐతో కలిసి అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (యూఏఎస్) ప్లాంట్‌ను నెలకొల్పుతున్నట్లు జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ వ్యవస్థాపకుడు పార్థ జిందాల్ వెల్లడించారు. మహేశ్వరంలోని ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 ఎకరాల విస్తీర్ణంలో రూ.800 కోట్ల (9 కోట్ల డాలర్లు) పెట్టుబడితో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచంలోనే తొలి వర్టికల్ టేకాఫ్-ల్యాండింగ్ (వీటీఓఎల్), గ్రూప్ 3 యూఏఎస్ వీ-బీఏటీ డ్రోన్ల తయారీ కోసం అమెరికా సంస్థ షీల్డ్ ఏఐతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. భారత సైన్యం అవసరాలను తీర్చడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల కోసం అవసరమైన మానవ రహిత డ్రోన్లను ఈ ప్లాంట్‌లో తయారు చేయనున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది నవంబరు నాటికల్లా ఈ అడ్వాన్స్‌డ్ మిలిటరీ డ్రోన్ ప్లాంట్ అందుబాటులోకి రానుందని, ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 300 వీ-బీఏటీ డ్రోన్స్ అని ఆయన చెప్పారు. జెట్ ఇంధనంతో నడిచే ఈ డ్రోన్ 70 కిలోల పేలోడ్‌తో ఏకధాటిగా 12 గంటలు ప్రయాణిస్తుందన్నారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 300 మందికి, పరోక్షంగా 1,500 మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని వెల్లడించారు. ఇప్పటికే టెక్నాలజీ కొనుగోలు, శిక్షణ, ఐదు వీ-బీఏటీ డ్రోన్ల దిగుమతి కోసం రూ.320 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. కాగా, 'డిఫెన్స్ స్ట్రాటజిక్ హబ్ ఆఫ్ ఇండియా'గా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సమగ్ర ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్, డిఫెన్స్ ఇన్నోవేషన్‌లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు దశలవారీగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. డ్రోన్ తయారీ, టెస్టింగ్ కారిడార్ ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో దేశీయ, అంతర్జాతీయ రక్షణ దిగ్గజ సంస్థలు ఉండటం మరింత కలిసిరానుందన్నారు. 2030 నాటికి భారత రక్షణ యూఏవీ, డ్రోన్ మార్కెట్ విలువ 500 కోట్ల డాలర్లకు చేరే అవకాశం ఉందని, దీన్ని అవకాశంగా మలుచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.



జేఎస్‌డబ్ల్యూ యూఏఎస్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్న పార్థ జిందాల్, మంత్రి దుద్దిళ్ల

హైదరాబాద్‌లో మహిళా ఫుట్‌బాల్ అకాడమీ

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేయనున్నారని వెల్లడించాయి. హైదరాబాద్‌లో అంతర్జాతీయ చెస్ పోటీల నిర్వహణపై కూడా ఈ సందర్భంగా ప్రకటన వెలువడనుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రత్యేకంగా ఆహ్వానించాలని నిర్ణయించారు. ఆయా రాష్ట్రాల సీఎంలను స్వయంగా కలిసి ఆహ్వానించే బాధ్యతలను మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి అప్పగించారు. ఎవరెవరు ఏయే రాష్ట్రానికి వెళ్లాలో సీఎం నిర్ణయించారు. ఈ నెల 4న మంత్రులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి ఆహ్వాన లేఖలు అందించనున్నారు. ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులకు తెలంగాణ ఎంపీలు ఆహ్వాన లేఖలు అందిస్తారు.

ఏ రాష్ట్రానికి ఏ మంత్రి..!

జమ్మూకశ్మీర్, గుజరాత్‌లకు ఉత్తమ్ కుమార్ రెడ్డి.. పంజాబ్, హరియాణాలకు దామోదర రాజనర్సింహ, ఆంధ్రప్రదేశ్, కేరళకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. కర్ణాటక, తమిళనాడులకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తరప్రదేశ్‌కు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాజస్థాన్‌కు పొన్నం ప్రభాకర్, ఛత్తీస్‌గఢ్‌కు కొండా సురేఖ, పశ్చిమ బెంగాల్‌కు సీతక్క, మధ్యప్రదేశ్‌కు తుమ్మల నాగేశ్వరరావు, అస్సాంకు జూపల్లి కృష్ణారావు, బిహార్‌కు వివేక్ వెంకటస్వామి, ఒడిశాకు వాకిటి శ్రీహరి, హిమాచల్‌ప్రదేశ్‌కు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మహారాష్ట్రకు మహమ్మద్ అజారుద్దీన్, జార్ఖండ్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెళ్లనున్నారు.

అతిథులకు గుర్తుండిపోయే బహుమతులు

గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రముఖులు, అతిథులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బహుమతులతో కూడిన బాస్కెట్లను అందజేయనుంది. సమ్మిట్‌కు ప్రపంచం నలుమూలల నుంచి కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులు హాజరుకానున్నారు. వీరికి ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అతిథులు హైదరాబాద్‌లో అడుగు పెట్టగానే వారికి ఎప్పటికీ గుర్తిండిపోయేలా స్వాగత సత్కారాలు చేసి ఒక బాస్కెట్‌ను అందిస్తారు. బాస్కెట్‌లో సమ్మిట్ లోగోతో కూడిన సావనీర్, పోచంపల్లి శాలువా, చేర్యాల మాస్క్ (పెయింటింగ్స్), హైదరాబాద్ అత్తర్, హైదరాబాద్ ముత్యాలతో చేసిన ఆభరణాలు ఉంటాయి. ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ బాస్కెట్‌లో మహువా లడ్డూలు, సకినాలు, అప్పాలు, బాదామ్ కీ జాలి వంటి తెలంగాణ సంప్రదాయ వంటకాలు కూడా ఉంటాయి. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణ కళలు, సంస్కృతి, వంటకాల ప్రత్యేకతను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు.

నిషేధిత భూముల జాబితా సిద్ధం

- స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ పోర్టల్‌లో అందుబాటులోకి..

హైదరాబాద్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నిషేధిత భూముల జాబితా (22ఏ) సిద్ధమైంది. కలెక్టర్ల నుంచి అందిన వివరాలను స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ పోర్టల్‌లో మంగళవారం అప్‌లోడ్ చేసింది. ఇవి డిసెంబరు 3 నాటికల్లా అందుబాటులో ఉండాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో నిషేధిత భూముల వివరాలను పంపాలని కోరుతూ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు సెప్టెంబరు మొదటి వారంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్‌కు లేఖ రాశారు. 2016లో ప్రభుత్వం జారీ చేసిన జీవో 121 ప్రకారం నిబంధనలు పాటిస్తూ నిర్దేశించిన ప్రొఫార్మాలో ఇవ్వాలని, తెల్ల కాగితం మీద రాసి పంపిస్తే పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అదే ఫార్మాట్‌లో కలెక్టర్లు ఐదు కేటగిరీల్లోని నిషేధిత భూముల వివరాలు తెలుపుతూ జాబితాలు పంపారు. వ్యవసాయ, వ్యవసాయేతర, దేవాదాయ, వక్ఫ్, కోర్టు కేసుల్లో ఉన్న భూముల వివరాలు అందజేశారు. రిజిస్ట్రేషన్‌కు వెళ్లినప్పుడు ఆయా భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయంటూ సబ్ రిజిస్ట్రార్లు తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ చేపట్టిన హైకోర్టు 9 వారాల్లో నిషేధిత భూముల వివరాలను సబ్ రిజిస్ట్రార్లకు అందించాలని ఆగస్టు 25న ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో తాజా వివరాలతో నిషేధిత భూముల సమాచారాన్ని జిల్లాల వారీగా అందుబాటులోకి తెచ్చారు.

పార్లమెంట్‌లో తెలంగాణ

700 దగ్గుమందు కంపెనీల్లో తనిఖీలు

» రాజ్యసభలో రేణుకా చౌదరి ప్రశ్నకు కేంద్రం జవాబు

న్యూఢిల్లీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దేశంలో నకిలీ, నాసిరకం మందుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. రాజ్యసభలో మంగళవారం ఎంపీ రేణుకా చౌదరి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో దగ్గు మందు (కోల్డ్ రిఫ్ సిరప్) తాగి చిన్నారులు మరణించిన ఘటనపై విచారణ జరిపామని, ఆ మందులో ప్రమాదకరమైన 'డైథలిన్ గ్లైకాల్' 46.28% ఉన్నట్లు తేలిందని మంత్రి వెల్లడించారు. ఈ మందును తయారు చేసిన తమిళనాడుకు చెందిన కంపెనీ లైసెన్స్‌ను రద్దు చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 700కు పైగా దగ్గు మందు తయారీ కంపెనీల్లో తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ వైద్య కాలేజీల్లో 511 పీజీ సీట్లు

తెలంగాణలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను బలోపేతం చేయడంలో భాగంగా మొత్తం 511 పీజీ వైద్య సీట్లను ఆమోదించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాజ్యసభలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో కొత్త పీజీ కోర్సుల ప్రారంభం, సీట్ల పెంపు కోసం కేంద్ర ప్రాయోజిత పథకం కింద రూ.327.55 కోట్లను ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఈ నిధులను కేంద్రం, రాష్ట్రం 60:40 నిష్పత్తిలో భరిస్తాయని ఆమె తెలిపారు.

మూడేళ్లలో 2750 కోట్లపైగా సీఎస్ఆర్ వ్యయం

తెలంగాణలో మూడేళ్లలో కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద రూ. 2750 కోట్లకు పైగా ఖర్చు పెట్టినట్లు కేంద్రం తెలిపింది. 2021-22 నుంచి 2023-24వరకు మూడేళ్లలో ఈ మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు పేర్కొంది. లోక్‌సభలో బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా ఈ మేరకు సమాధానం ఇచ్చారు. అలాగే దేశవ్యాప్తంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.34,908.75 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. రాజ్యసభలో తెలంగాణ ఎంపీ బి. పార్థసారథి రెడ్డి అడిగిన ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సీఎస్ఆర్ నిబంధనలు పాటించని కంపెనీలపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఐదేళ్లలో యూరియా సబ్సిడీ 6.21 లక్షల కోట్లు

ఐదేళ్లలో యూరియా సబ్సిడీ కింద కేంద్రం ఏకంగా రూ.6,21,944.29 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించింది. రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ కే.ఆర్. సురేశ్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ సమాధానం ఇచ్చారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు.

ఆయుష్ ఎగుమతుల్లో 5.87 శాతం వృద్ధి

భారతీయ సంప్రదాయ వైద్య విధానాలైన ఆయుష్ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ఆదరణ పెరుగుతోందని, 2024-25లో ఎగుమతులు 5.87% వృద్ధి చెందాయని కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు. రాజ్యసభలో తెలంగాణ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

తెలంగాణలో 4.77 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి

తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో (తాత్కాలిక అంచనాల ప్రకారం) సుమారు 4.77 లక్షల టన్నుల ఇన్‌లాండ్ చేపల ఉత్పత్తి జరిగిందని కేంద్ర మత్స్య, పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ వెల్లడించారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

టెట్‌పై సుప్రీం తీర్పుతో ఉపాధ్యాయుల్లో ఆందోళన

» లోక్‌సభలో ఎంపీ డీకే అరుణ ప్రస్తావన

ఐదేళ్లకుపైగా సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్లలోపు టెట్‌లో తప్పనిసరిగా ఉత్తీర్ణులవ్వాలని పేర్కొంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. మంగళవారం లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆందోళనను దృష్టిలో పెట్టుకుని కేంద్రం రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్‌టీఈ) చట్టాన్ని సవరించాలని కోరారు.

సైబర్ కేసుల నమోదులో తెలంగాణది రెండో స్థానం

దేశంలో అత్యధికంగా సైబర్ కేసులు నమోదయ్యే రాష్ట్రాలలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని కేంద్రం తెలిపింది. ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం 2023లో తెలంగాణ 18,236 కేసులతో రెండో స్థానంలో ఉండగా, కర్ణాటక 21,889 కేసులతో ప్రథమ స్థానంలో ఉందని పేర్కొంది. లోక్‌సభలో ఒక ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఏపీలో ఇదే ఏడాదిలో 2341 కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

'చిలుకూరు' ప్రధాన అర్చకుడు రంగరాజన్‌కు స్వామి వివేకానంద పురస్కారం

» మహారాష్ట్ర గవర్నర్ దేవ్‌వరత్ ఆధ్వర్యంలో ప్రదానం



మొయినాబాద్ రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ రామరాజ్య స్థాపన, ముని వాహన ఉత్సవ పునరుద్ధరణలో కృషికి గుర్తింపుగా చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌కు స్వామి వివేకానంద పురస్కారం లభించింది. యూపీలోని శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఖజాంచీ గోవిందదేవ్ గిరి స్వామిజీ ఆధ్వర్యంలో పుణెలోని గీతా జయంతి వేదశ్రీ తపోవన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో రంగరాజన్‌కు మహారాష్ట్ర గవర్నర్ దేవ్‌వరత్ ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ.. సమానత్వం, సామాజిక అడ్డంకులను తొలగించే సందేశాన్నిస్తున్న మునివాహన ఉత్సవ పునరుద్ధరణకు గుర్తింపుగా లభించిన పురస్కారం తనను మరింత బలోపేతం చేస్తుందన్నారు.

బాలుడిపై లైంగిక దాడి.. ముద్దాయికి ఆరేళ్ల జైలు

» పోక్సో కోర్టు తీర్పు

సంతోష్‌నగర్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి ఆరేళ్ల జైలు శిక్షతోపాటు రూ.10వేల జరిమానా విధిస్తూ మంగళవారం పోక్సో కోర్టు తీర్పు ఇచ్చింది. రవూఫ్‌నగర్‌కి చెందిన మహమ్మద్ ఫజల్(37) సంతోష్‌నగర్ ప్రాంతానికి చెందిన బాలుడిపై 2022 జనవరి 28న లైంగిక దాడికి పాల్పడినట్టు ఫిర్యాదు అందింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో సమర్పించారు. పరిశీలించిన పోక్సో కోర్టు, సెషన్స్ 12వ కోర్టు జడ్జి అనిత.. ముద్దాయికి జైలుశిక్షతో పాటు జరిమానా విధించారు.

బాలల సాహిత్య పోటీలకు విశేష స్పందన

» తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితలు, కథలు, పద్యాలు, నాటికల పోటీకి తెలంగాణ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి విశేష స్పందన లభించింది. విద్యార్థులు రాసిన రచనలు తెలంగాణ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రైజింగ్ తెలంగాణకు దర్పణం పడుతున్నట్టు తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి తెలిపారు. బాల సాహిత్యంలో నిపుణులైన న్యాయనిర్ణేతలు ఆయా ప్రక్రియల్లో వచ్చిన రచనలను పరిశీలించి విజేతలను ఎంపిక చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

కొట్టాలన్నంత కోపం ఉండేది

సీఎం కాకముందు చాలా మందిపై అలా అనిపించేది.. సీఎం అయ్యాక అది వృథా అనిపించింది

» ఈ సమస్య రాహుల్‌గాంధీకీ తప్పలేదు

» ఆ కుటుంబంపైనే జీ23 పేరుతో పేపర్లు

» డీసీసీ చీఫ్‌లకు 6 నెలలు ప్రొబేషనరీ

» నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం: సీఎం రేవంత్‌రెడ్డి



టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి, మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, శ్రీహరి, అజారుద్దీన్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను సీఎంను కాకముందు చాలా మందిపై.. గదిలో పడేసి కొట్టాలన్నంత కోపం ఉండేదని అన్నారు. సీఎం అయ్యాక అది వృథా అనిపించిందని, అన్నీ మరిచిపోయి రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నానని తెలిపారు. రాజకీయాల్లో కాళ్లలో కట్టె పెట్టడమన్నది సహజమని, అది గేమ్ రూల్ అని పేర్కొన్నారు. దీనిని సమస్యగా చూడొద్దని, కట్టెను తీసేసుకుని ముందుకు పోవాలని కొత్తగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు సూచించారు. స్వయంగా రాహుల్‌గాంధీకే ఈ సమస్య ఉందని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబంపైనే జీ 23 పేరుతో సంతకాలు చేసి కాగితాలు పెడుతున్నారని తెలిపారు. మంగళవారంగాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కావడమన్నది అంత సులవైన విషయం కాదని, ఇది పార్టీ ఇచ్చిన గొప్ప బాధ్యత అని అన్నారు. కొత్త అధ్యక్షులు సీనియర్ నాయకుల ఇళ్లకు వెళ్లి సహకరించాల్సిందిగా కోరాలని, నామోషీగా భావించవద్దని సూచించారు. తనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినప్పుడు ఎంత మంది సీనియర్ నేతల ఇళ్లకు వెళ్లి కలిశానో గుర్తు చేశారు. డీసీసీ అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. "మన హిందువుల్లోనే ఒక్కొక్కరికి ఒక్కో దేవుడిపై నమ్మకం ఉంటుంది. పెళ్లి చేసుకోనివారికి హనుమంతుడు ఉన్నాడు. రెండు పెళ్లిళ్లు చేసుకునే వారికి ఇంకో దేవుడున్నాడు. మందు తాగేవారికి మరో దేవుడున్నాడు. ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ.. కల్లు పొయ్యాలె, కోడి కొయ్యాలె అనే వాళ్లకు ఉన్నరు. పప్పన్నం తినేటోళ్లకు కూడా దేవుడున్నడు. దేవుళ్ల విషయంలోనే ఏకాభిప్రాయం లేనప్పుడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామకంలో ఏకాభిప్రాయం ఉంటుందని నేను అనుకోను. కాంగ్రెస్ పార్టీ.. రకరకాల మనుషులు, మనస్తత్వాలను కలుపుకొనిపోయే పార్టీ" అని సీఎం రేవంత్ అన్నారు. కొత్త డీసీసీ అధ్యక్షులు అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.

6 నెలల ప్రొబేషనరీ పీరియడ్..

రాజకీయాల్లో ప్రజలకు పనులు చేయడమే కాకుండా.. చేసింది చెప్పుకోవాల్సిన అవసరమూ ఉందని సీఎం అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత డీసీసీ అధ్యక్షులదేనన్నారు. ఈ సందర్భంగా కొత్త డీసీసీ అధ్యక్షులకు ఆరు నెలల ప్రొబేషనరీ పిరియడ్ కింద తీసుకుందామంటూ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్‌కు రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. వారి పనితీరుపై ప్రతి నెలా రిపోర్టు తీసుకుందామని, వాటి ఆధారంగా ఆయా డీసీసీలకు అధ్యక్షులుగా ఎవరు కొనసాగాలి, ఎవరు కొనసాగకూడదన్నది ఏఐసీసీ, మీనాక్షీ నటరాజన్, మహేశ్‌గౌడ్ నిర్ణయిస్తే బాగుంటుందని సూచించారు. దీనిపై మీనాక్షీ నటరాజన్.. స్పందిస్తూ గుజరాత్‌లో ఈ పద్ధతిని ఏఐసీసీ ఇప్పటికే ప్రారంభించిందన్నారు. ఇక్కడి డీసీసీ అధ్యక్షులకు ఆరు నెలలు సమయం ఇద్దామని, ఇచ్చిన పని సరిగా చేయకుంటే వేరే బాధ్యతలు అప్పగిద్దామని అన్నారు. కాగా, వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేసే బాధ్యత డీసీసీ అధ్యక్షులపై ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లే బాధ్యత డీసీసీ అధ్యక్షులు తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. "కేసీఆర్ మనకు రూ.8.11 లక్షల కోట్ల అప్పుతో ప్రభుత్వాన్ని అప్పగించారు. ఈ సంక్షోభాన్ని సరిదిద్దుకుంటూ రాష్ట్రాన్ని సంక్షేమం వైపునకు నడిపిస్తున్నాం. టోనీ బ్లెయిర్, సత్య నాదెళ్ల, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ వంటి మేధావులు.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్లో ఇన్‌పుట్స్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్‌లో విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తాం" అని సీఎం చెప్పారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కమీషన్లే..

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో.. ఉన్న ఎయిర్ పోర్టుల్లో కమీషన్లు తీసుకోవడమే తప్ప.. కొత్తగా ఎయిర్‌పోర్టులు కట్టాలన్న ఆలోచన కేసీఆర్ చేయలేదని సీఎం రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కేంద్రం నుంచి వరంగల్, భద్రాద్రి, రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుల నిర్మాణానికి అనుమతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు ఈ నెలాఖర్లో శిలాఫలకం వేసుకోబోతున్నట్లు చెప్పారు. మోదీ నుంచి చంద్రబాబు వరకు మాట్లాడి 12 లేన్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, మచిలీపట్నం పోర్టు కనెక్టివిటీని ఏర్పాటు చేసుకోబోతున్నామని వివరించారు. కేంద్రంతో కొట్లాడి హైదరాబాద్-బెంగుళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేతోపాటు బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. ప్రాథమికంగా ఒప్పుకున్నా.. ప్రధాని మోదీని కలిసి వినతి పత్రం ఇచ్చేందుకు ఢిల్లీకి వెళుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అడగడం మన బాధ్యత అని, ఇవ్వకుంటే తెలంగాణలో బీజేపీని ప్రజలు నేలమట్టం చేస్తారని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 7న తాను ఉస్మానియా వర్సిటీకి వెళుతున్నానని, అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. ఓయూను ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు ఎంతైనా ఖర్చు చేస్తామన్నారు.

కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ అక్కకు బతుకమ్మ చీర ఇచ్చినా.. కేసీఆర్‌పై శాపనార్థాలు పెట్టారని సీఎం రేవంత్ అన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ చీర అందిన అక్కలు సంతోషంగా పండుగ చేసుకుంటుంటే.. అందనివారు తమకెందుకు ఇవ్వలేదంటూ అడుగుతున్నారని తెలిపారు. మొత్తం కోటి మంది ఆడబిడ్డలకు చీర రూపంలో ప్రభుత్వం సారె పెడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఆడబిడ్డకూ ఇందిరమ్మ చీర అందేలా చూసే బాధ్యత డీసీసీ అధ్యక్షులదేనన్నారు. ఇక నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి సోనియా, రాహుల్‌గాంధీలపై మరో ఎఫ్ఐఆర్ నమోదును ఖండిస్తూ పీసీసీ కార్యవర్గం తీర్మానాన్ని ఆమోదించింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు చోరీ అంశం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే సోనియా, రాహుల్‌లపై మనీ ల్యాండరింగ్ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. దీనిపై ఎక్కడిదాకైనా పోరాడతామనే సందేశాన్ని ప్రధాని మోదీకి ఇవ్వదలచుకున్నామని చెప్పారు. మీనాక్షీ నటరాజన్ మాట్లాడుతూ కొత్త డీసీసీ అధ్యక్షుల ఎంపిక నిష్పాక్షికంగా, శాస్త్రీయంగా జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ ఎవరి పేరునూ ప్రతిపాదించలేదని, కేవలం ప్యానల్ ద్వారా మాత్రమే ఎంపిక జరిగిందని స్పష్టం చేశారు. డీసీసీల పనితీరు ఆధారంగా ప్రభుత్వంలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కేసీఆర్ శకం ముగిసి పోయిందని, వాటాల పంచాయతీలో తేడాల వల్లనే ఆ కుటుంబంలో కొట్లాట జరుగుతోందని వ్యాఖ్యానించారు. పది రోజుల్లో కార్పొరేషన్లతో పాటుగా పెండింగ్ పదవులనూ భర్తీ చేయనున్నట్లు చెప్పారు. మెజారిటీ డీసీసీ అధ్యక్ష పదవులు బీసీలకే దక్కాయన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా, పట్టణకాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్‌కు రండి.. ఖర్గేకు సీఎం రేవంత్ ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఆహ్వానించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంగళవారం రాత్రి హైదరాబాద్ నుంచి న్యూఢిల్లీ వచ్చిన సీఎం రేవంత్ నేరుగా ఖర్గే నివాసానికి వెళ్లారు. గ్లోబల్ సమ్మిట్ విశేషాలను ఖర్గేకు వివరించిన సీఎం రేవంత్ డిసెంబరు 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరిగే కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఖర్గేతో భేటీ సందర్భంగా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు తదితర అంశాలపై రేవంత్ చర్చించారని ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కడియం కావ్య, రఘువీర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు. ఇక, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని సీఎం రేవంత్ బుధవారం పార్లమెంట్‌లో కలవనున్నారు. వారిద్దరితోపాటు అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను స్వయంగా కలిసి గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తారు.

నగరం మధ్యలో.. నయా ఎక్స్‌ప్రెస్ వే!

» బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 నుంచి.. గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ వరకు రోడ్డు

» హైదరాబాద్- సైబరాబాద్ అనుసంధానం

» ఐటీ ఉద్యోగుల ట్రాఫిక్ చిక్కులకు చెక్

» ఓఆర్ఆర్‌కు వేగంగా చేరేందుకూ మార్గం

» ఆరేడు కిలోమీటర్ల మేర స్టీల్ బ్రిడ్జి, అండర్ పాస్‌లతో నిర్మించేలా ప్రణాళిక

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఐటీ ఉద్యోగుల ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెట్టడంతోపాటు నగరం నడిబొడ్డు నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు(ఓఆర్ఆర్)కు వేగంగా చేరేందుకు వీలుగా కొత్త ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్-సైబరాబాద్‌ను అనుసంధానించేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని హెచ్‌ఎండీఏను ఆదేశించింది. ఈ మేరకు బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుంచి గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ వరకు పది కిలోమీటర్ల మేర ఆరు లైన్ల ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి సాధ్యాసాధ్యాలపై అధికారులు పరిశీలన చేపట్టారు. మెహదీపట్నం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు చేపట్టిన పీవీ ఎక్స్‌ప్రెస్ వే తరహాలో దీనిని నిర్మించాలని భావిస్తున్నారు.

పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీతో

హైదరాబాద్ మహా నగరంలో జనాభా, వాహనాల రద్దీ వేగంగా పెరుగుతోంది. వివిధ ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లను నిర్మించినా ఇంకా చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ఐటీ కారిడార్ నుంచి నగరం మధ్యలోకి వచ్చే మార్గాలు, కేబీఆర్ పార్కు చుట్టూ ఉన్న రోడ్లు, పాత ముంబై రోడ్డు కొనసాగే ప్రాంతాల్లో ఇబ్బంది పెరిగింది. ఈ క్రమంలో ప్రభుత్వం కొత్త ఎక్స్‌ప్రెస్ వే ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుంచి ఫిలింనగర్, జర్నలిస్ట్ కాలనీ, దుర్గంచెరువు, టీ-హబ్, గచ్చిబౌలి చౌరస్తా మీదుగా శిల్పా లేఅవుట్ సమీపంలోని ఫ్లైఓవర్ వరకు ఈ మార్గాన్ని నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఓఆర్ఆర్ నుంచి నేరుగా, వేగంగా నగరం మధ్యలోకి రాకపోకలకు ఈ మార్గం వీలుకల్పిస్తుంది. సుమారు ఆరేడు కిలోమీటర్ల మేర ఆరు వరుసల స్టీల్ బ్రిడ్జిని, అవసరమైన ప్రాంతాల్లో అండర్ పాస్‌లను నిర్మించి.. వాహనాలు వేగంగా వెళ్లేలా దీనిని నిర్మించనున్నారు.

సర్వే ప్రారంభించిన కన్సల్టెన్సీ బృందం..

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు హెచ్‌ఎండీఏ ఈ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంపై సర్వే బాధ్యతలను ఓ కన్సల్టెన్సీకి అప్పగించింది. ఆ బృందం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12, ఫిలింనగర్, జర్నలిస్ట్ కాలనీ, దుర్గంచెరువు, టీ హబ్, శిల్పా లేఅవుట్ ప్రాంతాల్లో సర్వే చేపట్టింది. ఇప్పటికే రోడ్డు ఉన్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్ నిర్మాణం, అవసరమైన చోట రోడ్డు నిర్మాణం సాధ్యాసాధ్యాలు, ఎక్కడెక్కడ అండర్ పాస్‌లు ఏర్పాటు చేయాలి.. అనే అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తోంది. హెచ్‌ఎండీఏ త్వరలోనే ఈ కొత్త రహదారి కోసం సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందించి ప్రభుత్వానికి అందించే అవకాశముంది.

రాహుల్‌కు దేశ భవిష్యత్తుపై విజన్ లేదు

మోదీకి అతిపెద్ద బలం.. ప్రతిపక్షాల మెడలో కట్టిన భారీ మొద్దు ఆయన నాయకత్వమే

» ఎప్పటికైనా ప్రాంతీయ పార్టీలే బీజేపీకి ప్రత్యామ్నాయం

» శివ నాడార్ ఫౌండేషన్ 'ఇగ్నీషన్' సదస్సులో కేటీఆర్



హైదరాబాద్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఒక ఎజెండాను, ఒక మోడల్‌ను దేశానికి అందించలేకపోయిందన్నారు. రాహుల్ గాంధీ, ఆయన నాయకత్వం దేశ ప్రధానికి అతిపెద్ద బలంగా మారిందని వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతిపక్షం మెడలో కట్టిన పెద్ద మొద్దు లెక్కన రాహుల్ నాయకత్వం తయారైందన్నారు. ప్రస్తుత పరిస్థితులు భవిష్యత్తులోనూ కొనసాగితే కాంగ్రెస్ నాయకత్వం బీజేపీని ఎదుర్కోవడం కష్టమని, ఆ పని కేవలం ప్రాంతీయ పార్టీలకే సాధ్యమవుతుందన్నారు. చెన్నైలో ఐటీసీ గ్రాండ్ చోళా వేదికగా మంగళవారం శివ నాడార్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఇగ్నీషన్' సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ శోమా చౌదరి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సదస్సులో 'రిబూటింగ్ ది రిపబ్లిక్' అనే అంశంపై కేటీఆర్ తన అభిప్రాయాలు పంచుకున్నారు. బిహార్ వంటి రాష్ట్రాల్లో తోక పార్టీ లాంటి కాంగ్రెస్... అనేక స్థానాల్లో పోటీ చేస్తామని మొండికేయడం వల్లే బీజేపీకి లబ్ధి చేకూరుతోందన్నారు. దక్షిణాదిన బీజేపీకి భవిష్యత్తు ఉందని అనుకోవడంలేదన్న కేటీఆర్... రానున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీని ప్రజలు తిరస్కరించి బలమైన పాఠం చెప్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు అనేక రంగాల్లో ముఖ్యంగా ఆర్థికంగా అద్భుత ప్రగతి సాధించిన తెలంగాణ గత రెండేళ్లలో వెనుబడిందని కేటీఆర్ అన్నారు. మంచిగా నడుస్తున్న వ్యవస్థలను ఇబ్బందులకు గురిచేయడమే దీనికి కారణమన్నారు. ప్రభుత్వాల నుంచి ప్రజలను కాపాడుకోవడమే దేశభక్తుల ప్రథమ కర్తవ్యమని ఒకప్పుడు థామస్ పెయిన్ చెప్పిన మాటలు ఇప్పుడు తెలంగాణలోని పరిపాలనను చూస్తే గుర్తుకొస్తున్నాయని చెప్పారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

వారసత్వ రాజకీయాలపై బీజేపీది అవకాశవాదమే

వ్యాపారాల్లో, కంపెనీల్లో వచ్చినట్లు రాజకీయాల్లో వారసత్వంతో అన్నీ రావని, ప్రజల ఆమోదం, ఆశీర్వాదం ఉన్నంతవరకే రాజకీయాల్లో కొనసాగుతారని కేటీఆర్ అన్నారు. వారసత్వ రాజకీయాల గురించి పదే పదే మాట్లాడే బీజేపీ తన రాజకీయ అవసరాల కోసం కుటుంబ పార్టీలైన శివసేన మొదలు తెలుగుదేశం, జేడీయూ వరకు అన్ని రకాల పార్టీలతో పొత్తులు పెట్టుకుంటోందన్నారు. అందరి అంచనాలు ముఖ్యంగా కుటుంబ సభ్యులు, స్నేహితుల అంచనాలకు అనుగుణంగా జీవితంలో ఉండడం సవాలుతో కూడుకున్న అంశమన్నారు.

'హిల్ట్' భూ కుంభకోణంపై పోరుబాట

హైదరాబాద్‌లోని విలువైన పారిశ్రామిక భూములను బహుళ ఉపయోగ జోన్‌గా మార్చి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్) పేరుతో కాంగ్రెస్ సర్కారు 5 లక్షల కోట్ల భూ కుంభకోణంపై పోరుబాట చేపడతామని తెలిపారు. అందులో భాగంగా పార్టీ నియమించిన నిజ నిర్ధారణ బృందాలు బుధ, గురువారాల్లో ఆయా పారిశ్రామికవాడల్లో పర్యటిస్తాయని చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాల్లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని మండిపడ్డారు.

అత్యంత వేగంగా అసోం అభివృద్ధి

» దశాబ్ద కాలంగా శాంతియుత వాతావరణం

» రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి

» తెలంగాణ మీడియా ప్రతినిధులతో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ

(గువాహటి నుంచి 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ప్రతినిధి)



అసోం సీఎం హిమంత బిశ్వ శర్మతో తెలంగాణ మీడియా బృందం ప్రతినిధులు

ఒకప్పుడు తీవ్రవాద కార్యకలాపాలతో అట్టుడికిన అసోం.. ఇప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పేర్కొన్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడు రోజుల అసోం పర్యటనకు వెళ్లిన తెలంగాణ మీడియా బృందం మంగళవారం అసోం ముఖ్యమంత్రిని కలిసింది. గువాహటిలోని సీఎం అధికారిక నివాసంలో జరిగిన భేటీలో అసోంలో శాంతి భద్రతలు, అభివృద్ధి, పెట్టుబడులు, ఆరోగ్యం, మహిళా సాధికారత వంటి అంశాలపై ఆయన మాట్లాడారు. దశాబ్దాల పాటు తీవ్రవాద కార్యకలాపాలతో అల్లాడిన అసోంలో... ఒక దశాబ్ద కాలంగా పూర్తి శాంతియుత వాతావరణం నెలకొందని గుర్తు చేశారు. ఈ కారణంగానే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని వివరించారు. ఎరువులు, ఇథనాల్ ఉత్పత్తి యూనిట్లు, సెమీకండక్టర్ ప్లాంట్ వంటి మెగా ప్రాజెక్టులతో రూ 4-5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామని తెలిపారు. గత ఏడాది మూలధన పెట్టుబడుల్లో 36% వృద్ధి నమోదైందని, ఐదేళ్లలో యువతకు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 6% ఆరోగ్య రంగానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. 'ఒక జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ' అనే లక్ష్యంతో ఇప్పటికే 15 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని, మరో 10 నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. టాటా ట్రస్ట్‌తో భాగస్వామ్యం తో 17 క్యాన్సర్ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సాధికారత కోసం విశేషంగా కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో బహుభార్య త్వ నిషేధ బిల్లు త్వరలోనే అమలులోకి రానుందని, దీనికి అన్ని రాజకీయ పక్షాలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత అమ్మాయిల చదువుకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Medchal-Malkajgiri District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: **N. Rahul Kumar**. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. **Managing Director: Vemuri Radha Krishna,** Founder: K.L.N.Prasad.